# క్రైస్తవ నమ్మకాలు
# CHRISTIAN BELIEFS

**విషయ సూచిక**

కోర్సు వివరణ మరియు (వాస్తవికలు) లక్ష్యములు

విద్యార్థులకు మరియు తరగతి నాయకులకు నిర్ధేశకాలు

**పాఠములు**

1. దేవుని పుస్తకము

2. దేవుని యొక్క గుణములు

3. త్రిత్వము

4. మానవుడు

5. పాపము

6. ఆత్మలు

7. క్రీస్తు

8. రక్షణ

9. రక్షణ విషయాలు

10. పరిశుద్ధాత్ముడు

11. క్రైస్తవ పరిశుద్ధత

12. సంఘం

13. నిత్య గమ్యము

14. అంతిమ సంఘటనలు

15. ప్రాచీన విశ్వాస ప్రమాణాలు

అధ్యయన ప్రశ్నలకు జవాబులు

అసైన్‌మెంట్స్‌కు సంబంధించిన పత్రము

## కోర్సు వివరణ మరియు లక్ష్యములు

**కోర్సు వివరణ**

ఉన్నత క్రైస్తవ వేదాంతము యొక్క అంశాలైన దేవుడు, క్రీస్తు, పాపము, రక్షణ మొదలగు వాటి యొక్క ఆదారిత సిద్ధాంతాల అవగాహనను ఈ కోర్సు తెలియజేస్తుంది. అబద్ధ బోధలను ఎలా త్రోసిపుచ్చాలో విద్యార్థులు నేర్చుకుంటారు. విద్యార్థులు క్రైస్తవ సిద్ధాంతాలను యితరులకు బోధించునట్లు వృద్ధి చేయబడతారు.

**కోర్సు లక్ష్యములు**

1. క్రైస్తవ విశ్వాసము యొక్క ప్రాథమిక సిద్ధాంతాలు నేర్చుకుంటారు.
2. బోధకు అధికారము మరియు ఆధారమైన బైబిల్‌ను సరిగ్గా ఉపయోగించుట.
3. బోధలో ముఖ్యమైన తప్పులను గుర్తించుట
4. పొందుకున్న అవగాహన దేవునితో మన సంబంధం లోతుగా ఉండునట్లు సహాయపడుతుంది.
5. ఇతరులకు బోధించుటకు విషయమును, క్రమమును పొందుకొనుట.

**తరగతి నాయకులకు, విద్యార్థులకు నిర్దేశకాలు**

ఉన్నత స్థాయి యొక్క స్వభావముతో తరగతి ఎలా బోధించాలో ఈ నిర్దేశకాలు వివరిస్తాయి. షపర్ట్ యొక్క గ్లోబల్ తరగతి నుండి సర్టిఫికేట్‌ను పొందుకోవాలని ఆశ కలిగిన విద్యార్థులను తరగతి నాయకుడు ఈ నిబంధనలలో ఉంచుట. ఈ నిబంధనలను నెరవేర్చలేని వారిని మరొక జట్టుగా చేసి, వారి సామర్థ్యం కొలది పనిని అప్పగించి, భిన్నమైన సర్టిఫికేట్ ఇవ్వవలెను.

ఒక పాఠము 90 నిమిషాలు లేక అంతకంటే ఎక్కువ ఉండునట్లు మేము అంచనా వేశాము. ఒక జట్టు ప్రతి పాఠమునకు రెండు సార్లు కలుసుకుంటే మంచిది. ఒక జట్టు రెండు సార్లు కలిసినట్లయితే, కొన్ని నిర్ధేశకాలు తప్పక పాటించాలి. ఉదాహరణ, కలిసిన రెండు సార్లు పరీక్ష ఉండదు.

**తరగతి నాయకుని నిర్దేశకాలు**

ప్రతి విద్యార్థి పాఠమునకు సంబంధించిన పూర్తి సమాచారమును కలిగియుండవలెను.

తరగతి ప్రారంభమునకు ముందు, గత పాఠము యొక్క పరిక్షను వ్రాయవలెను. ప్రతి విద్యార్థి ఎవరి సహాయం లేకుండా వారి జ్ఞానముతో జవాబులు వ్రాయవలెను. ఒక విద్యార్థి పరిక్షను పాస్ కానట్లయితే మరొక సారి ప్రయత్నించునట్లు ప్రోత్సహించవలెను. (కాల పరిమితి : 10 నిమిషాలు).

పరిక్ష అనంతరం గత పాఠము నుండి లక్ష్యముల జాబితాను ఉపయోగించి ప్రశ్నలను పున:పరిశీలించవలెను. ప్రతి లక్ష్యమునకు ప్రశ్నను అడిగి, విద్యార్థులను వివరించమని చెప్పండి. (కాల పరిమితి : 15 నిమిషాలు).

విద్యార్థి ఇవ్వబడిన భాగమును చదువుట చేత కొత్త పాఠమును ప్రారంభించవలెను. పాఠము యొక్క విషయం గురించి ఆ వాక్యభాగము ఏమి చెపుతుందో క్లుప్తముగా విద్యార్థులను చర్చించుకోనివ్వండి. (కాల పరిమితి : 10 నిమిషాలు)

ప్రతి భాగము చదివి, వివరించుట చేత పాఠపు సమాచారమును ముందుకు కొనసాగించవలెను. తరగతిలోని కొంతమంది, కొన్ని భాగాలను బోధించుటకు సిద్ధముగా ఉండవలెను. (కాల పరిమితి : 45 నిమిషాలు).

లేఖనాలను చూచించిన దగ్గర విద్యార్థులను చదవమని చెప్పవలెను. ప్రశ్నార్థకపు సూచన ప్రశ్నను చర్చించవలెను. కొన్నిసార్లు ఆ ప్రశ్న ఒక భాగమును పరిచయం చేయవచ్చును. లేక పూర్తిగాబడిన భాగమును పున:పరిశీలిస్తుంది. ప్రశ్న అడిగి, విద్యార్థులు జవాబును చర్చించునట్లు అవకాశం ఇవ్వవలెను, ప్రత్యేకించి ప్రశ్న ఒక భాగమును పరిచయం చేస్తున్నట్లయితే ఒక్క సారిగా జవాబును పూర్తిగా వివరించ నవసరంలేదు.

ఈ కోర్సు జరిగే సమయంలో కనీసం ఏడుసార్లు ఒక విద్యార్థి ఒక పాఠమును గాని లేక ఒక పాఠములోని భాగమును గాని, తరగతిలోని వారికి కాకుండా యితర ప్రజలకు బోధించవలెను. ఆ బోధన సంఘములోగాని గృహములోని బైబిల్ ధ్యాన సమయంలోగాని, లేక ఏ ఇతర కూడికలోనైన జరిగించవచ్చును. గత తరగతి అనంతరము విరామ సమయంలో అసైన్‌మెంట్‌గా విద్యార్థులుకు ఇవ్వబడినది ఏదైన బోధించినట్లయితే, ప్రతి పాఠము ముగింపులో పంచుకొనునట్లు వారికి అవకాశం ఇవ్వండి.

పాఠము ముగింపులో విద్యార్థులందరు కలిసి "విశ్వాసముల యొక్క అంశమును" చదవవలెను.

తరగతి ముగింపులో ప్రతి విద్యార్థి లేఖన భాగాల జాబితా నుండి, అసైన్‌మెంట్ ఇవ్వబడి తరువాత జరగబోయే తరగతికి, విద్యార్థుల, ఆ వాక్యభాగమును చదివి, అ పాఠమును గురించి వాక్యభాగము ఏమి చెబుతుందో వ్రాయవలెను. దానిని తరువాత తరగతిలో నాయకునికి చూపించవలెను.

తరగతి చివరిలో రాబోవు తరగతికి ముందే, తరువాత పాఠమును చదవమని విద్యార్థులకు గుర్తుచేయవలెను (అసైన్‌మెంట్ ప్రకటించుటకు కాల పరిమితి : 10 నిమిషాలు).

విద్యార్థుల యొక్క హాజరు, పరిక్షలు, ఇతరులకు బోధించిన సమాచారము, మరియు వాక్య భాగము మీద వ్రాసిన వ్యాసముల జాబితా పట్టికను భద్రపరచడం తప్పనిసరి. ఒకవేళ విద్యార్థి సెలవు తీసుకుంటే, ఆ రోజు జరిగిన పాఠమును చదివి అసైన్‌మెంట్ వ్రాయమని చెప్పి, పరిక్షను వ్రాయించండి. ఈ పుస్తకంలో పాఠము చివరిలో జాబితాను భద్రత పంచు పత్రము కలదు, గమనిచండి.

**విద్యార్థులకు మార్గ దర్శకాలు**

తరగతిలో కలుసుకోక ముందే ప్రతి పాఠము యొక్క సమాచారాంశమును చదవవలెను తద్వారా మీరు చర్చాంశాలలో చురుకుగా పాల్గోనగలరు.

ప్రతి తరగతి ప్రారంభమునకు ముందు, గత పాఠము యొక్క పరిక్ష తీసుకొనబడుతుంది సిద్ధపడి వుండండి. పాఠము చివరిలో ఇవ్వబడిన పరిక్షా ప్రశ్నలను అధ్యయనం చేయండి.

తరగతికి వచ్చేటప్పుడు, బైబిల్‌ను, పాఠ్యాంశ పుస్తకమును, పెన్ను, నోట్స్, తీసుకుని రావలెను.

తరగతి నాయకుడు నిర్దేశించగా చర్చా ప్రశ్నలను జవాబు నిచ్చుటకు లేఖనాలు చదివి సిద్ధపడి యుండండి.

తరగతి చివరిలో మీరు లేఖనభాగమును అసైన్‌మెంట్‌గా ఇవ్వబడుతుంది జరగబోయే తరగతికి ముందే మీకివ్వబడిన వాక్యభాగమును చదివి, పాఠము యొక్క విషయం గురించి ఆ వాక్యభాగము ఏమి చెప్పుతుందో ఒక వ్యాసము వ్రాయండి. దానిని తరగతి నాయకునికి చూపించండి.

ఈ కోర్సు జరిగే సమయంలో కనీసం ఏడుసార్లు తరగతి వెలుపల ఉన్న వారికి ఒక పాఠము గాని, లేక పాఠపు భాగమును గాని బోధించవలెను. ఆ బోధ సంఘములో గాని, బైబిల్ స్టడీలోగాని, లేక మరి ఏ ఇతర కూడికలోనైన జరిగించవలెను. మీరు ఇతరులకు బోధించిన ప్రతిసారి మీ తరగతి నాయకునికి తెలియజేయవలెను.

# 1. దేవుని పుస్తకము

**ముఖ్యాంశాలు**

పాఠము ముగిసే సరికి ఒక విద్యార్థి వాటిని అర్థముచేసుకుని, వివరించ గల్గాలి.

1. ప్రత్యేక మరియు సాధారణ ప్రత్యక్షతల యొక్క విషయాలు
2. బైబిల్ సరియైనదని ఎలా నిరూపించగలరు.
3. లేఖనాల ప్రేరణ యొక్క ఖచ్చితమైన అవగాహన
4. లేఖనాల ప్రేరణ అర్థము ఎందుకు తప్పులేనిది
5. ప్రేరణ, (మోసపూరితమైనది కాదు) (అమోఘాత్వము, లోపరహితమైనది.)
6. కొనసాగించకుండా, బైబిల్ ఎందుకు ముగించబడింది.
7. సిద్ధాంతమునకు బైబిల్ ఎలా ప్రాథమిక మూలము, అంతిమ అధికారమైంది.
8. క్రైస్తవుని యొక్క అనుదిన జీవితంలో ఎలా బైబిల్ ప్రాముఖ్యమైంది.
9. బైబిల్ గురించి క్రైస్తవ విశ్వాసాల యొక్క ప్రకటన.

విద్యార్థులు ఈ పాఠమును నేర్చుకొనుట వలన ఒక అనుకరణ యోగ్యమైన ఉద్ధేశాలు కలవు అనగా తప్పుడు అధికారాలను వినుటను త్రోసిపుచ్చుట, మరియు బైబిల్‌ను పరిమిత ఉద్ధేశముతో చదువుట.

**"దేవుని యొక్క పుస్తకము"**

**ముద్రింపబడిన బోధనా సమాచారం**

సాధారణముగా బోధన గతంలో జరిగిన పాఠముల యొక్క పరిక్ష, గత పాఠము యొక్క లక్ష్యాల పున:పరిశీలనతో ప్రారంభమౌతాయి. కీర్తన 119:1-16 గల లేఖనబాగము అందరు కలిసి చదవవలెను. ఈ వాక్యభాగము బైబిల్ గురించి ఏమి చెప్పుతుందో చర్చించండి. ఇప్పుడు అందరు కలిసి పాఠమును అధ్యయనం చేయండి. ప్రశ్నార్థక సూచన మీరు చూచినట్లయితే, ప్రశ్న అడిగి జవాబును చర్చించండి. వాక్య భాగము మీరు చూచినప్పుడు లేఖన భాగమును తీసి ఆ వచనములను చదవవలెను.

సర్వసృష్టికర్తయైన దేవుడు, తన సృష్టి యొక్క ఉద్ధేశమును, తన గురించి తాను బయలుపరుచుకున్నానని చెప్పెను. దేవుడు, మనకు బయలు పరిచిన సత్యమునే ప్రత్యక్షతగా పిలుస్తారు. బైబిల్ గ్రంథములోని ప్రకటననే "ప్రత్యక్ష్యత"గా పిలుస్తారు గాని దేవుడు బయలుపరుచుకున్న సత్యమంతటిని గురించి మాట్లాడుటకు కూడా ఈ పదమును ఉపయోగిస్తారు.

**(?)** దేవుడు, మనకు సత్యమును బయలుపరచుకున్న కొన్ని మార్గాలేమిటి ?

**ప్రత్యక్షత యొక్క వివిధ రూపములు**

దేవుడు సత్యమును వివిధ మార్గాలలో బయలుపరచుకున్నాడు కనుక మనము రెండు బాగాల గురించి మాట్లాడుకుందాం : సాధారణ ప్రత్యక్షత మరియు ప్రత్యేక ప్రత్యక్షత (అసాధారణ ప్రత్యేక్షత).

సాధారణ ప్రత్యక్షత అనగా మనము తన సృష్టిని చూచి దేవుని గురించి అర్థముచేసుకొనుట. విశ్వము యొక్క నిర్మాణములో దేవుని శక్తిని, ఆశ్చర్యకరమైన జ్ఞానమును మనము చూడగలము.

మానవుని నిర్మించిన విధాంలో దేవుని గురించి ప్రాముఖ్యతను చూడవచ్చును. అనగా అందమును పొగడు విషయంలో, మంచి, చెడుల మధ్య వ్యత్యాసము చూపించుటలో, (ఖచ్చితముగా చెప్పలేనప్పటికి) హేతువు తెలియజేయు విషయంలో మన సృష్టికర్త మనకన్న ఉన్నతమైన సామర్థ్యము కలవాడని చూపిస్తుంది. దానిని బట్టి దేవుడికి ఆలోచించే, సమాచారం పంచుకునే సామర్థ్యం ఉంది కాబట్టి మనము అట్టి సామర్థ్యాలను కలిగియున్నాము.

సాధారణ ప్రత్యక్షత దేవుడు మాట్లాడతాడని సూచిస్తుంది కాబట్టి, అసాధారణ ప్రత్యక్షత జరుగుతుందని మనము గమనించాము. దేవుడు మాట్లాడతాడు కనుక దేవుని యొద్ద నుండి సందేశాలు వచ్చే అవకాశం ఉంది, మరియు ఒక్క పుస్తకమే దేవుని నుండి వచ్చింది.

సాధారణ ప్రత్యక్షత వలన దేవుడు ఉన్నాడని, ఆయనకు వారు తప్పక విధేయత చూపించాలని, మరియు వారు ఆయనకు అవిధేయత చూపించారని ప్రజలకు తెలుసు, రోమా 1:20 గాని దేవునితో సరైన సంబంధములోనికి మనము ఎలా రావాలో సాధారణ ప్రత్యక్షత చూపించదు. సాధారణ ప్రత్యక్షత మనకు అసాధారణ ప్రత్యక్షత అవసరమని చూపిస్తుంది కాబట్టి వారి సృష్టికర్త ముందు ప్రజలు పాపులని, "తప్పించలేని విధంగా" ఉన్నారని అది చూపిస్తుంది, కాని మనకది పరిష్కారమును చూపించడం లేదు.

లేఖనాల యొక్క ప్రేరణ మరియు క్రీస్తు శరీరాధి కావడంలోను అసాధారణ ప్రత్యక్షత సంబవించింది. మనము పతనము మరియు అవమానములోను ఉన్నటువంటి స్థితిని సాధారణ ప్రత్యక్షత చూపిస్తుందని అసాధారణ ప్రత్యక్షత వివరిస్తుంది. అసాధారణ ప్రత్యక్షత దేవుని వివరించి, పాపము, పతనమును తెలియజేసి, మనము దేవునితో ఎలా సంబంధమును కలుపుకోవాలో చూపిస్తుంది.

బైబిల్ ఉనికిలో లేదని ఊహించుకోండి, దేవుడు ఉన్నాడని మీరు గమనించారనుకో నీ దేవునితో సమస్యలో ఉన్నావని తెలుసు, మరణం తరువాత ఏమి ఉందో నీకు తెలియదు. జీవితము యొక్క ఉద్దేశము నీకు తెలియదు. దేవుని దగ్గరకు ఎలా చేరుకోవాలో నీకు తెలియదు.

ఇప్పుడు ఒక వ్యక్తి ఒక పుస్తకము చూపించి, ఇది దేవుని నుండి వచ్చింది, ఈ ప్రశ్నలకు సమాధాన ఇచ్చునట్లు ఊహించుకోండి, ఆ పుస్తకము ఎంత విలువైనదో మీరు ఊహించగలరా?

**బైబిల్ యొక్క వాదన**

(?) బైబిల్ దానికదిగా ఏమని వాదిస్తుంది? బైబిల్ దేవుని నుండి వచ్చిందని వాదించి చూపించు కొన్ని అంశాలను ఉదాహరణగా బైబిల్ నుండి ఇవ్వండి.

బైబిల్ దానికదిగా వాదించు దాని గురించి మాట్లాడుకుని, తరువాత బైబిల్ సత్యమను నిరూపణలను చూద్దాం. బైబిల్ దేవుని వాక్యమని వాదిస్తుంది. "యెహోవా సెలవిచ్చునదేమనగా" అనే మాటలతో కూడిన సందేశాలు పాత నిబంధనలో దాదాపుగా 3000 పైగా దేవుని నుండి వచ్చినవే, ఉదాహరణ సంఖ్య 34:1, 35:1 మరియు 35:9. పాతనిబంధన దేవుని చేత ప్రేరేపించబడినదని యేసు ఒప్పుకున్నాడు. మత్తయి 5:17-18, యోహాను 10:35, మార్కు 12:36. క్రొత్తనిబంధన రచయితలు పాతనిబంధన దేవుని నుండి వచ్చిందని యోచించారు. అపో 3:18, 2పేతురు 1:20-21, 2తిమోతి 3:16-17 క్రొత్తనిబంధన రచయితలు నూతన నిబంధన రచనలు దేవునిచేత ప్రేరేపించబడుతుందని తలంచారు. 1కొరింథి 14:37, 2పేతురు 3:16.

ఒక వ్యక్తి బైబిల్ దాని గురించి వాదించు దానిని అంగీకరించినట్లయితే అతడు నిరూపణ కొరకు చూడవలెను.

మీకు బైబిల్ గురించి తెలియదని మరొకసారి ఊహించుకోండి, దేవుడు ఒక వ్యక్తియై ఉండి, మాట్లాడ గల్గితే, మాట్లాడగలడని నీకు తెలుసు. అయితే ఒక పుస్తకము దేవుని నుండి వచ్చే అవకాశం ఉందని తెలుసు. అప్పుడు ఎవరైన ఒక్కరు ఈ పుస్తకము చూపించి ఇది దేవుని నుండి వచ్చిందని చెప్పగలరు

> "ఈ పాత మరియు క్రొత్తనిబంధన లేఖనములు మరియు విలువైన దైవిక సత్యముల సముదాయము, ప్రతీ భాగము దైవిక విలువలు కలిగినవి, మరియు అవి అన్నియు ఏకత్వము కలిగి ఎలాంటి లోపము మరియు అతిగా లేనివైయున్నాయి. మానవుడు వ్రాసిన ఈ వ్రాతలన్నిటిలో పరలోకపు జ్ఞానము పోయబడినది కాబట్టి ఇది ఎంతో ప్రియమైనవిగా ఉన్నాయి, ఏది ఏమైన అవి జ్ఞానమైనవి, నేర్చుకొనదగినవి, పవిత్రమైనవి.
>
> (John Wesley, "the Origin, Properties and Use of God's Law")

(?) బైబిల్ నిజముగా దేవుని వాక్యమని నీకు ఎలా తెలుసు? అది ఏ విధంగా ఉండాలని ఆశిస్తున్నావు?

ప్రపంచములో ఎక్కడైన సువార్త ప్రకటించబడగా, ఆ సత్యమునకు ప్రజలు అంతర్గతమున మారుమనస్సు స్పర్శిస్తే అప్పుడు, వారు సువార్తను నమ్మి, పశ్చత్తాపడి, దేవుని క్షమాపణను, మారిన జీవితమును వారు అనుభవిస్తారు. ఎక్కువ మంది ప్రజలు మొదటిగా బైబిల్ నమ్ముటకు గల కారణం అదే. 1థెస్స 1:5.

దేవునితో ఎవరైతే సంబంధం కలిగివుంటారో అప్పుడు దేవుని యొక్క ఆత్మ లేఖనాల ద్వారా మాట్లాడి, మారుమనస్సుకు తగిన అవగాహనను ఇస్తుంది. పరిశుద్ధాత్మ బైబిలును ఉపయోగిస్తున్న పద్ధతి అది దేవుని వాక్యమని నిర్ధారించింది. ఎఫెసి 6:17

దేవునితో సంబంధములో మనము నడుచుచుండగా, బైబిల్ తగిన విధంగా తన స్వభావమును మనతో ఆయన పని జరిగించు విధానమును బయలుపరచును దేవునితో సంబంధము ఎలా ప్రారంభమైనదో, దానిని ఆయనతో కొనసాగించు మార్గమును బైబిల్ మనకు చూపిస్తుంది. బైబిల్, దేవుని వాక్యమని ఇదే నిర్ధారించేది. కీర్తన 119:1-2

మీ సొంత ఆత్మీయ అనుభవమును ఆధారము చేసుకొనక నిరూపణ కోరినట్లయితే అప్పుడు ఎలా? ఇతర మతస్థులలోని ప్రజలు కూడా ఆత్మీయ అనుభవం కలిగియున్నారు. గాని వారి అనుభవం సత్యము మీద ఆధారపడిలేదు మన అనుభవం సత్యము మీద ఆధారపడినదని ఎలా తెలుసుకోగలము?

**(?)** బైబిల్ తగినదని చెప్పిన విషయాలలో నిరూపణలేమైనా ఉన్నవా?

బైబిల్ గ్రంథమును దాదాపుగా 1500 సంవత్సరాల కాల వ్యవధిలో దాదాపు 40 మందికి పైగ ఎక్కువగా ఉన్న వారై ఒకరికొకరు పరిచయము లేని వారిచే వ్రాయబడినది. సహజముగా ఆ గ్రంథము నుండి మనము ఏమి కోరుకుంటాము? ఆ గ్రంథములో అని రాకలైన తప్పు, వివాదస్పదమైన అంశాలే ఉన్నాయని మనము ఊహించవచ్చును. కాని బైబిల్ గురించి చెప్పబోయే సత్యాలను గమనించండి. బైబిల్ గ్రంథములో వేలకొలది భౌగోళిక ప్రాంతాలు ప్రస్తావించబడ్డాయి, బైబిల్‌లో ప్రస్తావించిన వేలకొలది చారిత్రక సంఘటనలు, వ్యక్తులు, చరిత్రలో నిర్ధానించబడినవి, బైబిల్‌పరమైన అంశాలు ఎప్పుడును, ఎవ్వరునూ తప్పని త్రోసిపుచ్చలేదు, మరియు బైబిల్ ఎప్పుడూ దానికది వ్యతిరేకముగా లేదు. ఆ అంశాలు అసత్యాలని ఏ పుస్తకము ఎప్పుడూ వ్రాయలేదు. బైబిల్ దేవునిచేత ప్రేరేపించబడిందని నిరూపణల సహాయంతో రుజువుస్తుంది.

బైబిల్ దేవుని యొక్క వాక్యమని నిరూపించు ఆరు అంశాల సహాయంతో చెప్పవచ్చును. బైబిల్ నిజముగా దేవుని యొక్క వాక్యమని మనకు తెలుసు ఎందుకనగా 1. వేలకొలది బైబిల్ సత్యాలు నిర్ధారించబడ్డాయి, 2. బైబిల్‌లోని ఏ అంశము కూడా తప్పని రుజువు చేయబడలేదు, 3. బైబిల్ దానికది వ్యతిరేకముగా లేదు, 4. సువార్త, దాని ప్రభావం చేత నిరూపించబడింది, 5. బైబిల్ ద్వారా దేవుని యొక్క ఆత్మ మాట్లాడుతుంది, 6. దేవునితో మన సంబంధమును బైబిల్ నిర్దేశిస్తుంది.

**ప్రేరణను నిర్వచించుట**

ప్రపంచములో ఎక్కడైన సువార్త ప్రకటించబడగా, ఆ సత్యమునకు ప్రజలు అంతరంగమున మారుమనస్సు స్పర్శినప్పుడు, వారు సువార్తను నమ్మి పశ్చాత్తాపడి, దేవుని క్షమాపణను, మారిన జీవితమును, వారు అనుభవిస్తారు. 1పేతురు 1:25

దేవునితో ఎవరైతే సంబంధం కలిగియుంటారో అప్పుడు దేవుని యొక్క ఆత్మ లేఖనాల ద్వారా మాట్లాడి, మారుమనస్సుకు తగిన అవగాహనను ఇస్తుంది.

దేవునితో సంబంధములో మనము నడుచుచుండగా, బైబిల్ తగిన విధంగా తన స్వభావమును, మనతో ఆయన పని జరిగించు విధానమును బయలుపరుస్తుంది. దేవునితో సంబంధము ఎలా ప్రారంభమైనదో, దానిని ఆయనతో కొనసాగించు మార్గమును బైబిల్ మనకు చూపిస్తుంది. బైబిల్ దేవుని వాక్యమని ఇదే నిర్ధారించేది.

**(?)** బైబిల్ ప్రేరేపించబడినది అనగా అర్ధమేమిటి?

కొన్ని సమయాలలో ప్రజలకు గొప్ప ఆలోచనలు కలిగినప్పుడు, వారు ప్రేరేపించబడ్డారని భావిస్తుంటారు, గాని బైబిల్ దేవునిచేత ప్రేరేపించబడిందంటే అంతకు మించినదని అర్ధమున్నది.

"దైవ జనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యామునకు పూర్ణముగా సిద్ధపడియుండునట్లు దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనము, ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పు దిద్దుటకును, నీతియందు శిక్షచేయుటకును ప్రయోజనకరమైయున్నది"

(2తిమోతి 3:16-17).

"దైవావేశము వలన కలిగిన" అనే వాక్యము యొక్క అర్ధము, "దేవునిచేత శ్వాసించబడింది" మానవుని చేతిలోని కలము నుండి లేఖనాలు జాలువారినప్పటికి ఈ వాక్యము యొక్క ఉద్ఘాటం బైబిల్ దేవుని నుండి వచ్చిందనేది, ఎందుకనగా దేవుని నుండి వచ్చింది కనుకనే బోధించుటకు నమ్మదగినది. మనుష్యులు చేసే మంచికన్న ఇది మిన్న యైనది.

"ఒకడు తన ఊహనుబట్టి చెప్పుట వలన లేఖనములో ఏ ప్రవచనమును పుట్టదని మొదట గ్రహించుకొనవలెను, ఏలయనగా ప్రవచనము ఎప్పుడును మనుష్యుని ఇచ్చను బట్టి కలుగలేదు గాని మనుష్యులు పరిశుద్ధాత్మ వలన ప్రేరేపింపబడినవారై దేవుని మూలముగా పలికిరి" (2పేతురు 1:20-21).

2పేతురులో వచనాలు అక్షరార్ధము చెప్పునదేమనగా, రచయితలు పరిశుద్ధాత్మ ప్రేరణ చేత తీసుకుని రాబడినారు. వారి సొంత జ్ఞానము మీద ఆధారపడి వారు తప్పులు లేకుండా వ్రాయలేదు. ఈ సత్యము యొక్క అర్ధమే వారు పరిశుద్ధాత్మ ప్రేరణ చేత కదిలింపబడి, వ్రాయడం వలన ఆ వ్రాతలు అంతిమముగా దేవుని మీద ఆధారపడినవని చూపిస్తున్నాయి. దేవుడు ఎంత నమ్మకస్తుడో అంతే నమ్మకత్వము కలిగనదే ఈ పరిశుద్ధగ్రంథం.

దేవుడు తనను తాను బయలుపరచుకుని వ్రాత రూపంలో తీసుకుని వచ్చి అసాధారణమైన పని ప్రత్యక్షతనే ప్రేరణగా చెపుతాము. బైబిల్ ప్రేరణ యొక్క అంతిమ ఉత్పత్తి.

కాబట్టి రచయితలు ప్రేరేపించబడ్డారు. బైబిల్ ప్రేరేపించబడినట్టు ఏ గ్రంథము కూడా ప్రేరేపించబడలేదని చెప్పవచ్చును. బైబిల్ యొక్క ప్రేరణ అనగా ఉపయోగించబడిన ప్రతి పదాలు కూడా సంపూర్ణముగా దేవుని వాక్యమే.

**ప్రేరణలాగా ఉండే దేమిటి?**

(?) బైబిల్‌పరమైన రచయితలు వ్రాయక (రచించక) ముందు దేవుని యొక్క సత్యమును పొందుకున్న కొన్ని మార్గాలేమిటి?

కొన్ని సమయాలలో ప్రేరణ ఎలా పని చేస్తుందని ప్రజలు ఆశ్చర్యపోతుంటారు. దేవుడు తన సత్యమును తెలియపరచగా తగిన విధంగా అది ఎలా పొందుపరచబడింది? దేవుని యొక్క ప్రత్యక్షతలు వివిధ విశేషములు కలిగియున్నవా అని మొదటిగా గమనించవలెను. ఆయన కొన్ని పద్ధతులకు పరిమితియైన వాడు కాదు. (హెబ్రీ 1:1).

దేవుడు మోషేతో మాట్లాడినట్లు, కొన్నిసార్లు శబ్ద ధ్వని ద్వారా ఆయన మాట్లాడెను. (నిర్గమా 33:11) కొన్ని సమయాలలో కలలు, దర్శనాలు ఇచ్చాడు దానిని రచయితలు వివరించారు. (దానియేలు 7,8 అధ్యాయాలు, ఎక్కువ భాగం ప్రకటన గ్రంధము) ఇశ్రాయేలు నిబంధనతో "దేవునిచే వ్రాత" ద్వారా లేఖనాలలో కొంత భాగం దేవుని నుండే నేరుగా ఇవ్వబడింది. "యెహోవా మోషేకు తెలియజేసి చెప్పునదేమనగా" అనే మాట తరువాత నిర్గమాకాండము, లేవికాండము, సంఖ్యాకాండము లోని ఎక్కువ భాగము, మరియు లేకనాలలోని మిగిలిన భాగము చెప్పుచుండగా వ్రాయబడినట్టు వుంటుంది.

"పాత మరియు క్రొత్తనిబంధన లేఖనాలు ఎంతో ధృడమైన, ప్రశస్తమైన దైవిక సత్యము ప్రతి భాగమును యోగ్యమైనది, ఎక్కువ, తక్కువ కాకుండా అంతయు ఒకే శరీరంలా వుంది. అది పరలోకపు జ్ఞానమునకు పునాది, ఎవరైన యోగ్యముగా రుచిచూచి, మనుష్యుల వ్రాతలు, పరిశుద్ధమైనవి, నేర్చుకోదగినవి, తెలివైనవని ఆమోదించవచ్చును."

(John Wesley, in the Preface to Explanatery notes on the New Testament)

ప్రేరణ అనగా దేవుడు రచయితలతో శబ్ద ధ్వని ద్వారా మాట్లాడాడని అర్థంకాదు. రచయిత మధ్యలో వివిధ రచనా శైలిలు, వివిద వ్యక్తిత్వాలు కలిగియున్నట్లు మనము చూడగలము. ఉదాహరణకు పౌలు యొక్క శైలి పేతురుకు భిన్నముగా ఉంటుంది. మన ఆలోచనలో ప్రేరణ అనగా దేవుడు మానవ రచయితల యొక్క వ్యక్తిత్వాలను, పదజాలమును, రచనాశైలిని, విద్యను, చరిత్ర పరిశీలనను ఉపయోగించుకొన్నాడని అర్థం.

ప్రేరణ యొక్క సరైన విధానమేమనగా దైవిక సత్యమును వ్యక్తిగతంగా వ్యక్తపరచుటకు మానవ రచయితల యొక్క ఊహను ఉపయోగించుటకు దేవుడు పరిపూర్ణ వ్యక్తిని ప్రేరేపించాడు, సత్యము బయలుపరుచుట మాత్రమే కాదుగాని రచన మొత్తమును యోగ్యమైనదిగా ఉంటునట్లు పర్యవేక్షించుట.

దేవుడు తెలియజెప్పాలనుకున్న దానిని ఇవ్వగా మానవ రచయితలు వారి సామాన్యము కొలది వివరించారు, తద్వారా వివరణలో మానవ తప్పిదము ఉన్నవని కొందరి ఆలోచన. ఆ ఆలోచన బైబిల్ యొక్క ప్రేరణ వివరణకు తగినదికాదు. రచయితలు, వారి వ్రాతలలో పరిశుద్ధాత్మ ప్రేరణ చేత నిర్వహించబడ్డారని బైబిల్ వివరిస్తుంది కనుక వారు తప్పులు వ్రాయుటకు ఒంటరిగా వదిలిపెట్టలేదని మనము తెలుసుకోవచ్చును.

బైబిల్ దేవుని వాక్యము కాబట్టి ఏది తప్పుగా చెప్పబడదు ఎందుకంటే దేవుడు తప్పుచేయడు. (సామెతలు 30:5)

బైబిల్‌లోని చరిత్ర జాబితాలో ఎక్కువగా దేవుడు తననుతాను బయలుపరుచుకున్నాడు (బైబిల్‌లో ఎక్కువ భాగం చరిత్రే), ఆ వివరణలు యోగ్యమైన కాబట్టి దేవుని యొక్క ప్రత్యక్షత తగినదని నమ్మవచ్చును. కనుక బైబిల్ పరమైన ప్రేరణ యొక్క వివరణ. దేవుని నిర్ధేశకత్వము ద్వారా వ్రాతలన్నియు సంపూర్ణముగా తగినవని మనకు తెలుస్తుంది.

**బైబిల్ యొక్క మొత్తం ఖచ్చితత్వాన్ని కాపాడదానికి ఉపయోగించే పదములు**

**ప్రేరణ :**

బైబిల్ ప్రేరేపింపబడినదనగా, దేవుని వాక్యం, తన ప్రత్యక్షత చేత ఇవ్వబడినదని అర్థం. ఈ పదం బైబిల్‌కు తగినది మరియు పూర్తిగా యోగ్యమైనదిగా చెప్పవచ్చును కాని కొంతమంది బైబిల్ ప్రేరణ వలన కలిగిందని నమ్ముతారు అయితే సంపూర్ణముగా తగినదని త్రోసిపుచ్చుతారు. క్రిందున్న పదాలు ప్రేరణ యొక్క ప్రధాన ఆలోచనలను కాపాడుటకు ఉపయోగించబడినవి.

**మోసపూరితమైనది కాదు :**

ఈ పదము యొక్క అర్థము "తప్పిపోనిది", బైబిల్ మోసపూరితమైనది కాదని చెప్పుటలో మన అర్థము అది నమ్మదగినది మరియు మనలను తప్పుగా నడిపించదు. బైబిల్, దానిలోని సిద్ధాంత విషయాలు మోసపూరితమైనది కాదని మాత్రమే కాదుగాని, ప్రతి అంశములోను మోసము చేయదని అర్థం.

**లోపరహితమైనది :**

ఈ పదము యొక్క అర్థము "లోపములేనిది" బైబిల్ తెలియజేయు ప్రతి విషయంలోను యోగ్యమైనది. ఎందుకనగా దేవుడు ఎప్పుడు అబద్ధమాడడు మరియు తప్పుచేయడు. (తీతు 1:2) కనుక బైబిల్ తప్పులేని (లోపరహితమైన) దని మనము నమ్మవచ్చును. బైబిల్ తప్పులు కలిగియుండవచ్చునని ఒక వ్యక్తి చెప్పినట్లయితే, దాని భావం దాని రచనలలో మానవుల ప్రమేయమున్నది, అతడు 2పేతురు 1:21-22లో ప్రేరణ యొక్క వివరణను విస్మరిస్తున్నాడు, రచయితలు పరిశుద్ధాత్మ చేత నడిపింపబడ్డారు, బైబిల్ పరమైన, చారిత్రికమైన దృక్పదము ప్రేరణను చూచిన బైబిల్ మొత్తము ఏ విధమైన లోపములేని విధంగా ప్రతి పదములు కూడా ప్రేరేపించబడినది. (మత్తయి 5:18)

**ప్రతులు పనిలో (ఎత్తి వ్రాయడంలో) తప్పులు గురించి ఏమిటి?**

ముద్రణ యంత్రము వెలుగులోనికి రాకముందు, లేఖనాలను చేతి ద్వారా ప్రతులు చేయడం. మోషే, యెషయా, పౌలుచేత వ్రాయబడిన వాస్తవిక వ్రాత ప్రతులు మనము కలిగిలేము. హెబ్రీ మరియు గ్రీకు బాషలో మనము కలిగియున్న వేలకొలది పురాతన చేతివ్రాత ప్రతులలో కొద్దిపాటి వ్యత్యాసమున్నది, మరియు వాస్తవిక వాడబడిన పదాలు ఏమిటో కచ్చితముగా మనకు తెలియదు. కనుక ఆ వ్యత్యాసాలు చాలా చిన్నవి, వాటిని బట్టి ఏ బోధ కూడా ప్రశ్నించదగినది కాదు. ఎందుకంటే వాస్తవికమైనవి లోపరహితమైన వని మనకు తెలుసు. అయితే నకలులోని వ్యత్యాసాలు చాలా చిన్నవి, బైబిల్ కలుగజేయు ప్రతి వాక్యము నమ్మదగినదని మనకు తెలుసు.

(?) బైబిల్ అనేక మార్పు చేత ద్వారా నకలు చేయబడినప్పటికి యోగ్యమైనదని ఎలా తెలుసుకోగలము?
(?) బైబిల్ తప్పులు కలిగియున్నవని కొందరు ఆలోచించు వివిధ కారణాలేమిటి?

బైబిల్ తప్పులు కలిగియున్నవని కొందరు ఎందుకు ఆలోచిస్తారు?

కొంతమంది ప్రజలు బైబిల్‌లో తప్పులున్నయంటారు గాని అది వారు బైబిల్ యొక్క స్వభావమును అర్థము చేసుకోలేదు.

సాధారణ మానవుడు తెలుసుకొను వ్రాత యొక్క రూపములలోనే బైబిల్ ఉపయోగించింది. ఉదాహరణకు, ఆకాశము దాటుకొని సూర్యుడు కదులుతున్నాడని ఒక వచనము ఉంది. సూర్యుడు కదిలేదానికన్న వాస్తవికము భూమి కదులుతున్నదని మనకు తెలుసు కాని ప్రజలకు అది తెలిసినప్పటికి సూర్యుడు పైకి వస్తూ, క్రిందకి పోతున్నాడని మాట్లాడతాము, అంత మాత్రము చేత దానిని తప్పుగా ఎంచము సులువుగా చెప్పిన మనము చూచిన దానిని వివరిస్తున్నాము.

"కొండలు పొట్టేళ్ళవలెను గుట్టలు గొఱ్ఱపిల్లల వలెను గంతులు వేసెను" అని పద్య వాక్యములుగా ఉన్నది. అది సాహిత్యము యొక్క రూపము అంతేగాని అక్షరార్థమైనది కాదు.

వ్రాసే శైలిలో వ్యత్యాసమున్నది, ఇతర రచయితల యొక్క సూక్తుల ప్రేరణ చెందినవి కావు. విషయాల సమాచారము ఒక్క దగ్గర చేర్చుటకు కూర్చుండుటకు సహాయపడిన వారు ఉండవచ్చును. వాటిలో ఏవి కూడా ప్రేరణ యొక్క బోధకు సమస్యకాదు. దేవుడు ఆ వ్రాత క్రమము నిర్దేశించి చివరి వరకు నడిపించాడు.

బైబిల్‌లో వ్యత్యాసమున్నదని కొన్ని సమయలలో ప్రజలు ఆలోచిస్తుంటారు గాని వారు జాగ్రత్తగా గమనించవలసిన అవసరమున్నది. ఉదాహరణకు లూకా 8:26-27 మరియు మార్కు 5:1-2 అపవిత్రాత్మ పట్టిన మనిషిని యేసు విడుదల చేసినట్లు చెప్పుతుంది. మత్తయి 8:28 అక్కడ అపవిత్రాత్మ పట్టిన ఇద్దరు మనుష్యులను ఒకే సమయంలో విడుదల చేసినట్లు చెప్పబడుతున్నాము. అది ఎంత మాత్రము కూడా వ్యత్యాసము కాదు. లూకా మరియు మార్కు అక్కడ ఒకే ఒక్క మనిషి అని చెప్పలేదు గాని, వారు ఆ ప్రాంతములో చరిత్ర కలిగిన వ్యక్తి పై దృష్టి నిలిపారు. ఒక వ్యక్తి బైబిల్‌లోని అంశాలను గమనించి నట్లయితే అవి ఒక దానికొకటి వ్యతిరేకముగా ఉంటాయి, అయితే అతడు వాటిని త్వరగా ముగించకూడదు గాని సమయం తీసుకుని సందర్భమును అర్థము చేసుకోవాలి.

## క్రైస్తవుల కొరకు పరిశుద్ధ గ్రంథము

(?) క్రైస్తవులు బైబిల్‌ను ఉపయోగించు కొన్ని మార్గాలేమిటి?

బైబిల్ దేవుని యొక్క ధర్మమును మనకందిస్తుంది. ధర్మశాస్త్రము మనలను రక్షించదు, గాని మనము దేవుడు కోరినట్లు ఎలా జీవించవలెనో చూపిస్తుంది. దేవుని ధర్మశాస్త్రము, దేవుని యొక్క స్వభావము చూపిస్తుంది. మనము తప్పక ఖచ్చితముగా దానిని అనుసరించాలి ఎందుకనగా మనము దేవునిలాగా ఉండాలి. మనము దేవుని ప్రేమిస్తున్నాము కాబట్టి ఆయన ధర్మశాస్త్రమును ఖచ్చితముగా ప్రేమించాలి. కీర్తన 119, బైబిల్‌లోని అతి పెద్దదైన అధ్యాయం, ఒక దేవుని ఆరాధికుడు, ఆయన ధర్మశాస్త్రమంత ఆనందిస్తాడని వివరిస్తుంది. దేవుని ప్రేమించు ఏ వ్యక్తియైన తన హృదయం మారి, దేవుని చిత్తమునకు అనుగుణముగా ఉండునట్లు ప్రార్థిస్తాడు. దేవుని ప్రేమించని ఏ వ్యక్తి కూడా దేవుని సంతోషపరచడం అసాధ్యము.

దేవుని వాక్యము వెలుగైయున్నది. అపొస్తలుడైన పేతురు లోకము ఆత్మీయ అంధకారము ఉందని, దేవుని వాక్యము వెలుగైమనలను నడిపిస్తుందని తెలియజేస్తున్నాడు. (2పేతురు 1:19-21, కీర్తన 119:105) మనము వెళ్ళి మార్గమును చూపించుటకు అది వెలుగనైయున్నది. ఒక వ్యక్తి ఎన్నడు కూడా దేవుని వాక్యమునకు వ్యతిరేకముగా ఉన్న ఆలోచనలు గాని భావాలను గాని అనుసరించకూడదు. బైబిల్ తప్పు అని చెప్పు ఏ విషయమైనను చేయమని ఏవ్యక్తిని పరిశుద్ధాత్ముడు నడిపించడు.

> "క్రీస్తు తన అపొస్తలులు భూమి మీద ఉన్న సమయంలో ఏ వ్యక్తి గాని, సంఘములోని ఏ వ్యక్తిగత మనిషికి గాని, సమాజంలోని ఏ సమూహానికి గాని అది ఏమైనప్పటికి పవిత్ర లేఖనాలలో మిక్కిలి పరిపూర్ణమైన విధానంలో రక్షణకు అవసరమైన, సంపూర్ణమైన ప్రేరణ ఇవ్వబడలేదని మేము నొక్కి వక్కాణించగలము".
>
> (James Arminius, "Disputation on the Perfeetion of the Scriptures")

దేవుని యొక్క వాక్యము మన ఆత్మీయ ఆహారము, మంచి ఆహారము, ఆరోగ్యమునకు సూచన మరియు ఒక పిల్లవాడు పాలు కొరకు ఆశపడునట్లుగా ఒక క్రైస్తవుడు దేవుని వాక్యము కొరకు ఆశపడుతుండవలెను. (1పేతురు 2:2) ఒక పిల్లవాడు ఆహారము తినుట నేర్చుకొనునట్లుగా, ఒక పరిపక్వత చెందే క్రైస్తవుడు దేవుని సత్యమును ఎక్కువగా అర్థముచేసుకొని, నిర్ణించుకొనుటకు సామర్థ్యము కలిగినవాడు కావలెను. (1కొరింథి 3:2) ఒక క్రైస్తవుడు అనుదినము తనకుతాను ఆత్మీయంగా ఎదుగుటకు దేవుని వాక్యమును భుజింపచేసుకోవలెను.

బైబిల్ సాతానుకు వ్యతిరేకముగా మనకు కాపుదలైయున్నది. పరిశుద్ధాత్ముడు మన కొరకు దేవుని వాక్యమనే ఖడ్గము ఉపయోగించగా, మనకు మనము ఆత్మీయ సర్వాంగకవచము దరించుకొనునట్లు ఎదగవలెను (ఎఫెసీ 6:17). యేసు సాతాను యొక్క శోధనలకు లేఖనాలతో సమాధానము ఇచ్చాడు (మత్తయి 4:3-4).

సత్యమైయున్న దేవుని వాక్యము మన స్పందనకు పిలుపునిస్తుంది. యేసు దానిని విత్తువాని విత్తనముతో పోల్చినాడు. కొన్ని విత్తనాలు ఫలింపలేదు ఎందుకనగా నేల సరిగ్గా సాగుచేయలేదు. అలాగే మనము బైబిల్‌ను చదవగా దాని సత్యమునకు స్పందించి, మన జీవితంలో తన వాక్యం చేత ఫలములు తెచ్చుటకు దేవునికి ప్రార్థించాలి.

**ఎందుకనగా బైబిల్ దేవుని యొక్క వాక్యం......**

అది ఎప్పటికి కాలము చెల్లదు లేక అసందర్భముగా ఉండదు. అది అన్ని సమయాలలో, అన్ని స్థలాలలో ప్రజలందరికి అన్వయింపబడుతుంది.

దేవుని చిత్తమును నెరవేర్చుటకు ఇది ఒక మార్గదర్శి, దేవుడు ఎన్నడు తన మనస్సు మార్చుకోడు తనకు తాను వ్యతిరేకము కలిగియుండడు.

దేవుడు మన సృష్టికర్త మన నిర్దేశము కొరకు ఈ లేఖనాలు ఇవ్వబడినవి, వాటిని మనము మన మార్గదర్శకాలుగా పొందుకుంటే మన జీవితం బాగుటుంది.

మన రక్షణకు అవసరమైన వాటన్నింటిని తెలుసుకొనుటకు దేవునితో సంబంధములో నడుచుటకు అంతయు దానిలో పొందుపరచబడియున్నవి.

సంఘము యొక్క సంప్రదాయం నుండి, పాస్టర్లు మనము నేర్చుకున్నప్పటికి, ఏ ఆలోచన కూడా లేఖనాలకు వ్యతిరేకముగా అంగీకరించకూడదు ఎందుకనగా అది అంతిమ అధికారం కలిగినది.

దేవుని వాక్యమును మన అవగాహణ కొరకు పరిశుద్ధాత్ముడు వెలుగింపు నిచ్చి, దానికి విధేయత చూపునట్లు నిర్దేశిస్తాడు.

(?) దేవుడు ఇంకా మాట్లాడుచున్నాడు గాని బైబిల్‌కు ఏవైన జతపరచుటకు ఆశించవచ్చునా?

**బైబిల్ ముగించబడిందా?**

కడమ అపొస్తలులు మరణించిన కాలము నుండి బైబిల్ ముగింపబడిన గ్రంథమని సంఘము యోచించింది. సంఘము కేవలం కొన్ని వ్రాతలను ఎంపిక చేసుకొని లేఖనాలని పిలువలేదు, అయితే రూఢియైన వ్రాతలు దేవునిచేత ప్రేరేపించబడినవని, ఆ లేఖనాలే అధికారము కలిగినవని వారు గుర్తించారు. ఆ లేఖనాలు యోగ్యమైనవని వాటి తరువాత వచ్చిన వ్రాతలు యోగ్యమైనవి కాదని తీర్మానించారు.

ఇశ్రాయేలీయులు పాతనిబంధన గ్రంథములను లేఖనాలుగా కలిగి భద్రపరచగా, వాటిని సంఘం వ్రాతలుగా వుంచింది. క్రొత్త నిబంధన లేఖనాలను క్రింద యోగ్యతలతో గుర్తించింది. అపొస్తలుల చరిత్రతో ముడిపడియున్నవి, స్వీయ ధృవీకరణ నాణ్యత, ఏకగ్రీవ సంఘ అంగీకారం, పాతనిబంధన యొక్క గౌరవప్రదమైన ఉపయోగం, మత విశ్వాసాల నిరోధకతకు ఉపయోగం.

దేవుడు ఇంకా మాట్లాడిన గాని బైబిల్‌కు యిప్పుడు కొంత జతపరచవచ్చునా ?

వాస్తవిక లేఖనాలకు కలుపుటకు నూతన రచనలు యోగ్యతలకు తగిన విధంగా ఉండవు కనుక అది సాధ్యముకాదు. ఉదాహరణకు నూతన రచనలు అపొస్తలులతో జతపడవు, ఎందుకంటే వారిప్పుడు మనతో లేరు. ప్రపంచ వ్యాప్తముగా ఉన్న సంఘంచేత ఏ నూతన రచనలు అంగీకరించబడవు.

లేఖనాలు, రక్షణకు, క్రైస్తవ జీవనమునకు చాలినది మరియు సంపూర్ణమైనది. (1తిమోతి 3:14-16). లేఖనాలకు జతపరచుటకు ఏ విధమైన అవసరమును, ప్రాముఖ్యతను లేదు ఎందుకంటే మనకు అవసరమైన వన్నియు అందులో ఉన్నవి. దేవుడు ప్రత్యక్షపరచుకున్న దానిలో సమయం హెచ్చించి అధ్యయనం చేయుటకు బదులుగా నూతన ప్రత్యక్షత పొందుకొనుటకు ఎవరైన ప్రయత్నిస్తుంటే వారు తప్పుడు బోధల నుండి భద్రత అవసరతను కనుగొనాల్సిందే.

క్రిందనున్న సమచారము అనేక విధములుగా వివరించ బడుతుంది.

**త్రోసిపుచ్చవలిసిన తప్పులు - నివారించవలసిన లోపాలు**

బైబిల్ అధికారం రాజీపడింది.

మీ అంతిమ అధికారం ఏమిటి? అనేక మంది క్రైస్తవులు బైబిల్ వారి అధికారం అని చెప్పుతారు గాని ఎక్కువ వారి సొంత భావాలనే సహజముగా నమ్ముతారు. ఒక వ్యక్తి ఒక్క క్రియా తప్పేమికాదంటాడు ఎందుకనగా అది తప్పు అని అతడు భావించుట లేదు. ఇంకొక వ్యక్తి ఒక క్రియ పర్వలేదు అంటాడు ఎందుకంటే అతడు అది చేసినప్పుడు అవమానంగా భావించాడు. ఈ విధంగా చెప్పు వ్యక్తి అంతిమ అధికారము బైబిల్‌కు బదులుగా తన భావాలే ఎక్కువ.

కొన్ని సమయాలలో ప్రజలు యితరుల చేత ప్రభావం చేయబడతారు కాబట్టి బైబిల్‌ను ప్రధానముగా తీసుకోరు. లేఖనాలలో ఒక ఆజ్ఞ ఉంది అదేమనగా అనేకమంది క్రైస్తవులని చెప్పుకుంటూ బైబిల్‌కు విధేయత చూపించరు అని చెప్పుతుంది. వారు ప్రసిద్ధిగాంచిన క్రైస్తవ్యమును అనుసరిస్తున్నారు. బైబిల్‌పరమైన క్రైస్తవ్యం ప్రసిద్ధిచెందినది కాదని గుర్తుంచుకోవాలి.

**బైబిల్‌ను పరిమితి ఉద్దేశంతో అధ్యయనం చేయుట**

సిద్ధాంతమునకు బైబిల్ ప్రధానమైన సాధకం. సిద్ధాంతపరమైన వాదనలకు అదే అంతిమ అధికారం కలిగినది. ఏమైనప్పటికి ప్రజలు వారి సిద్ధాంతాలకు నిరూపణలు కనుగొనుటకు బైబిల్ అధ్యయనం చేసినప్పుడు సమస్య

ఉంటుంది. బైబిల్‌ను వారు ఆత్మీయ ఆహారం కొరకు ఉపయోగించరు. ఇతరుల తప్పులను ఎలా చూపించాలనే దాని గురించే వారి ఆలోచన. మన బోధన లేఖనాలతో వృద్ధిచేస్తూ, కాపాడడం మనకు మంచిది. అయితే దాని కొరకే మనము బైబిల్‌ను ఉపయోగిస్తున్నట్లయితే దేవునితో మన వ్యక్తిగత సంబంధము కొరకు ఉపయోగించుట వలన వచ్చు ఆనందమును మనము కోల్పోతాము.

కొంతమంది ప్రోత్సాహకరమైన భావనను ఉద్దేశించి మాత్రమే బైబిల్‌ను చదువుతారు. బైబిల్‌ను చదివే ఉద్దేశం, పశ్చాత్తాపము, సరిచేయడముతో కలుపుకొని చదవవలసిన అవసరమున్నది. బైబిల్ యొక్క ఆజ్ఞలను మనము విడిచిపెట్టకూడదు, మనము బాగుగా వుండునట్లు వాగ్దానాల కొరకు చూడవలెను దేవుడు ఒకవేళ ఈ రోజున నిన్ను సరిచేసి, మారుమనస్సు కలిగించాలనుకుంటూ ఉండవచ్చును.

క్రిందనున్న సమాచారము అనేక విధములుగా వివరించబడుతుంది.

**అబద్ధబోధల యొక్క లోపాలు**

కొన్ని మతపరమైన గుంపులు బైబిల్ నమ్ముతారు గాని అంతిమ అధికారం వేరొక దానిని కల్పిస్తారు. వారు కలిగియున్న ప్రత్యేక క్రమము లేక ప్రత్యక్షతను ఉపయోగించి బైబిల్‌ను వివరించుటకు ప్రయత్నిస్తుంటారు. వారి ప్రధాన బోధనలు బైబిల్ నుండి నిరూపించబడినవి కావు.

బైబిల్‌కు అదనముగా మరొక పుస్తకమును వారు కలిగియుండి లేఖనాలుగా వారు ఉపయోగిస్తారు. బైబిల్ యోగ్యమైనది కాదు ఎందుకనగా అది అనువదించినప్పుడు, నకలు చేసినప్పుడు లోపాలు ఉన్నాయంటారు.

ఈ ఆలోచనలన్ని కూడా బైబిల్ దేవుని వాక్యముగా సంపూర్తికాలేదని చెప్పబడుతుంది. అట్టి వారికి అంతిమ అధికారం మరొకటిగా ఉంటుంది.

తరగతిలోని విద్యార్థులందరు కలసి కనీసం రెండుసార్లు "విశ్వాసాల యొక్క అంశమును" చదవవలెను.

**"విశ్వాసాల యొక్క ప్రతిపాదన"**

బైబిల్ దేవుని వాక్యమైయున్నది. దేవుడు రచయితలను ప్రేరేపించగా, వారు లోపాలు లేకుండా వ్రాశారు. పాపము నుండి రక్షింపబడుటను, దేవునితో సంబంధములో నడుచుటను తెలుసుకొనుటకు అవసరమైనదంతయూ బైబిల్‌లో వుంది. మన బోధకు ప్రధానమైన ఆధారమును మరియు అంతిమ అధికారం గలది బైబిలే. క్రైస్తవులు దేవుని బాగా తెలుసుకొనుటకు ఆత్మీయంగా ఎదుగుటకు మార్గము నిర్ధేశించుటకు అనుదినము బైబిల్ అధ్యయనం చేయవలెను.

క్రింద ఇవ్వబడిన లేఖనాలను ప్రతి విధ్యార్థి ఆజ్ఞాపించబడి, తరువాత తరగతికి వచ్చే ముందు, ఆ వాక్యభాగమును చదివి ఈ పాఠమునకు సంబంధించి ఆ వాక్యభాగము ఏమి చెప్పుతుందో ఒక పేజిలో వ్రాయవలెను.

**అసైన్‌మెంట్ వాక్యభాగాలు**

| | | |
|---|---|---|
| కీర్తన 119:33-40, | సామెతలు 30:5-6 | మత్తయి 5:17-19 |
| కీర్తన 119:129-136, | ప్రకటన 22:18-19, | 2తిమోతి 3:15-17 |
| 2పేతురు 3:15-16. | | |

ఈ కోర్సు జరిగే సమయంలో కనీసం ఏడు సార్లు ఒక విధ్యార్థి ఒక పాఠమును గాని లేక ఒక పాఠములోని భాగమును గాని, తరగతిలోని వారికి కాకుండా యితర ప్రజలకు బోధించవలెను. ఆ బోధన సంఘములోగాని, గృహములోని బైబిల్ ధ్యాన సమయంలోగాని, లేక ఏ ఇతర కూడికలోనైన జరిగించవచ్చును. ఈ అవకాశాలను కల్పించుట, విధ్యార్థుల బాధ్యతే.

**దేవుని పుస్తకము**

**అధ్యయనం కొరకు ప్రశ్నలు**

1. సాధారణ ప్రత్యక్షత అనగానేమి?
2. అసాధారణ (ప్రత్యేక) ప్రత్యక్షను దేవుడు ఏ రూపంలో ఇచ్చాడు?
3. అసాధారణ (ప్రత్యేక) ప్రత్యక్షత ద్వారా బయలుపరచబడి సత్యాలేమిటో అవి సాధారణ ప్రత్యక్షత చేత బయలుపరచబడలేదు.
4. బైబిల్ దానికదిగా ఏమని వాదిస్తుంది?
5. బైబిల్ నిజముగా దేవుని వాక్యమని చూపించు ఆరు కారణాలేమిటి?
6. ఎందుకు బైబిల్ "ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పు దిద్దుటకును, నీతియందు శిక్ష చేయుటకు ప్రయోజనకరమై యున్నది?
7. బైబిల్ ప్రేరణ గురించి ఏ వివరణ ఇస్తుంది, ఇది రచయితలు లోపము లేకుండా వ్రాయుటకు భద్రపరిచారని నిశ్చయత నిస్తుంది?
8. దేవుడు ప్రేరణకు ఉపయోగించిన వివిధ పద్ధతులేమిటి?
9. బైబిల్ ప్రేరేపించబడినదనగా అర్థమేమి?
10. బైబిల్ మోసపూరితమైనది కాదని అనగా అర్థమేమి?
11. బైబిల్ లోపరహితమైనదనగా అర్థమేమి?

# 2. దేవుని యొక్క గుణములు

**ముఖ్యాంశాలు**

ఈ పాఠము ముగిసే సరికి విద్యార్థి అర్థం చేసుకొని వివరించగలగాలి.

1. ఒక వ్యక్తికి దేవునిని గూర్చిన అవగాహన ఎందుకు ప్రాముఖ్యం
2. దేవుడు సృష్టికర్తయై ఉన్నాడు అనే సత్యము. వేరే వారి నుండి ఎలా వేరుగా చేస్తుంది.
3. దేవుని గుణములు, ఆయన సొంత వ్యక్తిత్వం కలిగి ఉన్నాడు అనుటలో అర్థము ఏమి?ఆత్మ, నిత్యుడు, త్రిత్వము, సర్వశక్తిమంతుడు, సర్వవ్యాపి,మార్పు లేనివాడు అన్నీ ఎరిగిన వాడు, పరిశుద్ధుడు, నీతిమంతుడు, ప్రేమించేవాడు.
4. ఆయనతో మనము సంబంధం కలిగి ఉండుటకు ఆ దేవుని ప్రతి గుణము మనకు ఎలా ప్రాముఖ్యము.
5. సర్వోన్నతుడైన దేవునిని గూర్చి బైబిల్ అభిప్రాయము
6. దేవునిని గూర్చి నమ్మకాల యొక్క ప్రతిపాదన.

–ఆరాధన యొక్క విధానమును విద్యార్థులు అపార్థంచేసుకోకుండుటకు ఈ పాఠము యొక్క ముఖ్య ఉద్దేశము.

**దేవుని గుణములు**

**ముద్రించబడిన బోధనా సమాచారము**

గత పాఠమును పరీక్ష పెట్టిన తరువాత, ముఖ్యాంశాలను ప్రశ్నలు అడుగుటద్వారా జ్ఞాపకం చేసుకోలెను. ఆ తరువాత క్రింద ఇవ్వబడిన భాగములోకి వెళ్ళాలి. యెషయా 40వ అధ్యాయమును కలసి చదువవలెను, దేవునిని గూర్చి ఈ భాగము ఏమి చెపుతుందో సంభాషించాలి.

ఇప్పుడు అందరు కలసి సమాచారాన్ని చదువండి నీవు(?) గుర్తును చూచినప్పుడు ప్రశ్నను అడిగి సమాధానమును చర్చించుకోవలెను ఎప్పుడైతే పుస్తకం యొక్క గుర్తును చూస్తావో ప్రవచనమును చూసి చదువవలెను.

**(?)** ఒక విషయం అయినప్పటికి కానప్పటికి దేవునిని గూర్చిన భావన ఒకవ్యక్తి ఎందుకు కలిగి వుంటాడు. దేవుడు ఎవరు? ఎ.డబ్లు. టోజర్ ఈ ప్రశ్న యొక్క ప్రాముఖ్యతను చూపించినాడు. దాదాపుగా దేవునిని గూర్చిన ఆలోచనలును క్రైస్తవ నైతికత అనేది పట్టుకొనుటలో తప్పిపోయినది అనే చెప్పుకోవాలి.

సమరయుల ఆరాధనను గూర్చి వారు ఎవరిని ఆరాధిస్తున్నారో అనే సమస్యను యేసుప్రభువు సమరయ స్త్రీతో చెపుతున్నాడు. ఏ వ్యక్తి అయినా దేవుని యొక్క భావన విషయంలో ఒక వ్యక్తిత్వాన్ని ఆలోచనను కలిగి ఉంటాడు. దేవునిని గూర్చి ఒక వ్యక్తికలిగి యున్న భావనే మతమునకు పునాది. దేవునిని గూర్చి తప్పు అభిప్రాయము కలిగి ఉండుట కన్నా భయంకరమైన విషయం మరి యొకటి లేదు.

దేవునిని నిర్వచించుటకు నీవు ఎలాంటి పోలికలు తీసినా అవి ఎన్నిటికి సరిపోవు. ఎందుకంటే తాను మన ఆలోచనలకు పైగా ఉన్నతుడుగా ఉన్నాడు. పరిశుద్ధ గ్రంథము కూడా దేవునిని గూర్చి సరియైన నిర్వచనం ఇవ్వలేకపోయింది. కాని అన్ని చోట్ల తాను ఉన్నట్లుగా తనశక్తి కనపడుతున్నది. ఆదికాండము దేవుడు భూమిని ఆకాశములను ఏవిధంగా కలుగజేసినాడో తెలియజేస్తుంది. మరల సూర్యుడు, చంద్రుడు, నక్షత్రములు, ప్రపంచములు, జంతువులు, చివరికి మానవులను కూడా ఏవిధంగా సృష్టించాడో తెలియజేస్తుంది. పరిశుద్ధ గ్రంథములోని మొదటి పాఠము స్పష్టంగా చెప్పునది ఏమనగా వీటన్నిటి సృష్టించినది దేవుడే అని అయితే ఆ దేవుడు వీటన్నిటిని అనగా కలిగి ఉన్న వాటన్నిటికి భినముగా ఉన్నాడు ఆయన ఈ సృష్టిలో ఒక భాగంకాదు.

అయితే పరిశుద్ధ గ్రంథములో ఇతర ప్రకటనలు దేవునిని గూర్చి ఈ విధంగా ఉన్నాయి. వేద పండితులు దేవుని గుణములను గూర్చి జాగ్రత్తగా లేఖనములలో పొందుపరచారు. వీటిని మన అసంపూర్ణమైన జ్ఞానముతో అర్థం చేసుకోలేము. అయినప్పటికి ఎ.డబ్లు టోజర్ ఈ విధంగా జ్ఞాపకం చేస్తున్నాడు, వాటిని గూర్చి మన భక్తిగల జ్ఞానమును బట్టి మనము తెలిసికొనుటకు క్రైస్తవుడు మృదువుగానో, గమనించు వానిగా ఆత్మీయ సాధనకలిగి ఉండాలి. అయితే ఇవ్వబడిన దేవుని గుణమును పరిగణలోనికి తీసుకుందాం! అవి అన్ని ఆయనను గూర్చి పరిశుద్ధ గ్రంథములోని ప్రత్యక్షతలపై ఆధారపడి ఉంటుంది. దీని కారణంగా అవి అన్నియు సత్యమని మనకు అర్థమగుచున్నది.

**దేవుని యొక్క కొన్ని గుణములు**

మనము దేవుని గుణములు అన్ని చెప్పుకోవటం లేదు, కాని ఏమేమి చెప్పుకుంటున్నామో అవి అన్ని చాలా ప్రాముఖ్యమైనవి.

**(?)** ఏమేమి గుణముల చిట్టాను నీవు చెప్పగలవు?

**దేవుడు వ్యక్తియై యున్నాడు, అనగా ఆయన వాస్తవము**

సొంత ఇష్టము, జ్ఞానము, మనోభావము కలిగి జీవించే వ్యక్తి. ఆయన ప్రకృతిలోని ఏదో ఒక వ్యక్తి లేక ఆకారములేని ఆకర్షణగా లేదు. ఆయన సృష్టించగలడు, పని చేయగలడు తెలిసికొనగలడు, ఇష్టాలు గలవాడు మాట్లాడగలడు ప్రణాళికలు వేయువాడు.

(?) దేవుడు ఒక వ్యక్తి కానట్లయితే మనకు ఏమి వ్యత్యాసాన్ని కలిగిస్తుంది?

ఆయన ఒక వ్యక్తిగా ఉండుట ద్వారా ఆయనతో సంబంధంను కలిగి ఉండుటకు సాధ్యమౌతుంది. ఒకవేళ ఆయన ఒక వ్యక్తి కాకపోతే మనము ఆయనకు ప్రార్థన చేయలేము. అలాగే ఆయనను సంతోషపెట్టుట, సంతోషపెట్టకపోవుట జరుగదు.

**దేవుడు ఆత్మయై ఉన్నాడు**

ఆయనను ఆరాధించువారు ఆత్మతోను సత్యముతోను ఆరాధించవలెను. (యోహాను 4:24) ఆత్మ సంబంధమైన సంభాషణ మరియు ఆరాధన ఈ ఆత్మనే కలిగిస్తుంది. ప్రార్థన ఆరాధన అనేవి భౌతికమైన సమాచారం మీద ఆధారపడదు మరియు భౌతిక స్థాయి మీద, కార్యక్రమముల మీద కట్టడముల మీద ఆధారపడి ఉండదు. ఇవ్వన్ని ఆరాధన చేయుటకు దాని పై దృష్టి ఉంచుటకు ఉపయోగపడతాయి, కాని ఆరాధన వాటిపైన ఆధారపడదు.

ఆయన ఆత్మయై ఉండుట ద్వారా మనము ఈ భౌతికమైన ఏ ఆకారము మీద మన దృష్టి ఉండకుండా సహాయపడుతుంది. (నిర్గమా 20:4-6) దేవుడు ఆత్మ కనుక మనకు అదృశ్యుడుగా ఉంటున్నాడు (1తిమోతి 1:17) అయితే తాను ఎవరినైతే కనిపించాలను కుంటాడో వారికి మాత్రం కనిపిస్తాడు. (ఆది 18:1, యెషయా 6:1) ఎందుకనగా దేవునిని గూర్చి మనకున్న అవగాహన చాలా పరిమితమైనది. ఒక వేళ ఆయన మనకు కనపించినా, ఆయనను మనము సంపూర్ణముగా చూసినాము అని చెప్పలేము. (యోహాను 6:45, యోహాను 1:18, నిర్గమా 33:20).

**నిత్యుడైన దేవుడు**

ఆయన లేని రోజు అంటూ లేదు మరియు ఆయనలేని రోజంటూ ఉండబోదు, దేవునికి ఆది అంతము లేదు ఆయన మనకు తెలియజేసిన పేరు నేను ఉన్నవాడను (నిర్గమా 3:14) మరలా యోహాను ద్వారా కూడా ఈవిధంగానే తెలియపరచుకున్నాడు. "నేనే" ఇప్పుడు, ఇంతకు ముంద, ఉండబోవు వాడను కూడా నేనే, సర్వశక్తిగల దేవుడను (ప్రకటన 1:8) నిత్యత్వము నుండి, నిత్యత్వముకు ఆయనే దేవుడు, కొన్ని మతములు వారి దేవుళ్ళు ఎప్పుడు జన్మించారో అనే దాని విషయమై చాలా గందరగోళంలో ఉంటారు, కాని నిజమైన దేవుడు నిత్యుడైనవాడు.

**దేవుడు త్రిత్వము**

పరిశుద్ధ గ్రంథములో దేవుడు ఒక్కడే అనే మాట నుండే త్రిత్వం అనేది వచ్చింది. అయినప్పటికి ఆ ఒక్క దేవునిలో ముగ్గురు వ్యక్తులను చూడగలం. ఒకే ఒక దేవుడు కాని మూడు వ్యక్తిత్వ స్వభావాలు కలిగి ఉన్నాడు. ఒకవేళ త్రిత్వం అనేది మనకు అర్థం కానప్పటికి, కారణం లేనిది కాదు. అయితే మనము మూడు ఉన్నాయి అయితే ఒక్క అని చెప్పుట లేదు. దేవుడు ఒక్కడే ముగ్గురు వ్యక్తులుగా ఉన్నాడు, ఎందుకంటే తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్మ ఒకేవ్యక్తి ముగ్గురు కలిసి ఉన్నారు. దైవత్వాన్ని కలిగి ఉన్నారు. వీరి ముగ్గురిని దేవునిగా పిలుస్తూ, ఆరాదించవచ్చు.

**దేవుడు సర్వశక్తిమంతుడు**

ఆ దేవుడు తనకు ఇష్టమొచ్చినవి చేయగల సమర్థుడు. మన దేవుడు ఆకాశంలో ఉన్నాడు, తాను సంతోషించిన దెల్లా ఆయన చేస్తాడు (కీర్తన 115:3) అయితే తన పరిశుద్ధ స్వభావానికి వ్యతిరేకముగా ఉన్నది తప్ప తాను వాగ్దానము చేసిన ప్రతిదీ తాను చేస్తాడు. దేవునికి అసాధ్యమైనది సవాలుగా నిలిచేదేది ఏదీ లేదు. దేవుడు సర్వశక్తిగల దేవుడైయున్నాడు. (ప్రకటన 19:6).

(?) దేవుడు సర్వశక్తిగలవాడు అనుటను బట్టి మనకు కలిగియున్న వ్యత్యాసం ఏమిటి?

అది మనకు ఎంతో ప్రోత్సాహకరమైనది. మన సమస్యల మధ్యలో ఉన్నప్పుడు వాటిని తీర్చుటలో ఆ దేవుడే సర్వశక్తిగలవాడు అని తెలుసుకోగలం. (ఎఫెసీ 3:20) పరిస్థితులు చేజారిపోయినప్పుడు కూడా వాటిని క్రమపరచి నెరవేర్చుటలో ఒక ప్రణాళిక కలిగి ఉన్నాడు. దేవుడు అన్ని స్థితులలో జోక్యం చేసుకోగలడని నమ్మకంతో ప్రార్థించగలం.

**దేవుడు సర్వవ్యాపి**

దేవుడు లేని స్థలమంటూ ఏమి లేదు. ఆయనకు తెలియకుండా ఏది జరుగదు. ప్రభువు సెలవిచ్చుచున్నాడు ఆకాశము నా సింహాసనము భూమి నా పాదపీఠము (యెషయా 66:1) ఆయన విశ్వానికే దేవుడై ఉన్నాడు. ఏ ప్రాంతములోనైన ఆయన శక్తి తక్కువకాదు ఆయన చూడకుండా ఎవరైనా ఏ దైనా దాయగలరా? నేను భూమ్యాకాశములను ఆవరించితినా (యిర్మీయా 23:24) దేవుడు మన పరిస్థితులను ఎరిగియున్నాడు అనుటకు ఇదే మన నమ్మకము మరలా ఈ విధంగా చెప్పబడినది దేవుని నుండి దాచబడినది ఏదీలేదు. మన పాపములు ఆయనకు మరుగై ఉండలేదు, అన్నీ ఆయన కనులకు తేట తెల్లమై ఉన్నాయి (హెబ్రీ 4:13).

అవధులు లేని వ్యక్తిత్వము గలవాడు ఉన్నాడని నేను నమ్ముచున్నాను, దీని కన్నా ఎక్కువైనది ఉన్నదని నేను అనుకోవటం లేదు. కాబట్టి ఒక దేవుడే అన్నిటికి తండ్రియై ఉన్నాడు. ఈ తండ్రి తనకు ఇష్టమైనవి మాత్రమే కాదు తాను ఎప్పుడైనా ఎక్కడైనా ఏ విధంగానైనా తాను ఇష్టపడునది చేయుటలో నిత్య అధికారం కలిగి ఉన్నాడని నేను నమ్ముచున్నాను. అది కూడా తన మంచితనమును బట్టి ఆయనలో భూమ్యాకాశములను, సృష్టించినాడు.
(John Wesley Letter to a Roman Catholic)

**మార్పులేని దేవుడు**

ఆయన దేవుడుగా మారిన సమయములేదు. ఆయన ఏనాడు మార్పుచెందే వాడుగా లేడు. (యాకోబు 1:17) అయితే కొన్ని మతాల వారు తమ దేవుళ్ళలో అభివృద్ధి ఉందని నమ్ముతారు కాని పరిశుద్ధ గ్రంథము ఈ విధంగా బోధిస్తుంది, దేవుడు తన ఉనికి యందేమి, స్వభావ విషయమేమి, తన ఉద్దేశాల విషయమేమి, ఎన్నడూ మార్పు చెందడు. (మలాకీ 3:6) ఆ దేవుడు ఎల్లప్పుడు నిజమైన దానినే ప్రేమిస్తాడు, తప్పును ద్వేషిస్తాడు మోషేకు ఉన్నవాడుగా ప్రత్యక్షమైన దేవుడు ఇప్పుడు, నిత్యత్వములో తన శక్తి విషయంలో, జ్ఞానము విషయంలో, పరిశుద్ధత విషయంలో, న్యాయము, మంచితనము సత్యముల విషయాలలో ఎన్నడూ మారడు. ఆయన ఎప్పుడూ ఒకే విధంగా ఉంటాడు ఆయన సంవత్సరములు మారవు (కీర్తన 102:27).

**దేవుడు సర్వజ్ఞాని**

తన నిత్యత్వము గూర్చి ఆయనకు తెలుసు, ఆయన నేర్చుకోవలసిన అవసరంలేదు, ఆయనకు అన్ని తెలుసు ఆయన ఎవరి దగ్గర నుండి ఏమి నేర్చుకోడు, మరియు ఆయనకు ఆలోచన చెప్పగలిగినవారు ఎవరూ లేరు. (యెషయా 40:13,14) ఆ దేవునికి భవిష్యత్తు తెలుసు కాబట్టి జరుగబోయేవాటి విషయంలో ఆయన ఎన్నడూ ఆశ్చర్యపడడు. (కీర్తన 139:4).

(?) దేవుడు సర్వజ్ఞాని అయిన కారణంగా మనకు కలిగే వ్యత్యాసం ఏమిటి?

దేవునికి అన్ని తెలుసు అనే విషయంలో ఆయన సర్వజ్ఞానియై ఉన్నాడు. ఈ విషయం సృష్టి చేయుటలోను మరిముఖ్యంగా రక్షణ కార్యం విషయంలో తెలుస్తున్నది. (కీర్తన 104:24, రోమా 11:33). ఎందుకంటే ఆయన అన్ని తెలుసుకోగలడు, అర్థం చేసుకోగలడు, ఆయనకు సరియైనది చేయుటయే తెలుసు. దేవుని యొక్క చిత్తము ఎల్లప్పుడు మంచిగా ఉంటుందని మన కందరికి తెలుసు. కారణం ఆయనకు ప్రతీ పరిస్థితి తెలుసు, ఒకకార్యం చేస్త తన ఫలితం ఏమిటో కూడా ఆయనకు తెలుసు.

**దేవుడు పరిశుద్ధుడు**

దేవుడు తనకు తాను పరిశుద్ధుడుగా నిర్వచించుకున్నాడు. యెషయా ప్రవక్త మరలా మరలా చెప్పుచున్నది ఏమనగా దేవుడు ఇశ్రాయేలు యొక్క పరిశుద్ధుడై ఉన్నాడు. అని ఆయన ముందు దూతలు పరిశుద్ధుడు పరిశుద్ధుడు అని ఎలప్పుడు పొగుడుతూ ఉన్నాయి. (యెషయా 6:3) ఆరాధనలో ప్రాముఖ్యమైన విషయము పరిశుద్ధతయే, దేవుడు పరిశుద్ధ నామమును సన్నుతించుడి ఎందుకనగా ఆయన పరిశుద్ధుడు (కీర్తన 99:3), ఆయన నైతికంగా పరిపూర్ణుడై యున్నాడు. ఆయన పనులన్నియు ఏ తప్పు లేకుండా మంచితనముతో నిండి ఉన్నాయి. దేవుని కృప లేకుండా ఆయన పరిశుద్ధ నామమును సేవించుట మానవునకు సాధ్యపడదు. (యెషయా 6:3) మనము కూడా ఆయనలా పరిశుద్ధులం కావలెనని ఆ దేవుడు కోరుకుంటున్నాడు. మిమ్మును పిలిచినవాడు పరిశుద్ధుడు కనుక మీరు కూడా మీ ప్రవర్తన యందు పరిశుద్ధులై ఉండుడి, ఎందుకనగా ఈ విధంగా వ్రాయబడి ఉన్నది నేను పరిశుద్ధుడను గనుక మీరును పరిశుద్ధులై ఉండుడి. (1పేతురు 1:15,16)

**దేవుడు నీతిమంతుడు**

దేవుని పనులన్నియూ ఎల్లప్పుడు సరియైనవే! ఆయన పనులన్నియూ ఆయన స్వభావం నుండి కలిగేవి (ద్వితీ 32:4) ఆయన తన మాటను ఎల్లప్పుడు నిలబెట్టు కుంటాడు, ఆయన అబద్ధ మాడడు. (సంఖ్యా 23:19, 2సమూ 7:28).

ఆయన నీతి ఆయన ధర్మము మీద ఆధారపడి ఉంటుంది. మనము ఇతరులకు ఆయన విషయంలో మన బాధ్యతలు నెరవేర్చాలి. ఆయన తన ధర్మశాస్త్రాన్ని న్యాయంగా నడిపిస్తుంటాడు, ఎవరైనా దానిని మీరితే తప్పక శిక్షిస్తాడు. దానికిలోబడిన వారికి బహుమానాలిస్తాడు, ఎవరైతే భాధించబడుచున్నారో వారిని ఆదరిస్తాడు, మరియు మనము తప్పు చేయకుండునట్లు మనకు హెచ్చరికలు కూడా చేస్తాడు. దేవుని న్యాయములన్నియూ నీతి కలవి (కీర్తన 19:9). ఆయన తన క్రియల ద్వారా వాటిని స్థిరపరుస్తున్నాడు (రోమా 2:16) మన మందరము క్రీస్తు యొక్క న్యాయపీఠము ఎదుట నిలబడవలసి యున్నది. (రోమా 14:10).

**దేవుడు ప్రేమయై ఉన్నాడు**

ఈ స్వభావము చాలా ప్రాముఖ్యము ఒకవేళ ఆలోచించండి, అన్ని తెలిసిన దేవుడు, సర్వశక్తిమంతునికి ప్రేమ లేకపోతే ఆయన నీతిమంతుడు, పరిశుద్ధుడైయుండి ఆయన మనలను ప్రేమించకపోతే? కాని ఆయన సర్వశక్తిమంతుడైనా, పరిశుద్ధుడైనా ఆయన మనలను ప్రేమిస్తున్నాడు. (లూకా 18:19). (కీర్తన 119:68) సాధారణంగానే దేవుడు తన సృష్టిని ప్రేమిస్తున్నాడు. (ఆది 1:22-28) ముఖ్యంగా మానవులను ప్రేమించి వారు ఎక్కడైతే సంతోషంగా సమాధానంగా ఉంటారో అదే వారిని ఉంచినాడు. (కీర్తన 8:4-6), (కీర్తన 23,36:5-16, 103) ఆయన ప్రేమించి సేవించు వారికి అన్నియు అనుకూలంగా మార్చుతాడు దీవెన కరంగా మార్చుతాడు, (రోమా 8:28) ఆయన కృప, కనికరము, దయ, మరియు సమాధానం అనే దీవెనను మనలను ప్రేమించి అనుగ్రహించినాడు. (నిర్గమా 34:6, ఎఫెస్సి 1:7, 2:4,5)

దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను కాగ తన అద్వితీయ కుమారునిగా పుట్టినవానియందు విశ్వాసముంచు ప్రతివాడు నశింపక నిత్య జీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను. (యోహా 3:16), మన చిన్నతప్పు, పాపము, తిరుగుబాటు సమయంలో తన కనికరముతో మనలను చేరుకున్నాడు, తన యొద్దకు రమ్మని మనలను పిలుచుచున్నాడు, ఆయన మన పాపముల నిమిత్తం ప్రాయాశ్చిత్తం చేసినాడు. (1యోహాను 2:2).

సిలువలో దేవుడు తన మనస్సును చూపించాడు. ఆ మనస్సు కనికరముతోను ప్రేమతోను నిండుకొని ఉన్నది. ఈ ప్రేమలో మనము ఆయనను ప్రేమించినాము అని కాదు ఆయనే మనలను ప్రేమించి మన పాపములకు ప్రాయశ్చిత్తముగా తన కుమారుని పంపించినాడు. (1యోహాను 4:10).

దేవుడు మనుష్యులలో వారి స్థాయిని, మంచితనమును, సామర్థ్యములచే ప్రభావితం కాక అందరిని ప్రేమించుచున్నాడు అందరిని క్షమిస్తున్నాడు. (రోమా 2:11) (యాకోబు 2:1-5). మనుష్యులు ఏమి చేసినా వారిని ప్రేమించి క్షమించుటకు సిద్ధముగా ఉన్నాడు. ప్రేమ, క్షమాపణ అనేవి దేవుని పిల్లలకు గుర్తులు. (మత్తయి 5:43-45).

> ప్రభువా నీవు మీ నిమత్తం మమ్మును చేసుకున్నావు నీలో విశ్రాంతి పొందు వరకు మేము విశ్రాంతి పొందక యున్నాము

దేవుడు మనలను తన స్వరూపమందు సృష్టించుకున్నాడు. మనము పరిమితము గలవారమైనప్పటికి ఆయన అపరిమితుడు ఆయన సృష్టిలో అన్నిటి కన్నా మనమే ఆయనలా ఉన్నాము. మనము ఆయనను తెలిసికొని, ప్రేమించి, ఆరాధించునట్లు మనలను రూపుదిద్దినాడు. ఆయన తన కొరకు మనలను చేసుకున్నాడు. అగస్టీన్ ఈ విధంగా మనకు గుర్తుచేస్తున్నాడు. మనము ఆయనలో విశ్రాంతి తీసుకునేంతవరకు మనమే విశ్రాంతి లేదు. దానికి వ్యత్యాసంగా ఈ భౌతికమైనవి అన్నీ ప్రాముఖ్యం కాదు, ఆయన విలువ నిచ్చేది మన పవిత్రతకు మాత్రమే దేవునిలోనే మనము తృప్తి పొందగలము అన్నిటికన్నా ఎక్కువగా ఆయన కృపను బట్టి మనము ఆయనను ఆరాధించగలము. ఆయనను మన పరలోకపు తండ్రిగా విశ్వాసముంచి, మన ప్రతి విషయాలలో ఆయన చిత్త ప్రకారం చేయాలి.

(?) ఆరాధన చేయుటకు చర్చి భవనము అవసరమా?

**తప్పులను నివారించుట : ప్రాముఖ్యమైన ఆరాధన విధానంలో అపార్థం**

దేవుడు ఆత్మయైయున్నాడు, మరియు ఆయనను మన ఆత్మలో ఆరాదిస్తాము. అనగా భవనము, కుర్చీ, బల్లలు, వాయిద్యములు అంత అవసరం కాదు. అనగా భౌతికమైన పనులు, మోకరించుట, పాడుట, చదువుట ఇవేవి లేకుండా మను దేవునిని ఆరాధించ గలము.

కాని ఆరాధానా విధానములో కొన్ని ఆరాధించుటకు అవసరం లేనప్పటికి అవి ప్రాముఖ్యము. ఎందుకంటే మనము భౌతికంగా శరీరముతో ఉన్న మనుష్యులంగా ఈ లోకంలో జీవిస్తున్నాము. మనము ఆరాదించుటకు ఒక విధానం అవసరం.

ఎందుకంటే మనకు విధానము కావాలి కాబట్టి దేవుడే కొన్ని మార్గములను చూపించినాడు. పాతనిబంధనలో దేవాలయపు విధానము నిచ్చినాడు క్రొత్త నిబంధనలో బాప్తిస్మము, ప్రభురాత్రి భోజనం, పాడుట, బహిరంగ ప్రార్థన మరియు లేఖనములు చదువుట ద్వారా విధానాలు లేక మార్గాలు ఉన్నాయి.

పరిశుద్ధ గ్రంథము కూడా ఆరాధించు విధానంలో వాడుతుంటాము కొంతమంది ఆరాధించే విధానానికి ఇష్టపడతారు. ఈ విధానంలో ఆరాదించుటే సత్యమని నమ్ముతారు. వారు వారి ఆరాధనను నిజంగా తెలియజేయనప్పటికి వారి ఆరాధనా రీతిమారదు మరి కొందరూ హద్దులు లేకుండా ఆరాధనా విధానం మారుతుంది అని నమ్ముతారు. మనము మన ప్రేమను, గౌరవాన్ని తెలియజేయుటకు ఆరాధన రీతి అవసరమని తెలుసుకోవాలి. ఆ విధానం ఆరాధనను నెరవేర్చుచున్నట్లయితే అంతకన్నా మంచి విధానం లేదని నమ్మాలి.

ఈ క్రింది పెట్టెలో ఉన్న సమాచారమును తరగతిలో ఉన్న ఒక విద్యార్థిచేత వివరణ ఇప్పించాలి.

**దేవుడు సార్వభౌముడు**

దేవుడు, అధికారమును, శక్తిని కలిగి వున్నాడు, ప్రపంచాధిపతిగా తాను అనుకున్నదెల్లా నెరవేర్చగలడు. (కీర్తన 115:3, కీర్తన 135:5-6)

ఆయన ప్రతిదీ తన చిత్తప్రకారంగా చేస్తాడు, ఎవరికి విధేయుడు లేక అప్పజెప్పవలసిన అవసరంలేదు. (ఎఫెసీ 1:11) ఆయన అనుకున్నదల్లా జరుగుతుంది. ఆయనను ఆపువారు గాని, ఏ పరిస్థితి ఆయనకు అసాధ్యము కాదు (యెషయా 46:9-11) అధికారులను కూడా తన స్వాధీనములో ఉంచుకొని తాను అనుకున్నప్పుడెల్లా ఆధీనంలోకి తీసుకోగలడు. (ఆది 50:20, అపో 27-28).

కాని దేవుడు మనుష్యులకు సొంతంగా నిర్ణయం తీసుకునే స్వాతంత్ర్యమును ఇచ్చినాడు. వారు మంచి లేక చేడును దేనినైనా కోరుకునే అవకాశం వారికే ఇచ్చినాడు, దేవునికి లోబడుట లేక లోబడకపోవటం అనే నిర్ణయం కూడా తీసుకోవచ్చు మొదటి నుండి తాను ఎంచుకొనుటకు స్వాతంత్ర్యము నిచ్చినాడు అయితే కొందరు మంచిని ఎన్నుకున్నారు మరి కొందరు పాపము చేయుటకు కోరుకున్నారు.

లోకంలోని మిలియన్ ప్రజలు తమ కిష్టమొచ్చిన మార్గములు ఎన్నుకొను చుండగా, దేవుడు వారందరికి ప్రభువుగా ఉండి తన కార్యాలను ఎలా నెరవేర్చుకో గలడు?

సృష్టిలో ఉన్న ప్రతి ఒక్కరు తమకు ఇష్టమొచ్చిన మార్గములను ఎన్నుకొనుట దేవుని చిత్తము, అనగా దేవుడు వారి ఇష్టాలను ఈయన ఒక్కడే కోరుకోడు. అనగా వారు చేయు వాటికి ప్రతి ఫలము కూడా పొందవలసి ఉంటుంది. అలా కాకపోతే వారు సరియైన నిర్ణయాలు తీసుకోరు. ఏదో ఒక విధంగా వ్యక్తి యొక్క ప్రతి ఫలాన్ని నియంత్రించినట్లయితే ఏ పాపము ఫలముగా రాదు. అప్పుడు ఆ వ్యక్తి పాపమును కోరుకునే అవకాశం ఉంటుంది.

న్యాయవంతుడైన దేవుడు నిజమైన న్యాయం కలవాడు. ఎందుకనగా ప్రజలు తాము ఇష్టప్రకారంగా చేసిన తప్పులకు తీర్పు నిస్తున్నాడు. (ప్రకటన 20:12-13) దేవుడు ప్రతి క్రియని స్వాధీనంలోకి తీసుకున్నట్లయితే శిక్ష మరియు బహుమానం ఇచ్చుటలో ఎలాంటి వివేకము విచక్షణ ఉండదు.

ప్రజలు మంచిని కోరుకోవాలని దేవుడు ఇష్టపడుచున్నాడు, కాని ఎక్కువగా నిజంగా కోరుకోవాలని ఇష్టపడుచున్నాడు, కాబట్టే లోకము అలాగే ఉన్నది. ఈ లోకము విరోదముతో దేవుని నుండి కలిగే మంచి విషయాలతో కలబోసుకొని ఉన్నది. కాబట్టి మానవుని యొక్క మంచి పనులు మంచిని తీసుకు వస్తాయి. చెడు పనులు చేడును తీసుకువస్తాయి.

రక్షణ ప్రణాళికలో దేవుని పరికరాలను మనము చూడగలము. ఆ దేవుడు రక్షణలో అందరూ పొందుకోవాలని అందరికీ అవకాశం ఇస్తున్నాడు. సువార్తకు స్పందించే శక్తి దేవుడు ప్రతి వ్యక్తికి ఇచ్చినాడు. ఆ స్పందన బలవంతముతో కూడినదై ఉండదు. కాబట్టి ఆహ్వానములనేవి లేఖనములంతట కనబడతాయి. (యెషయా 1:18, యెహోషువా 24:15, ప్రకటన 3:20, యెషయా 55:1, ద్వితీ 30:15,19, యెహేజ్కేలు 18:31). దేవుడు ప్రజలకు కోరుకునే స్వాతంత్ర్యమునిచ్చి, దాని ప్రతి ఫలమును కూడా తెలిపినాడు.

ప్రతి ఒక్కరు రక్షింపబడునట్లు పూర్తి నిశ్చయతలో సువార్తను ప్రకటిస్తున్నాము. మా పరిచర్య పరిశుద్ధాత్మ సహాయముతో కూడినదై ప్రతి ఒక్కరిని దేవునికి సమర్పించుకోవాలని ప్రేరేపిస్తున్నాము (2కొరింథి 5:11).

తరగతిలో ఉన్నవారందరూ కనీసం రెండుసార్లైన విశ్వాసాల ప్రతిపాదన చదువవలెను.

**విశ్వాసాల యొక్క ప్రతిపాదన**

దేవుడు ఒక్కడే, ఆయనే ఈ విశ్వాన్ని సృష్టించి దానికి ప్రభువై ఉన్నాడు, ఆయన మారని నిత్య ఆత్మయై యున్నాడు. ఆయన సర్వశక్తిమంతుడు అన్నీ ఎరిగినవాడు, అన్ని చోట్ల వున్నవాడు, ఆయన పరిశుద్ధుడు, తాను ఏమి చేసిననూ అన్నిటిలో నీతిమంతుడుగా కనపడును. ఆయన సృష్టిని దీవించి, అందరిని ప్రేమించును, సంబంధంను కలిగి ఉండుటకై తన్నుతాను అర్పించుకున్నాడు.

ప్రతి విద్యార్థి క్రింద ఇవ్వబడిన వాక్య భాగాలలో ఒకదానికైనా గుర్తు పెట్టాలి తరువాత తరగతికి ముందు మనము తప్పక వాక్య భాగమును చదువవలెను అలాగే ఆ వాక్యభాగములో ఏమి చెప్పబడిందో కూడా వ్రాయవలెను.

**ఎసైన్మెంట్ వ్రాయుటకు వాక్యభాగములు**

యెషయా 46, సామెతలు 9:10, కీర్తన 139:1-4, ప్రకటన 4:9-11, యోనా 1:3.

తరగతిలో కాకుండా ఈ కోర్సు సమయంలో ఈ పాఠములోని భాగాలను కనీసం ఏడుసార్లు బోధించాలని విద్యార్థులకు గుర్తు చేయాలి. ఆ విధ్యార్థి తన ఎసైన్‌మెంట్ బోధించునప్పుడు ఆ తరగతి నాయకునికి తెలియజెప్పాలి.

**Recommended Reading**

Parkiser W.T, ed Exploring on Christion Faith Kansas City No : Beacon Hill press 1960.

Tozer A.W. the Knowledge of the Holy, New yark Harper and Row, 1961.

**దేవుని యొక్క గుణములు చదువుటకు (ధ్యానించుటకు) ప్రశ్నలు**

1. మానవుని యొక్క అతిప్రాముఖ్యమైన వ్యక్తిత్వం ఏమిటి?
2. తీవ్రమైన సాధ్యమైన తప్పు ఏమిటి?
3. దేవునిని గూర్చి లేఖనముల యొక్క మొదటి పాఠం ఏమిటి?
4. దేవుని యొక్క గుణమును ప్రతి అంశముతో కలపండి.
   - ఎ. దేవుడు ఎలా ఉంటాడో మనము నిర్వచించలేము.
   - బి. దేవుడు ఎల్లప్పుడు ఉన్నవాడు.
   - సి. దేవుడు ఆకారము లేని ఒక శక్తికాదు.
   - డి. దేవుని వ్యక్తిత్వం ఎల్లప్పుడు ఒకే విధంగా ఉంటుంది.
   - ఇ. దేవుడు తాను అనుకున్న దల్లా చేయగలడు.
   - ఎఫ్. దేవుడు సమస్తమును చూస్తున్నాడు.
   - జి. మనము దయను పొందునట్లు దేవుడు తన కుమారున్ని పంపెను.
   - హెచ్. దేవుని స్వభావంలో మూడు వ్యక్తిత్వాలు ఉన్నాయి.
   - ఐ. దేవుడు పరిపూర్ణ నైతికతను కలిగి ఉన్నవాడు.
   - జె. దేవుని పనులన్నియూ ఎల్లప్పుడు న్యాయమును, మంచిగా ఉంటాయి.

# 3. త్రిత్వము

**ముఖ్యాంశాలు**

ఈ పాఠము ముగిసే సరికి విద్యార్థి అర్థంచేసుకొని వివరించుటకు సమర్థుడుగా ఉండాలి.

1. త్రిత్వము యొక్క లక్షణాలను బట్టి విశ్వము ఏవిధంగా ఉదాహరించబడింది.
2. త్రిత్వము యొక్క సిద్ధాంతమును గూర్చి బైబిల్‌లోని పునాది.
3. త్రిత్వ సిద్ధాంతము ఎందుకు సువార్తకు పునాదిగా ఉన్నది.
4. త్రిత్వములోని సంబంధముల యొక్క ఆకృతి.
5. మానవ సంబంధాలకు త్రిత్వం ఏవిధంగా ఉదహరించగలదు.
6. త్రిత్వంలోని మన నమ్మకాలు ఏవిధంగా ఆరాధనలోకి నడిపించగలదు.
7. త్రిత్వమును గూర్చి క్రైస్తవుని నమ్మకము యొక్క మాట.

ఈ త్రిత్వము గూర్చి వివరించుట ద్వారా విద్యార్థులలోని తప్పుదు అపార్థాలలో తొలగించుట యే ఈ పాఠము యొక్క ప్రధానమైన గురి.

**త్రిత్వము**

**ముద్రించబడిన బోధనా సమాచారము**

ముందు పాఠమునకు పరీక్ష పెట్టిన తరువాత, ప్రశ్నలు ఆ పాఠము నుండి అడుగవలెను. అప్పుడు ఆ క్రింద ఇవ్వబడిన వాక్యభాగమును చదువవలెను.

చదివి యోహాను 14 అధ్యాయంలో త్రిత్వమును గూర్చి చెప్పబడిన దానిని చర్చించవలెను.

ఇప్పుడు సమాచారాన్ని అధ్యయనం చేద్దాం. నీవు ఎప్పుడైతే (?) గుర్తును చూశావో ప్రశ్నలు అడిగి జవాబును చర్చించాలి. ఈ పాఠము పుస్తకము యొక్క గుర్తును చూపించదు ఎందుకనగా ఆ వచనములు పాఠములో ముద్రించబడినవి.

అనేక మంది త్రిత్వ సిద్ధాంతమును గూర్చి అయోమయంలో ఉంటారు. ఎందుకనగా దేవుడు ఒక విధంగా త్రిత్వంలో ఏకత్వమై ఉన్నాడు మరి యొక విధంగా ఒక్కడుగా ఉన్నాడు.

కానీ, విశ్వమును మనం గమనించినట్లయితే త్రిత్వంలో ఏకత్వం కనిపిస్తుంది ఈ విశ్వం మూడు అంశాలుగా ఉంటుంది. స్థలం, (ఆకాశం, అంతరిక్షం) సమయము, పదార్థం. ఈ మూడులో ఏ ఒక్కటి లేకపోయిన విశ్వం లేదు.

ఈ మూడింటిలో ప్రతి ఒక్కటే తమకు తాముగా స్వయం ఉనికిని కలిగి ఉంటాయి.

"అంతరిక్షం లేక స్థలం" అనేది పొడవు, వెడల్పు, ఎత్తు, ఈ మూడు కలిగి ఉంటుంది. ఈ మూడింటిలో ఏ ఒక్కటి లేకపోయినా స్థలము లేదు.

"సమయము" –ఇది భూత, భవిష్యత్, వర్తమాన కాలాలను కలిగి ఉంటుంది. ఈ మూడింటిలో ఏ ఒక్కటి లేకపోయినా సమయము అనేది లేదు.

"పదార్థం" ఇది శక్తిని, భావమును, ఉత్పత్తి చేయుటను కలిగి ఉంటుంది ఒకవేళ శక్తిలేకపోతే భావము, ఉత్పత్తి ఉండదు, భావము లేకపోతే శక్తి ఉండదు, ఉత్పత్తి లేనిదే శక్తి, భావము ఉండదు.



ఈ విషయము మూడు అనే దానిని ఆధారంచేసు చేయబడినట్లుగా చూడగలము. ఒకవేళ దేవుడు తననుగూర్చి తెలియజేయుటకు ఉద్ధేశపూర్వకంగానే ఈ విశ్వాన్ని రూపుదిద్ధినట్లు కనపడుతుంది.

కాబట్టి త్రిత్వమును గూర్చి బైబిల్ ఏమి భోదిస్తుంది? ఈ విశ్వంలోని దేవుడు మూడు వేరు వేరు వ్యక్తులుగా, సొంత వ్యక్తిత్వమును కలిగి ఉండినట్లు స్పష్టంగా తెలియబడుచున్నది. దేవుడు ఒక వ్యక్తి, ముగ్గురు వ్యక్తులు అని చెప్పటం లేదు కాబట్టి ఇబ్బంది లేక వ్యతిరేకించవలసినది ఏమిలేదు, మనము చెప్పుచున్నది దేవుడు ఒక్కడే కాని మూడు వ్యక్తిత్వాల స్వయంగా కలిగి ఉన్నాడు అని చెపుతున్నాము. విశ్వంలో ఏవిధంగానైతే, స్థలం, సమయం, పదార్థం ఏవిధంగా కలిగి ఉన్నదో అదేవిధంగా దేవునిలో తండ్రి, కుమార, పరిశుద్ధాత్ములుగా ఉన్నారు.

**త్రిత్వమునకు పరిశుద్ధ గ్రంథం ఇచ్చు ఆధారాలు**

**ప్రతిపాధన -1,** దేవుడు ఒక్కడే

“ఇశ్రాయేలు వినుము మన దేవుడైన యెహోవా అద్వితీయుడగు యెహోవా” ద్వితీ 6:4

“....దేవుడను నేనే మరి ఏ దేవుడునులేడు, నేను దేవుడను నన్ను పోలినవాడు ఎవడును లేడు” యెషయా 46:9

**ప్రతిపాధన -2,** లేఖనములలో తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్మలను దేవునిగా గుర్తించగలము.

“తండ్రియైన దేవుడు” గలతీ 1:1

“వాక్యము దేవుడై ఉండును, ఆ వాక్యము శరీరధారి యాయెను” యోహాను 1:1,14

“పరిశుద్ధాత్మ దేవునితో అబద్ధమాడుటకు సాతాను ఎందుకు మీ హృదయములను ప్రేరేపించేను...నీవు మనుష్యులతో కాదు దేవునితోనే అబద్ధమాడితివి.” అపొ 5:3,4.

**ప్రతిపాధన -3**, ఈ మూడింటి మధ్య ఒకరికొకరు సంబంధం కలిగి ఉన్నారు. లోకమునకు నేరుగా కనిపిస్తున్నారు.

**(?)** ముందు ముగ్గురు అని ఎలా తెలుసుకోగలం, మరియు ఒక్కరే వివిధ పనులు కలిగి వుండుట. మార్కు సువార్త 1:10,11 వచనాలలో యేసు ప్రభువు బాప్తిస్మము పొందినాడు, పావురమువలె పరిశుద్ధాత్మ దేవుడు దిగివచ్చినాడు, పరలోకము నుండి ఒక శబ్ధము ఈ విధంగా వినబడుతుంది, నీవు నా ప్రియ కుమారుడవు నేను నీయందు ఆనందిస్తున్నాను. ఇక్కడ మనము తండ్రి, కుమార, పరిశుద్ధాత్మలను చూడగలం, కానివారు ఒకే వ్యక్తులుగా లేరు, ఒకే సమయంలో వేరువేరు పనులను చేయుచున్నారు.

క్రీస్తు ప్రభువుని పరిచర్య ముగింపులో “ఆదరణ కర్తను” పంపుమని తండ్రిని వేడుకున్నాడు. ఆయనే పరిశుద్ధాత్మ (యోహాను 15:26) ఈ వేడుకొనుటలో కూడ ముగ్గురు వ్యక్తులను చూడగలము.

యోహాను 14-17 అధ్యాయం వరకు చదివినట్లయితే అక్కడ తండ్రి, కుమార, పరిశుద్ధాత్మలు సంభాషించు కోవటం మనం చూస్తాము.

**ముగింపు :** పరిశుద్ధ గ్రంథంలోని నిజమైన దేవుడు తన్నుతాను ముగ్గురు వ్యక్తులుగా ప్రత్యక్షపరచుకున్నాడు తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ స్వభావ విషయంలో ఒక్కడే వ్యక్తులు ముగ్గురు. కాబట్టి పరిశుద్ధ గ్రంథంలో త్రిత్వము అనే మాట కనిపించకపోయినప్పటికి త్రిత్వము యొక్క సిద్ధాంతము లేఖనముల ఆధారంగానే స్పష్టమగుచున్నది.

ఈ సిద్ధాంతము అపొస్తుల కాలము నుండి సంఘము బోధిస్తునే ఉన్నది. త్రిత్వాన్ని వివరించుటకు ఈ క్రింద ఇవ్వబడిన చిత్రము ద్వారా శతాబ్ధాలుగా వివరించబడుతుంది.

**త్రిత్వం యొక్క ఆచారపూర్వకమైన చిత్రం**



### త్రిత్వం యొక్క సిద్ధాంతం ప్రాముఖ్యమైనది

(?) ఒకవ్యక్తి త్రిత్వమును నమ్మవలసిన అవసరం ఏమిటి? ఈ త్రిత్వం అనేది సువార్తను ప్రకటించుటలో ప్రాముఖ్యమైన పాత్రను పోషిస్తుంది. ఉదాహరణకు ఎవరైతే త్రిత్వాన్ని నమ్మరో యేసు ప్రభువుని కూడా దేవుడుగా నమ్మరు. ఒకవేళ యేసుప్రభువును దేవుడుగా నీవు నమ్మకపోతే, ఆయన నిన్ను రక్షిస్తాడు అని కూడా విశ్వసించవు.

అలాగే తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ దేవుడు వేరువేరుగా ఉన్నారన్ని విషయంను నమ్మనట్లయితే దేవుని యొక్క సంబంధంతో కూడిన లక్షణాన్ని కూడా నీవు నమ్మలేదని అర్థమౌతుంది.

విమోచించుటకు ప్రారంభము, మరియు కారణము ఏమనగా తండ్రియైన దేవుడు తన ప్రేమను బట్టి కుమారుడైన యేసు ప్రభువుని రక్తము ద్వారా విమోచించుట, క్రీస్తు తన మహా ఉచితమైన కృపచేత మన శాపమును ఆయనపై వేసుకున్నాడు మరియు దీవెనలు ఆధిపత్యములు మనకు అనుగ్రహించినాడు దాని ద్వారా కుమారునితోను, తండ్రితోను సంభాషించుటకు మన హృదయాలకు ప్రేమ, కృపలు కలుగుతాయి.

ఒక వేళ అందరిని సృష్టించేంత వరకు ప్రేమించుటకు ఆగినట్లయితే ఆయన నిత్యత్వం వరకు అందరిని ప్రేమించేవాడు కాదని అర్థమౌతుంది. కాని దేవుడు ఒకరికన్నా ఎక్కువ అయినట్లయితే వీరు నిత్యత్వం నుండి ప్రేమించుకున్న వారు అవుతారు. దేవుని సంబంధం కలిగి ఉండేవాడని నమ్మటం చాలా ప్రాముఖ్యము. (స్వయంగా ఉన్నవాడు, స్వయంగా ప్రేమిస్తాడు) ఎందుకంటే మనము ఒకరికొకరము మరియు దేవునితో సంబంధం కలిగిఉండే విధానంలో ప్రభావితం అవుతుంది.

బహుశ ఒక తీవ్రమైన విషయం ఏమంటే మనము ఒకే ఒక దేవున్ని మాత్రమే ఆరాదించాలి. త్రిత్వమును విభేదించేవారు యేసుప్రభువును మరియు పరిశుద్ధాత్మను దేవునిగా ఆరాధించరు. ఒక వ్యక్తిలోని దౌర్భాగ్యపు తప్పు ఏమిటంటే దేవుడు కాని వారిని ఆరాదించుట లేక దేవుడు అనబడిన వారిని ఆరాధించక పోవుట.

### తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ అనే ముగ్గురు వ్యక్తులు మంచి సంబంధం కలిగి జీవిస్తున్నారు.

తండ్రి, కుమార, పరిశుద్ధాత్మలు వేరువేరు వ్యక్తులుగా ఉండి, ఒకరిపట్ల ఒక మంచి సంబంధమును కలిగి ఉన్నారు. వారిని వ్యక్తులుగా ఎందుకు పిలుస్తున్నాము అంటే వారు ఒకరికొకరు మంచి సంబంధం కలిగి ఉంటారు. ఒకరినొకరు ప్రేమించుకుంటారు, ఇచ్చుకుంటారు, మాట్లాడుకుంటారు మరియు ఒకరికొరకు ఒకరు జీవిస్తారు. కాబట్టి వారు వ్యక్తులుగా ఉన్నారని చెప్పగలము.

### త్రిత్వంలో ఆకృతి

తండ్రి, కుమార, పరిశుద్ధాత్మలు ఎల్లప్పుడు సంబంధి బాంధవ్యాలు కలిగి ఉంటారు. తండ్రి మరియు కుమారుడు, పరిశుద్ధాత్మ వీరు సంబంధమును బట్టి నిత్యత్వం నుండి సమాన అధికారం కలిగి ఉంటున్నారు. ఈ విధమైన ఆకృతి సంఘంలో కూడా ప్రతి బింబిస్తుంది. త్రిత్వంలో ఉన్న వ్యక్తుల వలె సంఘములో ఉన్న ప్రతి వ్యక్తికి సమాన విలువలు ఉంటాయి. కాని అధికార విషయంలో, స్థాయిల విషయంలో సమానం కాదు.

### తండ్రితో కుమారుల యొక్క సంబంధం

తండ్రితో కుమారుడు ఏవిధమైన సంబంధం కలిగి ఉంటాడు? యేసు ప్రభువు ఈ విధంగా చెప్పాడు, కుమారుడు తనకు తాను జీవము కలిగి ఉండునట్లు అధికార మిచ్చినాడు, తండ్రి తనకు తానుగా జీవము కలిగి ఉండినట్లు, నిత్యత్వం నుండి కుమారుడు తండ్రికి జేష్టకుమారుడిగా ఉన్నాడు. దేవునివలె కుమారుడు కూడా స్వతహాగా జీవిస్తున్నాడు. మరియు తండ్రివలే అదే స్వభావమును కలిగి ఉన్నాడు. అయినప్పటికి తన ఉనికి దేవుని నుండి కలిగినది. నిత్యత్వం నుండి కుమారుని వలే తండ్రి కూడా సంబంధం కలిగి ఉన్నాడు. అలాగే కుమారుడు తండ్రితో సంబంధం కలిగి ఉన్నాడు అయితే ఇది భౌతిక సంబంధమైనది కాదు.

కుమారుడు తన తండ్రికి నిత్యత్వము నుండి కుమారుడుగా ఉంటున్నప్పటి నుండి తండ్రికి లోబడుతూ వచ్చినాడు. తండ్రి పక్షమున పని జరిపిస్తూ ఉంటాడు. దీని కారణంగానే యేసుప్రభువు ఈ విధంగా చెప్పినాడు నా తండ్రి నా కన్నా గొప్పవాడు. (యోహాను 14:28).

తండ్రికి ఉన్న స్థాయికన్నా కుమారుడు తక్కువ స్థాయిలో ఉన్నప్పటికి స్వభావ విషయంలో ఇద్దరూ సమానమే, ఆయన తండ్రితో పాటు ఆరాధింపబడుటలో, మహిమపరచబడుటలో సమానంగా ఉన్నాడు, తండ్రిని గౌరవించినట్లు నన్నునూ ఘనపరచవలెనని యేసు ప్రభువు చెప్పినాడు.

**తండ్రితోను, కుమారునితో పరిశుద్ధాత్మకు ఉన్న సంబంధం**

యోహాను 15:26లో యేసు ప్రభువు ఈ విధంగా చెప్పినాడు మీ కొరకు తండ్రి యొద్ద నుండి పరిశుద్ధాత్మను పంపిస్తాను అని పరిశుద్ధాత్మ దేవుడు తండ్రి యొద్ద నుండి వచ్చినప్పటికి తండ్రి, కుమారునితో సమానంగా ఉన్నాడు మరియు సమానంగా ఘనపరచబడుచున్నాడు. ఈ విధంగా రావటం, పంపించబడటం అనేది ఈ ముగ్గురు ఒకరిపట్ల ఒకరు కలిగివున్న ప్రేమతో కూడిన సంబంధమును బట్టి ఉంటుంది.

**న్యూనత భావం లేకుండా లోబడుట**

యేసు ప్రభువు ఈ విధంగా చెప్పుచున్నాడు, నేను తండ్రి ఏకమై ఉన్నాము అయిననూ తండ్రికి లోబడువాడను. అధికారము మరియు లోబడుట అనేది ఒకరికంటే మరి యొకరు త్రిత్వంలో గొప్ప అనికాదు. అధికారం అనగా స్వభావ విషయంలో ఒకరికంటే మరి యొకరు ఎక్కువ అని అర్థంకాదు.

మానవ జీవితంలో అధికారమును గూర్చిన ఉదాహరణను మనము చూడవచ్చు. ఒక కుటుంబములో స్వభావ రీత్యా మానవులంగా సమానంగా ఉంటాయి, మరియు దేవుని పోలికలో ఉన్నవారు సమానంగా విలువనిస్తుంటాము. కాని కుటుంబం నడుచుటకు అధికారం అనేది ఉండాలి. మానవుని నాయకత్వంను గూర్చి కూడా సమాన స్థాయిలు ఉంటాయని తెలుసుకోవాలి.

**దేవుని ఐక్యతను కాపాడుకొనుట**

త్రిత్వంలోని ముగ్గురు వ్యక్తులను వేరు వేరు చూడమని కాదు వారు తమ ఉనికి విషయంలో సమానంగా ఉన్నారు ఒకరి యందు ఒకరు నివసిస్తున్నారు. మరియు వారి స్వభావాలను లేక లక్షణాలను ఒకరికొకరు పంచుకుంటారు. మానవులు ఉండలేని విధంగా వారు ఒకరిలో ఒకరు జీవిస్తూ తండ్రి, కుమార, పరిశుద్ధాత్మలు సరియైన అనుభవాలు కలిగి ఉంటారు.

మానవులమైన మనము వేరు వేరు వ్యక్తులుగా ఉన్నాము. దేవుడు ముగ్గురుగా ఉన్నాడు అయినా ఒకే వ్యక్తిగా ఉన్నాడు. దేవుని ఐక్యతను గూర్చిన ఆలోచనను కాపాడుకొనుటకు త్రిత్వంలోని వ్యక్తిత్వములను వేరువేరుగా చెప్పుము. అయితే వారు వేరు వేరుగా ఉన్నవారే వారిని ప్రజలుగా చెప్పుముగాని వ్యక్తులుగా మాట్లాడతాము.

**దేవుని వ్యక్తిత్వమునకు, సంబంధమునకు స్పందిస్తాము**

దేవుడు మనలను తన పోలికలో వ్యక్తులుగా చేసినాడు, వారికి ఒకరితో ఒకరు మరియు దేవునితో సంబంధం కలిగి ఉండునట్లు సామర్థ్యము అనుగ్రహించినాడు. ఇతరులతో సంబంధం కలిగి ఉండునట్లు మనకు ఆలోచన, ఇష్టమును ఇచ్చి యున్నాడు.

**వ్యక్తిగతముగా మనము అసంపూర్ణులము**

దేవుడు ఆదామును సృష్టించిన తరువాత, దేవుడు ఇలా చెప్పినాడు నరుడు ఒంటరిగా ఉండుట మంచిది కాదు (ఆది 2:18) అని హవ్వను చేసినాడు, హవ్వ లేకుండా ఆదాము అసంపూర్ణుడిగా ఉన్నాడు. ఆమె లేకుండా సంబంధంను కలిగి ఉండుటకు వేరే వ్యక్తులు లేరు. సత్యమేమంటే ఆదాము హవ్వలు దేవుని స్వభావమును స్పందించినారు. కాబట్టి దేవుడు తన స్వరూపమందు తన పోలికలో నరులను సృజించెను, పురుషునిగాను స్త్రీనిగాను సృజించెను. (ఆది 1:27). ఇక్కడ ఆదాము హవ్వల మధ్య ఒక సంబంధం కలిగి దేవుని పోలికను తనకుతానుగా కాక స్పందించునట్లు చేసెను. మన విషయంలో దీని అర్థం ఏమిటో ఆలోచించండి. ఇతరులతో సంబంధం లేకుండా మనము కూడా సరియైన రీతిలో కార్యములను చేయలేము త్రిత్వంలోకి వ్యక్తుల వలే, అయితే మనము వివాహము చేసుకోవాలి అని కాదు (పరలోకంలో ఎవరూ పెండ్లికి ఇవ్వబడరు, మనమందరం వ్యక్తులుగానే ఉంటాము) కాని మనము ఇతరులతో సహవాసం చేయవలసిన అవసరమున్నది.

**దేవుని పోలికకు సంబంధించిన ప్రతి స్పందన**

దేవుని లక్షణాలకు, సంఘ లక్షణాలకు మధ్య ఆశ్చర్యకరమైన పోలిక ఉన్నది. దేవునిలోను సంఘములోను ఐక్యత మరియు వైవిధ్యము ఉన్నది. 1కొరింథి 12 అధ్యాయంలో చూసినట్లయితే క్రీస్తు శరీరము వివిధ పనుల నిమిత్తం అనేక భాగాలు కలిసి ఉన్నాయి. క్రీస్తు శరీరము ఏవిధంగా దేవుని పోలిక ప్రతిబింబిస్తుందో చూడగలము. అపొస్తలుడైన పౌలు సంఘములోని వివిధ వ్యక్తులు క్రీస్తు శరీరమందు కలసి ఎదగాలని కోరుతున్నాడు. ఇది పౌలు ప్రార్థన ఈ విధంగా ఉంది.

ప్రేమ కలిగి సత్యము చెప్పుచూ క్రీస్తువలె ఉండుటకు మనమన్ని విషయంలలో ఎదుగుదము. ఆయన శిరస్సయి ఉన్నాడు ఆయన నుండి సర్వ శరీరము చక్కగా అమర్చబడి తనలో ఉన్న ప్రతి అవయవము తన తన పరిమాణము చొప్పున పని చేయుచుండగా ప్రతి కీలు వలన కలిగిన బలము చేత అతుకబడి ప్రేమయందు తనకు క్షేమాభివృద్ధి కలుగునట్లు శరీరమునకు అభివృద్ధి కలుగజేసి కొనుచున్నది. (ఎఫెస్సీ 4:15,16).

దీని అర్థమేమనగా, మనమందరము క్రీస్తులో ఐక్యముగా ఎదుగునట్లు మన సామర్థ్యమును కృపా వరములను ఉపయోగించుకొనవలెను. ప్రతి ఒక్కరూ ఒకరి నొకరు వ్యక్తిగతంగా సహాయం చేసుకుంటూ దేవుని కృపయందు ఎదగాలి.

త్రిత్వంలోని వ్యక్తులు నిత్యత్వం నుండి ఒకరి కొరకు ఒకరు వ్యక్తిగతంగా తమ ప్రేమను పంచుకుంటున్నారు. మనము తప్పకుండా ప్రేమా సంబంధం ఒకరి కొకరం కలిగి ఉండాలి. సామాజికంగా మనము దేవుని పోలి నిలపాలి. వ్యక్తిగతం కన్నా సమాజాన్ని ఎత్తి చూపాలి. మనము త్రిత్వపోలికను ప్రతిబింబించి నట్లయితే దేవుడు మనలను దీవిస్తాడు.

**త్రిత్వ ఆరాధన**

పరిశుద్ధాత్మ సహాయంతో తండ్రి యొద్దకు మరియు కుమారుని యొక్క అభిషేకము ఆధారంగా దేవుని యొద్దకు వస్తామని త్రిత్వ ఆరాధికులు గుర్తిస్తారు. తెలియజేస్తున్నారు, వీరి ఆలోచన ఏమనగా కుమారుని ద్వారా పరిశుద్ధాత్మలో తండ్రికి ప్రార్థిస్తాము. ఆరాధన యొక్క ప్రాముఖ్యమైన గురి ఏమనగా మనము ప్రేమ పూర్వకమైన సంబంధములోనికి త్రిత్వంలోని వ్యక్తులు కలిగి ఉన్నట్లుగా ప్రవేశిస్తాము. తండ్రి కుమారుల మధ్య ఉన్న ప్రేమను గూర్చి ఆలోచించండి. మనము ఒకరి కొరకు ఒకరము ఉండులాగున క్రీస్తు ఏవిధంగా శిలువను అనుభవించినాడో చూడండి. తండ్రి కుమారులు ఆశ్చర్యమైన సంబంధంలో జీవిస్తున్నాడు. ఎందుకనగా కుమారుని యొక్క అభిషేకపు పని, పరిశుద్ధాత్మ దేవుడు ఆ సంబంధంలోనికి చేరునట్లు చేస్తాడు.

త్రిత్వంను నమ్మువానిగా క్రీస్తు ద్వారా పరిశుద్ధాత్మునిలో దేవుని ప్రార్థించుట మాత్రమే కాదు, తండ్రికి, కుమారునికి, పరిశుద్ధాత్మకు కూడా ప్రార్థిస్తాము. త్రిత్వంలో ఉన్న ప్రతి వ్యక్తి ఘనపరచబడాలి, మహిమపరచబడాలి, ఎందుకంటే ఆయన దేవుడు సమానంగా వారు ఘనపరచబడాలి. రక్షణ విషయంలో కూడా సమాన భాధ్యతలను నెరవేరుస్తారు కాబట్టి ఆ ముగ్గురు ఘనపరచబడాలి.

సర్వశక్తి మంతుడైన నిత్యుడగు దేవుడు
నీ సేవకులకు నీ కృపను అనుగ్రహించావు
నిజమైన విశ్వాసముతో ఒప్పుకొనుచు
మహిమ గల నిత్యమైన త్రిత్వమును గుర్తించినాము
మహోన్నతమైన దైవము యొక్క శక్తి క్రింద
ఆ ఐక్యతను ఆరాధిస్తున్నామము.
మమ్ములను ఈ విశ్వాసములో స్థిరపరచండి
అప్పుడు మేము యేసు ప్రభువుని ద్వారా సమస్తమును ఎదుర్కొనగలము.
నీతో, పరిశుద్ధాత్మ దేవుడు ఒకే దేవుడు తరతరములు ఏలును గాక! ఆమెన్

ఈ క్రింద ఇవ్వబడిన పెట్టెలోని సమాచారమును తరగతిలోని ఒక విద్యార్థి వివరించవలెను.

**తప్పులను నివారణ : త్రిత్వమును గూర్చిన సిద్ధాంతాలు**

విత్తనము బురదలోనే ఎందుకు మొలుస్తోందో తెలియదు, లేక మన మెదడు ఎలా పనిచేస్తుందో, లేక శక్తి ఎలా నక్షత్రాలను తమ స్థానంలో ఉంచుతాయో తెలియదు. శాస్త్రవేత్తలు ఏమి జరుగుతుందో గమనిస్తుంటారు కాని, ఇది ఎలా జరుగుతుందో మాత్రం వారు వివరించలేరు. త్రిత్వాన్ని సిద్ధాంతాన్ని విసర్జించుటలో వారికి సరియైనదిగా అనిపించదు ఎందుకనగా ఆ త్రిత్వాన్ని పూర్తిగా వివరించలేదు, దేవునిని గూర్చిన ప్రతి సిద్ధాంతము మన వివరణకు మించినది ఉదాహరణకు, దేవుడు అన్ని చోట్ల ఒకేసారి ఎలా ఉంటాడో, ఆయనకు అన్ని ఎలాగు తెసుసో మనం వివరించలేము. త్రిత్వమును గూర్చిన సత్యము తర్కానికి విరుద్ధమైనది కాదు, కాని అవి మానవుని మాటలకు జ్ఞానానికి అతీతమైనది సముద్రములోని చేప, అయినా అది జ్ఞానము గలది, అయినా మానవుల ఉనికి ఎన్నడూ అర్థంకాదు, ఒకవేళ వివరించినా అర్థం కాదు.

త్రిత్వమును గూర్చిన వాస్తవికత, ఒకే దేవునిలో ముగ్గురు వ్యక్తులు సమాన దైవీకతను కలిగి ఉండుట, ప్రజలు దానిని వివరించుటకు ప్రయత్నించినారు, కాని వారు కొన్నిసార్లు ప్రాముఖ్యమైన భాగాన్ని కోల్పోయారు. క్రింద తప్పుల యొక్క కొన్ని ఉదాహరణలు, ప్రతి దాని పేరుపెట్టి పిలువవచ్చు, కాని వివిధ పేర్లతో వాటిని నేర్పించినారు.

ఆధునికంగా వచ్చిన ఒక ఆలోచన ఏమంటే ఒకే దేవుడు మూడు పాత్రలు పోషించినాడని, ఈ సిద్ధాంతములో పరలోకంలో తండ్రియైన దేవుడు, భూమిపైన యేసుప్రభువు, ఇప్పుడు ఆయన పరిశుద్ధాత్మ ద్వారా మాట్లాడుతున్నాడు. కాని యోహాను 14 నుండి 16వ అధ్యాయాలు అంతా, తండ్రితోను పరిశుద్ధాత్మతో సంభాషించినట్లు చూడగలం, వీరు ఒకవేళ ముగ్గురు వేరు వేరు వ్యక్తులు కాకపోతే ఆ మాటలు ఎలాంటి జ్ఞానముగా ఉండవు.

త్రిత్వ సిద్ధాంతము యొక్క ఆలోచన ఏమంటే తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్మ ముగ్గురు వేరువేరు వ్యక్తులు. ఈ కథలో వారి యొక్క లక్షణ వేరువేరుగా కూడా ఉండవచ్చు, ఉదాహరణకు తండ్రి తీర్పు తీర్చాలనుకుంటున్నాడు, అయితే కుమారుడు కనికరం చూపించాలను కుంటున్నాడు, ఈ ఆలోచన బైబిల్ సిద్ధాంతానికి దేవుడే ఒక్కడే అనుటకు విరోదముగా ఉన్నది. ప్రక్కన ఉండే విధానములో లేక సహవ్యక్తిగా ఉండే సిద్ధాంతములో త్రిత్వంలోని ముగ్గురు ఒకరికంటే మరియొక్కరు తక్కువగా అనిపిస్తుంది. ఈ సిద్ధాంతాన్ని నమ్మే వ్యక్తి తండ్రిని దేవునిగాను కుమారుడు, పరిశుద్ధాత్మ తక్కువ వారిగా చెప్తాడు. తాను వ్యక్తిత్వములను విసర్జించి కుమారుని, పరిశుద్ధాత్మను దేవుడు వాడుకుంటున్నాడు అని చెప్తాడు. ఈ కారం చేత ప్రజలు కుమారున్ని పరిశుద్ధాత్మను దేవుడుగా ఆరాదించరు. మరియు తప్పు సువార్తలోనికి నడిపించబడతారు.

తరగతిలోని విద్యార్థులందరు కలసి కనీసం రెండుసార్లు "విశ్వాసాల యొక్క అంశమును" చదవవలెను.

**విశ్వాసపు ప్రకటన (ప్రతిపాదన)**
దేవుడు త్రిత్వమై ఉన్నాడు, ముగ్గురు వ్యక్తులలో ఒకే దేవుడు తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ, ఈ ముగ్గురుకి వేరువేరు పాత్రలు కాని వ్యక్తిగతంగా స్వభావరిత్య సమాన దైవిక గుణాలు కలిగి ఆరాదింపబడుటకు అర్హులు.

కింద ఇవ్వబడిన లేఖనాలను ప్రతి విద్యార్థి ఆజ్ఞాపించబడి, తరువాత తరగతికి వచ్చే ముందు, ఆ వాక్యభాగమును చదివి ఈ పాఠమునకు సంబంధించి ఆ వాక్యభాగము ఏమి చెప్పుతుందో ఒక పేజిలో వ్రాయవలెను.

**ఎసైన్మెంట్ రాయుటకు వాక్య భాగములు**
హెబ్రీ 1:1-3,8, కొలొస్స 1:12-19, ఎఫెస్సి 1:17-23, యోహాను 15:26, యోహాను 17:1-5.

ఈ కోర్సు జరిగే సమయంలో కనీసం ఏడు సార్లు ఒక విద్యార్థి ఒక పాఠమును గాని లేక ఒక పాఠములోని భాగమును గాని, తరగతిలోని వారికి కాకుండా యితర ప్రజలకు బోధించవలెను. ఆ బోధన సంఘములోగాని, గృహములోని బైబిల్ ధ్యాన సమయంలోగాని, లేక ఏ ఇతర కూడికలోనైన జరిగించవచ్చును. ఈ అవకాశాలను కల్పించుట, విద్యార్థుల బాధ్యతే.

**Recommended Reading**

Morey, Robert, The Trinity, Evidene and Issues,
I owa Falls, I A; Word Bible publishers, 1996
White, James, the Forgottan Trinity, Rocovering the Heart of Christian Belief.
Menneapolis : Bethany Horse publishers, 1998.

**త్రిత్వం ధ్యానించుటకు ప్రశ్నలు**

1. దేవుని లక్షణములను విశ్వము ఏ విధంగా ఉదహరించగలదు?
2. త్రిత్వ సిద్ధాంతము యొక్క మూడు ప్రాతిపదిక పునాదులు ఏమిటి?
3. త్రిత్వంలోని సంబంధ ఆకృతి ఏమిటి?
4. త్రిత్వ సంబంధంను ప్రతిభింబించే కొన్ని మానవ సంబంధములు?
5. త్రిత్వ సిద్ధాంతికి ఆరాధన అనగా ఏమిటి?
6. ఆధునికత యొక్క పొరపాట్లు ఏమిటి?
7. త్రిత్వ సిద్ధాంతము యొక్క తప్పులు ఏమిటి?
8. సహ సిద్ధాంతము యొక్క తప్పిదములు ఏమిటి?

# 4. మానవుడు

**ముఖ్యాంశాలు**

ఈ పాఠము ముగిసే సరికి విధ్యార్థి అర్థం చేసుకొని వివరించుటకు సమర్థుడై ఉండాలి.

1. మానవుడు భౌతికంగా కాకుండా దేవుని పోలికలో ఉన్నాడని ఎలా తెలుసుకోగలము.
2. మానవునిలో దేవుని పోలికలు కలిగిన 8లక్షణాలు.
3. ప్రజలు ప్రత్యేకముగా దేవునితో సంబంధం పెట్టుకొనుటకు రూపొందించబడినారు.
4. మానవుడు కలిగి ఉన్న స్వాతంత్ర్యము.
5. ఈ లోకంలో మానవునికి భౌతిక విలువలుకన్నా ఎక్కువ విలువను కలిగిఉన్నాడు.
6. మానవుని గూర్చి క్రైస్తవ నమ్మకపు మాటలు.

ఈ పాఠము యొక్క ఒక ఉద్ధేశము ఏమంటే, దేవునితో సంబంధం లేకుండా ఒక వ్యక్తిగా ఏమి నెరవేర్చలేదని విద్యార్థులు అర్థం చేసుకోవాలి.

**"మానవుడు"**

**ముద్రించబడిన బోధనా సమాచారము**

ముందున్న పాఠమును గూర్చి మాట్లాడిన తరువాత ఆ పాఠము యొక్క ప్రాముఖ్యమైన విషయాలను జ్ఞాపకం చేసుకోవాలి. అప్పుడు క్రింద ఉన్న భాగములోనికి వెళ్ళాలి.

కీర్తనలు 8 కలసి చదువాలి. మానవుని గూర్చి ఈ భాగము ఏమి చెబుతుంది?

ఇప్పుడు సమాచారాన్ని కలసి చదువండి. ఎప్పుడైతే (?) గుర్తును చూస్తారో ప్రశ్నలు అడిగి జవాబును చర్చించండి. ఎప్పుడైతే పుస్తకము గుర్తును చూస్తారో పైన ఇవ్వబడిన వాక్య భాగమును చదువవలెను.

(?) లోకంలో ఉన్న ప్రతి వ్యక్తిలో ఏఏ విషయాలను ఇష్టపడుతుంటారు?

మన వ్యక్తిత్వము లేక గుర్తింపు మనకు ఏమి ఇస్తుందో చూద్దాం. మానవునిగా ఉండుటలో అర్థమేమిటి?

ప్రారంభ స్థలము (ఆది 1:26) అక్కడ ఈ విధంగా చదువుతాము దేవుడు, మన స్వరూపమందు మన పోలికలో నరుని చేయుదము పలికెను, నిజముగా మానవుని కుటుంబముతో ఉండుటలో ఏదో ఒక ప్రత్యేకత ఉంది.

దేవుడు ఇష్టపడే స్వభావము ఏదో మానవునిలో ఉంది. మనము దేవుళ్ళము కాము కాని ఈ లోకములో ఉన్న జంతువుల నుండి ఒక ప్రత్యేకతను బట్టి వేరుగా ఉంచినది. (కీర్తనలు 8:5)లో మనము దేవదూతల కన్నా కొంచెం తక్కువ వారముగా చేయబడినామని మహిమ కిరీటములు ధరియింపజేసెనని కీర్తనాకారుడు సంతోషిస్తున్నాడు.

ఈ లోకంలో ఉన్న సకల చరాచర ప్రాణులను ఏలుమని దేవుడు మానవులకు ఒక భాధ్యతను అప్పగించినాడు. (ఆది 1:26), కీర్తన 8:5,6, ప్రజలు జాగ్రత్తగా జంతువులను కాపాడుకోవలసి ఉన్నది, కాబట్టి జ్ఞానముతో భూమిని మంచి స్థితిలో రాబోయే తరాలకోసం జాగ్రత్తగా చూసుకోవాలి.

పరిణామ సిద్ధాంతం కన్నా సొంత గౌరవాన్ని మానవుడు కలిగి ఉన్నాడు, ఈ పరిణామ సిద్ధాంతమును బట్టి మానవుని జీవిత విషయంలో ఉద్ధేశంగాని, అర్థంగాని ఏ ప్రత్యేకత లేదు.

ప్రాచీన కథల ఆధారంగా ప్రజల అనుకోని విధంగా ఏ ఉద్ధేశం లేకుండా ఏ సృష్టికర్త చేత ప్రేమించబడకుండా కలిగినారని చెపుతున్నాయి. కాని లేఖనములు మనము ప్రత్యేకముగా దేవుని పోలికలో సృష్టించబడిన వారమని చెపుతుంది– దీని అర్థమేమిటి?

(?) భౌతిక రీతిలో కాకుండా దేవుని పోలికలో మానవుడు చేయబడినాడని మనం ఎలా తెలిసికోగలం?

దేవుని పోలిక అనగా భౌతిక ఆకారము అనికాదు, దేవుడు ఆత్మయై ఉన్నాడు సొలోమోను ఈ విధంగా చెపుతున్నాడు. దేవుడు భూమ్యాకాశములను ఆవరించియున్నాడు. (1రాజులు 8:2-7) దేవుడు తన్నుతాను తనకు ఇష్టమొచ్చిన ఆకారంలో ప్రత్యక్షపరచు కొనగలడు, కాని ఆ ప్రత్యక్షత మనం చేవులకునే పూర్తి ఆకారంలో ఉండదు, దీని కారణంగానే మనము ఆరంభించుటకు ఎలాంటి ఆకారము చేసుకోకూడదు. ఒక వేళ మానవునిలా ఆయన రూపాన్ని గీసినా అది విగ్రహారాధన అని పరిశుద్ధ గ్రంథము చెపుతుంది. (రోమా 1:23).

మానవుడు ఈ లోకంలో జీవించుటకు భౌతికంగా రూపుదిద్దినాడు కాళ్ళు నడచుటకు, చేతులు వస్తువులను కదల్చుటకు మరియు చూచుటకు, వినుటకు కావలసినవి ఇచ్చినాడు, దేవుడు మనం ఈ లోకంలో అభివృద్ధి చెందునట్లు రూపించినాడు. కాని దేవుడు విశ్వమంతా ఉన్నాడు. ఆయన తన మాటతో సమస్తము చేయగలడు మరియు ఆయనకు హద్దులు ఏమి లేవు. ఆయన ఆలోచనలకు కారణం మానవులకు ఉన్నట్లు ఉండవలసిన అవసరం లేదు.

దేవుని కుమారుడు అవతార విషయంలో పూర్తి మానవుని వలే ప్రత్యక్షపరచుకున్నాడు. ఇది మానవాళికే ఘనత తెచ్చిన విషయం, వేదాంత పండితులు దేవుడు మానవుని పోలికలో ఉండుటను గూర్చి అనేక విషయాలు తెలియజేసినారు. మరియు వాటికి అనేకమంది సమ్మతించినారు, అవి ఈ క్రింద ఇవ్వబడినాయి.

**దేవుని పోలికలో ఉన్నటువంటి విషయములు మానవునికి ఇచ్చినాడు**

(?) దేవుని పోలికను ప్రతిభింబించునట్లు మానవుడు కలిగి ఉన్న లక్షణాలు ఏమిటి?

దేవుని పోలికలో నుండి మనలో **"సృష్టించే స్వభావం"** పెరుగుతూ ఉంటుంది. మన సృష్టికర్త మనలను సృష్టించుట చేసియున్నాడు. కొన్నిసార్లు జంతువులు బొమ్మలు గీసినట్లు ప్రయత్నిస్తుంటాయి. కాని మానవుడు తన ఆలోచన ద్వారా తెలియజేయాలని అనుకున్నది చాలా వ్యత్యాసంగా ఉంటుంది. పురాతనకాల చిత్రాలు గుహలలో లభించినాయి, వాటిని గీసినవారిని గూర్చి మనకు ఎక్కువగా తెలియదు, కాని ఇవి జంతువుల ద్వారా కాదు మనుష్యుల ద్వారానే గీయబడినవి అని ఎవరూ అనుమానపడరు.

సంగీతంలో కూడా సృష్టించుట అనే దానికి సంబంధం ఉన్నది. సంగీతానికి అమోఘమైన సామర్థ్యం మనలోని ఆలోచనలను, భావాలను తెలియజేయుటలో ఉన్నది. సంగీతం ద్వారా సంభాషించుట అనేది దేవుని నుండే మనలో కలిగినది.

**"ఆలోచించే సామర్థ్యము"** అనేది దేవునిలో నుండి వచ్చిన మరి యొక తలాంతు లేక సామర్థ్యం. జంతువులకు కూడా మెదడు ఉంటుంది. కాని మానవుని ఆలోచనా సామర్థ్యము, బేరీజువేయుటకు, ప్రతిభింబించుటకు, ప్రతిస్పందించుటకు, సంభాషించుటకు సామర్థ్యము గలది.

ఆలోచించుట మాత్రమేకాదు, ఆ ఆలోచనను గూర్చి కూడా ఆలోచించగలము, అదే విధంగా మన ఆలోచనల విధానమును విశ్లేషించగలము. తార్కికంగా ఆలోచించటమేకాదు, ఆర్కితాన్ని కూడా ఆలోచించగలము.

మానవుడు **"సంభాషించే సామర్థ్యంను"** కలిగి ఉన్నాడు. అది భాషను ఉపయోగించుట ద్వారా ప్రదర్శించబడుతుంది. అది ఇతరులు అర్థం చేసుకునే రీతిలో ఆలోచనలను వెలుపలికి తీసుకొచ్చుట ద్వారా సంభాషించుకోవచ్చు. అయితే జంతువులు, పక్షులు, కొన్ని శబ్దముల ద్వారా సంభాషించుకుంటాయి, కాని మానవులు భాష ద్వారా ఉండే దగ్గర సంబంధం జంతువులలో కలుగదు. జంతువులు ఎల్లప్పుడు ఇతరులను భయపెటుతుంటాయి. అయితే అవి అర్థవంతమైన జీవితమును గూర్చిన సంభాషణను కలిగి ఉండవు.

సంభాషణ అనేది కారణములు అడుగుచూ ఆలోచించుటపై ఆధారపడుతూ ఉంటుంది. జంతువులకు మాటలు లేవు, ఒక వేళ ఉన్నా చెప్పుటకు అంతగా ఏమి ఉండదు.

మానవుడు **"సామాజిక స్పృహ"** కలిగి ఉంటాడు. మనము ఇతరులతో కలసి మాట్లాడుకునే విధంగా చేయబడినాము. సంభాషణ చేయుట అనేది ఇతరులపై ఆధారపడి ఉంటుంది. ఇతరులపై ఆధారపడటంతోనే మన జీవితాన్ని ప్రారంభించినాము. మరియు ఆ పిల్ల వానికి పెద్దవాడుగా మారుటకు అనేక సం॥రాలు పడుతుంది.

ఎందుకంటే సంబంధం కలిగి ఉండుట అనేది దేవునికి ఎంతో ప్రాముఖ్యం. మానవులు ఒకరినొకరు సంబంధం కలిగి ఒకరి నొకరు సంబంధం కలిగి ఒకరి అవసరతలు ఒక తీర్చుకొనునట్లు దేవుడు మానవున్నీ చేసినాడు.

ఒకవేళ తినుటకు తిండి ఉండుటకు ఇల్లు ఎవరి ప్రమేయం లేకుండా సంపాదించుకున్నా ఇతరుల సహాయంతోనే అవసరాలు తీర్చ బడే కొన్ని విషయాలు ఉంటాయి. సామాజిక స్పృహ అనేది దేవుని తత్వంలో నుండి వచ్చినది. దేవుడు త్రిత్వమై ఉన్నాడు. నిత్యత్వం నుండి సంబంధము గల స్వభావంను కలిగి ఉన్నాడు.

మానవుడు దేవుని పోలికలో సృష్టించబడినాడు. తనను సృష్టించినవాడు పరిశుద్ధుడు దేవుడు ప్రేమయైయున్నాడు కాబట్టి మానవుడు కూడా ప్రేమలో జీవించాలి, దేవునిలోనే జీవించాలి. మరియు ఆయనలో దేవుడు ఉండాలి. తాను పరిశుద్ధుడుగా ఉండాలి.

ఎందుకంటే దేవుడు పరిశుద్ధుడు కాబట్టి ఆయనకు పాపం చేయుట తెలియదు, ఆయనలో లేదు. అతను దేవునిని పూర్ణహృదయముతో ప్రేమించినాడు పూర్ణ బలముతో పూర్ణాత్మతో ప్రేమించినాడు.

మానవుని సంబంధాలు అనేక సమస్యలు కలిగి ఉన్నాయి. ఎందుకనగా కొంతమంది ప్రజలు ఒంటరి వారిగా ఉండాలని అనుకొంటుంటారు. ఎవరి ఆధారం లేకుండా మేము బ్రతుకగలము అని అనుకుంటారు. ఒంటరిగా జీవించుట పరిష్కారము కాదు మరియు దేవుడు అలా ఉండుటకు మనలను రూపొందించలేదు. దానికి బదులుగా సంబంధం కలిగి ఉండుటకు కొన్ని పద్ధతులను ఇచ్చినాడు. కాబట్టి దేవుని రూపకల్పనను వెంబడించినప్పుడే సమస్యలు ఉత్పన్నమౌతాయి.

మన స్వభావములో ఒక భాగము "నైతిక విలువలను" కలిగి ఉండుట. మనలో ఉన్న ఒకటి ఇది తప్పు, ఇది ఒప్పు అని చెపుతూ ఉంటాయి. (రోమా 1:20, 2:15). మనము చేయునది ఒప్పు అయినప్పుడు మనము దానిని చేయనప్పుడు చేయమని ఒత్తిడి చేస్తుంది. ఆదాము హవ్వలు దేవుని చిత్తాన్ని చేయునట్లు పరిశుద్ధంగాను పరిపూర్ణంగాను సృజించినాడు.

మానవుడు పాపములో పడిపోయినాడు కాబట్టి నైతికతను కోల్పోయినాడు, అయితే సంపూర్ణంగా కాదు, గాని ఇప్పటికి మంచి, చెడులను గ్రహించగలిగే సామర్థ్యాన్ని కలిగి ఉన్నాము.

మనము నైతికతను కలిగి ఉన్నాము కాబట్టి, మంచిని చేయవలసిన భాద్యతను కలిగి ఉన్నాము మరియు పాపము చేసే విషయంలో అపరాధ భావమును కలిగి యున్నాము. నవభావంను అనుసరించి తప్పునే చేస్తుండుటకు మనము జంతువులము కాము.

**"సొంత ఇష్టము కలిగిఉండే స్వాతంత్ర్యము"** లేక ఎన్నుకునే సామర్థ్యమును మానవులందరిలో కలిగి ఉన్నాము. దీనికి వేరుగా జంతువులు వాటి స్వభావము ననుసరించి క్షణికమైన ప్రేరణ కలిగిన నిర్ణయాలు తీసుకుంటాయి. జంతువులు జాగ్రత్తను వహించవు వాటి పనులను గూర్చిన ఫలితాలను గూర్చి ఆలోచించవు అయితే మానవుడు అర్థవంతమైన మరియు జీవిత మెలకువలతో నిర్ణయాలు తీసుకుంటాడు. (యెహోషువా 24:15)

(?) మానవులకు స్వాతంత్రముతో ఇష్టాన్ని కలిగి ఉండుట అనేది ఎందుకు ప్రాముఖ్యం?

ఎందుకనగా మనము నిజమైన నిర్ణయాలు తీసుకుంటాము. మనము దేవునికి లెక్క అప్పజెప్ప వలసిన వారముగా ఉన్నాము. ఆయన పాపులను శిక్షించి నీతిమంతులకు బహుమానమిచ్చును. (ప్రకటన 20:12,13)

ఎందుకంటే మనము పాప స్వభావంతో జన్మించినాము, దేవున్ని ఘనపరచేవిధంగా మన సొంత స్వాతంత్ర్యమును ఉపయోగించము. ఒక వ్యక్తి స్వభావికంగా పాపమునకు బానిసై ఉన్నాడు. (రోమా 6:16,17, ఎఫెస్సీ 2:1-3) మంచిని చేయలేక పోతున్నాడు, అయితే దేవుని కృప సువార్తకు స్పందించుటకు సామర్థ్యమును కోరికను ప్రతి వ్యక్తికి కలిగిస్తుంది. కాబట్టి ప్రతీవ్యక్తి సువార్తకు స్పందించి మారుమనస్సు పొందుకుంటున్నాడు. (మార్కు 1:15).

**అమరత్వం అనేది దేవుని పోలికలో అత్యంత ప్రధానమైన లక్షణం**

మనము లేని కాలము ఒకటి ఉన్నది, అయితే తాను జన్మించినప్పటి నుండి ఎప్పటికి ఉంటాడు. మనము భౌతికపరమైన వారము మాత్రమే కాదు, ఎప్పటికి నివసించే ఆత్మలపై ఉన్నాము. మన శరీరములు కూడా పునరుత్థానము చెంది నిత్యత్వము ఉంటాయి. (1కొరింథి 15:16-22, 52-54)

దేవుడు మనలను నిత్యత్వం కొరకు సృష్టించినాడు. అమరత్వం అనేది మన నిర్ణయాలు ప్రాముఖ్యమై నరకంలోగాని, పరలోకంలో గాని నిత్యము జీవించునట్లు చేస్తుంది.

**"ప్రేమించే సామర్థ్యము"** అనేది దేవుని పోలికలో ఒకటి. మిగిలిన వన్నీ దీని కొరకు ప్రాముఖ్యమైనవిగా ఉన్నాయి. జంతువుల మధ్య సంబంధము పరిమితి కలిగి ఉంటుంది. మరియు వాటి స్వభావమును బట్టి నియంత్రించబడతాయి. మనము ఇతరులతో కలసి ఉండకుండ ఉంటే ప్రేమ అనే దానినే అర్థంలేదు, మనము ప్రేమించే వారి విషయంలో నిర్ణయాలు తీసుకొనుటకు నిబద్ధత కలిగి ఉన్నట్లయితే, దానిని అర్థం చేసుకొని ఇతరుల నుండి ప్రేమను పొందుకునే సామర్థ్యమును కూడా కలిగి ఉంటాము.

మానవుల ప్రేమను సంబంధముల ద్వారా సంతోషంతో తెలియపరుస్తుంటారు వాగ్దానము చేయుట, నిలుపుకొనుట, ఇచ్చుట, సేవచేయుట, మరియు క్షమించుట, ఇవన్నియూ దేవుని యొక్క పోలికనుండే వ్యక్త మవుతున్నాయి.

మన మరియొక్క ప్రాముఖ్యమైన వ్యక్తిత్వం ఏమంటే **"ఆరాధించే సామర్థ్యము"** నీవు అభిమానించే సంగీతాలను, గీతాలను గూర్చి ఆలోచించండి మన దేవుడు మహోన్నత దేవుడు అని మనం పాడతాము నీవులంత ఘనుడవు అని ఆరాధించుటకు సమయము సరిపోదు, కీర్తనా కారుడు ఈ విధంగా పాడుతున్నాడు. నా ప్రాణమా యెహోవాను సన్నుతించుము, నా అంతరంగములోని సమస్తమా ఆయన నామమును సన్నుతించుము (కీర్తన 103:1) వారివలే ఈ ఆరాధన వేలకొలదిగా అభివృద్ధి చెందుతుంది. ఇది చేయుటకు మనలో దేవుని పోలికే కారణము దానిని గుర్తించి ఆ దేవునికి ప్రతి స్పందిస్తాము.

**మానవునిలో దేవుని పోలిక యొక్క ఉద్దేశము**

మనము ఆగి దేవుడు మనలను ఎందుకు ఆయన పోలికలో సృష్టించినాడో ఆలోచించాలి. వేరే సృష్టించబడిన వారికన్నా మనము ఎందుకు ఎంతో వ్యత్యాసముగా ఉన్నాము? జవాబు ఏమనగా మనము దేవునితో సంబంధం కలిగి ఉండుటకు మరియు ఆయనను ఆరాధించు సామర్థ్యము కలిగి ఉండుటమే ప్రత్యేకముగా చేయబడినాము.

సాధారణ సృష్టి దేవునికి మహిమను తీసుకువస్తుంది అని పరిశుద్ధ గ్రంథం చెపుతుంది. ఆయన చేసిన వస్తువులలో గొప్ప తనమును మనం చూడగలము. అయితే ఇతర జీవులు వాటికి అర్ధంకాక పోయినా దేవునిని మహిమ పరుస్తాము. దేవునితో సంబంధం పెట్టుకునే సామర్థ్యం వాటికి లేవు కాబట్టి దేవుడు వాటికి అర్థంకాదు.

మనలో కూడా సంజనాత్మకత ఉన్నవి కనుక దేవుని పరిమితి లేని సృష్టిని బట్టి ఆయనను ఆరాధిస్తాము. మనకు తప్పు, ఒప్పులను గూర్చిన విజ్ఞానం ఉన్నది కాబట్టి ఆయన పరిశుద్ధతను, నీతిని గూర్చి ఆరాధిస్తాము.

ఆయన అపరిమితమైన ప్రేమకు మనము భయపడుతున్నాము ఎందుకంటే ప్రేమించే విచక్షణాజ్ఞానం మనకు ఉన్నది కాబట్టి.

జ్ఞానముతో కాకుండా సంబంధము కలిగి దేవునిని మనము ఎంతగా తెలుసుకుంటామో అంతగా ఆయనను ప్రేమించి ఆరాధిస్తాము. దేవునితో ఉన్న సంబంధంలో సంతోషమును పరిపూర్ణత కనుగొంటాము ఎందుకనగా ఆయన మనలను ఆ విధంగా దాని కొరకు రూపొందించాడు.

**వేరే ప్రాముఖ్యమైన ఆలోచనలు**

**"మానవులందరూ దేవుని పోలికను కలిగి ఉన్నారు"** మానసిక పరిపక్వత లేనివారు కారణమును అడుగలేని వారు కొందరు ఉన్నారు. సృజనాత్మకతను సొంత ఇష్టాన్ని వారికి వారుగా వ్యక్త పరచలేరు దేవుని పోలిక వారిలో సృష్టించబడింది, కాని అదివారి జీవితాలలో ఈ లోకంలో నెరవేర్చబడదు.

ప్రతి మానవ జీవితానికి అపరిమితమైన నిత్యమైన విలువ ఉన్నది, కొన్ని సార్లు మనము భౌతికమైన విలువను గూర్చి ఆలోచిస్తుంటాము, అవి జ్ఞానము, విధ్య, సామర్థ్యములు (తలాంతులు). అయితే ప్రతి వ్యక్తి భౌతిక విలువలు కన్నా ఎక్కువ విలువను కలిగి ఉంటాడు, ఎందుకంటే అతను దేవుని పోలికలో ఉన్నాడు. కాబట్టి మానవునిగా ప్రతి వ్యక్తి గౌరవం పొందుకొనుటకు అర్హుడు. భౌతికమైన అంగవైకల్యం ఉన్నా, మూర్ఖుడైన తనకు విలువ ఉంటుంది. దేవుని పోలిక కారణమును బట్టి దేవునికి ప్రతి వ్యక్తి విలువైన వాడే! మరియు గర్భస్రావం భయంకరమైన పాపం.

**"దూతలు కూడా సృష్టిలో ప్రత్యేకమైనవి"** వాటికి ఉన్నతమైన జ్ఞానమున్నది కారణాలు తెలుసుకునే సామర్థ్యము, సంభాషించే సామర్థ్యము, ఆరాధించే సామర్థ్యము కలిగి ఉంటాయి. కాబట్టి వీటిలో కూడా దేవుని పోలికతో కూడిన అంశాలు ఉన్నాయి. కాబట్టి లేఖనములు ఈ దూతలను దేవుని కుమారులు అని పిలుస్తుంది. (యోబు 1:6) మనము శక్తి విషయంలో దూతలుకన్నా తక్కువ వారముగా ఉన్నాము (కీర్తన 8:5). అయినప్పటికి అవి మనకు సేవచేస్తాయి (హెబ్రీ 1:14).

నిత్యత్వంలో దూతలు కన్నా ఎక్కువస్థాయిలో ఉంటాము (1కొరింథి 6:3) క్రీస్తుతో కూడా ఏలుతాము. ఎందుకనగా దూతలు కన్నా మానవుడు పూర్తిగా దేవుని పోలికలో చేయబడినాడు.

**"ప్రపంచము తన యదార్థ రీతిలో లేదు"** ఒక మంచి చిత్రకారుని ద్వారా అందమైన చిత్రంను సృష్టించినట్లయితే ఆ చిత్ర పఠాన్ని నేలమీద పారవేసినట్లయితే, ప్రజలు ఆ చిత్ర పటం పైన చెప్పుల కాళ్ళతో త్రొక్కి నడుస్తు మట్టిగా చేసినప్పటికి ఒక్కసారి మరల ఆ పఠాన్ని తీసి చూసినట్లయితే ఆ పఠంలో ఆ చిత్రకారుని సామర్థ్యము ఇంకా గుర్తించగలము. అయితే ఆ చిత్రకారుడు మొదటిగా గీసినట్లు ఆ పఠమును చూడుము. సృష్టి కూడా అలాంటిదే! అది దేవుడు ఉద్ధేశించిన విధముగా లేదు, కాని దాని మహిమ ఇంకాచూడగలము.

**"పాపము దేవుని పోలికను ప్రజలలో ఉన్న సామర్థ్యాన్ని పాడుచేసింది"** చిత్ర కారుని ఆలోచన సాతాను యొక్క పరికరములో చెప్పుతుండవచ్చు, సామర్థ్యము దేవుని నుండి వచ్చినప్పటికి కూడా దేవుని కృప వలన దేవుని పోలికను పాపము లోబరుచుకొన లేకపోయింది. మరియు దేవుని కృపా పోలికను బట్టి మనలో నూతనత్వము, అభివృద్ధి మరియు ఆయన మహిమ బయలుపరచబడింది. (కొలొస్స 3:10, ఎఫెస్సీ 4:22-24, 2కొరింథి 3:18)

**"మనలో ఉన్న దేవుని పోలికయు మన గురించిన ప్రాముఖ్యమైన విషయం"** మనకు ఇవ్వబడిన దేవుని పోలిక యొక్క లక్షణాలు ఆ దేవుని సువార్తకు స్పందించుటకు సాధ్యమౌతుంది. మనలోని నైతిక విలువలు కృపను బట్టి మేల్కొల్పబడి మన మనస్సాక్షి ద్వారా పాపమును ఒప్పింపజేస్తుంది. దేవుని కృప చేత తిరిగి తీసుకురాబడి ఎవరిని సేవించాలో ఎన్నుకొనుటకు సామర్థ్యము కలుగజేస్తుంది. మన సృజనాత్మకమైన స్వభావము దేవునికి మహిమను తీసుకువస్తుంది. కారనాలను వాడుకొనుటను ద్వారా దేవుని మార్గములను కొంత వరకు అర్థంచేసికొనవచ్చు. కృపచేత మనమే మహిమ కిరీటములను ధరింపజేసిన ఆ సృష్టికర్త యొక్క మహిమను ఆరాధన చేయుటకు ఆయన మహత్యము యొక్క విలువను వెతికి అర్థంచేసుకొన గలుగుతాము.

**తప్పులను నివారించేందుకు**

కొన్నిసార్లు కొందరు ఈ విధంగా అనుకుంటారు, దేవునితో సంబంధం కలిగి ఉండుట చనిపోయిన తరువాత ఉండే జీవితం కొరకే అని అంటారు. వారు ఈ విధంగా ఆలోచిస్తారు, ఒకవ్యక్తి భూమిపై మంచి జీవితాన్ని జీవిస్తే, ఆయన క్రైస్తవుడే అయి ఉండవలసిన అవసరంలేదు, కాని మనము సృష్టించబడినది దేవునితో సంబంధం కలిగి ఉండుటకే అని అర్థమైనపుడు, తాను దేవున్ని తెలుసుకొనెందుకు తన జీవితం ఉపయోగం లేనిదని అర్థమౌతుంది. మనలను నడిపించుటకు, మనము చేయు వాటి ద్వారా నిత్యజీవమును ఇచ్చుటకు మనకు దేవుని ఆత్మ కావాలి.

తరగతిలోని విద్యార్థులందరు కలసి కనీసం రెండుసార్లు "విశ్వాసాల యొక్క అంశమును" చదవవలెను.

**విశ్వాసము యొక్క ప్రతిపాదన**

మానవులందరూ దేవునిని ప్రేమించి ఆరాధించాలి అనే ఉద్దేశంతో దేవుని పోలికలో సృష్టించబడినారు. ప్రేమించుటకు, ఆలోచించుటకు, ఇతరులతో కలిసి ఉండుటకు దేవుడు మానవులను రూపొందించినాడు. ఒక వ్యక్తి నైతికతను కలిగి ఉన్నాడు మరియు సొంత చిత్తము, నశించిపోని ఆత్మను కలిగిఉన్నాడు. దేవుని యొక్క కృప ఒక వ్యక్తి స్వతంత్ర్యముగా నిర్ణయము తీసుకొను శక్తిని అనుగ్రహిస్తుంది. ప్రతి వ్యక్తికి, నిత్యమైన అమరమైన విలువ ఉన్నది.

కింద ఇవ్వబడిన లేఖనాలను ప్రతి విధ్యార్థి ఆజ్ఞాపించబడి, తరువాత తరగతికి వచ్చే ముందు, ఆ వాక్యభాగమును చదివి ఈ పాఠమునకు సంబంధించి ఆ వాక్యభాగము ఏమి చెప్పుతుందో ఒక పేజిలో వ్రాయవలెను.

**ఎసైన్మెంట్ వ్రాయుటకు వాక్య భాగములు**

యాకోబు 1:12-15, రోమా 6:12-23, 1థెస్స 5:23, రోమా 8:22-26, యోహాను 24:14-18, ఆది 3:1-6, ఎఫెస్సి 2:1-9.

ఈ కోర్సు జరిగే సమయంలో కనీసం ఏడు సార్లు ఒక విధ్యార్థి ఒక పాఠమును గాని లేక ఒక పాఠములోని భాగమును గాని, తరగతిలోని వారికి కాకుండా యితర ప్రజలకు బోధించవలెను. ఆ బోధన సంఘములోగాని, గృహములోని బైబిల్ ధ్యాన సమయంలోగాని, లేక ఏ ఇతర కూడికలోనైన జరిగించవచ్చును. ఈ అవకాశాలను కల్పించుట, విధ్యార్థుల బాధ్యతే.

**చదవవలసినవి**

Purkiser. W.T.ed Exploring our Christian Faith
Kangas City Mo: Beacon Hill 1978
See Cheptur 10: What in Man?

**మానవుడు- చదువుటకు (ధ్యానించుటకు) ప్రశ్నలు**

1. మానవునిగా గూర్చి క్రైస్తవులు ఇతరుల నుండి ఏవిధంగా వ్యత్యాసమును తెలుపుతారు.
2. మానవునిలో దేవుని యొక్క పోలిక భౌతికంగా కాదని ఎలా నిరూపిస్తావు? కారణాలు తెలుపుము?
3. మానవునిలో ఉన్న 9 దేవుని లక్షణాలను తెలుపుము?
4. దేవుని పోలికలో మనము చేయబడుటకు గలకారణా లేమిటి?
5. నైతికత నుండి ఏ సామర్థ్యము వస్తుంది?
6. దేవునిని సంతోషపెట్టునట్లు దేవుని యొక్క కృప ఎందుకు అవసరమైనది?

# 5. పాపము

**ముఖ్యాంశాలు**

ఈ పాతము ముగిసే సరికి విద్యార్థి అర్థం చేసుకొని వివరించు సామర్థ్యం కలిగి ఉండాలి.

1. పాపమును గూర్చి అర్థం చేసుకొనుటలో ప్రాముఖ్యత ఏమిటి?
2. స్వ నిర్ణయమును బట్టి పాపము చేయుట సాధ్యము, అంతేగాని దేవుడు చేసినది కాదు.
3. వంశ పారంపర్యమైన దుర్మార్గత యొక్క నిర్వచనం మరియు వివరణ.
4. స్వంతగా చేసిన పాపమును గూర్చిన బైబిల్ ఆలోచన.
5. మానవుని తప్పులను గూర్చిన నిర్వచనము మరియు క్రైస్తవ పరిపక్వతలోనికి నడిపించే సరియైన స్వభావము.
6. మానవుని బలహీన తన గూర్చిన నిర్వచనము మరియు పాపము నుండి వ్యత్యాసము లేక వేరుగా నుండుట.
7. పాపమును గూర్చిన క్రైస్తవ్యము నమ్మకము యొక్క మాటలు.

ఈ పాతము యొక్క క్రియాపూర్వకమైన ఉద్దేశము ఏమనగా స్వ పాపమును గూర్చి విద్యార్థి స్పష్టంగా అర్థం చేసుకొని మంచిగా మార్పు చెందే విషయంలో నిర్ణయం తీసుకొనుట.

## పాపము

### ముద్రించబడిన బోధనా సమాచారము

ముందు పాతమునకు పరిక్ష తీసుకొనిన తరువాత, ఆ పాఠం నుండి ప్రాముఖ్యమైన పశ్నలు అడుగుట ద్వారా గుర్తుచేసుకోవలెను ఆ తరువాత క్రింద పాతములోనికి వెళ్ళవలెను.

ఆదికాండము 3వ అధ్యాయము కలసి చదువవలెను. ఈ వాక్యభాగము పాపమును గూర్చి ఏమి చెపుతుంది? ఇప్పుడు సమాచారాన్ని కలసి చదవండి, నీవు (?) గుర్తు చూసినప్పుడు ప్రశ్నలు అడిగి జవాబును చర్చించుకోవలెను. ఎప్పుడైతే పుస్తకం యొక్క గుర్తును చూశామో ఆ పైన ఉన్న వాక్యభాగమును చదువుకోవలెను.

### మనము పాపమును గూర్చి ఎందుకు అర్థం చేసుకోవలెను

(?) మనము ఎందుకు పాపమును అర్థం చేసుకోవాలి?

మానవులు భాధలుపడుటకు పాపము కారణమని బైబిల్ బోధిస్తుంది. పాపము ద్వారా మరణము ఈలోకంలోకి ప్రవేశించింది. (రోమా 5:12) పాపశాపమును బట్టి రోగము, వేదనలు, భాదలు కలుగుతున్నాయి. పాపము చేయుట ద్వారా మానవులు అబద్ధ మాడుట, దొంగతనము చేయుట హత్యలు చేయుట, వ్యబిచారము, గొడవలు, త్రాగుడులాంటివి ఈ లోకంలోకి వచ్చనాయి. పాపపు క్రియలు హృదయంలో ఉన్న పాపమును బట్టి అనగా, అసహించుకొనుట, దుష్టత్వము, కామకత్వము, దురాశ, గర్వము మరియు స్వార్థము కలిగి ఉంటారు.

మనము పాపమును అర్థం చేసుకోవాలి, ఎందుకుంటే

1. లోకము యొక్క పరిస్థితిని తెలిసికొనుటకు, మనము అనుకున్న విధములో దేవుడు లోకంలో కార్యములు చేయడు.
2. దేవుని ప్రాముఖ్యత ఈలోకం విషయంలో ఏవిధంగా ఉందో తెలిసికొనుటకు.

మానవుడు చేసిన పాపమునకు దేవుడు సృజించి తన కృపచేత రక్షణను అనుగ్రహించినాడు, కాబట్టి పాపము అనేది జాగ్రత్తగా నిర్వచించబడింది. మనం పాపమును ఎందుకు అర్థంచేసుకోవాలి అంటే

3. దేవుని కృప రక్షణను అర్థం చేసికొనుటకు.

పాపము అనేది పరిశుద్ధతకు వ్యతిరేకముగా ఉన్నది అదే విదంగా పరిశుద్ధమైన దేవునికి వ్యతిరేకమైనది, ఒకవ్యక్తి పరిశుద్ధుడుగాను దేవునికి మాత్రమే ప్రతిష్టితమై ఉండాలి. తాను పాపము నుండి వేరుగా ఉండాలి ఎందుకంటే

4. పరిశుద్ధతను అర్థం చేసుకొనుటకు

### పాపము యొక్క ఆరంభము

దేవుని సృష్టి సంపూర్ణమైనది, మరియు దేవునిచేత చేయబడినది అంత ఏ పొరపాటు లేకుండా చేయబడినది దేవుడు సృష్టిని చేసి ముగించి దానిని చూసినప్పుడు అది చాలా బాగుంది (ఆది 1:31) కాబట్టి పాపము అనేది దేవుని తప్పు కాదని అర్థమౌతుంది. ఆదాము హవ్వలు దేవునితో సంబంధం కలిగి ఉన్నారు. మరియు దేవుడు సంతోషించు ప్రతిది వారు చేయుటకు సామర్థ్యమును కలిగి ఉన్నారు.

ఈ స్థాయిలో మానవుని మనస్సు అందకారంతో నిండి ఉన్నది రక్షించగలిగే దేవుని జ్ఞాన విషయంలో నిరాశ్రయు మరియు పౌలు చెప్పిన మాటల ప్రకారం దేవుని ఆత్మకు సంబంధించిన పనులు చేయు విషయంలో శక్తి లేనివారిగా మిగిలిపోయినారు.

సాతానుడు హవ్వను పాపము చేయునట్లు ప్రేరేపించుటకు వచ్చింది, అప్పటి ఈ భూమిపై పాపము ఉన్నదని మనకు అర్థమగుచున్నది. సాతానుడు అప్పటికే పాపములో పడి ఉండినాడు, అయితే అప్పటి కింక మానవునిలోకి పాపము ప్రవేశించలేదు అది వారి అధికారం క్రింద ఉన్నది.

ఆదాము హవ్వలు సొంత నిర్ణయం తీసుకునే స్వాతంత్ర్యమును కలిగి ఉన్నారు, నిజమైన ఎన్నిక వారు చేసుకోవాలి కాబట్టి పాపం చేయుటకు అవకాశం ఉన్నది. వారు దేవుని నియమమును మీరుటకు కోరుకున్నారు. అది మానవుడు పాపము చేయుటకు ప్రారంభము దేవుడు సృష్టించినది కాదు పాపము.

మొదటి పాపము మానవున్ని దేవుని నుండి వేరుచేసింది. మరియు మానవుని స్వభావమును కూడా చెరిపి వేసింది. (కీర్తన 51:5) తరువాత పుట్టిన ప్రతి పిల్లవానిలో ఈ చెడిపోయిన స్వభావం కలిగి వుండి పాపముచేయు స్వభావంను పొందియున్నారు. (రోమా 5:12,14, 18-19).

పాపము సృష్టి అంతటిపైకి శాపమును తీసుకువచ్చింది. ఆది 3:16-19, పాపము వలన జీవితము మారిపోయింది. భాధ, వేదన మరణము ప్రారంభమైనాయి. (1కొరింథి 15:22) పని, బ్రతకటం చాలా కష్టతరమైనది. మానవుని సంబంధాలు చాలా కఠినంగా మారిపోయినాయి. సంవత్సరములు గడచిన ఆదాము, హవ్వలు ఊహించని రీతిలో పాపము పెట్రేగిపోయింది.

**వారసత్వమైన దుర్మార్గత**

**(?) పాపముతో పుట్టే మానవుని స్వభావమును ఎలా నిర్వచించగలము?**

వారసత్వపు దుర్మార్గత అనేది మానవుని స్వభావమును చెరిపి పుట్టినప్పటి నుండి పాపము కలిగి ఉండునట్లు చేస్తుంది. ఇది కొన్ని సార్లు ప్రారంభ పాపము అని కూడా పిలుస్తారు. అది ఆదాము యొక్క పాపమును బట్టి వారసత్వంగా మనుమ పొందే పాపపు స్వభావము.

మానవుడు పుట్టినప్పటి నుండి పాపముతో నిండియున్నాడు, తనలో ఏ మంచి లేనివాడుగా ఉండిపోయినాడు. అతడు పూర్తిగా పడిపోయినాడా? తన ప్రాణం పూర్తిగా చెడిపోయిందా? ఆయన ఆలోచించే ప్రతి ఆలోచన చెడిపోయినదేనా? క్రైస్తవునిగా ఇది తీసుకోవచ్చు, విసర్జించవచ్చు, అయినా నీవు ఏమి ఎరుగనివాడవుగానే ఉన్నావు.

మూర్ఖులు తాము పుట్టినప్పటి నుండి మూర్ఖ స్వభావమును కలిగి ఉంటారు. (కీర్తన 58:3) ఒక వ్యక్తి యొక్క స్వభావము తాను పుట్టినప్పుడే పాపమును బట్టి పాడుచేయబడింది. ఆ వ్యక్తి తాను స్వతంగా నిర్ణయం తీసుకొనుట ప్రారంభించినప్పటి నుండి పాపం చేయుట ప్రారంభించినారు. పాపస్వభావం అనేది తన చుట్టూ ఉన్న పరిసరాలను బట్టి నేర్చుకునేది కాదు.

కొంతమంది ప్రజలు వారు మారుమనస్సు పొందక ముందు కూడా దుర్మార్గుల వలే కనిపించారు, పాడుచేయువారిగా ఇతరులకు హానికరంగా కనబడరు, అయితే వారు పాపులే, ఎందుకంటే వారు దేవునికి లోబడకుండా వారికి ఇష్టమొచ్చినట్లు జీవించుటకు వారు కోరుకున్నారు. ప్రజలు గొర్రెలవలే త్రోవతప్పి పోయినారని పరిశుద్ధ గ్రంథం చెపుతుంది (యెషయా 53:6).

ఒక వ్యక్తికి తాను అనుకున్నది సరియైనదని, తనసొంత మార్గములో పోవుట అనేది సృష్టికర్త యొక్క సరియైన మార్గమును త్రోసిపుచ్చుటకు మూలకారణం పాపమే. అది దేవుని అధికారమునకు వ్యతిరేకముగా తిరుగుబాటు చేయుటయే అది ఆదాము హవ్వల యొక్క స్వభావము, మొదటి వ్యక్తులైనవారు తమ సొంత నిర్ణయములతో దేవునికి వేరుగా ఉండుటకు ప్రయత్నించినారు.

చివరి తీర్పు దినమున వారి సొంత మార్గములకు పాపములకు తీర్పు జరిగి నరకంలో పడవేయబడతారు. (ప్రక 20:12-14) ఒక పాపి ఎప్పుడైతే పశ్చాత్తాపపడి మారుమనస్సు పొంది, సువార్తను విశ్వసిస్తాడో అప్పుడు తన సొంత పాపములపై విజయం కలిగి ఉంటాడు. ఒకవేళ శోధనకు అవకాశం ఇచ్చి పాపములో పడిపోయినప్పుడు మరలా తాను పశ్చాత్తాపపడి మారుమనస్సు కలిగి ఉంటే తాను క్షమించ బడతాడు, కాని సాధారణ విశ్వాసి పాపముపై విజయము పొంది యున్నాడు (1యోహా 2:1-6, 3:3-10).

దావీదు భక్తుడు ఈ విధంగా చెపుతున్నాడు, పాపములోనే నాతల్లి నన్ను గర్భము దరించింది, పాపములోనే పుట్టిన వాడును, (కీర్తన 51:5) అనగా దీని అర్థం తన తల్లి ఏదో తప్పు చేసింది అనికాదు, ఆయన అర్థం ఏమంటే తాను తల్లిగర్భములో ఉన్నప్పుడు, తన స్వభావము పాపము చేత చెడిపోయింది అని చెపుతున్నాడు.

చెడిపోయిన స్వభావము ఉన్నది కాబట్టి మానవునిలో ఉన్న దేవుని పోలిక చెడిపోయింది. పుట్టే ప్రతి వ్యక్తి గర్వముతో పాపము చేయు స్వభావంతో పుడుతున్నాడు (ఫిలిప్పీ 3:19) దేవుడు కోరికను, బలమును ఇవ్వకుండా మనము మంచిని ఏ విధముగాను కోరుకొని చేయలేము. (రోమా 6:16-17).

వారసత్వపు దుర్మార్గత మానవునిలో గర్వమును, పగను, అసహ్యతను, క్షమించకపోవటం అనే స్వభావాలను కలుగజేస్తుంది. ఇది కూడా పాపము చేయుటకు ప్రేరణ అవుతుంది.

ప్రజలు స్వాభావికంగానే దేవుని నియమాలకు, అధికారానికి వ్యతిరేకముగా ఉంటూ ఉంటారు. పాపులు తమ క్రియల విషయమై మాత్రమే కాక, దేవునికి తిరుగుబాటుచేసే వారి పాప స్వభావమునకు తీర్పు జరుగబోతుంది. యూదా 15వచనం.

ఒక వ్యక్తి పాపస్వభావమును కలిగి స్వాభావికంగా (తనపై తాను నిలబడేవాడుగా ఉంటున్నాడు) నేనే అనే అహంతో ఉంటున్నాడు. తాను తన స్వంతగానే ఇతరుల సహాయంగాని దేవుని అధికారంగాని లేక ఉండాలని అనుకుంటుంటాడు. దేవుని ఇష్టానుసారంగా నడువకుండా తన సొంత ఇష్టాలను నెరవేర్చుకొనుటకు చూస్తాడు. తనపైన తానే విశ్వాసముంచుతూ అనగా తనను తానే నమ్ముకొనుచూ దేవునిపై ఆధారపడుటకు ఇష్టపడటం లేదు. దేవునికి మహిమ కలుగుటకంటే తన విజయమే తనకు ప్రాముఖ్యంగా భావిస్తున్నాడు.

ప్రజలు సరియైన రీతిలో తప్పునుండి ఒప్పును బేరీజు వేసుకో లేకపోతున్నారు. ఎందుకంటే వారి మనస్సులు చీకటితో నిండి వున్నాయి. (ఎఫెస్సి 4:17-18) స్వాభావికంగానే తిరుగుబాటుతో కూడిన లోకంను వెంబడిస్తుంటాడు. సాతాను స్వాధీనంతో ఉంటూ తన పాపపు కోర్కెలనే వెంబడిస్తుంటాడు. వారికి వారే దేవుని ఉగ్రతకు గురి అవుతుంటారు. (ఎఫెస్సీ 2:2-3) వారి స్వాభావిక ఉద్రేకం క్షణిక కాలం మాత్రమే. (ఆది 6:5).

వారసత్వపు దుర్మార్గతను వేదాంత పండితులు పూర్తిగా చెడిపోయినది అని చెపుతుంటారు. దేవుని కృప వ్యత్యాసమును కలుగజేయనిదే మానవుడు మంచి అనేది ఏమి చేయలేడు. కనీసం మంచి చేయాలి అనే ఆసక్తి కూడా కలిగి ఉండడు. మరియు అతను దేవునిని వెతుకుటకు గాని, పశ్చాత్తాపపడుటకు సామర్థ్యం ఉండదు. (యోహాను 6:44) అతను తన అపరాధములచేత చనిపోయినాడు (ఎఫెస్సీ 2:1).

దేవుని కృప వారసత్వపు దుర్మార్గత విషయంలో ఎలా స్పందిస్తుందో తెలుసుకోవలెను. మొదటిగా సువార్త ద్వారా దేవుని శక్తి వస్తుంది. ఆ వ్యక్తికి సువార్తకు స్పందించే శక్తిని అనుగ్రహిస్తుంది. (రోమా 1:16) అప్పుడు ఒకవ్యక్తి రక్షించబడినప్పుడు తాను పాపము యొక్క ఆధీనంలో నుండి విడుదల పొందుతాడు. (రోమా 6:11-14) ఏది ఏమైనా వారసత్వపు దుర్మార్గత నూతనంగా క్రీస్తులోనికి వచ్చినవానిలో అలాగే కొనసాగుతుంది.

క్రొత్తగా క్రీస్తులోనికి వచ్చిన వ్యక్తిలో వారసత్వపు దుర్మార్గతను కలిగి ఉండుట అనేది అనే మార్గాలను సూచిస్తుంది.

1. నూతన క్రైస్తవుడు శోధనా సమయాల్లో కొన్నిసార్లు తన సొంత ఆలోచన విషయంలో ఇబ్బంది పడుతుంటాడు.
2. ఆ వ్యక్తి కొన్నిసార్లు సరియైనది కాని దాని నుండి ప్రేరేపించబడతాడు,
3. తాను అనుకొనిన దాని విషయమై అనుకున్నట్లు జరుగకపోతే సరియైన స్వభావాన్ని కనపరచలేకపోతుంటాడు.

నూతన క్రైస్తవునకు ప్రోత్సాహం తప్పనిసరిగా ఉండాలి. లేకుంటే తన విశ్వాసాన్ని కోల్పోయే ప్రమాదం ఉంటుంది. తనకు వస్తున్న తప్పుడు ప్రేరేపణలను బట్టి తాను రక్షించబడినాడ లేదా అనే అనుమానంలోకి వెళ్ళే ప్రమాదం ఉంది.

సేవకులు క్రొత్త విశ్వాసుల విషయంలో ఓపిక కలిగి ఉండవలెను, వారు చెప్పిన వాటన్నిటిలో చేయువాటిలో వారు స్థిరంగా ఉండలేరని అతను గుర్తించాలి. వారు తమ సమస్యను త్వరగా చూడలేకపోవచ్చు, వారు తప్పకుండా వారి పాతస్వభావం పోవునట్లు ప్రార్థించుటకు ప్రోత్సహించబడాలి. కాని అది అర్థం చేసుకొనుటకు సమయం కావాలి.

**ఇష్టపూర్వకమైన పాపము**

**(?) ఇష్టపూర్వకమైన పాపము అనగానేమి?**

ఇష్టపూర్వకమైన పాపము అనగా దేవుని చిత్తము తెలియు ఆయన మాటను పాపము చేయుటకు మీరుట (1యోహాను 3:4, యాకోబు 4:17) అది తనకు తప్పు అని తెలిసి చేయుట లేక సరియైనది చేయకపోవుట.

ప్రతి ఒక్కరి పాపపు స్వభావము యేసుప్రభువును అంగీకరించునట్లు ఆయన యొద్దకు పోవునట్లు చేసెను. (రోమా 3:23) ఒక్క వ్యక్తి కూడా తన జీవితంలో నీతిమంతుడిగా లేడు. (1యోహాను 1:10)

రోమా 3:10-19 వాక్యభాగములో దేవుని కృపచేత వ్యత్యాసముగా ఉండక సొంత స్వభావమును బట్టి జీవించినారు. ఆ జీవితము తిరుగుబాటు గలది, అసహ్యమైనది, పాడైపోయినదిగా కనబడుచున్నది.

**అనుకోకుండా జరిగిన ఉల్లంఘన**

కొన్నిసార్లు ఒక వ్యక్తి అనుకోకుండా దేవుని మాటను ఉల్లంఘిస్తుంటాడు.

లేవీ 4:2-3, ఈ వాక్యభాగములో మనము చూసినట్లయితే ఒక వ్యక్తి తాను అనుకోకుండా చేసిన తప్పు తెలిసి కుంటాడో, ఆ తప్పును తెలిసికున్న తరువాత ఒక బలిని అర్పించాలని వ్రాయబడి ఉన్నది. ఎందుకంటే క్రీస్తు యొక్క పాతనిబంధనలోని బలుల స్థానంలో ఉంచబడింది. అనుకొని ఉల్లంఘనల పాపము విషయమై క్రైస్తవులందరు విమోచించబడినట్లు మనకు తెలుసు.

దీనిని మనము దేవుని మహిమను పొందలేక పోవుచున్నారు అని చెప్పగలము, కాని పరిశుద్ధ గ్రంథము పిలిచే సాధారణ పాపము చేయలేదు దానిని పాపముగా అనుకునే వ్యక్తి ఇష్టపూర్వకంగా దేవుని నియమమును ఉల్లంగించి చేయు పాపము నుండి అనుకోకుండా చేయు పాపమునకు వ్యత్యాసం కనుగొనుట కొంచెం కష్టతరమౌతుంది మరియు మానవుని యొక్క సరియైన బాధ్యతను కలిగి ఉండుట దేవుడు ఇష్టపూర్వకమైన పాపము చేయు విషయంలో ఆజ్ఞాపించినాడుగాని అనుకోకుండా జరిగే తప్పుల విషయంలో కాదు.

మన జ్ఞానం పరిమితిగా ఉండినంతగాలం ఇవి పరిగణలోకి రావు అవి దేవుని నుండి మన సంబంధాన్ని తెంచివేయవు ఎందుకంటే దేవుని కొరకు మన ప్రేమ వ్యతిరేకించదు కాబట్టి సంపూర్ణమైన ప్రేమ మనకు ఏమి అవసరమో దానిని నెరవేర్చుతుంది అని దేవుడు చెప్పినాడు. (మత్తయి 22:37-40) మనకు తెలియని వాటి విషయమై మనము లెక్క అప్పజెప్ప వలసిన అవసరం లేదు. (యాకోబు 4:17).

మనము వెలుగులో నడచుచున్నప్పుడు (మనకు సత్యము తెలిసినంత మట్టుకు) మనము ప్రతి పాపము నుండి కడిగి వేయబడినాము. (1యోహాను 1:7) అనుకోకుండా జరిగిన వాటి విషయమై దేవునితో మన సంబంధం తెగిపోవుతుందని భయపడవలసిన అవసరంలేదు ఎందుకంటే క్రీస్తుయొక్క బలులు మనము నమ్మకముంచి యున్నాము.

లేవికాండములో తెలియని ఉల్లంఘనను గూర్చి కొంత నేర్చుకుంటాము, అదేమనగా మనము చేసిన తప్పు మనకు తెలిసినప్పుడు మనము పశ్చాత్తాప పడతాము, దేవునిని క్షమించమని అడిగి దేవుడు అడిగిన విధములో ఉండుటకు మనము సరిచేసుకుంటాము.

మనము దేవుని వాక్యము చదువుతున్నప్పుడు, పరిశుద్ధాత్మను వెంబడించాలి. ఇతర విశ్వాసులతో సహవాసం చేయాలి, పరిపక్వతలోకి ఎదగాలి. అనుకోకుండా జరిగే వాటినుండి దేవుని చిత్తంలోకి మనలను మనం మార్చుకోవాలి.

**(?) ఎందుకు మనము దేవుని చిత్తాన్ని సరియైన విధంగా తెలుసుకొని అలా చేయాలి?**

మనము దేవునిచిత్తాన్ని ఎందుకు సరియైన విధానంలో తెలుసుకొని వాటిని సంపూర్ణంగా చేయుటకు కొన్ని కారణాలు చూద్దాం!

1. దేవున్ని సంతోషపెట్టని వాటిని చేయకుండా ఉండుటకు.
2. తెలియకుండా జరిగినప్పటికి ఆ తప్పులకు ప్రతిఫలం అనుభవిస్తాము కాబట్టి.
3. క్రైస్తవులంగా మంచి మాదిరిని కలిగి ఉండాలి కాబట్టి
4. మానవుడు దేవునిచిత్తాన్ని పట్టించుకోకపోతే పాపము యొక్క అపరాధభావాన్ని కలిగి ఉంటాము.

దేవుని చిత్తాన్ని అర్థం చేసుకునే విషయంలో ఎదుగుచున్నప్పుడు కొన్నిసార్లు మనలో తప్పులున్నట్లుగా గ్రహించగలము. ఎప్పుడైతే గ్రహించామో ఏది ఏమైనా కొన్నిసార్లు తప్పుచేయుటనే ఎంచుకుంటాము. అప్పుడు అది తెలియని పాపముగా ఎంచబడదు. మనము మారుటకు విముఖత చూపినట్లయితే ఆ పాపమే ఇష్టాను సారమైన పాపముగా గుర్తించబడుతుంది.

**స్వాభావిక దౌర్భల్యము**

దౌర్భల్యము అనేది భౌతికంగా లేక మానసిక లోపాలు. ప్రతి ఒక్క మానవుడు స్వాభావిక దౌర్భల్యం కలిగి ఉంటారు. ఎందుకంటే ఆదాము పాపములో పడినాడు. ఆ లోపం అనేది పాపంగుండా ప్రవేశించింది. దేవుడు మనలను వాడుకొను వాటిని చేయుటలో శరీరకంగాను, మానసికంగాను, భావోద్రేకాల విషయంలో బలహీనులంగా ఉంటాము.

ఈ స్వాభావిక దౌర్భల్యము పాపము కాదని మనకు తెలుసు యేసు ప్రభువుకు కూడా ఈలోపం ఉన్నది అయితే ఆయనలో ఏ పాపం లేదు (హెబ్రీ 4:15) అవతార సమయంలో మానవుని రూపంను దాల్చినాడు, మనము శోదించబడే అన్ని విషయాలలో ఆయన కూడా శోదించబడినాడు.

ఆయన ఆకలిగొన్నాడు, అలసిపోయినాడు, బాధను అనుభవించినాడని లేఖనములు తెలుపుచున్నాయి. యేసు ప్రభువు మానవ పరిమితులను కలిగి ఉన్నప్పటికి తండ్రిని అవమానపరిచే పని ఏనాడు చేయలేను. ఎందుకంటే ఆయన పరిశుద్ధాత్మ చేత పవిత్రమైన జీవితాన్ని గడిపినాడు కాబట్టి.

మానవుని సామాభావిక దౌర్భల్యము దేవుని మహిమను కనపరచుటకు ఒక సాధనము అనే విషయాన్ని పౌలు భక్తుడు తిరస్కరిస్తున్నాడు. అయితే ఆయన పాపమును గూర్చి కాదు మాట్లాడుతుందని మనకు తెలుసు. ఎందుకంటే పాపము ఆయన జీవితంలో పాపము నివసించుటను తిరస్కరిస్తున్నాడు. (2కొరింథి 12:9,10).

భౌతికమైన చెడిపోయిన శరీరంను కలిగి ఉన్నంతకాలం ఈ దౌర్భల్యం మనలను వెంటాడుతునే ఉంటుంది. మానవుని యొక్క అర్ధంచేసుకొనే పరిమితిని బట్టి తప్పులు జరుగుట అనివార్యం అవుతుంది. ఈ దౌర్భలం అనేది పాపం చేయుటకు కారణమవ్వదు. మనము పాపము చేయుటకు ఎంచుకున్నట్లయితే మనము అపరాధులమై మన సాధారణ స్వభావము పై నేరము మోపము దేవుడు మానవులుగా ఉండుటను బట్టి తీర్పు తీర్చుడు గాని ఆయనకు వ్యతిరేకముగా మనలను మార్చుకున్నప్పుడు తీర్పు ఉంటుంది.

(?) ఎందుకు ఇష్టాను సారమైన పాపము నుండి అనుకోకుండా జరిగే పాపాన్ని వేరుచేయాలి?

**తప్పుల నివారణ : ఇష్టాను సారమైన పాపము యొక్క అస్పష్టత.**

కొంతమంది, ఇష్టానుసారమైన లేక ఉద్ధేశపూర్వక పాపమును, వారసత్వపు దుర్మార్గత, అనుకోకుండా జరిగే ఉల్లంఘన, మరియు స్వాభావిక దౌర్భల్యమును అన్నీ కలిపి పాపముగా పరిగణిస్తారు.

ఒక పాపి తాను చేసిన పాపముల విషయమై పూర్తిగా పశ్చాత్తాపపడి తిరిగి వాటిని చేయకుండా ఉండునట్లు వాటిని విసర్జించినట్లయితే, ఆయన ఉద్ధేశపూర్వకంగా చేసిన పాపం విషయమై పశ్చాత్తాపపడినట్లు. ఎందుకంటే దేవుని శక్తిని బట్టి ఆయన మార్పునొందినాడు.

మనము ఉద్ధేశపూర్వకమైన పాపముల నుండి వేరే వాటిని వేరుచేసినట్లయితే ఆ విశ్వాసి పాపము మీద విజయం పొందినాడని మనకు అర్ధమౌతుంది. అయితే ఒకవేళ ఈ పాపములను వేరుచేయనట్లయితే విశ్వాసి పాపముపై విజయం పొందలేదని అర్ధమౌతుంది.

మానవుని పరిస్థితిని బట్టి జరిగే ఈ పొరపాట్ల మధ్య వ్యత్యాసమును బట్టి లేఖనాల నిర్వచనాలు అర్ధవంతమౌతాయి. (ఉంటాయి) రక్షణను అర్ధం చేసుకోవాలంటే సరియైన రీతిలో పాపమును నిర్వచించాలి.

తరగతిలోని విద్యార్ధులందరు కలసి కనీసం రెండుసార్లు "విశ్వాసాల యొక్క అంశమును" చదవవలెను..

**నమ్మకాల ప్రతిపాదన**

దేవునికి లోబడకపోవటం వలన సొంత నిర్ణయాలను బట్టి చేసే పనుల ద్వారా పాపము ఉద్భవించింది. యేసుప్రభువు తప్ప సర్వ మానవాళి వారసత్వపు దుర్మార్గతను కలిగి పాపము యొక్క అపరాధమును కలిగి ఉన్నారు. మానవుని తప్పులు దేవుని నియమాలను ఉల్లంఘించుతారు గాని దేవునితో సంబంధమును కోల్పోరు. అంతిమ తీర్పుకు ముందు దేవుని క్షమాపణ పొందని ప్రతిపాపి నిత్య నరకానికి పాత్రులు అవుతారు.

కింద ఇవ్వబడిన లేఖనాలను ప్రతి విద్యార్ధి ఆజ్ఞాపించబడి, తరువాత తరగతికి వచ్చే ముందు, ఆ వాక్యభాగమును చదివి ఈ పాఠమునకు సంబంధించి ఆ వాక్యభాగము ఏమి చెప్పుతుందో ఒక పేజిలో వ్రాయవలెను.

**ఎసైన్మెంట్ వ్రాయుటకు వాక్య భాగములు**

(గలతీ 5:16-21, ఎఫెస్సీ 5:1-8, తీతు 1:10-16, యాకోబు 4:1-4, 2పేతురు 4:1-4, 2పేతురు 2:9-17, రోమా 2:21-32, రోమా 3:10-20).

ఈ కోర్సు జరిగే సమయంలో కనీసం ఏడు సార్లు ఒక విద్యార్ధి ఒక పాఠమును గాని లేక ఒక పాఠములోని భాగమును గాని, తరగతిలోని వారికి కాకుండా యితర ప్రజలకు బోధించవలెను. ఆ బోధన సంఘములోగాని, గృహములోని బైబిల్ ధ్యాన సమయంలోగాని, లేక ఏ ఇతర కూడికలోనైన జరిగించవచ్చును. ఈ అవకాశాలను కల్పించుట, విద్యార్ధుల బాధ్యతే.

**Recomanded Resoureces**

Wesley, John, The Doctrin of Origin sin, in the Complet Works of Wesley Vol-9

Wilcox, Leslic, Profiles in wesleyan Theology, Salem OH: Schmal Publishing 1985, See Chapter 7: Origin and nature of Sin 141`170.

**(పాపము) చదువుటకు ప్రశ్నలు**

1. పాపము అంటే ఏమిటని, ఎందుకు అర్ధంచేసుకోవాలో 4 కారణాలు తెలుపండి?
2. పాపము దేవుని పొరపాటు కాదని మనకు ఎలాగు తెలుస్తుంది?
3. ఈ క్రింది వాటికి ఒక్కో ప్రకటన ఇవ్వండి. వారసత్వపు దుర్మార్గత ఉద్ధేశపూర్వక పాపము, అనుకోని ఉల్లంఘన, మరియు దౌర్భల్యము.
4. దేవుని చిత్తమును మంచిగా అర్ధంచేసుకొని ఎందుకు మంచిగా చేయాలి?
5. స్వాభావిక దౌర్భల్యము అనేది ఎందుకు పాపముకాదో ఎలా తెలుసుకోగలం?

# 6. ఆత్మలు

**ముఖ్యాంశాలు**

ఈ పాఠపు ముగిసే సరికి విద్యార్థి పాఠమును అర్థంచేసుకొని వివరించుటకు సామర్థ్యం కలిగి ఉండాలి.

1. దూతల యొక్క లక్షణాలను గూర్చి కొన్ని వివరాలు
2. విశ్వాసుల జీవితాలలో దూతల యొక్క జోక్యం.
3. సాతాను యొక్క పతనము మరియు ఇతర అపవాది ఆత్మలు
4. ఆత్మల లోకంలో ఆత్మీయ సంఘర్షణ
5. అపవాది శక్తులపై దేవుని మరియు విశ్వాసుల చిట్ట చివరి గెలుపు.
6. ఆత్మలను గూర్చిన నమ్మకాలపై క్రైస్తవుని ప్రతిపాదన.

ఈ పాఠము యొక్క క్రియాపూర్వకమైన ఒక ఉద్దేశం ఏమంటే విద్యార్థి తప్పు విధానంలో ఆత్మల లోకములను గూర్చి ఆసక్తి ఉండకూడదు.

**ఆత్మలు**

**ముద్రింపబడిన బోధనా సమాచారము**

ముందు చెప్పబడిన పాఠమును పరీక్ష తీసుకున్న తరువాత, ఆ పాఠము నుండి ప్రశ్నలు అడుగుట ద్వారా జ్ఞాపకంకు తెచ్చుకోవాలి. అప్పుడు క్రింద ఇవ్వబడిన వాక్య భాగమును చదువుటకు కొనసాగాలి.

మత్తయి 4:1-11 అందరూ కలిసి చదవాలి. ఈ వాక్యభాగము అపవాది ఆత్మల గూర్చి మనకు ఏమి చెపుతుంది.

ఇప్పుడు సమాచారాన్ని కలిసి ద్యానిద్దాం. ఎప్పుడైతే (?) గుర్తును చూశారో ప్రశ్న అడిగి జవాబును చర్చించుకోవాలి ఎప్పుడైతే **పుస్తకము** గుర్తును చూశావో ఆ పైన ఇవ్వబడిన వాక్యభాగమును చదవవలెను.

ప్రజలు దూతల గూర్చి మాట్లాడుకుంటునప్పుడు, మొదటిగా ఆ దూతలు ఏవిధంగా ఉంటాయి? అని ప్రశ్న వేసుకుటుంటారు. అనేకమంది చిత్రకారులు వాటిని చిత్రీకరించుటకు సర్వప్రయత్నాలు చేసినారు.

(?) దూతలు ఎలా ఉంటాయి?

దూతలకు రెక్కలు ఉంటాయా? యెషయా గ్రంథములో చెప్పబడినట్లు సేరాపులు అనబడే దూతలకు ఆరు రెక్కలు ఉన్నాయి (యెషయా 6:2) దేవుడు మోషేతో నిబంధన మందసముతో దూతల ఆకారమును పెట్టమని చెప్పినప్పుడు రెక్కలు ఉంటాయని చెప్పినాడు (నిర్గమా 25:20) యెహేజ్కేలు చూసిన కెరూబులు అనబడే దూతలకు నాలుగు రెక్కలు ఉన్నట్లు చెపుతున్నాడు. (యెహేజ్కే 1:6, 10:15).

సాధారణంగా దూతలకు ఎన్ని రెక్కలుంటాయో మనకు తెలియదు. ప్రయాణము చేయుటకు దూతలకు రెక్కలు అవసరం లేదు. ఎందుకంటే అవి ఆత్మలు కాబట్టి, రెక్కలుకన్నా వేగంగా వెళ్లగలుగుతాయి. ఆత్మల వలె భౌతిక శరీరాలతో బరువు కలిగి ఉండవు కాబట్టి రెక్కలు కూడా అవసరంలేదు.

మనం చూసే చిత్రాలకు చాలా వ్యత్యాసంగా ఉంటాయి. దూతలు స్త్రీలవలె, చిన్నపిల్లల వలే ఉంటాయి అని పరిశుద్ధ గ్రంథం ఎప్పుడూ నిర్వచించలేదు. అవి మగలిగా కనబడుతుంటాయి, కాని పురుషుల వలే అవయవాలు కనబడవు, అవి వివాహం చేసుకొని కుటుంబాలను కలిగివుండే స్థితి ఉండదు ప్రతి ఒక్క దూత వ్యక్తిగతంగా సృష్టించబడినాయి. (మత్తయి 22:30)

దూతలు ప్రజలకు కనబడతాయి. కాని అవి కనబడవలసిన అవసరం ఉన్నప్పుడు మాత్రమే కనబడతాయి (ఒక ఉద్దేశంతో) కాని ఎప్పుడైతే దూత మానవులకు కనిపిస్తుందో, చూచిన వెంటనే మొదటిగా సాధారణ మానవునిగా ఉంటుంది. (ఆది 19:1-2) కాని మరి యొకసారి కనిపించినప్పుడు ప్రజలు భయపడి నేల మీద మూర్ఛిల్లే విధంగా గొప్ప వెలుగుతో కనిపిస్తాయి. (మత్తయి 28:2-4). దూత ఒక వర్తమానముతో ఒక వ్యక్తి యొద్దకు వచ్చునప్పుడు సాధారణంగా భయపడకుము అనే మాటతో ప్రారంభమౌతుంది. (లూకా 1:13, 1:30, 2:10).

దూతలు ఆత్మలు (హెబ్రీ 1:14, మత్తయి 8:16, 12:45, అపొ 19:12) దానిని బట్టి అవి తక్కువగా మనము అనుకొనవద్దు, భౌతికశక్తి కన్నా ఎంతో ఎక్కువ శక్తిగలవి అని పరిశుద్ధ గ్రంథం దూతలను గూర్చి చెపుతుంది. (యెషయా 31:3).

దూతలు దేవుని కుమారులుగా పిలువబడతాయి (యోబు 1:6) మరియు దేవుని పోలికను కొంత కలిగి ఉంటాయి, కాని మానవులు చేసినట్లు కాదు మానవుల కన్నా దూతలు శక్తి విషయంలో జ్ఞానము విషయంలో ఎంతో ఉన్నతంగా ఇప్పుడు ఉంటాయి, అయితే ఒకరోజు ఆ దూతల కన్నా మానవుడు ఉన్నత స్థితిలో ఉంటాడు. (1కొరింథి 6:3).

ఆదికాండములో దూతల యొక్క సృష్టి వ్రాయబడలేదు వారు భూమిని చేయుటకు ముందే సృష్టించబడి, దానిని చేస్తున్నప్పుడు సంతోషిస్తున్నట్లు చూడగలము (యోబు 38:4-7).

దూతలు నశించిపోనివి (లూకా 20:36). దీని అర్థం ఏమనగా ఈ భూమి చేయుటకు అనేక సంవత్సరాల పూర్వము నుండి మానవుని చరిత్రను గమనిస్తూనే ఉన్నాయి.

దూతలకు వ్యక్తిత్వాలు ఉన్నాయి, అవి మాట్లాడగలవు ఇతరులతో సంభాషించగలవు (లూకా 1:18-20). అవి దేవున్ని ఆరాధిస్తాయి, దీని అర్థం ఏమంటే దేవుని లక్షణాలను ఎరిగి దానికి ప్రతిస్పందనగా దేవునిని మహిమ పరుస్తుంటాయి (హెబ్రీ 1:6) పాపులు మారుమనస్సు పొందినప్పుడు అవి సంతోషిస్తాయి, వాటికి కూడా భావోద్రేకములు ఉన్నాయని తెలుస్తుంది (లూకా 15:10) అవి రక్షణను గూర్చిన ప్రణాళికను అర్థం చేసుకుంటాయి, ఇది దూతలు జ్ఞానము గలవి అని అర్థమౌతుంది (1పేతురు 1:12) దేవుని జన్మ సమయంలో అవి ఎంతో సంతోషించినాయి. (లూకా 2:13-14).

దూతలు అన్నీ ఒకే విధంగా ఉండవు, ఎందుకంటే వాటిలో కొన్నిటిని సెరాపులు అని, కొన్నిటిని కెరూబులు అని పిలుస్తారు. అదేవిధంగా వాటిలో కూడా స్థాయిలు ఉంటాయి. ప్రధాన దూతలు, దూతలు గూర్చి పరిశుద్ధగ్రంథము చెపుతుంది. మరియు అపవాది వాడి దూతలు అని కూడా బైబిల్లో తెలుపబడుతుంది. వాటి మధ్య ఒక అధికార క్రమము కలిగి ఉన్నాయి. మరలా సింహాసనాలు, దయ్యములు, మరియు అధికారములు అని కూడా వ్రాయబడి ఉన్నది. (కొలొస్స 1:16, ఎఫెసీ 6:12).

యూదులు మరియు క్రైస్తవులు ఆచారాలలో అపవాదుల గురించి ఎక్కువగా వ్రాయబడింది. లేఖనాలలో చెప్పబడిన దానికన్నా ఎక్కువగా వ్రాయబడి ఉంటుంది.

లేఖనములలో దూతలు మధ్య వ్యత్యాసాలను ఎక్కువగా తెలుపబడలేదు, ప్రధాన దూత అనే మాట బైబిల్లో రెండుసార్లు మాత్రమే వ్రాయబడివుంది మిఖాయేలు ప్రధాన దూతగా పిలువబడుతుంది. యేసు ప్రభువుని రాకడలో ప్రధాన దూత శబ్ధం ఉంటుంది (యూదా 1:9, 1థెస్స 4:16) ఎన్ని ప్రధాన దూతలు ఉన్నాయో మనకు తెలియదు.

యెషయా గ్రంథములో 6 అధ్యాయంలో మాత్రమే సెరాపులు గూర్చి వ్రాయబడి ఉన్నది. అవి ఆరు రెక్కలు గలవి. వేరే దూతలను మానవుల్లాగా చూసి ఉండవచ్చు. ఎందుకనగా వాటికి కాళ్ళు, చేతులు, ముఖము గలవు.

ఆదాము హవ్వలు ఏదేను తోట నుండి తోలివేయబడిన తరువాత కెరూబులును అగ్ని జ్వాలలను దాని ద్వారమున ఉంచెను. (ఆది 3:24). ఇవి అక్కడ ఉండుటకు గల ఉద్దేశము ఇంకెవ్వరూ ఆ ఏదేను తోటను చేరకూడదు అవి, సెరాపులు, ఇతర సృష్టించబడిన వాటికి వ్యత్యాసముగా ఉన్నట్లు యెహెజ్కేలు తెలియజేస్తున్నాడు. వాటికి నాలుగు రెక్కలు ఉన్నాయి అవి వేరువేరు రూపములు గల నాలుగు ముఖములు కలిగి ఉన్నాయి. కొన్ని చేతులు ఉన్నాయి, వాటి ప్రభావము అగ్నివలే ఉన్నది, వాటి వెలుగు మెరియుచున్నది. (యెహెజ్కేలు 1:5-14, 10:15)

రెండు కెరూబుల చిత్రాలను నిబంధన మందసము పైన ఉంచినారు దాని మధ్యలో కరుణా పీఠము ఉన్నది. బైబిల్లో దాదాపు 8సార్లు దూతల మధ్య ఉన్నవాడు అని తెలుపబడి ఉన్నది (కీర్తన 99:1, యెషయా 37:16, 2రాజులు 19:15) ఇది దేవాలయంలో ఆరాదింపబడుచున్న ఇశ్రాయేలీయుల దేవున్ని సూచిస్తుంది. మరియు ఆయన సూచించు మార్గములలో తప్ప ఆయనను చేరుకోవటం సాధ్యంకాదు.

ఆ దేవుని మహిమా ప్రభావములు తన సేవకులను బట్టి గ్రహించగలము. కెరూబు అను దూత దేవునిని చూడగలిగే విధంగా సృష్టించబడిన వ్యక్తిగా మనం గుర్తించగలగాలి మరియు ఆరాధనలో ఉంటుంది, అయిననూ ఇది దేవుని సేవకుడు.

దేవుని యొద్దకు అనేకమైన దేవదూతలు హాజరవుతుంటాయి, ఇది కూడా ఆ దేవుని మహోన్నతను సూచిస్తుంది. అపొస్తలుడైన యోహాను దేవుని సింహాసనము చుట్టూ వేవేల కొలది దూతలు ఉన్నాయని తన దర్శనం ద్వారా చూసి తెలియజేస్తున్నాడు. (ప్రకటన 5:11).

దేవదూతల యొక్క శక్తి అనంతమైనది కాదు, దానియేలు యొద్దకు దూత వర్తమానము తీసుకువెళుతున్నప్పుడు ఆటంకపరచ బడినదని లేఖనములలో చూడగలము. (దాని 10:12-13) అయితే ఆ దూతలకు తన పనిని బట్టి దేవుడు వాటికి శక్తిని అనుగ్రహిస్తాడు, ఉదాహరణకు ఒకదూత 185000 సైనికులను చంపునంత బలం వాటికి అనుగ్రహించబడింది.

దూతలకు స్పష్టమైన బాధ్యతలు అప్పగించబడతాయి. రక్షణ పొందుకున్న వారికి సేవచేయుటకు పంపబడతాయి అని లేఖనాలు తెలియజేస్తున్నాయి. (హెబ్రీ 1:14) దేవునిని సేవించు వారిచుట్టు కాపుదలగా ఈ దూతలు ఉంటాయి (కీర్తన 34:7) అనేకమైన దూతలు ఎల్లప్పుడు మన చుట్టూ ఉంటాయని మనం గ్రహించాలి. చిన్న పిల్లలకు దూతలు నియమింపబడతాయి అని యేసు ప్రభువు చెప్పినాడు. (మత్తయి 18:10) ప్రధాన దూతయైన మిఖాయేలు ఇశ్రాయేలు సైన్యములకు అధిపతిగా ఉన్నట్లు తెలియబడుచున్నది. (దాని 12:1).

మనము దూతలకు ప్రార్థన చేయాలని బైబిల్‌లో ఎక్కడ చెప్పబడలేదు, మరియు వాటితో సంభాషించమని కూడా ఎక్కడ చెప్పబడలేదు, మనకు దేవునికి మధ్యవర్తులు కాదు, దూతలను ఆరాధించు వారికి ఒక హెచ్చరిక ఇవ్వబడింది, ఆత్మల లోకంలో జోక్యం చేసుకున్నవారు దానిని సరిగా అర్థంచేసుకోలేదని తెలుస్తుంది (కొలొస్స 2:18). దూతలతో కలసి దేవుడు వద్దన్న మార్గాలలో మనం జోక్యం చేసుకున్నట్లయితే, దేవుని దూతలకు బదులు సాతాను దూతలు స్పందిస్తాయి.

**సాతానుడు మరియు పడిపోయిన దూతలు**

**(?) అపవాది వాడి ఆత్మల ఆరంభం ఏది?**

అపవాది ఆత్మలనేవి దేవునికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేయుట ద్వారా పడిపోయిన ఆత్మలు. ఇది మానవుని సృష్టికి ముందే జరిగినది. పరిశుద్ధ గ్రంథం ఎక్కువగా దీనిని గూర్చి ప్రస్తావించుట లేదు.

దూతలు అన్నీ మంచిగాను పరిశుద్ధంగా సృష్టించబడినాయి అని మనకందరికి తెలుసు. మరియు పరిశుద్ధ గ్రంథం వాటిని పరిశుద్ధ దూతలు అని పిలుస్తుంది. (మత్తయి 25:31).

తిరుగుబాటు చేసిన దూతలకు నాయకుడు సాతాను, 1/3 వంతు సాతానును వెంబడించినాయి. (ప్రకటన 12:4) దూతలు తన నివాస స్థలమును విడచినట్లు యూదా పత్రికలో మనం చూడగలం (యూదా 6వ) అవి దేవుని తీర్పుకు ఉంచబడినవి అని మనం చూడగలము (యోహాను 16:11, 2పేతురు 2:4).

ఇద్దరు ప్రవక్తలు వారి గ్రంథంలో పడిపోయిన దూతల గురించి ప్రస్తావించినారు. (యెషయా 14:12-17) యెహెజ్కే 28:12-19) ఈ ప్రతి వాక్యభాగము మానవుని గురించి, భూలోక రాజుని గూర్చి చెపుతుంది. అయితే అలా మాట్లాడుచు మానవ రాజుకన్నా ఎక్కువగా మాట్లాడుట మనం చూడగలం, అవి సాతాను మరియు పడిపోయిన రాజును గూర్చి పోల్చుచున్నట్లు మనకు అర్థమౌతుంది.

సాతానుడు గర్వించి తనకు తానుగా ఒక దేవున్ని కావాలి అని అనుకున్నాడు. అపొస్తలుడైన పౌలు ఈ విధంగా చెపుతున్నాడు, ఒక వ్యక్తి గర్వించినట్లయితే సాతాను పడిపోయినట్లు పడిపోతాడు, (1తిమోతి 3:6) ఈదే శోధన సాతాను, ఆదాము, హవ్వలకు 'ఎరగా' వేసినాడు. అదేమంటే నీవు దేవతల వలే ఉంటావు. ఇది దేవుని యొక్క అధికారాన్ని తిరస్కరించి సొంతంగా దేవుళ్ళు కావాలని అనుకోవటం అవుతుంది.

**(?) మనకు సాతాను గురించి తెలిసిన కొన్ని విషయాలు**

సాతాను ఇప్పటికి కూడా దేవునికి వ్యతిరేకముగా నడిపించగలడు. వాడు ఆకాశమండల మందున దురాత్మల సమూహము, అధికారి అని పిలువబడుచున్నాడు. (ఎఫెస్సి 2:2) సాతానును ఈ యుగసంబంధమైన దేవత అని పిలుస్తుంటారు, ఎందుకంటే ఈ లోకంలోని అనేకమంది ప్రజలు దేవునికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేస్తున్నారు (యోహాను 12:31). ఈలోకమంతా తన స్వాధీనంలో ఉంది, వాడే పరిపాలకుడు అని చెప్పుకుంటుంటాడు. తాను కోరుకున్న వారికి ఆ అధికారం ఇస్తుంటాడు (లూకా 4:4-6) సువార్తను అంగీకరించనివ్వకుండా సాతానుడి పాపుల కళ్ళకు గ్రుడ్డితనం కలుగజేస్తాడు. (2కొరింథి 4:4) పాపులందరూ వారి బందకాలలో ఉన్నారు. (2తిమోతి 2:26) వాడు ప్రజల మనస్సులో నుండి దేవుని మాటలను తీసివేస్తాడు అప్పుడు ఆ ప్రజలలో దేవుని వాక్యం ఎలాంటి ప్రభావమును చూపదు. (మార్కు 4:15) అననియా, సప్పీరాల మనస్సులో సంఘమునకు, పరిశుద్ధాత్మకు వ్యతిరేకముగా అబద్ధము చెప్పునట్లు ప్రేరేపించినాడు (అపొ 5:3) మరియు యేసుప్రభువును అప్పగించునట్లు యూదా మనస్సులో దూరాడు. (లూకా 22:3), తప్పుడు మతపరమైన సిద్ధాంతాలను అనగా అపవాది సిద్ధాంతాలను బోధించునట్లు ప్రజలను ప్రోత్సాహపరుస్తుంది.

సాతాను దేవునిని మరియు ఆయన ప్రజలను అసహించుకుటుంది, ఎందుకంటే మానవుడు దేవుని పోలికలో చేయబడి దేవునికి ఇష్టుడుగా ఉంటున్నాడు కాబట్టి, దేవునికి వ్యతిరేకంగా ఉండునట్లు సాతానుడు తనకు సాధ్యమైనంత వరకు దోషారోపణ క్రిందకు ప్రజలను తీసుకవస్తున్నాడు.

మనస్సాక్షి ద్వారా సాతానును సేవించేవారు లోకంలో ఎక్కువగా మోసగించబడినవారు, విజయవంతంగా లేని తిరుగుబాటు దారులుగా ఉండిపోతారు, మరియు వారు వారిని నాశనము లోనికి నడిపించే అధికారి క్రింద ఉన్నాడు. తాను నెరవేర్చలేని వాగ్ధానాలను వాడు చేస్తుంటాడు.

పాపంలోనే జీవించుటకు ఇష్టపడేవారు సాతానుకు సేవకులుగా ఉండిపోతారు. కాబట్టే ప్రజలను శోదించుటకు, మోసం చేయుటకు ఎక్కువ సమయమును శక్తిని కేటాయిస్తుంటాడు. సాతానుడు, ప్రజలను దేవునిలో విశ్వాసము ఉండనివ్వకుండా చేస్తాడు. వాడి శోధనలు మోసపూరితమైనవి ఎందుకంటే దేవుని సృష్టిని నాశనం చేయుట తప్ప, ప్రజలకు వాడు ఏమి చేయలేదు సాతానుడు సంతోషంగాను, సుఖంగాను ఉండనివ్వడు వాటిని సృష్టించలేడు. దేవుడే సంతోషమును, సుఖమును ఇచ్చువాడు దేవుని చిత్తంలో ఉన్నవారిని దూషించుట తప్ప వాడు ఇంకా ఏమి చేయలేడు.

కొన్ని ఆత్మలు కొన్ని ప్రత్యేక ప్రాంతాలలోని ప్రజలపై స్పష్టంగా దృష్టి నిలుపుతాయి, ఇశ్రాయేలీయులను కాపాడు ప్రధానదూత మిఖాయేలు ఉన్నట్లుగా ఇవి కూడా కొన్ని ప్రాంతాలను ఎన్నుకుంటాయి. పారశీకుల అధిపతి అని ఒక అపవాది ఆత్మ ఉన్నది (దానియేలు 10:13,20, కొన్ని ఆత్మల ఆయా ప్రాతముల దేవుళ్ళుగా ఉంటారు.

సాతాను ఆరాధనను ఇష్టపడుతుంటుంది (మత్తయి 4:9) తప్పుడు మతముల ద్వారా సాతానుడు పనిచేస్తుంటాడు. ప్రజలు ఎప్పుడైతే విగ్రహాలకు పూజిస్తారో వారు సాతానుని పూజిస్తున్నారని బైబిల్ చెపుతుంది (1కొరింథి 10:20, ద్వితీ 32:17).

ప్రజలు తెలియక ఆరాధించువారి విషయమై ఆ ఆరాధనకు సాతాను స్పందిస్తుంటాడు. దేవునిలో ఆరాధించువారు దేవునిలో లీనమైపోతారు కాబట్టి వారు పరిశుద్ధంగా ఉంటారు, అదే విధంగా ఎవరైతే అపవాదిని ఆరాదిస్తారో, వారు అపవాదితో కలసిపోతారు కాబట్టి వారిలో అపవాది ఆత్మ ఉంటుంది. బహుళ ఆరాధన విషయమై దుష్ట ఆరాధన తమ పిల్లలను వదించిన దానికన్న వేరే దుష్ట ఆరాధన ఏదీలేదు. (కీర్తన 106:37).

సాతానుడు మనుష్యుల యొక్క మనస్సును, వ్యక్తిత్వమును, తమ స్వాదీనంలోకి తీసుకోవాలని చూస్తుంటాడు, దీనిని సాతాను ఆవరించుట అని అంటారు. కొంతమంది ఈ విధమైన రీతిలో తమ మనస్సాక్షితోనే సాతాను ఆవరించినవారై ఉంటారు. మరి కొందరు వారేమిచేయుచున్నారో తెలియకనే ఈ సాతాను చేత ఆవరించబడినవారుగా ఉంటారు. మరికొంతమంది క్రమక్రమంగా ఈ స్థితిలోనికి వెళ్ళిపోతారు. వారు ఏమనుకుంటారంటే వారి సొంత ప్రయోజనాల కోసం ఆ శక్తిని వాడుకోవచ్చు అని అనుకుంటారు. ఒకవ్యక్తి సాతాను చేత ఆవరించబడినట్లయితే ఆ సాతానుకు ఆ వ్యక్తి బానిసగా ఉండిపోతాడు. అప్పుడు మానసికంగాను, బావోద్రేకాలలో భయంకరమైన ఆవేధన మరియు వ్యక్తిగత నాశనమును తెచ్చుకుంటాడు (మార్కు 5:2-5) యేసు ప్రభువు మాత్రమే ఇలాంటివారిని వారి బంధకముల నుండి విడిపించగలడు.

**దేవుని విజయము**

సువార్త విస్తారంగా ప్రకటింపబడిన ప్రదేశాలలో సాతాను యొక్క క్రియలు విఫలమౌతాయి. ఈలాంటి మంచి నాగరికత కలిగిన ప్రదేశాలలో ఈ ప్రజలు సామాజికంగా ఉంటూ మానవాతీతమైన ఆత్మలను తిరస్కరిస్తుంటారు. ఇలాంటి ప్రాంతాలలో అపవాది ఆత్మలు బహిరంగంగా పనిచేయవు ఎందుకంటే సువార్తను విన్న వ్యక్తులకు అవి భయపడుతుంటాయి. అనేకమంది ప్రజలు దేవునివైపు తిరిగి మంచి కాపుదలను కలిగి ఉంటారు.

సువార్త కొంచెం మాత్రమే చెప్పబడిన ప్రదేశాలలో అపవాది ఆత్మలు తమ పనిని బహిరంగంగానే చేస్తుంటాయి. ఎందుకంటే విడుదల కొరకు క్రీస్తు వైపునకు తిరగాలని తెలియదు. కాబట్టి సాతానుడు తన శక్తిచేత ఆ ప్రాంతపు వ్యక్తులను స్వాధీనంలోకి తీసుకుంటాడు. వారు ఆ ఆత్మలను సేవిస్తారు. సంతోషంతో, ఇష్టపూర్వకంగా కాదు భయముతో సేవిస్తుంటారు. దేవుని సువార్త అద్భుతమైన వర్తమానంతో విడుదల నిచ్చుటకు, స్వాతంత్ర్యంనిచ్చుటకు అందరి యొద్దకు వస్తుంది.

ఎందుకంటే సాతాను యొక్క నిరంతర పోరాటము ఉంటుంది కాబట్టి మనకు ఎల్లప్పుడు ఆత్మీయ పోరాటం ఉంటుంది. మనము పోరాడునది శరీరులతో కాదుగాని ఆత్మల లోకంతో అని మనకు హెచ్చరిక ఇవ్వబడింది. (ఎఫెసి 6:12) ఆత్మ సంబంధమైన కవచమును ధరించు కోవాలని మనకు చెప్పబడుచున్నాది. అప్పుడు మనము కాపాడ బడతాము. (ఎఫెసి 6:13) మనము విజయం విషయంలో ధైర్యంగా ఉండవచ్చు, అప్పుడు మనం సాతానును ఎదిరించినట్లయితే వాడు మన యొద్దనుండి పారిపోతాడు (యాకోబు 4:7).

నీవు సాతానును ఎదిరిస్తూ ఉన్నట్లయితే వాడు నిన్ను జయించలేడు వాడు బలవంతుడుగా ఉన్నాడు, ఎల్లప్పుడు సాతానును ఎదిరించు వానిని జయించుటకు దేవుడు అవకాశం ఇవ్వడు. వాడు మానవుని ఇష్టాన్ని ఒత్తిడి చేయలేడు.

**(?) సాతానుడు దేవునికి వ్యతిరేకంగా ఉంటాడు?**

మానవుని క్షయమైన భలముకన్నా అధికమైన శక్తి సాతానుడు కలిగి ఉంటాడు. వాడిశక్తి దేవుని శక్తితో పోల్చలేము. దేవునికి వ్యతిరేకంగా ఉండుట అనే ఆలోచన కూడా సాతానుడు కలిగి ఉండలేదు. కొంతమంది వేదాంత పండితులు మంచి, చెడుల శక్తులు రెండు దాదాపు సమాన శక్తి కలిగి ఉంటాయి అని అనుకుంటుంటారు. అది సత్యమునకు చాలా దూరంగా ఉన్నది. దేవుడు ఆత్మలను సృష్టించువాడుగా ఉన్నాడు, సాతానుడు అన్నిచోట్ల ఉండలేడు, మరియు అన్ని తెలియవు, తప్పులు చేస్తుంటాయి. ఆత్మలు దేవునిని ఏమి చేయలేవు, మానవుని జీవితము ఎప్పుడైతే ఈలోకంలో తీరిపోతుందో అప్పుడు ఈ అపవాది ఆత్మలకు తీర్పు జరుగుతుంది. పాపులతో కూడా శిక్షవిధించబడుతుంది.

సాతాను యొక్క పతనము తప్పనిసరి అని చాలాకాలం క్రితం వాగ్దానం చేయబడింది. దేవుడు, సాతాను యొక్క తలను చితక కొడతానని వాగ్దానం చేసినాడు. (ఆది 3:15) యేసుప్రభువు సాతానును జయించి పాపముపై విజయము పొందుటకు వచ్చినాడు (1యోహాను 3:8) సాతాను మరణము పై ఉన్న బలమును తీసివేయుటకు ఈ లోకానికి యేసు ప్రభువు వచ్చి మరణించి, తిరిగి లేచినాడు (హెబ్రీ 2:14, ప్రకటన 1:18). సాతాను యొక్క అంతిమ నిత్య గురి ఏమంటే నిత్యముండే అగ్ని గుండము. (మత్తయి 25:41).

దేవుడు సాతానుకు పరిమితులను ఏర్పరచాడు. (యోబు 1:12, 2:6) అంటే సాతానుడు మనకు ఏదో చేస్తాడు అనే భయం మనకు అక్కరలేదు, దేవుడు అనుమతించకుండా ఏమి జరుగదు. మరియు ఆయనకు తెలుసు మనం ఎంత వరకు చేయగలమో.

మనం సాతానును ఎదిరిగించుట మాత్రమే కాదు, మనకు ముందుగానే దేవుని రాజ్యశక్తి, సాతాను రాజ్యమునకు వ్యతిరేకముగా ఉన్నది. యేసు ప్రభువు తన శిష్యులకు శక్తిని అనుగ్రహించినాడు, అపొస్తలులకు మాత్రమే కాదు సాతానును గద్దించే సామర్థ్యం ఇచ్చి, సువార్త ప్రకటించు మనకు, ఆ సువార్తకు శక్తి అనుగ్రహించినాడు, ఆ సువార్తకు స్పందించిన ప్రతి వారిని సాతాను బంధకముల నుండి విడిపిస్తాడు.

తరగతిలో ఒక సభ్యుడిని ఈ క్రింద పెట్టెలో ఇవ్వబడిన సమాచారమును వివరించాలి అని చెప్పాలి.

**తప్పుల నివారణ, ఆత్మల లోకంలో తప్పు విధానంలోని ఆసక్తి**

కొంతమంది ఆత్మలలోకం విషయంలో ఆడంబరం అయిపోయింది దూతలను గూర్చి చదివి వాటితో సంబంధం కలిగి ఉంటారు. దూతలకు ప్రార్థించుట గాని కనీసం వాటితో సంబంధం పెట్టుకోమని గాని పరిశుద్ధ గ్రంథం చెప్పుట లేదు. దూతలను ఆరాధించకూడదు, మనకు తగిన దానికంటే ఎక్కువ అర్థం చేసుకోవలసిన అవసరం లేదని పరిశుద్ధ గ్రంథం హెచ్చరిస్తుంది. (యోబు 1:12, 2:6)

అపవాది ఆత్మల విషయంలో ఆసక్తి కలిగి ఉండుట అనేది చాలా భయంకరమైన విషయము. అవి చేస్తున్న కార్యముల విషయాలలో కొంతమంది ఆసక్తి కలిగి ఉంటారు. ఆత్మలతో ఆటల ద్వారా సంబంధం కలిగి ఉంటారు. ఈ ఆత్మల నుండి సమాచారమును రాబట్టుటకు కొందరు వివిధ రీతులను ఉపయోగిస్తారు. దేవుని శక్తిచేత వాటిని ఎదిరించుట తప్ప వేరే విధంగా వాటితో ఎలాంటి సంబంధం కలిగి ఉండకూడదు.

కొంతమంది ప్రజలు సాతాను ఆత్మల లోకం గూర్చి వివరించుటకు ఎంతో అభివృద్ధి పొంది అవి ఎలా పని చేస్తాయో తెలుసుకుంటుంటారు. పరిశుద్ధ గ్రంథం దీనిని మనకు ఎక్కువగా చెప్పలేదని గ్రహించాలి. మనము ఎంత వరకు తెలుసుకోవాలో దానిని దేవుడు మనకు తెలియజేసినాడు.

తరగతిలోని విద్యార్థులందరు కలసి కనీసం రెండుసార్లు "విశ్వాసాల యొక్క ప్రతిపాదికను" చదవవలెను.

**నమ్మకము యొక్క ప్రతిపాదన**

దేవుడు ఆత్మలనన్నిటిని సృష్టించినాడు, పరిశుద్ధమైన దూతలు దేవునిని ఆరాదించి, విశ్వాసులను కాపాడతాయి. దూతలు అమరత్వమును కలిగి ఉన్నాయి, మాట్లాడగలిగే, ఆరాధించగలిగే, కారణాలు అడుగగలిగే వ్యక్తిత్వాన్ని కలిగి ఉంటాయి. సాతాను వాడి దూతలు పాపంలో పడిపోయినాయి కాబట్టి అవి దేవునికి మనుష్యులకు శత్రువులుగా ఉన్నాయి. దేవుడు సాతాను శక్తిని పరిమితిచేసి నిత్యము నరకంలో ఉండునట్లు ప్రణాళికను కలిగి ఉన్నాడు.

క్రింద ఇవ్వబడిన లేఖనాలను ప్రతి విద్యార్థి ఆజ్ఞాపించబడి, తరువాత తరగతికి వచ్చే ముందు, ఆ వాక్యభాగమును చదివి ఈ పాఠమునకు సంబంధించి ఆ వాక్యభాగము ఏమి చెప్పుతుందో ఒక పేజిలో వ్రాయవలెను.

**ఎసైన్మెంట్ వ్రాయుటకు కొన్ని వాక్య భాగములు**

(1పేతురు 5:8,9, అపొ 12:7-11, మత్తయి 12:43-45, 2కొరింథి 11:13-15, లూకా 8:27-35).

ఈ కోర్సు జరిగే సమయంలో కనీసం ఏడు సార్లు ఒక విద్యార్థి ఒక పాఠమును గాని లేక ఒక పాఠములోని భాగమును గాని, తరగతిలోని వారికి కాకుండా యితర ప్రజలకు బోధించవలెను. ఆ బోధన సంఘములోగాని, గృహములోని బైబిల్ ధ్యాన సమయంలోగాని, లేక ఏ ఇతర కూడికలోనైన జరిగించవచ్చును. ఈ అవకాశాలను కల్పించుట, విద్యార్థుల బాధ్యతే.

**Recommended Reading**

Lewis, C.S the Screwtepe lethers, Newyark Macmillan co., 1968
Wesley John "Satan's Devices" Weseley's 52
Standard Sermons, salem, OH: Schmal Publishing 1988

**ఆత్మలు**

**చదువుటకు ప్రశ్నలు**

1. దూతలు ఎప్పుడు సృష్టించబడినాయి?
2. దూతలు ఎన్ని సంవత్సరాలు బ్రతుకుతాయి?
3. దూతలు భౌతిక శరీరాలు కలిగి ఉండవు అని మనకు ఎలా తెలుసు?
4. దూతలు వ్యక్తిత్వాలు కలిగి ఉంటాయని మనం చెప్పుకునే కొన్ని కారణాలు ఏమిటి?
5. దూతలను గూర్చి ఏవిధమైన పేర్లు పరిశుద్ధ గ్రంథంలో వ్రాయబడినవి?
6. విశ్వాసులకు దూతలు ఏ కార్యములు లేక సహాయము చేస్తాయి?
7. అపవాది ఆత్మల ఆరంభం ఏది?
8. విగ్రహాలను పూజించువారు నిజంగా దేనిని పూజిస్తారు?
9. సాతానుకు వాటి దూతలకు అంతిమ స్థానం ఏది (గురి)?

# 7. క్రీస్తు

**ముఖ్యాంశాలు**

ఈ పాఠం ముగిసే సరికి విధ్యార్థి పాఠము అర్ధంచేసుకొని వివరించగలగాలి.

1. యేసు ప్రభువును మెస్సయ్య అనుటలో అర్థమేమిటి?
2. ప్రభువైన యేసుక్రీస్తు పరిధిలో విశ్వాసము యొక్క ప్రతిపాదన
3. యేసు ప్రభువు యొక్క అవతారము యొక్క ఆధారాలు మరియు ప్రాముఖ్యత
4. యేసు ప్రభువుని గూర్చిన దైవత్వం యొక్క ఆధారాలు మరియు ప్రాముఖ్యత
5. పాపములను క్షమించు విషయంలో సరిపోయిన యేసుప్రభువుని మరణం.
6. క్రైస్తవుని విశ్వాస విషయంలో పునరుత్థానము యొక్క ప్రాముఖ్యత
7. యేసు ప్రభువుని గూర్చిన క్రైస్తవుని ప్రతిపాధన.

**క్రీస్తు ముద్రించబడిన బోధనా సమాచారము**

ముందు చెప్పబడిన పాఠమునకు పరీక్ష జరిపించిన తరువాత ముఖ్యాంశాలను ఉపయోగించి ప్రశ్నలు అడుగుట ద్వారా పాఠమును మరలా జ్ఞాపకం చేసుకొని అప్పుడు తరువాత పాఠంలోకి వెళ్ళవలెను.

ప్రకటన 5:11-14 వరకు అందరూ కలసి చదవాలి ఈ వాక్యభాగము యేసు ప్రభువుని గూర్చి ఏమి చెపుతుంది?

ఇప్పుడు సమాచారాన్ని కలసి చదవండి నీవు ఎప్పుడైతే (?) గుర్తు చూశామో ప్రశ్నలు అడిగి జవాబును చర్చించాలి నీవు ఎప్పుడైతే **పుస్తకము** గుర్తును చూస్తామో పైన ఉన్న వాక్య భాగమును చదువవలెను.

చివరి దినములను గూర్చి బైబిల్ ప్రవచించింది, అబద్ధ క్రీస్తులు అబద్ధ ప్రవక్తలు వచ్చి అనేకులను మోసం చేస్తారు. అనేక మంది తమను రక్షించని అబద్ధ క్రీస్తునందు విశ్వాసముంచుతారు. నీవు వీరిద్దరిని అనగా అబద్ధ క్రీస్తులను కలుసుకోవచ్చు, వీరిని మోర్‌మోన్స్ మరియు యెహోవా సాక్షులు మీకు పరిచయం చేస్తారు.

**మోర్‌మోన్‌ల యొక్క యేసు**

మోర్‌మోన్‌లు మీ తలుపులను ఎప్పుడైనా కొట్టారా? వారు లూసీఫర్ సహోదరుడైన వేరొక యేసును మీకు పరిచయం చేస్తారు. ఈలాంటి క్రీస్తులను పరలోకపు తండ్రి, పరలోకపు తల్లి, ఈలోకంలోనికి అనేకులను తీసుకువచ్చారు. మోర్‌మోన్‌ల ప్రకారం యేసుప్రభువు ఈలోకంలో జీవించిన దినాల్లో ఆయనకు అనేకమంది భార్యలున్నారు, వారిలో ఒకరు మగ్ధలేని మరియ. ఆయన మరణపునరుత్థానముల తర్వాత భారతీయులకు బోదించుటకు అమెరికాకు వెళ్ళినాడు.

**యెహోవాసాక్షుల యొక్క యేసు**

యేసుప్రభువు ప్రధాన దూతయైన మిఖాయేలుగా యెహోవాసాక్షులు చెపుతుంటారు. ఆయన మొట్టమొదట సృష్టింపబడినవాడు. ఆయన మానవునిగా మారి సిలువ మీద కాకుండా అనుకోకుండా వెంటనే చనిపోయినాడు. ఆయన ఆత్మల సృషిగా లేపబడినాడు. ప్రధాన దూతయైన మిఖాయేలుగా తిరిగి లేచినాడని చెపుతుంటారు. ఆయన శరీరము వాయువు రూపంలోకి మారిపోయినంది అని ఈ యెహోవా సాక్షులు బోదిస్తుంటారు.

**నిజమైన యేసుప్రభువు**

అబద్ధబోధకుల యేసును బైబిల్‌లో చెప్పబడిన యేసునకు ఉన్న వ్యత్యాసాన్ని మీరు గ్రహించే ఉంటారు. మరియు మీరు నిజమైన క్రీస్తును చూడగలరా? బైబిల్ పరమైన క్రీస్తు? చాలామంది అమెరికావారు నిజమైన క్రీస్తును గ్రహించలేదు. ఈ మధ్య అంచనాల ప్రకారం 80% మంది క్రీస్తును దేవుని కుమారునిగా పిలుచుచున్నప్పటికి 40% మంది మాత్రమే యేసుప్రభువును దేవుడిగా గుర్తించుచున్నారు. మరియు 4% మాత్రమే ఆయనను పాపంలేని వానిగా గుర్తించినారు. దీని అర్థం కొన్ని కోట్లమంది క్రీస్తును గూర్చి తప్పుడు అభిప్రాయమును కలిగి ఉన్నారు. వారునమ్మిన ఆ అబద్ధ క్రీస్తు వారిని రక్షించలేదు.

క్రీస్తు ప్రభువును గూర్చిన ఒక నిశ్చిత అభిప్రాయం నీవు కలిగి ఉన్నట్లయితే నీవు మోసగించబడవు. మరియు ఆయనను మరి కొందరికి పరిచయం చేయవచ్చు.

వేరే మతములు ఈ క్రీస్తు ప్రభువును గూర్చి ఏమి అనుకుంటున్నాయో అని ఇంకా ఎప్పువ సమాచారం కోసం ఇతర మతస్తులు ఏమి చెపుతున్నారు అనే పేరుతో ఈ పాఠముల చివరిలో ఇవ్వబడినది చూడండి.

**యేసు - మెస్సయ్య**

(?) మెస్సయ్యను గూర్చి ఏమేమి ముందుగా బైబిల్‌లో చెప్పబడినాయి?

నాలుగు సువార్తలు యే ప్రభువును మెస్సయ్యగా ఇశ్రాయేలీయులు ఎదురుచూస్తున్నట్లు చెపుతున్నాయి. అనేక విషయాలు మెస్సయ్యను గూర్చి ముందుగా చెప్పబడినవి, ఆయన దావీదు వారసత్వంగా వస్తున్నాడు కాబట్టి రాజుగా పిలువబడతాడని, అర్చుడని తెలియజేస్తున్నాయి, ప్రజలను బానిసత్వం నుండి విడిపిస్తాడని తెలియజేస్తున్నాయి. ఆయన తన పరిచర్యను జరిగించుటకు అభిషేకించబడినాడని, ఆ మెస్సియ్యా యొక్క పేరుకు అర్థం "అభిషేకించిన" అని తెలుస్తుంది.

క్రొత్తనిబంధన వ్రాసే వరకు కొన్ని ముఖ్యమైన సంగతులు పాతనిబంధనలో స్పష్టంగా వివరించబడలేదు. ఆయన ప్రధాన గురి ప్రజలను పాపముల నుండి విడిపించుట (మత్తయి 1:21, లూకా 1:74,75) ఆయన రాజ్యము ఆత్మ సంబంధమైనది, పరసంబంధమైనదే గాని ఈ భూసంబంధమైనది కాదు (యోహాను 18:36) అయితే ఆయన రాజ్యమెల్లగా లోకమంతా వ్యాపిస్తుంది. (ఫిలిప్పీ 2:10,11, ప్రకటన 19:11-16, ప్రకటన 20:6).

మెస్సయ అనే మాట హెబ్రీ భాష, గ్రీకు పదంలో క్రిస్టోస్, అయితే క్రీస్తు అనే మాటను దానిలో నుండే మనకు తెలియపరచబడింది. యేసుక్రీస్తు అనే ప్రతిపాధన, యేసు మెస్సయ్యగా చెప్పబడుతుంది.

**యేసే ప్రభువు**

ప్రథమ సంఘము యేసును ప్రభువు అని పిలచింది, కారణం, ఆయన అన్నిటి కన్నా శక్తిగలవాడు. ఎప్పుడైతే వారు యేసుక్రీస్తు ప్రభువు అని చెప్పినారో, ఆయనే అన్నిటిపైన యజమాని అని చెపుతున్నారు. ఆయనే సృష్టికర్త, ఈ విశ్వానికే దేవుడు. ఈ ప్రకటన ప్రాముఖ్యమైనదిగా ఉండి క్రైస్తవులకు ఎంతో ప్రత్యేకమైనదిగా ఉంటుంది. ఎందుకంటే వారు నమ్ముతున్నది ఏమంటే ఎవరైతే ఈ భూమిమీద నడిచినారో, ఆయనే దేవుడుగా ఉన్నాడు.

యేసుక్రీస్తు ప్రభువు అనే మాట గొప్ప ప్రాతిపదికగా ఉన్నది. ఎందుకంటే వారు ఆయనే మెస్సయ్యగాను, దేవుడుగాను చెపుతున్నారు. ఆ మూడు మాటలు ఫిలిప్పీ 2:10,11 వచనాలలో ఉన్నాయి. ఈ మాటలు ఏమి చెపుతున్నాయి అంటే ఒకానొక సమయం వస్తుంది, ఆ రోజున యేసుక్రీస్తు అందరికి ప్రభువు అని ఒప్పుకోవలసి వస్తుంది.

**మూడు ప్రత్యేక దినాలు**

యేసును గూర్చి మన ప్రధాన నమ్మకాలు మూడు విధాలుగా ఉన్నాయి మూడు ప్రత్యేక పండుగ దినాలుగా ఉన్నాయి.

**ఆయన అవతారాన్ని బట్టి క్రిస్ట్‌మస్ దినముగా పండుగ చేసుకుంటాము**

కన్యయైన మరియకు యేసు పుట్టిన దినమును క్రిస్‌మస్‌గా పండుగను జరుపుకుంటాము. పరిశుద్ధాత్మ శక్తివలన యేసుప్రభువు (గర్భము) పుట్టినాడు. (మత్తయి 1:21, లూకా 1:74,75) యేసు ప్రభువు ఒక మానవ స్త్రీకి పుట్టినాడు కాబట్టి ఆయన మానవుడుగా ఉన్నాడు. మరియు ఆయన దేవుడుగా ఉన్నాడు. సృష్టికర్త ఈ సృష్టిలోకి ప్రవేశించినాడు. ఇది ఎంతో ఆశ్చర్యం అయితే ఇవి సత్యం, యేసుప్రభువు బాలుడుగా ఉన్నపుడు తనను సృష్టించిన సృష్టికర్తను మోసింది.

దేవుని కుమారుడు అనే మాట దూతలకు విశ్వాసులకు వాడబడింది (యోహాను 1:12, యోబు 1:6) అయితే యేసు ప్రభువు దేవుని కుమారుడుగా చెప్పబడింది ఒక ప్రత్యేకమైన విషయమై మాత్రమే (యోహాను 3:16) ఈయన మాత్రమే తన తండ్రి పూర్తి స్వభావమును పంచుకున్నవాడు. కాబట్టి తండ్రియైన దేవుడు, దేవుడుగా ఎలా ఉన్నాడో అలాగే కుమారుడు కూడా దేవుడే. (హెబ్రీ 1:2,3). దేవుని లక్షణాలు, మానవుని లక్షణాలు కలసి ఒకే వ్యక్తిలో వచ్చినాయి ఆ వ్యక్తే యేసుప్రభువు, దీనినే అవతారము అని అంటారు. అనగా దేవుడు శారీరకంగా మానవుని రూపం దాల్చుట, వానినే మానవుడు అంటారు. యేసుప్రభువు మాత్రమే సర్వ మానవాళిని రక్షించగలడు ఎందుకనగా ఆయనలోనే దేవుడు మానవుడు కలసి ఉన్నాడు.

**యేసు ఒక మానవుడు**

క్రొత్తనిబంధనలో యేసుప్రభువును మానవునిగా గుర్తించటం అంత కఠినమైన విషయం ఏమికాదు. ఆయన ఒక తల్లి గర్భం నుండి జన్మించినాడు పెరిగి పెద్ద అయినాడు, నేర్చుకున్నాడు మరియు ఒక వ్యక్తిగా ఎదిగినాడు (లూకా 2:52) ఆయన అలసిపోయినాడు, నిద్రపోయినాడు, శోదింపబడినాడు, ఆయన ఒక పాపము చేయుట తప్ప మానవుడు చేయ మానవుడు చేయ వలసినవి అన్ని చేసినాడు, ఆయన మరణించినాడు కూడా, మనలో ఒకడిగా ఆయన గుర్తింపు పొందినాడు. (యోహాను 1:14).

**(?) యేసుప్రభువు మానవునిగా ఉండుటలో ప్రాముఖ్యత ఏమిటి?**

యేసు మానవుడు ఎందుకంటే

1. ఆయన వేదనచెంది బలి అర్పణ అగుటకు.

2. ఆయన నీతిగల జీవితము మనపాప జీవితస్థానం తీసికొనుటకు.

దేవుని యొద్ధ నుండి మానవులందరూ వేరగుటకు ఆది మానవుడైన ఆదాము పాపము చేయుటలో మానవుల పక్షమైనాడు. ఇది మనుష్యులందరికి మరణమును తీసుకువచ్చింది. యేసు ప్రభువు పాపరహిత జీవితంను జీవించి దేవునికి అవసరమైనవి అన్ని నెరవేర్చినాడు. ఆయనచే గుర్తింపు పొందిన వారందరికి ఆయన నిత్యజీవమును అనుగ్రహించును, లేఖనములలో ఆయనను కడపటి ఆదాముగా చెప్పబడింది. (1కొరింథి 15:22, 45-49, రోమా 5:17-19)

3. ఆయన మనకు దేవునికి మధ్యవర్తిగా ఉంటూ మన పక్షమున ప్రధాన యాజకుడుగా ఉన్నాడు. ఆయన మన పక్షాన మాట్లాడుట మాత్రమేకాక మనలో ఒకనిగా ఉన్నాడు. దేవునికి మనకు మధ్య సమాధానపరచుటకు ఆయన తప్పక మానవుడు కావలసి వచ్చెను. (హెబ్రీ 2:17) ఆయన ద్వారా మనకు నిత్య రాజ్యము, రక్షణ కలుగుతుంది (హెబ్రీ 10:5-7).

యేసు ప్రభువు యొక్క మానవ అవతారం సువార్తలో ప్రాముఖ్య పాత్రను కలిగివుంది. (1యోహాను 5:1).

యేసు మానవుడు అనుటకు మరిన్ని ఆధారాలు మానవుడైన యేసు యొక్క లేఖన ఆధారాలు ఈ పాఠము యొక్క చివరిలో ఒక పెట్టెలో ఇవ్వబడినాయి.

**యేసు ప్రభువు దేవుడై ఉన్నాడు**

**యేసు ప్రభువు దేవుడుగా తన్నుతాను చెప్పుకుంటున్నాడు**

బైబిల్‌లో చెప్పబడిన యేసు మానవుడు మాత్రమేకాదు, ఏది ఏమైనా ఆయన కూడా అనంతుడైన విశ్వం యొక్క దేవుడైవున్నాడు. యేసు తానే ఈ విషయాన్ని చెప్పినాడు. ఆయన ఈ విధంగా చెప్పినాడు, నేను, నా తండ్రి ఏకమై ఉన్నాము. (యోహాను 10:30) ఆయన ఎప్పుడైతే ఈ మాట చెప్పినాడో యూదులు ఆయనను రాళ్ళతో కొట్టుట ప్రారంబించినారు. ఎందుకంటే యేసు తననుతాను దేవునితో సమానునిగా చెప్పుకుంటున్నాడు. కాబట్టి యేసుప్రభువు వారితో చెప్పినాడా? లేదు మీరు నన్ను అపార్థం చేసుకుంటుంన్నారు. నేను నిజంగా దేవున్ని కాదా? లేదు యేసుప్రభువు వారి మాటల వివరణని అంగీకరించినాడు ఆయన అనుకున్నాడు తను తండ్రియైన దేవునితో సమానుడని అని.

నేను అబ్రహాముకన్నా ముందున్న వాడనని ఎప్పుడైతే యేసుప్రభువు చెప్పినాడు (యోహాను 8:58) ఆయన నేనను ఉన్నవాడను అను మాట నిర్గమా 3:14 వచనాలలో చెప్పినట్లు ఆయనని చెప్పుకుంటున్నాడు. విశ్వం యొక్క దేవుడు తనకుతానుగా ఉన్నవాడు. (నిర్గమా 3:14) ఈ విధంగా చెప్పుకున్నందుకు కూడా యూదులు రాళ్ళతో కొట్టుటకు చూసినారు.

**యేసుప్రభువు ఈ భూమి మీద ఉన్నప్పుడు దైవత్వంను నిరూపించే కార్యాలను చేసినాడు.**

ఈ భూమి మీద యేసుప్రభువు తన దైవత్వాన్ని నిరూపించినాడు ఆయన నిత్యజీవాన్ని ఇచ్చినాడు (యోహాను 10:28) పాపములను క్షమించినాడు (మార్కు 2:10) ఈ విషయాలను దేవుడు మాత్రమే చేయగలడు.

పక్షవాయుగల వాని పాపములు క్షమించినప్పుడు, ఈ భూమిపై పాపములను క్షమించు అధికారం ఉందని నిరూపించినాడు (మార్కు 2:10-12) ఒక కార్యము మరియొక దానికి నిరూపణ. ఏదో దేవునిచేత అభిషేకించబడిన ఒక ప్రవక్త స్వస్థపరచినట్లు ఈయన కార్యములు చేయలేదు. యేసుప్రభువుకు దైవత్వంతో కూడిన అధికారము పాపులను క్షమించుటకు మరియు రోగులను స్వస్థపరచుటకు కలిగి ఉన్నాడు.

ఒకే ప్రభువులో యేసుక్రీస్తు, ఏకైక దేవుని కుమారుడు, ఈలోకం పుట్టకమునుపే ఆయన పుట్టినాడు, దేవుని యొక్క దేవుడు, వెలుగు యొక్క వెలుగు దేవాతి దేవుడు, ఈ ఏకైక కుమారుడు సృష్టించబడలేదు తండ్రితో సమానంగా ఉన్నాడు, ఈయన కొరకే సమస్తమును చేయబడెను.

పునరుత్థానమును జీవమును నేనే అని చెప్పిన తరువాత లాజరును మరణం నుండి లేపినాడు. (యోహాను 11:25) ఈ క్రియను బట్టి కూడా క్రీస్తులో దైవత్వం ఉన్నదని నిరూపణ అగుచున్నది. దేవుడు మాత్రమే నేను పునరుత్థానమును అని చెప్పుకోగలడు. ఎందుకంటే దేవుని శక్తి మాత్రమే ఒకనిని మరణము నుండి లేపగలడు. యేసుప్రభువు జీవమును ఇచ్చువాడుగా ప్రకటించుకొన దగినవాడు.

కాబట్టి లాజరును మరణం నుండి లేపినాడు. ఈ కార్యమును బట్టి ఈ యేసుప్రభువు ఇతర ప్రవక్తలకంటే మరియు దేవునిశక్తి చేత మరణం నుండి లేపిన అపొస్తులులకు వేరుగా ఉన్నాడు అని చెప్పవచ్చు, ఆయన తప్ప అలాంటి శక్తి అద్భుతము చేయుటకు లేదు, వారు కేవలం దేవుని యొక్క పనిముట్లు మాత్రమే (యోహాను 5:21లో యేసు ప్రభువు ఈవిధంగా చెప్పినారు, తండ్రి మరణం నుండి లేపినట్లే, నేను కూడా మరణం నుండి లేపెదను.

ఎప్పుడైతే యేసుప్రభువు ఆశ్చర్యకార్యములను చేసినాడో ఆయన తన మహిమను కనపరచినాడు. (యోహాను 2:11) తండ్రి మహిమ మరియు కృపాసత్యము ఆయన ఏకైక కుమారుడే (యోహాను 1:14) ఈ అద్భుతములు చేయబడుట ద్వారా కుమారుని యొక్క శక్తి, మహిమ దైవత్వాన్ని నిరూపిస్తుంది.

**యేసుప్రభువు సృష్టించువాడు, కాపాడువాడు.**

అపొస్తలుడైన పౌలు, యోహాను ప్రకారం, యేసుప్రభువు సమస్తమును సృష్టించి సమస్తమును పట్టుకొని యున్నాడు. సమస్తము ఆయన మూలముగా కలిగెను. (యోహాను 1:30), (కొలొస్సి 1:17) ఇది ఏ దేవునిని గూర్చి చెప్పబడింది కాదు

తండ్రి ఈ విధమైన రీతిలో తెలియపరచినప్పుడు నేను నేనే అని, యేసు ప్రభువు కూడా అలానే చెప్పుకున్నాడు, అనగా దీనికి పరిమితి సమయం ఎప్పటికి ఉండులాగునే చెప్పబడింది.

**యేసు ప్రభువు దేవుడు అని తెలిసికొనుట చాలా ప్రాముఖ్యం**

**(?) యేసుప్రభువు దేవుడును తెలిసికొనుట ఎందుకు ప్రాముఖ్యం?**

యేసుప్రభువే దేవుడు ఎందుకంటే

1. ఆయన బలి అర్పణ, ప్రపంచంలోని పాపములను క్షమించగల అనంతమైన విలువైనది.

యేసుప్రభువు దేవుడు ఎందుకంటే

2. మనలను రక్షించుటకు ఆయనకు శక్తి ఉన్నది, ఆయనే మార్గము, సత్యము, జీవము.

యేసుప్రభువు దేవుడు ఎందుకంటే

3. తండ్రియైన దేవుడిని ఆరాధించినట్లే కుమారుడైన యేసుప్రభువుని కూడా ఆరాధించాలి.

యేసు ప్రభువును దేవుడుగా చూచుటకు తప్పిపోయినట్లయితే, దేవుడుగా ఆయనను గౌరవించలేము, యేసుప్రభువు దీనిని తప్పని సరిగా చేయాలి అని చెపుతున్నాడు. ఆయన ఈ విధంగా చెపుతున్నాడు, తండ్రిని గౌరవించినట్లే, కుమారుని కూడా గౌరవించవలెను. (యోహాను 5:23) యేసుప్రభువును, తండ్రిని దేవునిగా గౌరవించకపోతే మనము రక్షింపబడినట్లుకాదు.

క్రైస్తవ్యం అనేది క్రీస్తు బోధలపై మరియు ఆయాక్రియలపై మాత్రమే ఆధారపడిలేదు, కాని క్రీస్తు అనే ప్రత్యేకమైన వ్యక్తిపైన ఆధారపడి ఉన్నది. ఆయన రక్షణను గూర్చిన బోధకుడు మాత్రమేకాదు, ఆయనే రక్షకుడుగా ఉన్నాడు, ఆయన మాత్రమే, దేవుడు, మానవుడు, రక్షకుడు.

ఇంకా మరిన్ని వివరముల కొరకు క్రీస్తు దైవత్వం యొక్క ఆత్మీయ ఋజువులు అనే శీర్షికను ఈ పాఠం చివరి భాగంలో పెట్టెలో చూడవచ్చు

**యేసుప్రభువు ఒక వ్యక్తి**

యేసుప్రభువుకు దేవుని పూర్తి లక్షణాలు, మానవుని పూర్తి లక్షణాలు ఉన్నప్పటికి ఆయన రెండు వ్యక్తులు కలసిన వాడుకాదు, రెండు వ్యక్తిత్వాలు కలసిన ఒకే వ్యక్తి పరిపూర్ణమైన కలయిక. యేసుప్రభువు దేవుడు – మానవుడు, కాబట్టి ఆయన ప్రతీ కార్యము పూర్తి మానవునిగా, పూర్తి దేవునిగా గ్రహించాలి. యేసుప్రభువులోని రెండు వ్యక్తిత్వాలు విడదీయలేనివి అని సంఘము నమ్ముతుంది, అయితే వారు కలసిపోయిన వారుకాదు, వారిలో ఏ ఒక్కరి వ్యక్తిత్వము పోగొట్టుకొనరు.

యేసు ప్రభువుని స్వభావానికి పరిశుద్ధ లేఖనాలను పోల్చునప్పుడు కొంత సహకారంగా ఉండవచ్చు. యేసుప్రభువు వలే బైబిల్ పూర్తిగా దైవీకమైనది పూర్తిగా మానవులకు అర్థమయ్యేది. మనుష్యుల పుస్తకంగా ఉంటూ, ఇతర పుస్తకముల కన్న మంచి వ్యక్తిత్వం కలిగివుంది, మరియు ఎలాంటి తప్పులు లేకుండా వుంది. వేరే ఏ ఇతర పుస్తకములు లేని విధంగా దైవికాన్ని ఈ పుస్తకం కలిగి వుంది. అదేవిధంగా యేసుప్రభువు కూడా దైవత్వంను, మానవత్వంను రెండు లక్షణాలు కలిగి ఉన్నాడు, బైబిల్ దైవ వ్యక్తిత్వాన్ని కలిగి ఉన్నంత మాత్రాన మానవుల పుస్తకం కాకపోదు, అదేవిధంగా యేసుప్రభువు దైవత్వం కలిగి ఉన్నంత మాత్రాన మానవుడు కాకపోడు, ఆయన మానవుడుగా జీవించినంత కాలం తన దైవత్వాన్ని చిన్నదిగా చేయడు.

**సిద్ధాంతం యొక్క సాధారణ తప్పిదములు**

యేసుప్రభువును గూర్చి మాట్లాడేటప్పుడు సాధారణంగా ప్రజలు చేసే పొరపాట్లు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

1. యేసు దేవుడుగా తిరస్కరించుట
2. యేసు ప్రభువును మానవునిగా తిరస్కరించుట
3. అవి అంతగా ప్రాముఖ్యంలేదు అన్నట్లు, దైవత్వాన్నిగాని, మానవత్వాన్ని గాని తక్కువ చేయుట
4. యేసు ప్రభువుని వ్యక్తిత్వంలోని ఐక్యతను తిరస్కరించుట.

ఈ పైన చెప్పబడిన ప్రతి తప్పిదము యేసు ప్రభువుని అవతారమును తిరస్కరిస్తున్నాయి. మన రక్షణ కొరకు అవతారమెత్తటం తప్పనిసరి కాబట్టి ఒక వ్యక్తి అవతారమును తిరస్కరించినట్లయితే, తప్పుడు సువార్తలోను, రక్షణను గూర్చిన అంశమును అపార్థం చేసుకుంటాడు.

ఏదైనా ఒక విద్యార్థిని ఎన్నుకొని ఈ క్రింద ఇవ్వబడిన విషయములను వివరించమని చెప్పవలెను.

**ఇతర మతములు ఏమి చెపుతున్నాయి**

యెహోవా సాక్షులు యేసుప్రభువును మానవుడుగా చెపుతారు. ఈలోకంలో ఒక గొప్ప వ్యక్తిగా ఆయనను గూర్చి చెపుతారు. అయిన ఆయన ఒక మానవుడే! కాబట్టి ఆయన మరణము రక్షణ విషయమై సరిపోని పాపపరిహారార్థ బలి అంటారు. క్రియల చేతనే రక్షణ అని వారు నమ్ముతారు. మరలా వారు క్రైస్తవులమని చెపకుంటారు. కాని వారి ఒక విధమైన మతంను కలవారు.

మోర్మోన్స్ యేసుప్రభువుని గూర్చి, దేవుడు యేసుప్రభువును ఒక ఆత్మగా సృష్టించినట్లు చెపుతుంటారు. ఈయన లూసిఫర్‌కి సహోదరుడు అని చెపుతారు. ఈలోకంలోనికి మానవునిగా జీవించుటకు యేసు పంపబడినాడు. మోర్మోన్స్ యేసు ప్రభువును దేవుడిగా నమ్మరు.

ముస్లింలు కూడా యేసుప్రభువు దేవునిచేత పంపబడిన ఒక ప్రవక్తగా చెపుతుంటారు, ఆయనను దేవుడుగాను, త్రిత్వంను కూడా నమ్మరు, ఆయన సిలువ వేయబడినాడు అనిగాని, తిరిగి లేచినాడు అనిగాని నమ్మరు.

హిందువులు, బౌద్ధమతస్తులు, యేసుప్రభువు ఎన్నో అద్భుతాలుచేసిన పరిశుద్ధుడు అని నమ్ముతారు. ఆయన వారి మతమునకు ప్రాముఖ్యమైన వ్యక్తికాదు, వారు ప్రభువుగాను, సృష్టికర్తగాను నమ్మరు, అదేవిధంగా యేసుప్రభువు అవతారమెత్తిన దేవుడుగా కూడా నమ్మరు.

**బలికారణంగా శుభశుక్రవారమును పండుగ చేసుకుంటాము**

శుభ శుక్రవారం అనేది యేసుప్రభువు సిలువవేయబడిన దినం ఈ ఆశ్చర్యకరమైన దినమున యేసుప్రభువు మన పాపములను సిలువపైకి తీసుకు వెళ్ళినాడు. ఆయన మన పాపముల నిమిత్తమై మరణించినాడు కావున మనము క్షమించబడినాము.

**బలిఅర్పణ అవసరము**

మనము క్షమించబడి పరిశుద్ధులంగా ఉండాలంటే మన పాపముల నిమిత్తం బలి అర్పణ అవసరము. ఈ పద్ధతి దేవుని బలి ఇచ్చే కార్యం పాతనిబంధనలో ఎంతో అవసరతగా తెలుపబడింది. (హెబ్రీ 9:22) ఏ ఆధారం లేకుండా దేవుడు పాపములను క్షమించినట్లయితే ఆ పాపము అంత ఉగ్రతకు సంబంధించినది కాదు, ఆయన న్యాయస్తుడు కాదు, మరియు యేసుప్రభువు వైపుకు ఎవ్వరూ చూడరు, సిలువ మరణము, పాపము యొక్క ఉగ్రత ఏమిలేదు. ఆయన బలి అర్పణ మన క్షమాపణకు ఆధారంను కలిగించింది.

**యేసు ప్రభువు ఒక్కడే సరిపోయిన బలియాగము**

దేవుని న్యాయమును బట్టి, పాపము యొక్క ఉగ్రతను బట్టి సృష్టింపబడిన వాటి ద్వారా కాని గొప్ప బలియాగము అవసరమైనది. (హెబ్రీ 10:4) మన మందరము అనంతుడైన దేవునికి వ్యతిరేకముగా పాపము చేసినాము. కాబట్టే అపరిమితమైన అపరాధ భావమును తీసుకువచ్చింది. కాబట్టే యేసుప్రభువు బలియాగము కావలసి వచ్చింది. ఆయన దేవుడు మరియు మానవుడు కాబట్టి, బలియాగమునకు అర్హత కలిగినవాడు. ఆయన దైవత్వమును బట్టి ఆయన పాపము లేనివాడుగా ఉన్నాడు. ఆయన బలియాగము అనంతమైన విలువ గలదిగా ఉన్నది. ఆయన మానవత్వంను బట్టి, మనకు బదులుగా మరణించినాడు.

**యేసుప్రభువుని రక్తము తన ప్రాణత్యాగమును సూచిస్తుంది**

బలియాగమును స్థాపించుట అనేది దేవుడు ప్రజలను గూర్చి ఆలోచించినాడు. యాజకులు జంతువులను ప్రజల అర్పణలకు బదులుగా బలి ఇస్తారు. వాటి రక్తము వారి మరణమును సూచిస్తుంది. హెబ్రీ పత్రికలో ఈవిధంగా చెప్పబడింది రక్తము చిందింపబడకుండా పాపక్షమాపణ కలుగదు. (హెబ్రీ 9:18-22)

రక్తము సృష్టించబడిన వాటి ప్రాణము కాబట్టి దానిని ప్రత్యేకముగా చూడమని హెచ్చరించబడింది. (లేవీ 17:11,14) రక్తము ఆలయంలో ఉపయోగించబడింది అంటే జంతువు చంపబడినదని అర్థము.

యేసుప్రభువుని మరణము అంతిమ బలియాగము, దానిని బట్టి అన్ని వేళలా, అందరికి రక్షణ పొందుటకు అనుకూలమైనది. (హెబ్రీ 10:4,12) ఆయన తన రక్తాన్ని పరలోకంలోనే బలియాగమునకు సూచనగా అర్పించినాడు. (హెబ్రీ 9:12,24) యేసుప్రభువుని రక్తము రక్షణను ఇచ్చింది. ఎందుకంటే ఆయన అర్పణగా బలియైనాడు కాబట్టి మనము రక్షించబడినాడు.

వేరే విధానంలో కాకుండా యేసుప్రభువు సిలువలోనే మరణించినాడు? పాతనిబంధనా కాలంలో ఒకవ్యక్తి చెట్టుకు వ్రేలాడతీయ బడినాడు. అంటే ఆ వ్యక్తి దేవునిచేత శపించబడినాడు అని అర్థం (ద్వితీ 21:23) అపొస్తలుడైన పౌలు ఈ విధంగా చెప్తున్నాడు యేసుప్రభువు దేవుని శాపమును తనపై వేసుకొని సిలువలో వ్రేలాడబడటం మనం చూస్తున్నాము.

**యేసు ప్రభువు, దేవున్ని, మానవుని దగ్గరకు తీసుకువచ్చినాడు.**

యేసు ప్రభువు రెండు పార్టీలను ఒక చోటికి తీసుకువచ్చి వాలి మధ్య సమాధానము ఏర్పరచినాడు. వారే దేవుడు, మానవుడు, మధ్యవర్తిగా యేసుప్రభువు ఈ రెండు పార్టీలకు ఒకే సమయంలో ఇద్దరి తరపున నిలబడినాడు. దేవుడుగా, దేవుని తరపున మానవునకు, మానవుడుగా దేవుని పక్షముగా నిలబడినాడు. ఇరువురి మధ్య పూర్తి మధ్యర్తిత్వం ద్వారా ఇరువురిని ఒకే చోటికి తీసుకువచ్చినాడు. ఇద్దరిని ఒకే చోటకు తీసికొచ్చుటకు కావలసిన సమాధానమును ప్రాయశ్చిత్తమును చేసినాడు.

**యేసుప్రభువు పునరుత్థానుడైనాడు కాబట్టి ఈస్టర్ పండుగను జరుపుకుంటున్నాము**

ఈస్టర్‌ను జరుపుకొనుటకు అనేక విధములైన ఆచారాలు ఉన్నాయి. కాని అనేకమంది వారు ఏమి చేయుచున్నారో దాని అర్థం వారికి తెలియదు. మరియు ఆయన పునరుత్థానము యొక్క ప్రాముఖ్యతను కూడా వారు గుర్తెరుగలేక పోతుంటారు. యేసు ప్రభువు ఈస్టర్ రోజు ఉదయమున తిరిగి లేచినాడు ఆ మూడవరోజు సిలువ వేయబడినాడు ఆయన పాపంపై, మరణముపై అపవాదిపైన శక్తిని చూపిస్తున్నాడు. ఆయన మన మరణమును మాత్రమే తీసివేయుటకాదు, కాని జీవముతో దానిపై విజయాన్ని సాధించినాడు. ఎందుకంటే ఆయన విజయశీలుడు.

**యేసు ప్రభువు శరీరంతో లేచినాడు**

యేసుప్రభువు ఒకసారి యూదులకు ఈ విధంగా చెప్పినాడు. ఈ ఆలయమును పడగొట్టుడి మూడురోజుల్లో తిరిగి లేపుతాను, హేరోదు కట్టిన ఆలయ బిల్డింగ్‌ను గూర్చి చెపుతున్నాడు అని యూదులు అనుకున్నారు. యోహాను తన సువార్తలో స్పష్టంచేస్తున్నాడు, ఆయన ఆ మాట తన శరీరమును గూర్చి చెపుతున్నాడు అని. (యోహాను 2:19-21) సువార్తలన్నియు సాక్ష్యమిస్తున్నాయి. యేసుప్రభువు చనిపోయిన మూడవరోజు తర్వాత ఆయన సమాధి ఖాళీగా ఉన్నదని చెప్తున్నాయి.

యేసుప్రభువు పునరుత్థానుడైన తరువాత తన శిష్యులకు తన్నుతాను కనపరచుకున్నాడు. నన్ను పట్టుకొని చూడండి, మనుష్యులకు ఉన్నట్లు ఎముకలు ఆత్మలకు ఉండవు (లూకా 24:39) ఆయన శరీరంతో పునరుత్థానుడైనాడని రుజువు పరచుకున్నాడు.

**(?) యేసుప్రభువు ఒకవేళ పునరుత్థానుడు కాకపోతే కలిగే లేదా ఏమిటి?**

1. యేసుప్రభువుని శారీరక పునరుత్థానము ఆయన పాపముపై, మరణముపై విజయంను పొందుకున్నట్లు సూచిస్తుంది. (ప్రకటన 1:17-18, కొలొస్సి 2:14,15)

2. ఆయన పునరుత్థానము తాను ఎవరినని చెప్పుకున్నాడో అది రుజువైంది (యోహాను 2:18-21, మత్తయి 17:22-23) మరియు సువార్త కూడా రుజువైంది. ఎవరైతే యేసుప్రభువుని పునరుత్థానమును తిరస్కరించారో వారు సువార్తను కూడా తిరస్కరించిన వారైరి. (1కొరింథి 15:17).

3. యేసుప్రభువుని పునరుత్థానము, మనము కూడా ఒకానొక రోజున తిరిగి లేస్తామని నమ్మకాన్ని ఇచ్చింది. యేసుప్రభువు మరణము నుండి లేపుతానని వాగ్దానము చేసినాడు. ఒకవేళ ఆయన మరణం నుండి పునరుత్థానుడు కాక పోయినట్లయితే అది నమ్మకూడని మాటగా మిగిలిపోయేది. (యోహాను 5:28-29) యేసు ప్రభువు మహిమ శరీరముతో లేపబడినట్లు మనము కూడా లేపబడుదుము.

**యేసుప్రభువు ఇంకా మానవుడే**

ఆయన పునరుత్థానము ఏమి సూచిస్తుంది అంటే అవతారము ఎప్పటికి నిలచిపోయేది అని తెలియజేస్తుంది. యేసుప్రభువు ఎల్లప్పుడు మానవుడు మరియు దేవుడు నిత్యత్వంలో తన దైవిక స్వభావానికి మానవస్వభావం కలిసింది. తన సృష్టిని మరలా తన యొద్దకు తెచ్చుకొనుటకు తననుతాను ప్రేమించుకున్నాడు. యేసుప్రభువు ఇంకా దేవుడు-మానవుడు, ఇప్పుడు మన నిమిత్తమై తండ్రికి విజ్ఞాపన చేయుచున్నాడు. (రోమా 8:34) మరియు ఏదో ఒకరోజు మనలను పరలోకం కొనిపోవుటకు తప్పక తిరిగి వస్తాడు. (1థెస్స 4:16-17).

**యేసుప్రభువు తాను ఏమైయున్నాడో, తాను ఏమి చేశాడో దానిని బట్టి మనము ఫలించుచున్నాము**

విశ్వాసులంగా, క్రీస్తు ప్రభువుతో ప్రతీరోజు మంచి సంబంధంను కలిగి ఉంటాము, ఆయన చరిత్రలో నిలిచి పోయిన వ్యక్తి మాత్రమేకాదు, పరలోకంలో ఉన్న దేవుడు మాత్రమే కాదు, గాని ఇప్పుడు మనతో కూడా ఉన్నవాడు. ఆయన ఎల్లప్పుడు మనతో ఉంటానని వాగ్దానం చేసినాడు (మత్తయి 28:20).

ఆయన సంఘంలో ఒక ప్రత్యేక విధానంలో ఉన్నాడు. ఆయనే సంఘమునకు సిరస్సై ఉన్నాడు, సంఘము ఆయన శరీరము (ఎఫెస్సి 1:22–23) ఆయన సంఘమును నడిపిస్తాడు, కలసిఉండునట్లు చేస్తాడు, కావలసినవి సమకూర్చుతాడు. (కొలొస్సి 2:19).

ఒక వ్యక్తి సత్యమును అంగీకరించదలచుకున్నప్పుడు, క్రీస్తును గూర్చి ప్రకటిస్తాము, అప్పుడు ఆ వ్యక్తి వినయంతో, విశ్వాసముతో సత్యమునకు లోబడవలెను. విశ్వాసులుగా మారునట్లు ఈ క్రింద ఇవ్వబడిన ప్రార్థన చేయునట్లు సహాయపడాలి.

తండ్రీ! నా కొరకు నీ ఏకైక కుమారున్ని పంపించి నీ ప్రేమను చాటినందుకు వందనాలు, యేసుప్రభువు పాపంలేని దేవుడు – మానవుడుగా నా పాపముల క్షమాపణ కొరకు మరణించి తిరిగి లేచినాడని నమ్ముచున్నాను. మరలా తిరిగి మీతో మంచి సంబంధం ఏర్పరచినందుకు వందనాలు, నేను చేసిన ప్రతి పాపమును బట్టి నన్ను క్షమించుము, నాకు తెలుసు నా పాపములను బట్టి యేసు ప్రభువు సిలువలో వ్రేలాడదీయబడినాడు, ఇప్పుడు తప్పు అనే ప్రతి దానినుండి నేను తిరుగుతున్నాను, మరియు మిమ్మును నా సొంత రక్షకుడిగా అంగీకరిస్తున్నాను, ఈ దినము నుండి నన్ను నడిపించండి. నేను మీకోసం ఎప్పటికి జీవిస్తాను. నన్ను క్షమించినందుకు వందనాలు! నేను నిన్ను ప్రేమించుచున్నాను, ఆమెన్.

తరగతిలోని విద్యార్థులందరు కలసి కనీసం రెండుసార్లు "విశ్వాసాల యొక్క ప్రతిపాదికను" చదవవలెను.

**నమ్మకము యొక్క ప్రతిపాదన**

యేసుప్రభువు మెస్సయ్య మరియు అందరికి ప్రభువు కన్యకకు దేవుని కుమారుడు పుట్టినాడు, ఆయన సంపూర్ణ మానవుడుగాను, సంపూర్ణ దేవుడుగాను ఒకే వ్యక్తిలో ఉన్నాడు, ఆయన పాపములేని జీవితంను జీవించి మన పాపము క్షమించబడునట్లు బలి అర్పణగా మరణించినాడు, ఆయన చనిపోయి తిరిగి లేచినాడు, మరలా తిరిగివచ్చినప్పుడు మనలను కూడా మరణం నుండి లేపుతాడు. ఆయన రాజ్యము విశ్వమంతా వ్యాపించబడి అంతము లేనిదై ఉండును.

క్రింద ఇవ్వబడిన లేఖనాలను ప్రతి విధ్యార్థి ఆజ్ఞాపించబడి, తరువాత తరగతికి వచ్చే ముందు, ఆ వాక్యభాగమును చదివి ఈ పాఠమునకు సంబంధించి ఆ వాక్యభాగము ఏమి చెప్పుతుందో ఒక పేజిలో వ్రాయవలెను.

**ఎసైన్మెంట్ వ్రాయుటకు వాక్య భాగములు**

మార్కు 1:1–12, యోహాను 5:19–26, యోహాను 6:44–51, యోహాను 8:51–59, ప్రకటన 1:12–18, అపొ 2:22–36.

ఈ కోర్సు జరిగే సమయంలో కనీసం ఏడు సార్లు ఒక విధ్యార్థి ఒక పాఠమును గాని లేక ఒక పాఠములోని భాగమును గాని, తరగతిలోని వారికి కాకుండా యితర ప్రజలకు బోధించవలెను. ఆ బోధన సంఘములోగాని, గృహములోని బైబిల్ ధ్యాన సమయంలోగాని, లేక ఏ ఇతర కూడికలోనైన జరిగించవచ్చును. ఈ అవకాశాలను కల్పించుట, విధ్యార్థుల బాధ్యతే.

క్రింద రెండు పెట్టెలు ఇవ్వబడినాయి, ఈ విషయాలకు ఆధారాలు కావాలంటే ఈ పెట్టెలలోని వాటిని ద్యానించవచ్చు.

**యేసు ప్రభువుని మానవత్వం యొక్క ఆత్మీయ ఆధారాలు**

యేసుప్రభువు హవ్వ నుండి వచ్చినవాడు (ఆది 3:15) అబ్రహాము యొక్క సంతానము (ఆది 22:18, అపొ 3:25) తో పోల్చండి. స్త్రీ సంతానము (గలతీ 4:4) మరియకు జన్మించినాడు (మత్తయి 1:21–25) మనుష్యకుమారుడిగా పిలువబడినాడు (మత్తయి 13:37) సాధారణ పరిపక్వత గుండా వెళ్ళినాడు. (లూకా 2:40, 52).

ఎప్పుడైతే తన సొంత గ్రామానికి వచ్చినాడో, ఆ ప్రాంతం వారి యొక్క స్పందనను బట్టి ఆయన ఎలాంటి సాధారణ జీవితాన్ని జీవించినాడో అర్థమౌతుంది. (మత్తయి 13:54–56).

మానవుడుగా లోబడుటకు ఆయన శరీరాన్ని ధరించినాడు. (హెబ్రీ 10:5–9) ఆయన రక్తమాంసముతో పాలివాడాయెను. (హెబ్రీ 2:14) ఆయన మనవలెనే ఉన్నాడు కావున మనవలే శ్రమలను అనుభవించినాడు (హెబ్రీ 2:10–18), శ్రమల వలన ఆయన పరిపూర్ణుడాయెను. (హెబ్రీ 2:9–10) మరియు మానవుల వలే శోదించబడినాడు (హెబ్రీ 4:15)

ఆయన మానవుని రూపము దాల్చినాడు (ఫిలిప్పీ 2:6–8) ఆయన దేవుని యొక్క నిత్యవాక్యమై ఉన్నాడు, శరీరమును దాల్చి ఈ భూమిపై నివసించెను (యోహాను 1:14)

యేసు ప్రభువు మానవ అవతారం క్రైస్తవ విశ్వాసానికి ప్రాముఖ్యం. (1యోహాను 1:14, 4:2–3).

**యేసు ప్రభువుని దైవత్వమునకు ఆత్మీయ ఆధారములు**

యేసు ప్రభువు దేవుడుగా నిరూపించబడుటకు మూడు విధానములు.

1. ఆయన దేవునిగా పిలువబడుట
2. దేవుని స్వభావమును కనపరచుట
3. దేవుని పనులను చేయుట

**యేసు ప్రభువు దేవుడుగా పిలువబడుట**

యోహాను 1:1,14, నిత్య వాక్యము దేవుడై ఉన్నాడు అని చెపుతుంది.

యోహాను 12:41, యెషయా యేసు ప్రభువును చూసినట్లు చెపుతున్నాడు.

అపొ 20:28, సంఘము యేసు ప్రభువుని స్వరక్తము చేత కొనబడినది.

రోమా 9:5, క్రీస్తు అందరిని ఆశీర్వదించుటకు దేవుడుగా వచ్చెను.

తీతు 2:13, మన దేవుడు రక్షకుడైన యేసుక్రీస్తు.

యెషయా 7:14, ఆయన పేరుకు అర్థం దేవుడు మనకుతోడు.

యెషయా 9:6. మహోన్నతుడైన దేవుడు అని పిలువబడతాడు.

1తిమోతి 3:16, దేవుడు సశరీరుడుగా ప్రత్యక్షమై, ప్రకటించబడి, మహిమలోనికి స్వీకరించబడినాడు.

యోహాను 10:30,33, తండ్రితో ఆయన కూడా సమానముగా ఉన్నాడు.

యోహాను 5:17-18, యూదులు ఈ విధంగా చెపుతున్నాడు, యేసుప్రభువు దేవునితో సమానము ఉన్నాడు.

యోహాను 14:9, నీవు నన్ను చూసినట్లయితే తండ్రిని చూసినట్లే, తోమా యేసయ్య గాయములను చూసి నా ప్రభువా, నా దేవా అని అన్నాడు. ఆయనను నమ్మిన వారిని యేసుప్రభువు ఆశీర్వదిస్తాడు.

ప్రకటన 1:8, 11,17,18, ఆది, అంతమును అని చెప్పుకున్నాడు.

యెషయా 44:6, ఈ మాటలు దేవునిని సూచిస్తున్నాయి.

హెబ్రీ 1:2-3, ఆయన పరిపూర్ణంగా దేవుని స్వభావమును కలిగివున్నాడని మనకు అర్థమౌతుంది.

హెబ్రీ 1:8, ఆయన దేవుడిగా పిలువబడినాడు.

**యేసుప్రభువు దేవుని వ్యక్తిత్వాలు కలిగివున్నాడు**

మత్తయి 18:20, ఇద్దరు ముగ్గరు నా నామములో ఎక్కడైతే కూడి యుందురో వారి మధ్య నేనుంటానని చెప్పినాడు.

మత్తయి 28:20, సదాకాలము విశ్వాసులతో ఉంటానని వాగ్ధానము చేసినాడు.

హెబ్రీ 1:3, తన శక్తిచేత సమస్తమును నిర్వహించుచున్నాడు.

ఫిలిప్పీ 3:21, ఆయన క్రింద సమస్తమును ఉన్నాయి.

హెబ్రీ 2:24-25, ఆయనకు అందరి గూర్చి తెలుసు, వారి హృదయాలు తెలుసు

యోహాను 10:15, ఆయన తండ్రిని ఎరుగును తండ్రి ఆయనను ఎరుగును అని చెపుతున్నాడు.

**యేసు ప్రభువు దేవుడు చేసిన పనులు చేస్తాడు**

యేసు ప్రభువు సృష్టికర్త (కొలొస్సి 1:16, హెబ్రీ 1:10)

యేసు ప్రభువు పాపములను క్షమిస్తాడు (లూకా 5:20-24, మార్కు 2:10, 7:48)

యేసు ప్రభువు అంతిమ తీర్పు తీర్చుతాడు (మత్తయి 25:31-46, 2కొరింథి 5:10)

తండ్రి ఆరాదించబడినట్లు కుమారుడైన యేసు ప్రభువు కూడా ఆరాదించబడతాడు. (యోహాను 5:22-23, హెబ్రీ 1:6, ప్రకటన 5:12,13).

Recommended Reading

Strobel, Lee, The case for christ, Grand Repids : Zondervan 1998.
Zacharias, Ravi. Jesus Amony other gods. Nashville; Word Publishing, 2000

**క్రీస్తు**

**చదవుటకు ప్రశ్నలు**

1. మెస్సయ్య యొక్క ప్రాధాన్యత ఏమిటి?
2. మొదటి సంఘంవారు యేసు ప్రభువై ఉన్నాడు అనుటలో వారి అర్థం ఏమిటి?
3. యేసు ప్రభువు దేవుని కుమారుడుగ ఎందుకు సమానంకాదు?
4. యేసు ప్రభువు యొక్క అవతారము అనగా అర్థం ఏమిటి?
5. దేవుడు మానవుడుగా ఉండుటలో ప్రాముఖ్యత ఏమిటి? (మూడు కారణాలు)
6. యేసు ప్రభువును దేవునిగా గుర్తించుటలో మనకు ఎందుకు ప్రాముఖ్యం?
7. బలి ఎందుకు అవసరం?
8. వేరే విధానంలో కాకుండా సిలువలోనే ఎందుకు మరణించినాడు?
9. యేసు ప్రభువుని పునరుత్థానంలోని ప్రాముఖ్యత ఏమిటి?

# 8. రక్షణ

**ముఖ్యాంశాలు**

ఈ పాఠపు ముగింపుకు వచ్చేసరికి విద్యార్థి పాఠమును అర్థం చేసుకొని వివరించ గలగాలి.

1. సిలువ అనేది ఎందుకు అనేక మందికి ఆటంకంగా ఉంటుంది?
2. పాపియొక్క పరిస్థితి
3. పాప క్షమాపణ కొరకు బలియాగపు ఆవస్యకత (ప్రాముఖ్యత)
4. పశ్చాత్తాపము అనగా అర్థం ఏమిటి?
5. రక్షించే విశ్వాసము యొక్క మూలాలు.
6. బలియాగం ప్రతి వ్యక్తి యొక్క పాపాలకు ఎందుకు సరిపోతుంది?
7. వ్యక్తిగత రక్షణ నిశ్చయతకు గల ఆధారాలు
8. సాధారణంగా సృష్టి యొక్క విమోచన
9. రక్షణను గూర్చి క్రైస్తవుని ప్రతిపాధన.

ఈ పాఠము యొక్క ఒక ఉద్దేశము ఏమిటంటే విద్యార్థి పశ్చాత్తాపము లేకుండా తప్పుడు మతమును కలిగి ఉండుట విషయంలో సరిగా అర్థం చేసుకొనుటకు.

**రక్షణ**

**ముద్రణా సమాచారము**

ముందు చెప్పబడిన పాఠమును పరిక్షపెట్టిన తర్వాత ప్రాముఖ్యమైన విషయాలను ప్రశ్నలడుగుట ద్వారా మరియొక సారి పున:పరిశీలన చేసిన తర్వాత మరుసటి పాఠములోకి వెళ్ళవలెను.

కీర్తన 85 కలసి చదవండి. రక్షణను గూర్చి ఈ వాక్యభాగము ఏమి చెపుతుంది?

ఇప్పుడు సమాచారాన్ని అందరూ కలసి చదవండి, నీవు ఎప్పుడైతే

(?) గుర్తు చూస్తారో ప్రశ్నలడిగి జవాబును చర్చించుకోవాలి నీవు ఎపుడైతే **పుస్తకం** గుర్తును చూస్తావో పైన ఇవ్వబడిన వచనమును చదువవలెను.

**సిలువ**

క్రైస్తవుల యొక్క అతి ప్రధానగుర్తు ఈ సిలువ మరియు వారి నమ్మకమునకు ప్రధాన గుర్తు కూడా ఈ సిలువే! వారి చరిత్రలోనే ఇది పునాదిగా, ఆధారంగా ప్రాముఖ్యమైన కార్యమును సూచిస్తుంది మరియు క్రైస్తవులకు ఇతర మతస్తులకు ఉన్న విశ్వాస విషయంలో కూడా తేడాను సూచిస్తుంది.

సిలువ అనేది అనేకులకు మర్మంగా ఉంటుంది. యేసుప్రభువు ఎందుకు చనిపోడో అర్థంకాలేదు. మరియు వారు యేసుప్రభువు చనిపోయింది. మనలను ప్రేమించినందుకు మరియు మనలను రక్షించుట కొరకు అని చెపుతారు అయితే అది ఎందుకు జరిగిందో వారికి ఇంకా అర్థంకాలేదు. దేవుడు క్షమించాలి అని అనుకుంటే సాధారణంగానే క్షమించవచ్చు కదా? అని ఆశ్చర్య పోతుంటారు.

మొదటి నుండే సిలువను గూర్చి అయోమయం మొదలైంది, ఎప్పుడైతే మొదటి క్రైస్తవులు సువార్త ప్రకటించుట ప్రారంభించినప్పటి నుండి ఈ గందరగోళం చోటుచేసుకుంది. (1కొరింథి 1:22,23) దేవుడు తన శక్తిని చూపిస్తాడు అని యూదులు అనుకున్నారు. బానిసత్వం నుండి రక్షణ వారికి అవసరమని అనుకున్నారు. అయితే సిలువ అనేది బలహీనతగా, ఓడిపోయినట్లుగా కనిపిస్తుంది. గ్రీకులు అనుకున్నారు దేవుడు తన్నుతాను జ్ఞానమును బట్టి బయలుపరచుకుంటాడు అని అనుకున్నారు, రక్షణ అనేది జ్ఞానముతో కూడిన వివరణ ద్వారా ఏవిధంగా జీవితంలో విడుదల కలుగుతుంది అని అనుకున్నారు. అయితే వీరికి సిలువ అనేది అవివేకంగాను, ఓడిపోయినట్లు కనిపిస్తుంది.

(?) ఎందుకు కొంతమంది సిలువను బట్టి ఆటంకపరచ బడుచున్నారు?

ఈ సిలువ అనేది అనేకమందికి ఆటంకంగా ఉన్నది. అనేకులు మతపరంగా ఉండాలని కోరుకుంటున్నారు. కొన్ని విషయాలను నమ్మాలని అనుకుంటారు మతపరమైన కార్యములు చేస్తు కొన్ని సలహాల కోసం చూస్తారు. అయితే పాపులైన వారు ఈ సిలువ సంఘటన ద్వారాను క్షమించబడే విషయమై కోపంతో ఉంటారు. వారు ఏవిధంగా ఉన్నారో ఆవిధంగానే న్యాయం జరగాలి అని అంటుంటారు. (లూకా 18:10-14) వారు పాపులు కాబట్టి వారు క్షమించబడే విషయంలో సిలువ ద్వారా అనే విదానం గురించి ఆటంకాన్ని వ్యక్తం చేస్తుంటారు.

సిలువలో యేసుప్రభువు యొక్క బలియాగమును అర్థం చేసుకోవాలంటే, పాపి యొక్క స్థితి మరియు పరిశుద్ధ దేవుని స్వభావం విషయమైన అగాధమును అర్థం చేసుకోవాలి. బలియాగము ద్వారానే దేవుడు ఎందుకు పాపక్షమాపణ అవసరమో (సాధ్యమో) అర్థం చేసుకోవాలి.

**మానవుని పరిస్థితి**

ఆదాము యొక్క పాపమును బట్టి ప్రతి వ్యక్తి తాను పుట్టినప్పటినుండి దేవుని నుండి వేరైపోయినాడు (రోమా 5:12) అనగా ప్రతి వ్యక్తి తన కిష్టమొచ్చిన మార్గంలో వెళ్ళిపోయినాడు.

మానవుడు తనకు తాను నిర్ణయం తీసుకొనుటకు ప్రారంభించిన సమయం నుండి పాపం చేయుట ప్రారంభమైంది. ప్రతివ్యక్తి తన పాపకార్యముల విషయమై అపరాధ భావాన్ని కలిగి ఉన్నాడు. (రోమా 3:23)

దేవుని ఆజ్ఞ అతిక్రమమే పాపము (1యోహాను 3:4, యాకోబు 2:10-11) ఎందుకంటే దేవుడు న్యాయవంతుడు, పాపమును ఏ మాత్రము సహించడు, ప్రతి వ్యక్తి తాను చేసిన పనులను బట్టి తీర్పు తీర్చబడతాడు (2కొరింథి 5:10, ప్రక 20:12-13) తీర్పు విషయంలో ఎలాంటి ప్రశ్న లేకుండా అందరికీ జరుగుతుంది. ప్రతి పాపి ఎప్పుడో దోషారోపణ చేయబడినాడు. (యోహాను 3:18,19)

పాపి దేవునికి శత్రువుగా ఉన్నాడు (రోమా 5:10) పాపి తన పాపముల నుండి విడిపించబడకుండా దేవునితో ఎలాంటి సంబంధమును కలిగి ఉండలేదు.

ఒకని పాపస్థితి దేవునితో సంబంధం కలిగి ఉండలేని స్థితిలో ఆ వ్యక్తిని ఉంచుతుంది. పాపి తన కోరికల విషయంలో చెడిపోయినాడు (ఎఫెస్సీ 2:3) ఎందుకంటే ఆ వ్యక్తి పాపానికి దాగుడుగా ఉన్నాడు. ఒక పాపి తన పాపస్థితిని మార్చుకునే స్థితిలో లేదు. (రోమా 5:20, 7:23)

కాబట్టి పాపికి కావలసిన రక్షణ ఏమిటి? ఎందుకంటే తాను పాపముతో అపరాధిగా ఉన్నాడు, రక్షణ పొందాల అనగా క్షమించబడుట, ఎందుకంటే ఆయన దేవునికి శత్రువుగా ఉన్నాడు, రక్షణ అనగా సమాధాన పరచబడుట, ఎందుకంటే ఆవ్యక్తి చెడిపోయినాడు, రక్షణ అనగా కడుగబడుట, మరియు అతను శక్తిహీనుడుగా ఉన్నాడు, రక్షణ అనగా విడిపించబడుట, ఈ విషయాలు రక్షించబడుటకు కొన్ని మాత్రమే!

**అనిశ్చత స్థితి (సందిగ్ధత)**

మానవుడు తన సొంత పాపమునకు ఏమి వెల చెల్లించలేదు ఏవిధంగానైనా మనము కలిగి ఉన్నవి అన్ని దేవునికి సొంతమైనవి, కాబట్టి ఇది ఒక కారణము, మరియొక ప్రాముఖ్యమైన కారణం ఏమిటంటే పాపము అనేది నిత్యుడైన దేవునికి వ్యతిరేకము. మనిషికి తన పాపము కొరకు వెల చెల్లించుటకు నిత్యమైనది తన దగ్గర ఏమిలేదు.

మానవుడు తన అవసరం తీర్చుకొనుటకు ఏమి లేనివాడుగా ఉన్నాడు. కాబట్టి రక్షణను సంపాదించుకొనుటకు ఏమి చేయలేని స్థితిలో మానవుడు మిగిలిపోయినాడు. (గలతీ 3:21) ఒకవేళ తన రక్షణ సంపాదించుకొనుటకు మానవునికి సాధ్యమైనట్లయితే, యేసు ప్రభువు శిలువలే మరణించవలసిన అవసరంలేదు. (గలతీ 2:21)

(?) దేవుడు క్షమించాలి అనుకుంటే, సిలువ లేకుండా ఎందుకు క్షమించకూడదు?

ఎందుకంటే దేవుడు పరిశుద్ధుడై ఉన్నాడు, ఆయన సత్యమును బట్టి న్యాయమును బట్టి తీర్పుతీర్చాలా (రోమా 2:5,6)

ఆలోచించండి యేసు ప్రభువుని సిలువ మరణం జరగకపోయినట్లయితే, దేవుడు ఆ బలియాగం లేకుండా పాపమును క్షమించితే ఏమవుతుంది?

ఒకవేళ బలియాగము లేకుండా దేవుడు పాపములను క్షమించినట్లయితే, పాపము అంతప్రాముఖ్యం కాదని అర్థమౌతుంది, అప్పుడు దేవుడు అన్యాయస్థుడుగా, అపవిత్రుడుగా కనబడతాడు, దేవుని దృష్టికి తప్పుచేసినవారు, చేయనివారి మధ్య కొంచెం వ్యత్యాసంగానే కనపడుతుంది.

బలియాగము లేకుండా క్షమించినట్లయితే, దేవుడు న్యాయస్తుడుగాను పరిశుద్ధుడుగా ఆరాదించబడదు. బలియాగము లేకుండా పాపాలను క్షమించినట్లయితే దేవునికి ఘనతకన్నా అగౌరవమే కలుగుతుంది.

దేవుడు ప్రేమయైఉండి క్షమించుటకు ఇష్టపడుచున్నాడు, మానవులందరిని పాపస్థితిలో విడిచి పెట్టుటకు దేవునికి ఇష్టములేదు. మరియు నిత్యము విడువబడిన స్థితిలో ఉండుటకు ఇష్టపడటం లేదు.

సిలువలో యేసుప్రభువుని సిలువయాగము, నిరంతర విలువను అవసరమైన వాటికన్నిటి కొరకు ఇవ్వబడినది. యేసుప్రభువు అర్హుడు.

1. పాపము లేకుండుటను బట్టి, (2కొరింథి 5:21) (ఆయన పరిపూర్ణుడు కాబట్టి ఆయనకు బలియాగం అవసరంలేదు)
2. దేవుడుగాను, మానవునిగాను ఉన్నాడు కాబట్టి

పాపక్షమాపణకు అవసరమైనది బలియాగము చెల్లిస్తుంది. ఇప్పుడు దేవుని వాగ్దానమును ఎవరైతే నమ్ముతారో, పశ్చాత్తాపము నొందుతారో దేవుడు వానిని క్షమిస్తాడు. పాపము దేవునికి చాలా తీవ్రమైన విషయం కాబట్టి, సిలువపైన బలియాగము ప్రతి ఒక్కరు అర్థం చేసుకోవాలి అని కోరుతున్నాడు.

దేవుని వాగ్దానందు నమ్మకముంచిన పాపిని నీతిమంతునిగా లెక్కవేసు కొనుటకు ఈ బలియాగము తగిన విలువను ఇస్తుంది. అయితే ఇంకా అది నాయంగానే ఉంటుంది. (రోమా 3:26) రోమ పత్రిక 3:20-26 వచనాలు దేవుని బలియాగము ఏవిధంగా పనిచేస్తుందో వివరిస్తుంది.

దేవుడు ఇచ్చిన రక్షణ మార్గము ఆయన ఇచ్చిన మార్గం ఒక్కటే అని బైబిల్ చెపుతుంది. దేవుని కృపను బట్టి ఆయనలో విశ్వాసముంచుట ద్వారా వచ్చే రక్షణను ఎవరైనా నిర్లక్ష్యం చేసినట్లయితే వారు రక్షింపబడరు. (మార్కు 16:15,16, అపొ 4:12, హెబ్రీ 2:3)

దీని కారణంగా రక్షణ అనేది దేవుని కృప వలన మాత్రమే అని గ్రహించాలి, విశ్వాసము ద్వారానే పొందుకోగలరు, మనము కృపచేత తప్ప మరి ఏమిచేసినా రక్షణను పొందుకోలేము. అది విశ్వాసము ద్వారానేగానీ మనం సాదించగలిగినది ఏదీలేదు, మనం ఆయన వాగ్దానమును మాత్రమే నమ్మగలము.

(?) ఒకవ్యక్తి రక్షణకు ఎవరు, మొదట అడుగువేయవలెను, దేవుడు లేక మానవుడా?

**మొదట కృప**

దేవుడే మానవులకు రక్షణను అనుగ్రహించుటకు మొదటి అడుగువేసినాడు, యేసుప్రభువు సిలువలో బలియాగం ద్వారా మానవుల పాపములు క్షమించుటకు దేవుడు ఇష్టపడినాడు, ఇప్పుడు దేవుని యొక్క కృప పాపుల హృదయముల యొద్దకు చేరుతుంది. దానిని బట్టి ఆ పాపి ఒప్పింపబడి క్షమించబడుటకు అర్హుడౌతాడు (తీతు 2:11)

(యోహాను 1:9, రోమా 1:20) దేవుని సహాయం లేకుండా, పాపి తన పాపమును విడచిపెట్టి విషయంలో బలహీనుడుగా ఉన్నాడు (యోహాను 6:44) సువార్తకు స్పందించుటకు దేవుడు సామర్థ్యమునిస్తాడు, ఒక వ్యక్తి రక్షింపబడకపోయినట్లయితే, ఆయనకు కృప లేకకాదు, ఆ వ్యక్తి దేవుడు అనుగ్రహించు కృపకు స్పందించలేదు.

లోక పాపముల విషయమై యేసుప్రభువు చనిపోయినాడు. కాబట్టి దేవుడు అందరూ రక్షింపబడాలి అని కోరుకుంటున్నాడు. (2పేతురు 3:9, 1యోహాను 2:2, 1తిమోతి 4:10) దేవుని కృప సువార్తకు స్పందించుటకు ప్రతీ ఒక్కరికి సామర్థ్యమిస్తుంది. అయితే దేవుడు ఎవరినీ బలవంతము చేయడు, కాబట్టి దేవుడు ప్రతి ఒక్కరు పశ్చాత్తాపపడి సువార్తను నమ్ముటకు కోరుకోమంటున్నాడు. (మార్కు 1:15).

బలియాగము జరుగకమునుపే, అనేక సంవత్సరాల క్రితమే దేవుడు ఒక చక్కని వాక్య భాగమును వ్రాయించినాడు అది కీర్తనలు 85 ఈ వాక్య భాగము, పాపమును ఏవిధంగా దేవుడు క్షమిస్తాడో తెలియజేస్తుంది. అది ఆయన కోపోద్రేకమునుకు ముగింపు గూర్చి చెపుతుంది. మరలా ఒక ఆసక్తికరమైన ప్రతిపాధన కూడా చేస్తుంది. కరుణ, సత్యము రెండు కలసి ఉన్నాయి అని చెపుతుంది. నీతి, సమాధానము రెండు ముద్దుపెట్టు కుంటున్నట్లు చెప్పబడుతుంది. బలియాగము ద్వారా చెప్పబడిన ఒక అద్భుతమైన వాక్యభాగము బలియాగము లేకుండా ఆయన కరుణ పరిమితిగలదై మన అపరాధములు అనే ఉంచుతుంది. దేవుని నీతి మనకు సమాధానము ఇవ్వకపోగా శత్రువులుగా మిగుల్చుతుంది.

**పశ్చాత్తాపము**

**(?) పశ్చాత్తాపము అనగానేమి?**

పశ్చాత్తాపము అనగా పాపితాను పాపినని శిక్షపొందుటకు అర్హుడనని గుర్తించుట మరియు ఆ పాపము నుండి బయటపడునట్లు ఆ పాపమును అసహించుకొనుట, "భక్తిహీనులు తమ మార్గము విడువవలెను, దుష్టులు తమ తలంపులను మనవలెను, వారు యెహోవా వైపు తిరిగిన యెడల ఆయన వారియందు జాలిపడును వారు మన దేవుని వైపు తిరిగిన యెడల ఆయన బహుగా క్షమించును (యెషయా 55:7).

పశ్చాత్తాపము అనగా ఒకవ్యక్తి తన తప్పుడు మార్గమును సరిచేసుకొని దేవుని యెదుట సరిచేసుకొని క్షమాపణ పొందుటకాదు అది జరగని పని, పాపి తన పాపముల నుండి విడిపించమని హృదయపూర్వకముగా దేవునిని అడుగుట.

**(?) రక్షణ కృప ద్వారానే పొందుకుంటారు, కాబట్టి రక్షణ కొరకు పశ్చాత్తాపము ఎందుకు అవసరం?**

క్షమించబడుటకు విశ్వాసము తప్పనిసరి. అయితే పశ్చాత్తాపము లేకుండా విశ్వాసము ద్వారా రక్షింపబడలేము. ఒకవ్యక్తి పశ్చాత్తాపపడుటకు ఇష్టపడని యెడల ఆ వ్యక్తి పాపము నుండి విడిపించబడుటకు ఇష్టపడుటలేదని అర్థం.

పశ్చాత్తాపము తప్పనిసరి. ఎందుకంటే ఒకవ్యక్తి పశ్చాత్తాపపడకుంటే, ఆ వ్యక్తి పాపమును ఒప్పుకోవటంలేదు, తాను ఎందుకు పాపమును విడచిపెట్టాలో గ్రహించలేకపోతే, అప్పుడు తాను క్షమించబడాలనేది కూడా గ్రహించలేకపోతున్నాడు.

ఒకవ్యక్తి నిజంగా తాను అపరాది అని గ్రహించకపోయినట్లయితే ఎలాంటి అనుమానం లేకుండా తాను శిక్షకు పాత్రుడు. ఆయన పశ్చాత్తాపపడలేదు, ఒకవేళ ఒకవ్యక్తి పశ్చాత్తాపపడి మతమునే కోరుకున్నట్లయితే అది తనచేత పాపము చేయించుటకు కొనసాగించును, ఆయన పశ్చాత్తాపపడకపోతే అపరాధాలలో ఉండుటకు ఇష్టపడుతున్నాడు.

## రక్షించే విశ్వాసము

**(?) ఒక వ్యక్తి రక్షించబడే విశ్వాసము కలిగి ఉన్నట్లయితే, తాను ఏమి నమ్ముతున్నాడని అర్థం?**

1. తనకు తానుగా నీతిమంతుడుగా మారలేడని తెలియుచున్నది.

“మీరు విశ్వాసము ద్వారా కృప చేతనే రక్షింపబడియున్నారు ఇది మీ వలన కలిగినది కాదు దేవుని వరమే! అది క్రియల వలన కలిగినది కాదు గనుక ఎవడును అతిశయపడ వీలులేదు (ఎఫెస్సి 2:8,9)”

2. క్షమాపణనొందుటకు యేసుప్రభువుని బలియాగము తన పాపముల విషయమై సరిపోయినదని అర్థమగుచున్నది.

“ఆయనే మన పాపములకు శాంతికరమై ఉన్నాడు (ప్రాయశ్చిత్తమై ఉన్నాడు) మన పాపములకు మాత్రమే కాదు, సర్వ లోకమునకు శాంతికరమై ఉన్నాడు, ప్రాయాశ్చిత్తము అనగా బలియాగము మనలను క్షమించినదిగా చేయుట పాపములు క్షమించబడుటకు దీనికి బదులుగా మరి ఏది సరిపోదు.

3. విశ్వాసము వలన మాత్రమే దేవుడు తనను క్షమించగలడని నమ్మటం.

“మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల ఆయన నమ్మదగినవాడు నీతిమంతుడు గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రులనుగా చేయును.

ఆ వ్యక్తి ఒకవేళ వేరే నియమాలు ఉన్నాయని అనుకొనిన ఎడల ఆ వ్యక్తి కొంత దేవుని కృప వలన మరికొంత తన సొంత కార్యముల వలన రక్షింపబడగలను అని అనుకోవలసి వస్తుంది.

## హామి

**(?) ఒకవ్యక్తి తాను రక్షింపబడినాడని ఏల తెలిసికొనగలడు?**

కొంతమంది తమ మనో భావాలపై ఆధారపడతారు. కాని ఆ మనోభావాలు ఎప్పుడు మారుతూ ఉంటాయి మరియు, తప్పులోనికి నడిపిస్తాయి. మనము రక్షించబడియున్నాము అని పరిశుద్ధ గ్రంథము సాక్ష్యమిస్తుంది. దేవుడు మనలను అంగీకరించినాడని మనం నమ్మవచ్చు. మనం భయముతో జీవించవలసిన అవసరంలేదు. ఎందుకంటే మనము దేవునికి దత్తపుత్రులమని పరిశుద్ధాత్మ దేవుడే సాక్ష్యమిస్తున్నాడు. (రోమా 8:15,16)

ఈ హామి నెరవేర్చబడింది, పరిపూర్ణమైనది కాబట్టి తీర్పు దినము విషయమై మనము భయపవలసిన అవసరం లేదు. (1యోహాను 4:17) కొంతమంది ఈ విధంగా చెపుతారు, మేము పరలోకములో అంగీకరించబడతాము అన్న నిరీక్షణ మాకు ఉంది. అయితే మనకు దానికన్నా మంచి హామి మనకు ఉన్నది. దీనిని బట్టి అందరికి రక్షణ అనుగ్రహించబడనది అని మనం నమ్మవచ్చు. తాను రక్షించబడినానని నిరభ్యంతరంగా నమ్మవచ్చు.

ఒక వ్యక్తి తాను రక్షింపబడినాడని తన మార్పుగల జీవితమే దానికి నిదర్శనం. అయితే ఆ ఆధారం మొదట నిలువదు, రక్షణ యొక్క ఫలము కనిపించుటకు సమయం అవసరం లేదు. అయితే పశ్చాత్తాపపడినప్పుడు మార్పుచెందిన జీవితం హామికాదు.

ఒకవ్యక్తి తన రక్షణను గూర్చిన నమ్మకం లేఖనముల ప్రకారం రక్షణపొందుకున్నప్పుడు నమ్మకం కలుగుతుంది. ఒకవ్యక్తి నిజంగా మారుమనస్సు పొంది దేవుడు నడిపింపులో నమ్మకము ఉన్నట్లయితే, ఆయనకు నిజమైన విశ్వాసమున్నది మరియు, ఆయన రక్షింపబడినాడు, దేవుడు అతనిని క్షమించినాడు, ఒకవ్యక్తి మారుమనస్సు పొంది, విశ్వసించినప్పుడు దేవుడు సాక్ష్యమిచ్చే ఆత్మను అనుగ్రహించుట ద్వారా ఆ వ్యక్తి దేవుని కుమారునిగా మారతాడు.

ఒక వ్యక్తి 1.నిజంగా మారుమనస్సు పొందినట్లయితే 2. లేఖనములలోని వాగ్దానములను విశ్వసించినట్లయితే 3. దేవుని ఆత్మ సాక్ష్యంపొందినట్లయితే అతను మోసగింపబడడు, ఆయన హామి దేవుని లేఖనాలపై కట్టబడి ఉన్నది. ఆయన మాట నమ్మదగినది, ఆధారపడదగింది కాబట్టి ఆ దేవుడు ఎల్లప్పుడు తన వాగ్ధానాన్ని నెరవేర్చుతాడు.

**రక్షణ గూర్చి 10 అంశాలు (మాటలు)**

1. సమాధాన పరచబడుట : ఈ మాటకు అర్థం ఇద్దరు శత్రువుల మధ్య కలిగే సమాధానము, రక్షణలో మనము దేవునితో సమాధాన పడతాము. (2కొరింథి 5:19).
2. ప్రాయాశ్చిత్తం : ఈ మాటకు అర్థం ఒకవ్యక్తి యొక్క తప్పుల చిట్టా, తీరిపోయింది. రక్షణలో మన తప్పుల చిట్టా చెడిపివేయబడింది. (హెబ్రీ 8:12)
3. ప్రక్షాళన : ఈ మాటకు అర్థం ఏమనగా, ఒకరిపై మరియొకరికి ఉన్న కోపం నుండి మరలుట. రక్షణలో మనపై ఉన్న దేవుని కోపము యేసుప్రభువుని బలియాగము ద్వారా మరల్చబడింది. (ఎఫెస్సి 1:7, తీతు 2:14).
4. విమోచన : ఈ మాటకు అర్థం ఏమనగా ఒకని ఖరీదు చెల్లించబడింది. కాబట్టి ఆ వ్యక్తి ఇప్పుడు స్వతంత్రుడు. రక్షణలో యేసుప్రభువుని మరణం ద్వారా మనపై ఉన్న పాపపు బందకముల నుండి విడిపించబడినాము. (2కొరింథి 5:19, రోమా 5:1)
5. పవిత్రపరచుట : ఈ మాటకు అర్థం ఒక వ్యక్తి పరిశుద్ధుడుగా మార్చబడుట. రక్షణలో పాపి పరిశుద్ధుడుగాను దేవుని కుమారునిగాను మార్చబడినాడు.
6. నీతిమంతుడు : ఈ మాటకు అర్థం ఒకవ్యక్తి నీతిమంతుడుగా తీర్చబడినాడు. రక్షణలో యేసుప్రభువు పాపి యొక్క అపరాధములను భరించినాడు కాబట్టి ఆవ్యక్తి నీతిమంతుడుగా తీర్చబడినాడు.
7. దత్తత : దీని అర్థమేమనగా ఒకవ్యక్తి చట్టపరంగా వేరొకని కురమారుడు అవుతాడు. రక్షణలో మనము దేవుని కుమారులుగా మార్చబడుతున్నాము.
8. తిరిగి జన్మించుట : ఈ మాటకు అర్థం కొందరు తమ జీవితాన్ని మరలా కొనసాగించుట. రక్షణలో విశ్వాసి నూతన జీవితాన్ని ప్రారంభిస్తాడు.
9. విడుదల : దీని అర్థమేమనగా ఒకవ్యక్తి యొక్క అధికారము నుండి విడిపించబడుట, రక్షణలో మనము సాతాను యొక్క మరియు పాపము యొక్క శక్తినుండి విడిపించబడుట. (లూకా 1:74, రోమా 6:6, 12-18)
10. ముద్రించబడుట : దీని అర్థమేమనగా ఒకవ్యక్తి ఒకరి సొత్తు అని సూచిస్తుంది. మనలోని పరిశుద్ధాత్మ దేవుడు ఉండుట ద్వారా మనము దేవుని సొత్తుగా ఉంటాము. (ఎఫెసీ 1:13)

తరగతిలో ఒకవ్యక్తిని ఎన్నుకొని ఆ వ్యక్తి ద్వారా క్రింది పెట్టెలో ఇవ్వబడిన అంశమును వివరించమను చెప్పవలెను.

**తప్పుల నివారణ : మారుమనస్సులేని మతము**

రక్షణ అనేది కృపచేత విశ్వాసము ద్వారానే అని అనుకొనే వ్యక్తులు కొందరున్నారు. అయితే వారు నిజంగా మారుమనస్సు పొందరు. ఎందుకంటే అది అంత అవసరమని అనుకోరు, అతను నేను పాపిని నాకు దేవుని తీర్పు ఉన్నది అని అనుకోడు. కృప అంటే తన ఇష్టమొచ్చిన మార్గమును తాను వెళ్ళవచ్చు అని అనుకుంటాడు, ఎందుకంటే క్రైస్తవ్యము యొక్క సత్యమును అంగీకరిస్తున్నాడు. తాను క్రైస్తవుడుగా అనుకుంటాడు, అయితే అతనిలో ఎలాంటి మార్పు ఉండదు, తాను ఎప్పుడు తన సొంత ఆలోచనను దేవునికి అర్పించడు అయితే దేవునిని తనలో ఒక భాగముగా ఉండమని కోరుకుంటాడు. అయినా అనేక విషయాలలో తన ఇష్టానుసారంగానే జీవిస్తుంటాడు. ఇది దేవునితో సంబంధం కలిగి ఉండే రక్షించే విశ్వాసం కాదు, లేఖనములు దీనిని అంగీకరించదు.

తరగతిలోని విద్యార్థులందరు కలసి కనీసం రెండుసార్లు "విశ్వాసాల యొక్క ప్రతిపాదికను" చదవవలెను.

**నమ్మకము యొక్క ప్రతిపాదన**

యేసుప్రభువుని జీవితము, మరణము, పునరుత్థానము మరియు ఆయన బలియాగము లోకపాపముల నుండి విడిపించింది. ప్రతి వ్యక్తి పాపియై అపరాధ భావముతో తమ్మునుతాము రక్షించుకోలేని స్థితిలో ఉండిపోయినారు. మారుమనస్సు పొందిన ప్రతి పాపి దేవుని కృపను విశ్వాసము ద్వారా పొందుకోవచ్చు. విశ్వాసి క్షమించబడి పాపము యొక్క శక్తి నుండి శిక్ష నుండి విడుదల పొందినాడు, పరిశుద్ధాత్మ దేవుడు ఒక విశ్వాసి తన పాపపు జీవితం నుండి దేవున్ని ఆరాధించు వానిగా చేస్తాడు. దీని కన్నా రక్షణకు వేరే అర్థం లేదు. సాధారణంగా సృష్టించింది మరలా ఆయన యొద్దకు తీసికొని వచ్చుట కొరకు.

క్రింద ఇవ్వబడిన లేఖనాలను ప్రతి విద్యార్థి ఆజ్ఞాపించబడి, తరువాత తరగతికి వచ్చే ముందు, ఆ వాక్యభాగమును చదివి ఈ పాఠమునకు సంబంధించి ఆ వాక్యభాగము ఏమి చెప్పుతుందో ఒక పేజిలో వ్రాయవలెను.

**ఎసైన్మెంట్ వ్రాయుటకు వాక్యభాగములు**

ఎఫెస్సి 2:1-10, యెష 1:11-18, కీర్తన 51, రోమా 8:19-25, రోమా 3:20-26.

ఈ కోర్సు జరిగే సమయంలో కనీసం ఏడు సార్లు ఒక విద్యార్థి ఒక పాఠమును గాని లేక ఒక పాఠములోని భాగమును గాని, తరగతిలోని వారికి కాకుండా యితర ప్రజలకు బోధించవలెను.

ఈ క్రింది రెండు పెట్టెలలో సమాచారమున్నది. విద్యార్థులు ఆసక్తిగా ఉనట్లయితే ఈ సమాచారాన్ని బోదించవలెను.

**పాతనిబంధనలో రక్షణ**

పాతనిబంధనలో ఆరాధన చేయుటకు దేవుడు బలియాగ నియమమును ఏర్పరచినాడు. ఈ యాగములు యేసుప్రభువు తన్నుతాను బలియాగముగా చేసికున్నప్పుడు అనుగ్రహింపబడిన రక్షణ ఈ బలియాగము ద్వారా పొందుకోము. ఎద్దుల యొక్కయు, మేకల యొక్క రక్తము మానవుల పాపమును తీసివేయలేవని బైబిల్ చెపుతుంది. (హెబ్రీ 10:4) కాబట్టి ఎందుకు ఆ బలిఅర్పణలు జరుగుచున్నాయి? భవిషత్తులో జరగబోయే క్రీస్తు బలియాగమునకు సూచనగా ఉన్నాయి. (హెబ్రీ 10:1).

అలాగని క్రొత్తనిబంధన కాలం వచ్చేవరకు రక్షణ సాధ్యంకాదని అర్థంకాదు. అపొస్తలుడైన పౌలు కృపచేత విశ్వాసము ద్వారా నీతిమంతులుగా మార్చబడే సిద్ధాంతము వివరిస్తున్నప్పుడు, ఆయన అబ్రహామును గూర్చి దావీదును గూర్చి ఉదాహరణలుగా చూపించినాడు, అది క్రొత్త ఆలోచనకాదు. (రోమా 4:1-8) యేసుప్రభువు ఈ విధంగా చెప్పినాడు నికోదేముకు క్రొత్తజన్మ గూర్చి తెలుసు ఎందుకంటే ఆయనకు పాతనిబంధన తెలుసు (యోహాను 3:10) పౌలు భక్తుడు తిమోతితో ఈ విధంగా చెప్పినాడు. రక్షణను గూర్చి పాతనిబంధన జ్ఞానమును కలుగజేస్తుంది (2తిమోతి 3:15) కాబట్టి సువార్త పాతనిబంధనలో కూడా దొరుకుతుంది.

పాతనిబంధనా కాలంలో కొందరు కృపను గూర్చి అర్థంచేసుకున్నారు. అయితే వారికి వివరణాత్మకంగా అది ఎలా పనిచేస్తుందో తెలియదు. కాని ఏదో విధంగా దేవుడు వారిని క్షమిస్తున్నాడని వారికి అర్థమైంది. బలియాగములు విశ్వాసమును తెలియజేయుటలో ఒక భాగమే! ఈ దినాల్లో కూడా మనకు ఆరాధన ఉన్నది (ఉదా - ప్రభురాత్రి భోజనం) ఈ బలియాగము తీసుకునివారి విశ్వాసముతోను, విధేయతతో తీసుకోకపోతే ఏమి లాభముండదు.

రెండు వాక్యభాగములు మారుమనస్సు, విశ్వాసము చాలా ప్రాముఖ్యమని తెలియజేస్తున్నాయి. పాతనిబంధనా కాలములో ఆరాధించే వ్యక్తి క్షమాపణ కొరకు కడుగబడుట కొరకు వెదకాలి. (కీర్తన 51 మరియు యెషయా 1:11-18).

**సృష్టి యొక్క రక్షణ**

ఎప్పుడైతే మొదటి మనుష్యులు పాపము చేసినారో, శాపము అనేది సృష్టి అంతటిపైకి వచ్చినాది (ఆది 3:17) ఎప్పుడైతే రక్షణకార్యం ముగిసిందో, సృష్టికూడా విడిపించబడింది, కాని మనము ఇప్పటికి దానిని చూడలేదు.

రక్షించబడిన వారిలో ఆత్మీయ ఉజ్జీవము ద్వారా రక్షణ ప్రారంభమౌతుంది. విశ్వాసులు పాపము నుండి రక్షించబడినారు వారు దేవుని ఆశీర్వాదంలో నివసిస్తారు అయితే వారు శారీరక అంశాలను బట్టి శాపము నుండి రక్షణను వారు అనుభవించ లేదు ఇప్పటికి వారికి శరీరములు ఉన్నాయి అది మరణమును అనుభవించవలసినది.

ఈ ప్రకృతి ఇంకా పాపము యొక్క శాపము క్రిందనే ఉన్నది. ఆదిలో దేవుడు సృష్టించినప్పుడు ఉన్న సృష్టి విధానము ఇప్పుడులేదు. మనము సృష్టిని చూసినట్లయితే అన్ని హానికరమైనవే ఒకరికొకరు హానికలిగించుకుంటున్నారు ఇతరులు జీవించునట్లు కొన్ని సృష్టించబడినవి మరణించాల్సిందే.

సృష్టి అంతా నూతన పరచబడే సమయము ఆసన్నమైనది.

క్రైస్తవుల నిరీక్షణ ఈలోకంను గూర్చి అది ఇంకా పాపము యొక్క శాపము క్రింద ఉన్నదని లేఖనములు తెలియజేస్తున్నాయి. (రోమా 8:19-25)

Recommended Reading

Purkiser W.T, ed, Exploring our Christian faith. Kansas city, Mo : Beacon Hill press, 1960.

Expecially See Chapter X1 “Mans’ predicament,” and XII “The doctrine of Astonement.”

Wilcox, Leslie profiles in wesleyan Theology. Salan, OH Schmal Publishing 1985.

Especially See Chapters 9-10 “Atonement” and “conditions” of Reconcitiation” 171-214.

Wiley, H.Orton and Culbertson, Paul T.Introduction to the Christian theology Kansas city mo: Beacon Hill Press, 1946.

**రక్షణ**

**చదువుట కొరకు ప్రశ్నలు**

1. అనేకులకు సిలువ ఎందుకు ఆటంకంగా ఉన్నది?
2. పాపి యొక్క నియమాలలో నాలుగు అంశాలు ఏమిటి?
3. బలియాగము లేకుండా పాపక్షమాపణ ఎందుకు దేవునికి అవమానం?
4. మారుమనస్సు అనగానేమి?
5. ఒకవ్యక్తి రక్షించే విశ్వాసం ఉన్నట్లయితే ఆయన ఏమి నమ్ముతున్నాడని అర్థం?ల
6. బలియాగముగా మారుటకు యేసుప్రభువు ఎందుకు అర్హుడు?
7. ఒక వ్యక్తి రక్షించబడినాడు అని అతనికి ఎలాగు తెలుస్తుంది?

**8. రక్షణ అంశాలను సరియైన వాటిని జతచేయండి.**

| | |
|---|---|
| విమోచన | వెల చెల్లించుట |
| పవిత్ర పరచుట | నీతిమంతునిగా లెక్కించుట |
| పశ్చాత్తాపము | గుర్తింపబడుటకు గుర్తు |
| విడుదల | సమాధానము |
| ముద్రించుట | కోపము నుండి మరలుట |
| సమాధానపరచుట | చిట్టాను తుడిచివేయుట |
| ప్రక్షాళన | విడిపించుట (తప్పించుట) |
| దత్తత | పవిత్రలుగా చేయుట |
| క్రొత్తగా జన్మించుట | కుమారులుగా మారుట |
| నీతిమంతులుగా చేయుట | నూతన జీవము |

# 9. రక్షణను గూర్చిన విషయములు

**ముఖ్యాంశాలు**

ఈ పాఠపు ముగిసేలోపు ప్రతి విద్యార్థి పాఠమును అర్థం చేసుకుని వివరించగలగాలి.

1. పాపము మీద విజయము అనేది విశ్వాసి యొక్క ప్రాధాన్యత మరియు సదావకాశము.
2. దేవుని యొక్క కృప విజయవంతమైన జీవితాన్ని అనుగ్రహిస్తుంది.
3. క్రీస్తుతో మనకు ఉన్న సంబంధాన్ని బట్టి మన ఆత్మీయజీవితం ఉంటుంది.
4. కృప నుండి పడిపోవుటను గూర్చిన ఆత్మీయ హెచ్చరిక
5. ఒక ప్రత్యేకమైన రక్షణ అంశాలను గూర్చి క్రైస్తవుని నమ్మకాల ప్రకటన.

ఈ పాఠము యొక్క ఒక ప్రాముఖ్యమైన అంశం ఏమంటే పాపము పై విజయము సాదించవచ్చు అనే ఆశతో జీవింపజేయుట.

**రక్షణ అంశములు**

**ముద్రించబడిన సమాచారము**

ముందు పూర్తి అయిన పాఠముకు పరీక్ష పెట్టిన తరువాత, ముఖ్యాంశాలను ప్రశ్నల రూపంలో తిరిగి చర్చించుకోవాలి, ఆ తరువాత క్రింద ఉన్న వాక్యభాగమును చదువవలెను.

రోమా పత్రిక 6వ అధ్యాయము కలిసి చదువవలెను. రక్షణ యొక్క ప్రభావమును గూర్చి ఈ లేఖనభాగము ఏమి చెపుతున్నది? ఇప్పుడు సమాచారాన్ని కలసి చదవండి. నీవు ఎప్పుడైతే (?) గుర్తు చూసినాలో ప్రశ్న అడిగి జవాబును చర్చించుకోవాలి. ఈ పాఠము **పుస్తకము** యొక్క గుర్తును ఉపయోగించదు, ఎందుకంటే వచనాలు అన్ని ముద్రగా సమాచారంలో ఇవ్వబడినవి.

**రక్షణ యొక్క ఆధారములు**

1యోహాను పత్రికలో వ్యక్తిగత రక్షణ యొక్క హామీ ప్రధాన అంశంగా చూడవచ్చు. ఈ పత్రిక వ్రాయుటలో కారణం తెలియజేస్తున్నాడు. దేవుని కుమారుని నామమందు విశ్వాసముంచు మీరు నిత్యజీవము గలవారని తెలిసికొనునట్లు ఈ సంగతులు మీకు వ్రాయుచున్నాను (5:13)

**(?) ఒక వ్యక్తికి తాను రక్షించబడినానా? అను అనుమానం వచ్చినప్పుడు ఆ వ్యక్తి ఏమి చేస్తాడు?**

అపొస్తలుడని తెలుసు అది ఏమంటే, ప్రతి విశ్వాసి ఏదో ఒక సమయంలో నేను రక్షణ పొందినానా? అనే అనుమానం కలుగుతుంది. తాను తప్పకుండా హామీని ఆధారంగా చూడటం మంచి విశ్వాసి లక్షణం, ఈ పత్రికలో కొన్ని ఆధారాములు మనం చూడగలం, ఈ విధంగా మనం చూడగలము. (1యోహాను 2:3, 5, 29, 3:10,14,19,24, 5:2,18) ఆయన ఈ ఆధారాలను బట్టి ఒక మంచి హామి వారి హృదయాలకు ఇస్తున్నట్లు చూడగలం (1యోహాను 1:9).

పాపము పై విజయం పొందే విషయంలో యోహాను భక్తుడు విశ్వాసి యొక్క వ్యక్తిగత జీవితమును గూర్చి నొక్కి చెప్పినాడు, సాధారణ ఆత్మీయ జీవితంను కలిగిఉన్న వ్యక్తి తన ఇష్టపూర్వకమై పాపంనుండి విడిపించబడినాడు. అపొస్తలుడు ఈ విధంగా చెపుతున్నాడు. "చిన్న పిల్లలారా మీరు పాపము చేయకుండుటకై ఈ సంగతులు మీకు వ్రాయుచున్నానను. (1యోహాను 2:1) ఈ ప్రకటన ద్వారా మనకు అర్థమైంది ఏమంటే యోహాను భక్తుడు ఇష్టపూర్వకమైన పాపమును చేయకుడి అని చెపుతున్నాడు. మరియు విజయవంతమైన జీవితమును గూర్చి తెలియజేస్తున్నాడు.

మరియు ఏ వ్యక్తియైన పాపము చేసినట్లయితే, నీతిమంతుడైన యేసు ప్రభువు అనే మధ్యవర్తి తండ్రియొద్ద మనకున్నాడు. ఆయన మన పాపముల నిమిత్తం విజ్ఞాపన చేయుచున్నాడు. మన పాపముల నిమిత్తం మాత్రమే కాదు లోకపాపములను గూర్చి విజ్ఞాపన చేయుచున్నాడు (2:1,2).

ఇక్కడ యోహాను భక్తుడు పాపము జరుగవచ్చు అని చెపుతున్నాడు అయితే ఆ విధంగా జరగాలని కూడా లేదు, ఆయన మనకు ఇచ్చుచున్న హామి ఏమంటే ఒకవేళ విశ్వాసి పాపం చేసినట్లయితే, యేసుప్రభువు యొక్క బలియాగము వాటికి సరిపోతుంది అయితే విశ్వాసి మరలా పాపంలోకి వెళ్ళి పాపం చేసినప్పుడు ఆ పాపం క్షమించబడుతుంది అని అర్థకాదు. దీని అర్థం ఏమిటంటే యేసుప్రభువుని బలి అందరికి అందుబాటులో ఉందని, లోకమంతా రక్షింపబడలేదని మనకు అందరికి తెలుసు, ఏ పాపమైన క్షమించబడాలి అంటే మారుమనస్సు పశ్చాత్తాపము అవసరం. ఆ పాపి విశ్వాసా? లేదా అని కాదు, ఒకవేళ విశ్వాసే పాపం చేసినట్లయితే, దేవునితో సంబంధం కలిగి ఉండుటకు మారుమనస్సు పొందాలి.

1యోహాను పత్రికలో క్రింద చెప్పబోవు వచనాలు పాపం పై విజయం సాదించే విషయంలో గొప్ప తేడాను గూర్చి చూపిస్తుంది. పెట్టెలో ఇవ్వబడిన మాటలు కలుపబడినాయి. "మరియు మనము ఆయన ఆజ్ఞలను గైకొనిన యెడల దీని వలననే మనమాయనను ఎరిగియున్నామని తెలిసికొనుచున్నాము. ఆయనను ఎరిగి ఉన్నానని చెప్పుకొనుచూ ఆయన ఆజ్ఞలను గైకొననివాడు అబద్ధికుడు సత్యము వానిలో ఉండదు. (2:3,4)

ఆజ్ఞను గైకొననివాడు పాపము చేయువాడు, ఆజ్ఞ అతిక్రమమే పాపము, మరియు మన పాపములు తీసివేయుట కొరకే ఆయన ఈలోకానికి వచ్చియున్నాడు, ఆయనలో ఏ పాపములేదు. ఆయనయందు నిలిచియున్న వాడెవడును పాపము చేయడు. పాపు చేయువాడు ఆయనను చూడనులేదు, ఎరుగనులేదు. (1యోహాను 3:4-6).

చిన్న పిల్లలారా ఎవనిని మిమ్మును మోసపరచనీయకుడి, ఆయన నీతిమంతుడైయున్నట్టు నీతిని జరిగించు ప్రతివాడు నీతిమంతుడ, అపవాది మొదటి నుండి పాపము చేయుచున్నాడు, గనుక పాపము చేయువాడు అపవాది సంబంధి అపవాది క్రియలను లయపరచుటకే దేవుని కుమారుడు ప్రత్యక్షమాయెను. (3:7-8).

దేవుని మూలముగా పుట్టిన ప్రతివానిలో ఆయన బీజము నిలుచును గనుక వాడు పాపము చేయడు వాడు దేవుని మూలముగా పుటినవాడు గనుక పాపము చేయజాలదు. (3:9)

ఆయన ఆజ్ఞలనుగైకొనువాడు ఆయనయందు నిలిచియుండును ఆయన వానియందు నిలిచి యున్నాడని ఆయన మనకు అనుగ్రహించిన ఆత్మ మూలముగా తెలిసికొనుచున్నాము. (5:4)

మనము దేవునిని ప్రేమించుచు ఆయన ఆజ్ఞలను నెరవేర్చువారమైతిమా దేవుని పిల్లలను ప్రేమించుచున్నామని దాని వలనే ఎరుగుదుము. మనము ఆయన ఆజ్ఞలను గైకొనుటయే దేవునిని ప్రేమించుట ఆయన ఆజ్ఞలు భారమైనవికావు. (5:2-3).

పాపము చేత పాపము బయట పడింది అనినేను తెలియజేస్తున్నాను. సామాన్యంగా ఈ మాట ఉపయోగించినప్పుడు కావాలనే అతిక్రమించినట్లు కనపడుతుంది.

వ్రాయబడిన దేవుని ఆజ్ఞ, అది ఏ ఆజ్ఞయైనాగాని, ఆ సమయంలో ఎవరైతే దేవుని మూలముగా పుట్టుతారో, ఆయన ప్రేమతో విశ్వాసంలో జీవిస్తాడు, మరియు ఆత్మతో ప్రార్థన, కృతజ్ఞతపూర్వకమైన విన్నపాలు, చేసినట్లయితే వారు పాపము చేయలడు. ఆయన దేవునిలో క్రీస్తు ద్వారా విశ్వాసముంచినంత కాలం, ఆయన ప్రేమించినంతకాలం, మన హృదయములను ఆయన ముందు ఉంచినంతకాలం, తాను ఎంత మాత్రము దేవుని ఆజ్ఞలను మీరలేదు.

దేవుని మూలముగా పుట్టిన వారందరూ లోకమును జయించుదురు, లోకమును జయించిన విజయము మన విశ్వాసమే! (5:4) దేవుని మూలముగా పుట్టిన వాడెవడును పాపము చేయడని ఎరుగుదుము, దేవుని మూలముగా పుట్టినవాడు తన్ను బద్రముచేసి కొనును గనుక దుష్టుడు వానిని ముట్టడు. (5:18)

**(?) ఈ వచనాలలో ఎలాంటి ప్రత్యేకమైన వ్యక్తిత్వాలను ఒక విశ్వాసిలో చూడగలము?**

ఈ వచనాల నుండి, ఒక విశ్వాసిలో మనం చూసిన ప్రత్యేకమైన వ్యక్తిత్వం ఏమంటే, ఆ వ్యక్తి దేవునికి లోబడుతున్నాడు. పాపముప మీద జయము విశ్వాసి జీవితంలో ఒక గొప్ప సదావకాశము (1యోహాను 1:8)

**విజయవంతమైన జీవితం జీవించుటకు దేవుని కృప**

విజయవంతమైన జీవితం జీవించుట ఎప్పుడు అంత సులభం కాదు ఎందుకంటే, మానవుని యొక్క వారసత్వపు పతనమును బట్టి, మానవుని దోషముల కారణం. దీనిని బట్టి అనేకులు ఇష్టపూర్వకమైన పాపము చేయలేకుండుట అసాధ్యం అని అంటారు. అయితే దేవుని కృప ఈ రెండు విషయాలకు జవాబునిస్తుంది.

**(?) వారసత్వపు దుర్మార్గత అనగానేమి?**

వారసత్వపు దుర్మార్గత అనేది మానవుడు తను పుట్టినప్పటి నుండి, తన నైతిక స్వభావంలో ఇమిడి ఉండేది. మారుమనస్సు పొందిన తరువాత, విశ్వాసి పాపము విషయంలో శోదించబడతాడు. అయితే ప్రతి దినము విజయము పొందుటకు మరియు వారసత్వపు దుర్మార్గతను కడిగివేయుటకు దేవుడు తన కృపను అనుగ్రహిస్తాడు. (1థెస్స 5:23, 1యోహాను 1:7, అపొ 15:9) ఈ పాపపు స్వభావముతో మనం ఈలోక జీవితమంతా జీవించాలని కాదు. ఈ విజయవంతమైన జీవితం జీవించాలంటే, విశ్వాసి తన హృదయ తలంపులను సంపూర్తిగా దేవునికి సమర్పణ చేయగలిగి ఉండాలి.

(కొంతమంది ఇష్టపూర్వకమైన పాపము చేయకుండుటను తిరస్కరిస్తాడు (1యోహాను 1:8)

మనలో పాపము లేదని చెప్పుకొనిన యెడల, మనలను మనమే మోసపుచ్చు కొందుము, మనలో సత్యము ఉండదు. కాని పాపము కలిగి ఉండుట అనగానేమి? విశ్వాసులు ఎల్లప్పుడూ పాపము చేస్తారని దీని అర్థమా? అది 3వ అధ్యాయంలో ఎలా చెప్పగలిగినాడు? ప్రతి విశ్వాసి పాపము ఎల్లప్పుడు చేస్తాడా? అది ఏ మాత్రము సరియైనది కాదు.

7వ వచనంలో దాని సందర్భము యొక్క అర్థం ఈ విధంగా చూపిస్తుంది. పాపము కడుగబడును అని వాగ్దానం చేయబడింది. ఈ పవిత్రపరచటం, ఎవరైతే వెలుగులో నడుస్తారో వారికే! అనగా దేవునికి లోబడుచూ సత్యములో నడచు వారికి, ఇప్పుడు ఎవరైతే వెలుగులో నడుస్తున్నారో దేవుని రక్తముచేత వారి గత పాపములన్నియూ కడుగబడినవి.

అయితే మరలా వారు పాపం చేశారు వారికి పవిత్రపరచటం అవసరం అని కొందరు తిరస్కరిస్తుంటారు. ఇలాంటి వారు, తమలో పాపం లేదని చెపుతారు, వారినివారే మోసం చేసుకుంటారు. వారు ఎన్నడూ పాపము చేయలేదని చెప్పుకుంటుంటారు. వారి పాపములను సమస్యలను యేసుప్రభువు లేకుండా పరిష్కరించుకొనుటకు ప్రయత్నిస్తుంటారు.
మరలా 9వ వచనంలో, క్షమించుట, పవిత్రపరచుట అనేది వాగ్దానం చేయబడింది. 10వ వచనంలో ఎవరైతే వారిలో పాపంలేదని చెపుతుంటారో వారు దేవునితోనే వ్యతిరేకిస్తుంటారు.

యేసుప్రభువు చేత అనుగ్రహింపబడిన పాపక్షమాణ, పవిత్రపరచుట అనేది అవసరంలేదు అని చెప్పేవారిని యోహాను భక్తుడు వారి తప్పులను సరిచేయాలి అని అనుకుంటున్నాడు. మేము రక్షించబడవలసిన అవసరం లేదు అనుకునేవారు. విశ్వాసులతో పాపంచేయమని చెప్పుటలేదు, అలాగైతే ఈ పత్రికలోని ముఖ్యమైన ప్రకటనలే వ్యతిరేకిస్తున్నట్లు చూడగలము.

**(?) అస్వస్థత (రోగము) అనగానేమి?**
రోగము అనేది శారీరక మానసిక పరిమితులు, ఆదాము పాపములో పడిపోవుటను బట్టి, ఎల్లప్పుడు పాపముచేయుచుండుటను బట్టి మానవులకు రోగము సంభవించినది మరియు శారీరకంగాను, మానసికంగాను దేవుడు సృష్టించినప్పటి కన్నా చాలా బలహీనులంగా ఉన్నాము.

రోగము అనగా మనము పొరపాట్లు చేయుట, ఆ పరిస్థితులలో చేసేది సరియైనదా? అని మనకు తెలియదు, మనకు కొంతమందిని గూర్చి పొరపాటు అభిప్రాయమును కలిగి ఉండవచ్చు. ఒకవ్యక్తి రక్షించబడినప్పుడు అనుకోకుండానే ఆయన ఆలోచనలు సరియైనవి కావు.
చెడ్డ ఆలోచనలు చెడ్డ కార్యాలకు తావుచేస్తాయి, కారణం ఒక వ్యక్తి తాను చేయదలచినది తప్పుగా అర్థంచేసుకుంటే, ఆ వ్యక్తి తప్పక తప్పే చేస్తాడు.

రోగము అనేది ఒక వ్యక్తి అనేక కారణములతో ఇబ్బంది పడుచున్నట్లు మనం గ్రహించాలి. ఒక వేళ ఆత్మీయ పద్ధతులను ఏవిధంగా అన్వయించాలో అర్థం కాకపోవచ్చు, లేక చెడును తిరస్కరించుటకు సరియైన క్రమమును నేర్చుకొని ఉండకపోవచ్చు, లేక అనుదిన అలవాటు లేకపోవుట, లేక దేవుని ఆత్మలో నడిచే విషయంలో ప్రాముఖ్యతను అర్థంచేసుకోలేక పోవచ్చు.
మనము ఇతరులకు వెంటనే తీర్పు తీర్చవద్దు, ఎందుకంటే వారు ఎప్పుడు ఇష్టపూర్వకముగా తప్పుచేస్తున్నారో మనకు తెలియదు. కొన్ని సార్లు ప్రజలు జ్ఞానములేక మరికొన్ని సార్లు ఆత్మీయ పరిపక్వత లేక పాపము చేస్తుంటారు.

ఎవ్వరూ పాపము చేయలేని వారిని గూర్చి ఆలోచించావా? సంపూర్తిగా పాపము పై విజయంతో జీవించే జీవితంను గూర్చి ఏనాడైనా ఆలోచించావా? కృప ద్వారా బలహీన సమయాల్లో పాపము చేయకుండా బలపరుస్తానని దేవుడు వాగ్దానం చేసినాడు.
శోధనలు కలుగుట అనేది సర్వసాధారణమని మనం తెలుసుకోవాలి. అది తప్ప మనకు ఏది కలుగదు, దేవుడు నమ్మదగినవాడు, మీరు సహింపగలిగినంత కంటే, ఎక్కువగా ఆయన మిమ్మును శోదింపనీయడు, అంతేకాదు సహింపగలుగుటకు ఆయన శోధనతో కూడా తప్పించుకొని మార్గమును కలుగజేయును. (1కొరింథి 10:13).

(?) ఈ వచనములో నుండి మనకు తెలిసిన కొన్ని విషయాలు ఏమిటి?
ఈ వచనం మనకు అనేకమైన ప్రాముఖ్యమైన విషయాలు తెలుపుతుంది.
1. మానవులం కాబట్టి శోధనకలుగుతుంది. దీని అర్థం నీ సమస్యలు నీకు విచిత్రమైనవి కావు.
2. దేవునికి మన పరిమితులు తెలుసు. మనము ఎంత వరకు సహించగలమో ఆయనకు తెలుసు. అయితే నిజానికి మనం ఎంత వరకు సహించగలమో మనకు తెలియదు. అయితే ఆయనకు తెలుసు.
3. మనకు వచ్చే శోధనలకు ఆయన పరిధిని నియమించాడు. ఎందుకంటే మనము విజయవంతమైన జీవితమును జీవించాలి కాబట్టి. ఈ వచనమును బట్టి అన్ని వేళలా విజయము సాధ్యం.
4. మనకు విజయమునకు అవసరమైనవి అన్నీ ఆయన మనకు అనుగ్రహిస్తాడు, తప్పించుకొనుటకు మార్గమును ఏర్పరచుతాడు. విజయవంతమైన జీవితం మనము జీవించుటయే ఆయన ఉద్ధేశం. ఆయన తన కృపను విజయవంతమైన జీవితంను జీవించుటకు అనుగ్రహిస్తాడు.

**ఆత్మలో జీవము**

ఈ తరగతి భాగములో రోమ పత్రిక 8వ అధ్యాయంను విద్యార్థులందరూ ఉపయోగించవలెను.

రోమా 8వ అద్యాయం, ఒక విశ్వాసి జీవితంలో ఆత్మ యొక్క కార్యంను స్పషంగా చూడగము. బైబిల్ ఈ విధంగా చెపుతుంది. ఏ విధంగా ప్రార్థన చేయాలో కూడా మనకు తెలియదు కాని పరిశుద్ధాత్మ దేవుడే మన ద్వారా ప్రార్థిస్తాడు.

ఈ అధ్యాయము విజయవంతమైన జీవితం జీవించుట ఎలాగో మనకు తెలియజేస్తుంది. శరీరాన్ని అనుసరించి కాక, ఆత్మను అనుసరించి నడచినట్లయితే మనపై దోషారోపణ చేయబడదు. 1. దేవుడు కోరుకొను నీతిని మనం నెరవేర్చగలము. ఎందుకంటే దేవుని శక్తి మనలో పనిచేస్తుంది. (4వ)

పాప స్వభావముచేత ఒక వ్యక్తి స్వాధీనపరచబడనట్లయితే తాను దేవునిని సంతోషపరచలేదు (8వ) దోషారోపణచేయబడి, దేవునిచేత తీర్పు తీర్చబడతాడు (1వ, 13వ)

దేవుని శక్తిని, నడిపింపును బట్టి మనము పాపమునకు, క్రియలకు ముగింపు పెట్టగలము (13,14వ)

**పాపముపై విజయము ఆవశ్యకము**

కొన్నిసార్లు ఈ క్రింది విధముగా ప్రశ్నలు అడుగవచ్చు.

1. పాపముపై విజయవంతమైన జీవితం జీవించుట అవసరమా?
2. ఒక వేళ శోధనలలో ఒక విశ్వాసి జీవించుచున్నట్లయితే దేవునితో ఉన్న సంబంధమునకు ఏమి జరుగుతుంది?
3. రక్షణ పొందుకున్న తర్వాత మరలా ఆ వ్యక్తి తన రక్షణను పోగొట్టుకుంటాడా?

ఆదిమ సంఘము యొక్క ఏకాభిప్రాయం ఏమంటే ఒక వ్యక్తి రక్షణ నుండి పడిపోయినట్లయితే, ఆ వ్యక్తి ఇష్టపూర్వకంగా దేవునికి వ్యతిరేకముగా తిరుగుబాటు చేసియున్నాడు. విజయవంతమైన జీవితం జీవించాలని విశ్వాసం చేత అది సాధ్యమని అనేక హెచ్చరికలు ఉన్నాయి కాబట్టి, సేవకులు ప్రతి విశ్వాసి హెచ్చరించవలసిన అవసరత ఉన్నది.

పాపి మారుమనస్సు పొందుసమయంలో, తనకు గుర్తుకు వచ్చిన పాపములను ఒప్పుకొంటున్నాడు, వాటి విషయమై పశ్చాత్తాపపడుచున్నాడు. అతడు దేవునితో సహవాసం కలిగి జీవిస్తున్నప్పుడు, తిను మార్పుచెందవలసిన అనేకమైనవి ఆయన చూస్తున్నాడు. అవి క్రియలేకావచ్చు, అలవాట్లే కావచ్చు, అనవసరమైన పనులేకావచ్చు లేక దేవునికి ఇష్టంలేని మాటలే కావచ్చు వీటన్నిటి విషయంలో మార్పు రావాలని కోరుకుంటుంటాడు. దేవుని భయముతో పరిశుద్ధతను సంపూర్తి చేసికొనుచు శరీరమునకును, ఆత్మకును కలిగిన సమస్త కల్మషము నుండి మనలను పవిత్రులనుగా చేసికొందుము. (1కొరింథి 7:1).

ఒకవేళ విశ్వాసి ఇప్పుడు తాను చేస్తున్న తప్పులు చేయకుండుటకు ఇష్టపడకపోతే, మరియు రక్షింపబడిన తర్వాత మరలా తానుచేసిన పాపములోకి మరలా వెళ్ళినట్లయితే ఏమి జరుగుతుంది?

కొన్నిసార్లు ప్రజలు ఈ విధంగా అనుకుంటుంటారు, ఒక వేళ నిత్యజీవము, నిజంగా నిత్యమైనది అయితే, అది ఎప్పటికి పోదు, మనము కృపచేత రక్షింపబడినట్లయితే, మన క్రియల వలన కాక, అయితే మనం ఏమి చేసినాగాని ఆ రక్షణ మన నుండి పోదు. తప్పిపోయిన కుమారుడు ఇప్పటికి తన కుమారుడే! తన తండ్రికి తిరుగుబాటుచేసి దూరదేశానికి వెళ్ళి పోయినప్పటికి దేవుడు రక్షణను ఉచితంగా ఇచ్చినప్పుడు, ఆయన ఇక ఎన్నడూ తిరిగి తీసుకోడు.

ఈలాంటి ఆలోచన ద్వారా అనేకమంది క్రైస్తవులు, మారుమనస్సు పొందు క్రీస్తులోనికి వచ్చిన తరువాత తిరిగి వెనుకను వెళ్ళిపోయినారు. వారి ఆలోచన పాపంపై విజయము పొందకుండానే రక్షణను గూర్చిన హామీ వారు కలిగి ఉన్నట్లు భావిస్తున్నారు. విశ్వాసి యొక్క రక్షణను గూర్చి బైబిల్ ఏమి సెలవిస్తుందో తప్పకుండా అర్థంచేసుకోవాలి.

**క్రీస్తులో జీవితము**

యోహాను 15:2-10వ వచనాలలో ద్రాక్షావల్లి, తీగలను ఉపమానంగా తీసుకొని చెప్పబడింది. ఇది కొన్ని ముఖ్యమైన ప్రశ్నలకు జవాబునిస్తుంది.

మనము ఏ విధంగా క్రీస్తులో అంటుకట్టబడగలము? నీవు నా ఆజ్ఞలను గైకొనిన యెడల, నా ప్రేమలో మీరు అంటుకట్టబడదురు. (10వ) క్రీస్తులో నిలచుటకు ఒక విశ్వాసి ఆపినట్లయితే, దేవునికి ఆ వ్యక్తి లోబడుట ఆపినాడని అర్థం అప్పుడు ఏమి జరుగుతుంది?

ఒక వ్యక్తి నాలో అంటుకట్టబడకపోతే, అతను తీగ నుండి తీసివేయ బడతాడు, వేరు చేయబడతాడు, అప్పుడు మనిషి వాటిని ప్రోగుచేసి అగ్నిలో పడవేస్తాడు. అప్పుడు వారు కాలిపోతారు. (6వ) ఒకవ్యక్తి క్రీస్తుకు లోబడుట మానివేస్తే, దేవునిలో నిలిచి ఉండుట ఆపివేస్తాడు, ఆ వ్యక్తి తిరస్కరించబడతాడు ఈ తీగలు కాల్చివేయుట పూర్తిగా తిరస్కరించుటను సూచిస్తుంది.

ఒక వ్యక్తి నాలోనిలిచి ఉంటే నేను వానిలో నిలచియుందును, తీగలో తీగ తనకు తప్పు తానుగా ఫలియించలేదు, నీవు క్రీస్తులో నిలచి ఉండకపోతే నీవు కూడా ఫలియింలేవు. (4వ) నాలో ఫలింపని ప్రతి తీగను తీసిపారవేతును (2వ) లోబడుటను బట్టి క్రీస్తులో అంటుకట్టబడకపోతే, మనము ఫలించలేము, అనగా మార్పుచెందిన జీవితం జీవించలేము, దీవించబడలేము దేవుని కృపలో నడిపించబడలేక పోతుంటాము. ఒక వ్యక్తి దేవునికి లోబడనట్లయితే దేవుడు అనుగ్రహిస్తున్న జీవము నుండి వేరుచేయబడి, దేవుని కృపనుండి తొలగిపోతాడు, ఫలించని ప్రతివాడు తిరస్కరించబడతాడు.

రక్షణ అనే కృపచేత కలిగిన వరము, కాని ఆ వరము ఇచ్చినవానితో సంబంధం లేకుండా కొనసాగదు. సాల్లి అనే వ్యక్తి విల్లకి ఒక పుస్తకం ఇచ్చినాడనుకోండి, అది నజంగా విల్లిది అయిపోయింది, ఆ పుస్తకంతో విల్లి తనకు ఇష్టమొచ్చింది చేసుకొనవచ్చు, ఆమె, అతనిని చదువమని ఆ పుస్తకం ఇచ్చింది, ఒకవేళ ఆయనకు ఇష్టం లేకపోయిన ఆమె ఆ పుస్తకంను వెనుకను తీసుకోదు, అతను వర్షంలో దానిని వేసువచ్చు లేక చింపవచ్చు, లేక పురుగులను చంపుటకు ఉపయోగించవచ్చు, సాల్లి వెనుకకు తీసుకోలేదు కారణం ఆమె అతనికి ఆ పుస్తకం ఇచ్చివేసింది. విల్లి కలిగి ఉన్న పుస్తకము సాల్లితో కలిగివున్న సంబంధంపై ఆధారపడదు, ఒకవేళ సాల్లి అతనిని శత్రువైనప్పటికి ఆ పుస్తకం తనదే!

ద్రాక్షావల్లి యొక్క అలంకారము, రక్షణను గూర్చి వేరుగా ఉంది, క్రీస్తు మనకు జీవమిచ్చే ద్రాక్షావల్లియై ఉన్నాడు. రక్షణ అనేది సంబంధం కలిగి ఉండుట అనే అర్ధాన్ని సూచిస్తుంది, మనము ఏమి చేసినా రక్షణ మనతోనే ఉంటుందని బైబిల్‌లో ఎక్కడ చెప్పబడలేదు, ఆయన నుండి వేరగుట అంటే రక్షణ నుండి వేరగుటే! ఈ రక్షించే సంబంధం దేవునికి లోబడుట ద్వారా కలిగి ఉండాలి. (యోహాను 15:10).

ఈ ఆధునిక ఉదాహరణ ఏదనగా, బల్బ్, వెలుగు, విద్యుత్, విద్యుత్ ప్రసరించగా బల్బ్ వెలిగి, వెలుతురుని ఇస్తుంది. విద్యుత్‌కు దూరంగా ఉన్నట్లయితే, వెలుగు నిచ్చే శక్తిని కోల్పోతుంది. అదేవిధంగా క్రీస్తు యేసు ద్వారానే మనము నిత్యజీవమును పొందుకొనగలము. ఆయన జీవము మనలో ప్రవహిస్తుంది. ఆయనకు వేరుగా మనము ఉన్నట్లయితే ఆ జీవమును మనము కలిగి ఉండలేము.

**ఆత్మీయ హెచ్చరికలు**

ఒక సారి జీవగ్రంథమందు పేరు వ్రాసిన తరువాత ఇక ఎన్నడు తుడిచివేయబడదు అని కొంతమంది చెపుతుంటారు. అయితే ఒక కారణమును బట్టి ఒక మార్గంలో పేరును తొలగించవచ్చు, ఎవడైననూ ఈ ప్రవచన గ్రంథమందున్న వాక్యములలో ఎవడైనను తీసివేసిన యెడల దేవుడు ఈ గ్రంథములో వ్రాయబడిన జీవ వృక్షములోను పరిశుద్ధ పట్టణములోను వానికి పాలులేకుండా చేయును. (ప్రకటన 22:19).

ఈ ప్రవచన గ్రంథములో నుండి తీసివేయుటను బట్టి అపరాధ భావమును కలిగి ఉండువారు కొందరున్నారు. ఏది ఏమైనా జీవగ్రంథమందు వ్రాయబడిన పేరును తీసివేయగలిగే మార్గం వున్నది. అది సాధ్యమే!

రక్షించబడిన ఒకవ్యక్తి పాపముచేత కొల్ల గొట్టబడినప్పుడు చివరుకు తన రక్షణను కోల్పోయే ప్రమాధం ఉంది. జయించువాడు ఆలాగు తెల్లని వస్త్రములు ధరించుకొనును. జీవగ్రంథములో నుండి అతని పేరు ఎంత మాత్రమును తుడిచిపెట్టక (ప్రక 5:6) ప్రకటన గ్రంథములో సంఘములకు అనేక వాగ్దానములు చేయబడినాయి. అందులో అనేకమైనవి రక్షణకు సంబంధించినవే! (2:11) అయితే ఆ వాగ్దానాలన్ని ప్రజలు జయించుట పై ఆధారపడి ఉన్నది. ఈ రక్షింపబడిన ప్రజలు, పాపముచేత జయించ బడినట్లయితే రక్షణను కోల్పోయే అవకాశముంది.

ఒకసారి థెస్సలోని సంఘస్తులు వారి విశ్వాసము విడిచిపెడతారని వారి మారుమనస్సు నిమిత్తమే పౌలు భక్తుడు భాధ పడ్డాడు అదె జరిగినట్లయితే తనకు పని వ్యర్థమగునని చెప్పినాడు (థెస్స 3:5) ఒక విశ్వాసి తన విశ్వాసము నుండి పూర్తిగా పడిపోయే అవకాశం ఉన్నదని వారి మారుమనసు వ్యర్థమగునని చూపించునది.

రెండవ పేతురు 2:18–21లో అబద్ధ బోధకులు విశ్వాసులను మోసంచేస్తూ యేసుప్రభువును గూర్చిన జ్ఞానమును చెడగొడుతున్నారు. ఈ విశ్వాసులు ఇంతకుముందు విశ్వాసము కలిగి ఇప్పుడు వారు విడచిపెడుతున్నారు. వీరు తిరిగివచ్చుటలో దేవునిని యెరిగి వున్నట్లయితే ఎంతో మంచిదని ఈ వాక్య భాగం చెబుతుంది. అయితే ఒక వ్యక్తి తమనుతాము రక్షణ పొందిన తరువాత తిరిగి పాపములోనికి వెళ్ళే అవకాశం ఉన్నదని తెలుస్తున్నది. ఒకవేళ రక్షణను పోగొట్టుకొనుట అసాధ్యం అయితే తను రక్షణ పొందకముందు కన్నా భయంకరమైన స్థితిలో ఉండడు.

కుమారత్వం మారిపోయింది ఒకానొకప్పుడు మనం సాతాను పిల్లలం (యోహాను 8:44) ఉగ్రత పుత్రులం (ఎఫెసి 2:2) కాని యేసుప్రభు మనలను దత్తతకు తీసుకున్నప్పుడు ఆ కుమారత్వం మారిపోయింది. తప్పిపోయిన కుమారుడు తన యొక్క తండ్రి నుంచి వెళ్ళిపోయినప్పుడు కుమారునిగా తను యొక్క లాభాలు కోల్పోయాడు, మరలా ఎప్పుడైతే తన తండ్రి యొద్దకు తిరిగి వచ్చాడో, చనిపోయిన వారివలే తిరిగి వచ్చాడు. (లూకా 15:32).

విశ్వాసులందరూ మంచి కాపుదలను కలిగి ఉండాలని అదికూడా వారు అపాయంలో ఉండికూడ లేరని తప్పు అభిప్రాయము కలిగి ఉండని మంచి కాపుదల కలిగి ఉండాలని దేవుడు ఇష్టపడుతున్నాడు. దేవుని వాగ్దానం చేయని వాటిని మనము వాగ్దానం చేయకూడదు మనము ఏమి చేసినా సరే మన రక్షణపోదు అనే వాగ్దానం దేవుడు ఎన్నడూ చేయడు ఆయన మనం పాపముపై విజయం పొందునట్లు మనలను బలపరచి నడిపించే వాగ్దానాలు చేస్తాడు భయం నుంచి మనం విడిపించబడుటకు ఈయన కృప చాలును.

కొంతమంది విశ్వాసులు తమ రక్షణ విషయమై అనుమానమును కలిగి ఉంటారు వారు రక్షించబడ్డారు అని ఒకసారి నిశ్చయత కలిగి ఉన్నప్పటికి దేవునితో రక్షణ సంబంధం కలిగిన విషయంలో అనుమానం కలిగి ఉంటారు.

ఎవరైతే విశ్వాసం కలిగి ఉన్నారో వారు విశ్వాసం నుండి పడిపోవడం సాధ్యమే పడిపోతాననే భయం కలిగి ఉంటారు. తన అవసరాల విషయంలో ఆదరణ కలిగి ఉండరు. అంతేగాక వారి మనస్సులో చింతను కలిగి ఉంటారు వారి యొక్క బాధలను ఆదరణ ఇవ్వడం అవసరం. సాతాను యొక్క ఒత్తిడి నుండి ఒట్టి విశ్వాసం నుండి పడిపోవునని ఒక వ్యక్తికి తెలిసినప్పుడు మరియు పాపమును బట్టి లోకమును బట్టి శరీర క్రియలను బట్టి పడిపోవునని తన ఇష్టప్రకారం రక్షణ ప్రకారం తన మనసాక్షియందు నిశ్చయం కలిగి ఉంటాడు.

ప్రాముఖ్యమైన విషయాల్లో బైబిల్ ఎప్పుడూ కూడా మనలను అనుమానం విడిచిపెట్టదు. ప్రతి విశ్వాసి తన రక్షణ విషయమై సంపూర్ణ నిశ్చయత కలిగి తీర్పు దినమున ధైర్యముగ నిలబడాలని ప్రభువు ఇష్టపడుతున్నాడు. అంతేగాని విశ్వాసి పరిక్షలో విజయం పొందునట్లు అక్కడ ఇక్కడ తిరగడం దేవుని చిత్తంకాదు. (1యోహాను 4:15).

ఎప్పుడైతే ఒక విశ్వాసి అనుమానిస్తాడో, అతను వాటిని నిర్లక్ష్యం చేయకూడదు ఎందుకంటే తాను ఒకసారి రక్షించబడినట్లు తనకు నిశ్చయత ఉన్నది, అయితే నీవు ఇంకా విశ్వాసములో ఉన్నావా? లేదా అనుటకు ఒక పరీక్ష. (2కొరింథి 13:5).
ఒక వ్యక్తి లేఖనాలను అనుసరించుట ద్వారా రక్షించబడినానని ఎరిగినప్పుడు, క్రీస్తులో అతుకబడి దేవునికి లోబడి సంబంధమును కలిగి ఉన్నప్పుడు ఆయన ఆత్మీయ జీవితాన్ని కొనసాగిస్తున్నాడని నమ్మవచ్చు.

వివిధ విద్యార్థులను ఎన్నుకొని క్రింద ఇవ్వబడిన సమాచారాన్ని వివరించవలెనని చెప్పవలెను.

**తప్పుల నివారణ : క్రింది స్థాయిలో కోరుకొనుట**

రెండు విషయాలను బట్టి పాపము పై విజయం పొందుట సాధ్యంకాదని అనుకుంటారు, అనారోగ్యము, వారసత్వపు దుర్మార్గత, మానవులంగా పరిమితులు కలిగి ఉండే విషయంలో దేవుడు దోషారోపణ చేయడు అని గుర్తు పెట్టుకోవాలి. ఆయన ఆత్మ ద్వారా దేవుడు మనకు శక్తి అనుగ్రహించుటను బట్టి తన చిత్తాన్ని మనము నెరవేర్చగలము. రోగము కలిగి ఉండుట పాపముకాదు, మరియు రోగమును బట్టి ఏ వ్యక్తి పాపంచేయకూడదు.

మారుమనస్సు పొందిన తర్వాత కూడా వారసత్వపు దుర్మార్గత ఇంకా ఉంటుంది. అయితే దాని నుండి కడుగబడుటకు దేవుడు తన కృపను ఇస్తాడు. పుట్టుక ద్వారా వచ్చిన వారసత్వపు దుర్మార్గతను బట్టి దోషారోపణ దేవుడు చేయడు, అయితే దానిని ఆ విధంగానే మనలో ఉంచుకొనుట మన తప్పు. రోగమే గాని వారసత్వపు దుర్మార్గతే గాని విజయవంతమైన జీవితమును కలిగి ఉండుటలో నిరీక్షణ కోల్పోయే అవకాశం ఉంటుంది.

క్రీస్తులో విశ్వాసము ఉంచుట ద్వారా ఆయనలో మనము ఏకమైయున్నాము ఆయన మరణ పునరుత్థానంలో మనము గుర్తింపు నొందినాము. అనగా పాపము విషయంలో చనిపోవుట నూతనంగా జీవించుట విషయంలో పునరుత్థానము కలిగి ఉండుట అని అర్థం. ఆయన మనతో ఉన్నాడు మనము ఆయనలో ఉన్నాడు. క్రైస్తవజీవితం అనేది క్రీస్తునుపోలి నడచుట మాత్రమే కాదు, మన శాయశక్తుల చేయటం, క్రైస్తవ జీవితం అనేది మనము క్రీస్తును కలిగి జీవించుట. ఈ భూమిపై జీవించినంత కాలం పాపము పై విజయం కలిగి జీవిస్తాము, మనలో ఆయన ఇంకా విజయవంతమైన జీవితంను కొనసాగిస్తాడు.

**ఎందుకింత విషయమైంది**

ఒక స్త్రీ రోడ్డు ప్రక్కన కాలిబాటలో కాగితాల దుస్తులు ధరించుకొని కూర్చున్నది ఆమె వెంట్రుకలు రోతగా జడ అల్లుకొని ఉన్నది. ఆమె శరీరము మురికిగా బయంకరంగా ఉన్నది. ఆమె నిరీక్షణ కోల్పోయి కూర్చున్నది. వెంటనే ధనికుడైన రాజ్య అధికారి రావటాన్ని బట్టి ఆ ప్రాంతం అంతా గందరగోళంగా మారిపోయింది రాజు బలముగా దయగలవాడిగా ఉన్నాడు ఆ రోజు స్త్రీ దగ్గరకు వచ్చి చూచి వాహనం నడిపే వ్యక్తితో వాహనం ఆపమని చెప్పాడు బండి ఆగిన వెంటనే ఆ స్త్రీని చూచి తన సేవకునితో ఆమెను నేను వివాహం చేసుకుంటాను అని చెప్పాడు.

ఇప్పుడు పరిస్థితులు మారినాయి మనం ఆ పెళ్ళి దగ్గరకు వచ్చాం ఇప్పుడు ఏం చూస్తున్నాం? ఆ స్త్రీ అదే మురికి బట్టలతో రోత వెంట్రుకలతో అక్కడ కూర్చుంది ఆమె చుట్టూ ఉన్న యౌవ్వన స్త్రీలు వివాహ వస్త్రము ధరింపచేయడానికి సిద్ధముగా ఉన్నారు అయితే ఆ స్త్రీ సబ్బుతో స్నానం సుగంధం రాయటానికి ఆ వివాహం కొరకు సిద్ధపడడానికి ఇష్టపడుటలేదు, అంతలో ఒక స్త్రీ నీవు వివాహం కొరకు సిద్ధపడు నీకు ఇష్టంలేదా అని అడుగగా ఆ స్త్రీ రాజు నన్ను ఈ విధంగా చూచి ఇష్టపడ్డాడు కాబట్టి నేను ఎలా ఉన్నాను అనేది పెద్ద విషయం కాదు.

ఇలాంటి వ్యక్తిత్వాన్ని బట్టి ఆశ్చర్యం కలుగుతుంది కాబట్టి యువరాజు ఆమెను ప్రేమిస్తున్నాడు కాబట్టి ఆమె ఆ స్థితిలోనే ఉండటం ఆమెకు ఇష్టంలేదు ఎందుకంటే ఆమె ఆకర్షనీయంగా లేనప్పుడు ఆ రాజు ఆమెను ఇష్టపడ్డాడు అయితే ఆ రాజు ఆమెను మంచి రీతిలో ఉండుటకు ఇష్టపడుతున్నాడు. దేవుడు మనం పాపులుగా ఉన్నప్పుడే ప్రేమించినాడు అలాగని పాపం అంత పెద్ద విషయం కాదనికాదు ఎందుకంటే ఆయన మనలను ప్రేమిస్తున్నాడు కాబట్టి మనలను ప్రేమిస్తున్నాడు, కాబట్టి దేవుడు ఇష్టపడే పోలికలోకి రావటానికి ఇష్టపడాలి.

**విజయవంతమైన జీవితం జీవించుట కొరకు ఆచరణాత్మకమైన మార్గములు**

ప్రపంచమంతా కూడా మూడ నమ్మకాలనేవి క్రైస్తవుల సత్యముతో కలసిపోయింది, పాపంపై విజయం పొందాలంటే ప్రార్థనను మరలా మరలా చేయడం ద్వారా జరుగుతుందని కొందరు అభిప్రాయపడతారు. భావోద్రేకమైన అనుభవాలు అపవాది ఆత్మలను గద్దించుట, మనోవేదన ఆకర్షనమైన దుస్తులు వేసుకొనుట గృహము నిండా ఆత్మ సంబంధమైన గుర్తులు పెట్&టకొనుట, ప్రత్యేకమైనటు ఆయిల్ వంటి పాపంపై విజయం పొందుకుంటామని అనుకుంటారు అయితే ఇదంతయూ ఆత్మీయ ఇద్రజాలం ద్వారా విజయం సాధించుట.

మరికొంతమంది పాపంపై విజయం పొందుటకు సాధారణమైన పద్ధతిని బోదిస్తూ ఉంటారు. అది ఏదనగా రక్షణను అనుభవించుట మరియు ఆత్మనింపుదలో ఉన్న శక్తి పాపముపై సంపూర్ణ విడుదల పొందగలమని చెప్తుంటారు. అయితే వీరు ఆత్మీయ ఎదుగుదల, క్రమమైన జీవితం యెడతెగక ప్రార్థనచేయుట గూర్చి చెప్పుటలో ఓడిపోతారు.
ఎవరైతే లోకంపైన పాపంపైన ఎల్లప్పుడు విజయం పొందుటలో ఓడిపోతారో వారు తమకు తాము ఈక్రింది నిజమైన ప్రశ్నను వేసుకొనవలెను.

**1. నేను నిజముగా తిరిగి జన్మించానా?**

నేను నా పాత జీవిత విషయంలో చనిపోయినానా నేను పశ్చాత్తాపపడి అన్ని విడిచిపెట్టానా? నేను క్రీస్తులో నూతన జీవము కలిగియున్నానా? క్రొత్త స్వభావం క్రొత్త కోరికలు దేవుని కొరకైన ఆశక్తి కలిగియున్నానా? (2కొరింథి 5:17) పరిశుద్ధాత్మ యేసుప్రభు నాలో నివసిస్తున్నాడా? నేను నా సొంత శక్తితో పాపం పై విజయం సాధించాలనుకుంటున్నానా? లేక దేవుడు మనలో ఉంచినటువంటి ఆయన శక్తిపై ఆధారపడుచున్నామా? (గలతీ 2:20).

**2. నా హృదయములో దేవుని వాక్యం ఉంచుకునాన్నా?**

కీర్తనా కారుడు ఈ విధంగా చెప్తున్నాడు నేను పాపం చేయకుండునట్లు ఈ వాక్యం నాలో ఉంచుకున్నాడు. (కీర్తన 119:11) అప్పుడే పుట్టిన పాప పాలకోసం ఆశపడినట్లు మనం కూడా వాక్యమును బుజించాలి (1పేతురు 2:2)

**3. నేను నిజంగా పాపములో చనిపోయి దేవుని కొరకు జీవిస్తున్నానా?**

అటువలే మీరును పాపము విషయమై మృతులును దేవుని విషయమై క్రీస్తు యేసునందు సజీవులుగాను మిమ్ములను మీరే ఎంచుకొనుడి (రోమా 6:11) నామీద శోదనకు అదికారం లేనట్టుగా దానిని నేను తిరస్కరిస్తున్నాను.

**4. విజయం కొరకు నేను దేవునిపై ఆధారపడుతున్నానా?**
ఏ వ్యక్తి అయితే దేవుని మూలముగా పుడతాడో వాడు ఈ లోకమును జయిస్తాడు వాని విజయము అనివలె విశ్వాసము (1యోహాను 5:4) అయితే మన ప్రభువైన యేసుక్రీస్తు సిలువయందు తప్ప మరియు దేనియందుయు అతిశయపడుట నాకు దూరము అవునుగాక దాని వలన నాకు లోకమును లోకమునకు నేనును సిలువ వేయబడ్డాను (గలతీ 6:14) అని పౌలు చెబుతున్నాడు. యేసుప్రభువునందు నీతిని మనము మరచి పోవునట్లైతే పాపంపై విజయం ఎల్లప్పుడు పొందుకోలేము.

**5. యేసు ప్రభువునందును నాలో పాపము చేరకుండునట్లు ఆయన మీద ఎల్లప్పుడు విశ్వాసమును కలిగి ఉన్నానా?**
ఏది ఏమైనా మనము క్రైస్తవ యాత్రలో ఉన్నాము, విజయం అనేది అనుకోకుండా కలుగదు మెట్టుకు యేసుక్రీస్తును ధరించుకున్న వారిలో శరీర విషయమై ఆలోచన చేసుకొని (రోమా 13:14), (ఎఫెస్సీ 4:24).

**6. నేను దేవుని యొక్క ఆత్మీయ సర్వకవచం దరించుకొన్నానా?**
యుద్ధ భూమిలో ప్రతి విశ్వాసి సాతానుచేత గాయపడిన వారె ఎందుకనగా వారు యుద్ధముచేయు విషయంలో నిర్లక్ష్యంగా ఉన్నారు (ఎఫెస్సీ 6:11)

**7. నాకు నేను క్రమముగా ఉండుటకు అభ్యాసం చేస్తున్నానా?**
విశ్వాసి విషయంలో నేను పరిపక్వత కలిగి ఉన్నప్పటికి వ్యక్తిగత క్రమాన్ని ఎప్పుడు కలిగి ఉండాలి. నేను నా శరీరమును క్రమం క్రిందకు తీసుకొస్తున్నాను. సాధారణంగా ఆకలి విషయంలో నిద్ర విషయంలో లైంగిక విషయంలో తప్పకుండా మనలను మనం స్వాదీన పరచుకొన్నట్లైతే అవి నూతనంగా జన్మించిన నా ప్రాణమును పరిచర్య చేస్తాయి ఎందుకంటే నా శరీరం పాపంతో నిండి వున్నది. దాని కోరికలను సమతూకంలో ఉండవు శరీరం ఏలుటకు అవకాశం ఉండదు అది ఆత్మకు పరిచర్య చేయవలెను ఆత్మీయంగా నేను తిరస్కరించబడకుండునట్లు నా శరీరం నాకు లోబడునట్లు క్రమపరచుకుంటినని అపొస్తలుడైన పౌలు భక్తుడు చెప్తున్నాడు. క్రమం అనేది ప్రతి క్రైస్తవునికి అత్యవసరం.

**8. నేను విధేయత కలిగి జీవిస్తున్నానా?**
వెలుగులో నడుచుట, అపొస్తలులైన యోహాను హెచ్చరిస్తున్నాడు. (1యోహాను 1:7) ఎందుకనగా అనేకమైన ఉరులు ఆటంకములు భయంకరమైన స్థలాలు పరలోకపు మార్గమున అనేకమైనవి ఉన్నాయి కాబట్టి దేవుని వాక్యపు వెలుగులో మనం నడవాలి (కీర్తన 119:5) మరియు పరిశుద్ధాత్మ సన్నిదిలో మనం నడవాలి (యోహాను 14:25) విధేయత అనేది యేసుప్రభు రక్తము ద్వారా పరిశుద్ధ పరచబడతాం అని కలిగిఉండును అనే వాగ్దానములో స్థిరపరచును. చీకట్లో నడుచుట ద్వారా ఆటంకములో క్రమముగా మరణములోనికి పడిపోవునట్లు చేయును.

తరగతిలోని విద్యార్థులందరు కలసి కనీసం రెండుసార్లు "విశ్వాసాల యొక్కప్రతిపాదికను" చదవవలెను.

**నమ్మకముల ప్రతిపాధన**
పాపంపై విజయం కలిగి జీవించుట అనేది విశ్వాసికి భాధ్యత మరియు మంచి అవకాశం అయియున్నది. క్రీస్తుతో కలిగిన సంబంధం బట్టి ఆమె తన జీవితాన్ని కలిగివుంది. ఒక విశ్వాసి దేవుని చిత్తాన్ని తిరస్కరించి పాపములోనికి తిరిగివెళ్ళినట్లయితే అతను తన రక్షణా సంబంధాన్ని తెంచివేసుకుంటున్నాడు. దేవుడు అనుగ్రహించు తను బలపరచు కృపను బట్టి విశ్వాసి ప్రతి శోధనను జయించుచున్నాడు.

కింద ఇవ్వబడిన లేఖనాలను ప్రతి విధ్యార్థి ఆజ్ఞాపించబడి, తరువాత తరగతికి వచ్చే ముందు, ఆ వాక్యభాగమును చదివి ఈ పాఠమునకు సంబంధించి ఆ వాక్యభాగము ఏమి చెప్తుతుందో ఒక పేజిలో వ్రాయవలెను.

**ఎసెన్‌మెంట్ వ్రాయుటకు వాక్యభాగములు**
2పేతురు 1:1-11, హెబ్రీ 10:23-39, ప్రకటన 3:14-22, యాకోబు 1:21-27, మత్తయి 13:18-23
ఈ కోర్సు సమయంలో ప్రతి విధ్యార్థి ఏడు సార్లు ఈ పాఠాన్ని గాని పాఠంలోని బాగమును ఇతరులకు బోధించవలెను మనము ప్రతిసారి సమాచారమును తరగతి నాయకునికి రిపోర్టు చేయవలెను.

**Recommended Reading**

Shank, Robert, life in the son. Bethany House Publishers, Minreapolis

Wiley, H.Arten and Culbertson, Paul T.Introduction to Christian Theology Kansas City, Mo : Beo can Hill Press, 1946

**రక్షణ అంశములు**

**చదువుటకు ప్రశ్నలు**

1. 1యోహాను పత్రిక యొక్క ప్రాముఖ్యమైన అంశం ఏమిటి?
2. 1యోహాను ఎత్తిచూపిన విశ్వాసి యొక్క వ్యక్తిత్వం ఏమిటి?
3. 1కొరింథి 10:13లో మనకు తెలిసిన 4 విషయాలేమిటి?
4. ఒక విశ్వాసి క్రీస్తులో ఎల్లప్పుడు ఎలా అంటుకట్టబడి ఉంటాడు?
5. రక్షణ కొనసాగించుటలో గల అంశం ఆవశ్యకత ఏమిటి?

# 10. పరిశుద్ధాత్మ

**ప్రాముఖ్యమైన అంశములు**

ఈ పాఠం ముగింపులు విద్యార్థి అర్థం చేసుకొని వివరించగలగాలి.

1. పరిశుద్ధాత్మ ఒక వ్యక్తి అని తెలియపరిచే వ్యక్తిత్వంలు పరిశుద్ధాత్మ.
2. పరిశుద్ధాత్మ యొక్క దైవత్వం మరియు వ్యక్తిత్వం కొరకైన లేఖనములో ఆధారం.
3. పరిశుద్ధాత్మ యొక్క దైవత్వం వ్యక్తిగా ఉండుట ఎందుకు ప్రాముఖ్యమైన సిద్ధాంతాలు.
4. చరిత్రలోను మరియు ఇప్పుడు పరిశుద్ధాత్మ యొక్క దేవుని కార్యా లేమిటి.
5. విశ్వాసి యొక్క ఆచరణాత్మకమైన అంశముల యొక్క పరిశుద్ధాత్మ దేవునితో ఉన్న సంబంధం.
6. పరిశుద్ధాత్మ దేవుని గురించి క్రైస్తవుల నమ్మకముల ప్రతిపాధన.

పరిశుద్ధాత్మ వరములు గూర్చి ప్రతి విద్యార్థి అన్వయించవలసిన పద్ధతుల విషయంలో ఇది ఒక ఆచరణాత్మకమైన అంశం అయియున్నది.

**పరిశుద్ధాత్మ**

**ముద్రించబడిన సమాచారం**

ముందు పాఠ్యం యొక్క ముఖ్యాంశములు ద్వారా ప్రశ్నలడుగుచు పరిక్ష పెట్టిన తర్వాత ఈక్రింది వాక్యాంశములు చదువుటకు ఉపక్రమించాలి.

కీర్తనలు 139 అందరు కలిసి చదివే దేవుని ఆత్మ గురించి ఈ వాక్యభాగం ఏం చెప్తుందో చెర్చించవలెను.

ఇప్పుడు సమాచారం కలిసి చదవవలెను నీవు ఎప్పుడైతే (?)గుర్తులు చూస్తావో ప్రశ్నను అడిగి జవాబును చర్చించాలి, మరియు ఎప్పుడైతే **పుస్తకము** గుర్తును చూస్తావో పైన ఇవ్వబడిన వాక్యమును చదవమని విద్యార్థికి చెప్పవలెను.

కొంతమంది ప్రజలు పరిశుద్ధాత్మ ఒక వ్యక్తికాదని అది ఒక సాతానుని సన్నిదని చెప్తుంటారు. మరియు యెహోవా సాక్ష్యులు ఈ విధంగా చెప్తారు, పరిశుద్ధాత్మ దేవుడు వ్యక్తి కాదు త్రిత్వంలో భాగమే కాదు కాని దేవుడు తన చిత్తాన్ని నెరవేరుకొనుటకు వాడే ఒక శక్తి అయ్యినది. మరియొక మాటలో చెప్పాలంటే అది ఒక విద్యుత్ శక్తి.

**(?) పరిశుద్ధాత్మ దేవుని గూర్చిన ఆలోచనై యెహోవా సాక్షులై తప్పుడాలోచన ఏమిటి?**

యెహోవా సాక్ష్యులు పరిశుద్ధాత్మ దేవుని వ్యక్తిగా కాకా ఒక శక్తిగా చూస్తున్నారు ఎందుకంటే వారికి దేవుని యొక్క లేఖనాలు అర్థంకాలేదు. వారు దేవునితో సరైన సంబంధం కలిగిన వారుకాదు.

మనము పరిశుద్ధాత్మ దేవుని గూర్చి పూర్తిగా తెలుసుకోవాలని కోరిక ఉండకూడదు పరిశుద్ధాత్మ దేవుని పని గాలివలే ఉంటుందని యేసుప్రభు చెప్పినాడు నీవు దానిని వింటావుగాని అది ఎక్కడి నుంచి వస్తుందో ఎక్కడికి వెళ్ళుతుందో ఎవరికి అర్థంకాదు (యోహాను 3:6) కాని ఆత్మను గూర్చి తెలుసుకోగలిగిన విషయాలు రెండున్నాయి అవి దేవునితో సంబంధం కలిగుండుటకు ఎంతో ప్రాముఖ్యం అయినవి.

అపొస్తలులకార్యములలో సహనమునకు పరిశుద్ధాత్మ దేవునికి మద్య

సంభాషణ ఉన్నట్లుగా లేఖనాలు చెప్తున్నాయి. మొదటిలో సంఘం ఈ విధంగా పరిశుద్ధాత్మ దేవునికి స్పందించిందో చూడగలం.

1. పరిశుద్ధాత్మ దేవుని దైవత్వము వారు ఘనపరిచారు (అపొ 5:3-4)
2. వారు పరిశుద్ధాత్మ దేవుని కార్యములను, సన్నిధిని నడిపింపుము అనుభవించిన (అపొ 15:28).
3. వారు పరిశుద్ధాత్మ దేవునికి స్పందించడం మరియు ఆధారపడడం వారి బాధ్యతగా భావించారు (అపొ 4:24).

మరియు నేను పరిశుద్ధాత్మ దేవునిలో నమ్మకం ఉంచుచున్నాను ఆయన ప్రభువును జీవమిచ్చు వాడైయున్నాను ఆయన తండ్రియొద్ధ నుండి కుమారుని యొద్దనుండి వచ్చును ఆయన తండ్రి కుమారునితో కలసి ఆరాధింపబడును మహిమ పరచబడును, ప్రవక్తద్వారా మాట్లాడినాడు.

మనము కూడా అలాంటి సంబంధమును పరిశుద్ధాత్మలో కలిగిఉండెను. ఆయన దేవుడును ఒక వ్యక్తిగాను ఉన్నాడని మనం గ్రహించాలి అప్పుడు ఆయనతో సంబంధం కలిగి ఉండి ఆయన పద్ధతులను నడిపింపును చూడగలం.

**పరిశుద్ధాత్మ దేవుడు ఒక వ్యక్తి**

యేసుప్రభు ఉండినట్లు పరిశుద్ధాత్మ దేవునికి శరీరం లేదు అయిన ఆయన ఒక వ్యక్తి నిజమైన వ్యక్తికి వ్యక్తిత్వంతో కూడిన స్వభావం ఉంటుంది. అవి మనసు ఇష్టం భావోద్రేకాలు పరిశుద్ధాత్మ దేవుడు ఇష్టమును కలిగి ఉంటాడా? ఆయన తన ఇష్టాను సారంగా విశ్వాసులకు వరములను పంచి ఇస్తాడు మరియు పరిశుద్ధాత్మ దేవునికి మనసు ఉంటుందా, ఈయన దేవుని యొక్క మర్మములను శోధించి తిరస్కరించాడు (1కొరింథి 2:10) పరిశుద్ధాత్మ దేవునికి భావోద్రేకాలు ఉంటాయా? మనం పరిశుద్ధాత్మ దేవునిని దుఖ:పరచకూడదు (ఎఫెసి 4:30) ఒకవేళ పరిశుద్ధాత్మ దేవుడు భాధపడితే ఆయనకి భావోద్రేకాలు ఉన్నట్లు ఎందుకంటే ఆయనకు మనసు, ఇష్టం కలిగి ఉన్నాడు కాబట్టి ఆయన వ్యక్తి అవి మనకు అర్థమవుతుంది.

(?) పరిశుద్ధాత్మ దేవుడు వ్యక్తి అని మనం ఎందుకు తెలుసుకోవాలి.

మనం ఒకవేళ పరిశుద్ధాత్మ దేవుడు వ్యక్తిగాని శక్తి అయిన్నట్లైతే ఆయనతో మనం ఇలాంటి సంబంధం కలిగి ఉండలేం. పరిశుద్ధాత్మ దేవుడు కొన్ని భౌద్ధికములు కలిగి వాడుకొనుటకు శక్తియై ఉన్నాడని కొండమంది అనుకుంటారు.

ఒకవ్యక్తి ఇతరులతో సంబంధం కలిగి ఉండే సామర్థ్యం కలిగి ఉంటారు. (ఫిలిప్పీ 2:1) ప్రకారం పరిశుద్ధాత్మ మనతో సహవాసం చేసే సామర్థ్యం కలిగి ఉన్నాడు (2కొరింథి 13:14) ప్రకారం పరిశుద్ధాత్మ మనతో కలిసి ఉండగలడు ఎవరైతే మాట్లాడగలిగి సహవాసం చేయగలుగుతారో వారి ఒక వ్యక్తిగ ఐకటించబడతారు ఈ లక్షణాలు పరిశుద్ధాత్మ దేవునిలో కలిగి ఉన్నారు కాబట్టి ఆయన ఒకవ్యక్తి.

**పరిశుద్ధాత్మ దేవుడు**

పరిశుద్ధాత్మ దేవుడు అన్ని ఎరిగినవాడు అన్ని చూచుచున్నాడు. అన్నిచోట్ల ఉండే దేవుడై వున్నాడు. అననీయ సభ్యులు గూర్చిన సంఘటన జ్ఞాపకం చేసుకోండి. మొదటిగా అననియ చనిపోయాడు అప్పుడు పేతురు ఈవిధంగా చెప్పాడు సాతానుడు ఎందుకు పరిశుద్ధాత్మ మీద వ్యతిరేకంగా అబద్ధం ఆడుటకు మీ హృదయాన్ని నింపియున్నాడు? నీవు దేవునితో అబద్ధం ఆడితివి (అపో 5:3-4) ఆ సంఘటనలో పరిశుద్ధాత్మతో అబద్ధం ఆడటం ఉన్నది. కాబట్టి పరిశుద్ధాత్మ ఒక దేవుడు.

పరిశుద్ధాత్మకు అన్ని తెలుసు (1కొరింథి 2:10-11) దీనిలో మనం చూపినట్లైతే అక్కడ అన్నియు దేవునివని తెలుపుము చున్నది. అది అపరిమితమైన మనసును చూస్తుంది. ఆయన పాతనిబంధన లేఖనములకు ప్రవచనములో సహా ప్రేరేపించుచున్నాడు ఈ జ్ఞానం ఎంతో అవసరం (2పేతురు 1:20-21) లేఖనములన్నియు పరిశుద్ధాత్మ ప్రేరేపణలు (2తిమోతి 3:16) ఇవన్నియు పరిశుద్ధాత్మను దేవునిగా గుర్తిస్తున్నాయి.

ధర్మశాస్త్రంలో మాట్లాడిన పరిశుద్ధాత్మ దేవునిని మనం నమ్ముచున్నాం మరియు ప్రవక్తల ద్వారా నెరవేర్చాడు. అపొస్తలుల ద్వారా మాట్లాడుటకు మేడలోనికి దిగివచ్చాడు. మరియు మనం ఆయనలో విశ్వసించియున్నాం. ఏమని అనగా ఆయన పరిశుద్ధాత్మ, దేవుని ఆత్మ, పరిపూర్ణ ఆత్మ, ఈ ఆత్మ దేవుని యొద్ద నుంచి తన కుమారునియందు విశ్వాసముంచుట ద్వారా ఆయనను పొందు కుంటున్నాం.

పరిశుద్ధాత్మ దేవుడు అన్నిచోట్ల ఉంటాడు. కీర్తన 139:7లో ఈ విధంగా చెప్పబడుతున్నది. నీ ఆత్మ యొద్ద నుండి నేను ఎక్కడికి పోవుదును నీ సన్నిది నుండి నేను ఎక్కడికి పారిపోవుదును ఆయన ప్రతి విశ్వాసితో ఎల్లప్పుడు ఉన్నాడు ఎందుకనగా ఒక వ్యక్తి కీర్తి ఆత్మను కలిగినట్లయితే అతను క్రీస్తు సొత్తు కాదు అని బైబిల్ తెలియజేస్తుంది. ఈ వాక్య సందర్భం క్రీస్తు ఆత్మని పరిశుద్ధాత్మని ఆత్మను మనకు తెలియజేస్తుంది.

లూకా 12:10లో పరిశుద్ధాత్మ దూషించబడుతుంది అని చెప్పబడుతుంది. అయితే దేవుడు మా తరుపున దూషించబడతాడు. పరిశుద్ధాత్మ నిత్యము ఉంటుంది (హెబ్రీ 9:14) మనకు శరీరములో పరిశుద్ధాత్మ ఆలయమనే పిలువబడుచున్నది. (1కొరింథి 3:16).

పరిశుద్ధాత్మ సర్వశక్తి కలది. దేవుడు చేయగలిగిన వాటిని ఆయన చేయునట్లు చెబుతుంది. ఆయన పాపమును ఒప్పింపచేయును ఆయన పాపమును, తీర్పును ఒప్పింపచేయును (యోహాను 16:8) ఈ విధంగా చేయుటకు ప్రతి ఒక్కరి మనసు సత్యము వైపు మళ్ళించుటకు వారిని ఒప్పించగలగాలి మరియు ఆయన విశ్వాసి యొక్క ఆంతర్యమును బలపరుచును (ఎఫెస్సీ 3:16) ఇది చేయటానికి శక్తియూ దానమును ఎంతో అవసరం మరి ప్రతి వ్యక్తి ప్రత్యేకంగా ఉంటాడు ఆత్మఫలం, ప్రేమ, సంతోషం, సమాధానం ఇంకా అనేకమైనవి ఉన్నాయి. (గలతీ 5:22). దేవుని దైవిక శక్తి మాత్రమే ఇవ్వన్నియు ఒక వ్యక్తి జీవితంలోని ప్రవహింప చేస్తాయి.

మరి ప్రత్యేకంగా లోకంలో ఉన్న ప్రతి విశ్వాసికి ఇవ్వన్ని జరుగుతాయి. త్రిత్వంలో ఒక వ్యక్తి అని పరిశుద్ధాత్మయే దేవుడని బైబిల్ వచనం తెలియజేస్తాయి.

**(?) పరిశుద్ధాత్మ యొక్క దైవత్వమును నమ్ముటలో ఎందుకు ప్రాముఖ్యత?**

మనము పరిశుద్ధాత్మ దైవత్వాన్ని అంగీకరించవలెను. అందుకే ఆయన పొందగలిగినట్టి గౌరవమును, ఘనతను పొందగలడు. పరిశుద్ధాత్మను ఆరాధించక పోవుట అనేది వచలా భయంకర విషయం ఆయనను మనం దేవునిగా అంగీకరించుటలేదు కాబట్టి, మరిముఖ్యంగా చెప్పాలంటే పరిశుద్ధాత్మ దేవుని దైవత్వాన్ని తిరస్కరించినప్పుడు తాను రక్షణ పొంది ఉన్నాడని చెప్పుటలో అనుమానించ వలసివుంది.

**పరిశుద్ధాత్మ తండ్రికి కుమారునికి వేరుగా ఉన్నది.**

పరిశుద్ధాత్మ తండ్రికి కుమారునికి వేరుగా ఉన్నదంటే మానవుల వలే వ్యక్తిగతంగా ఉన్నట్లు కాదు త్రిత్వంలో ఉన్న వ్యక్తులు అందరిలో నివసించవచ్చు దేవునిగా పిలువబడుచున్నారు అయితే వారిని వేరువేరుగా వారి గురించి మాట్లాడవచ్చు, మనతోనూ వారిలో ఒకరి కొకరు ప్రేమించుకొనుట అందు సంబంధం కలిగి ఉన్నట్లు స్థిరముగా ఉన్నారు. త్రిత్వంలోని వ్యక్తుల మధ్య వత్యాసం వున్నట్లు లేఖనం బోధిస్తుంది. ఉదాహరణకు యోహాను సువార్త 14 నుండి 16 అద్యాయాల్లో మరలా మరలా పరిశుద్ధాత్మను సహాయంగా నేను తండ్రియొద్దకు వెళ్ళి మీ కొరకు ఆదరణ కర్తను పంపిస్తానని చెప్పినాడు. (యోహాను 14:16-17, 15-26, 16-17, 13-15) ఈ సహాయకుడు శిష్యులకు బోధిస్తూ నడిపిస్తుంటాడు. ఒకవేళ యేసుప్రభువు పరిశుద్ధాత్మ ఒకవ్యక్తి అయినట్లయితే యేసుప్రభువు పరిశుద్ధాత్మను గూర్చి వేరొక ఆదరణకర్త అని సంబోధించడం ఏమంత మాటకాదని అనిపిస్తుంది. యేసుప్రభువు తనకు వేరుగా మరొక వ్యక్తిని గూర్చి చెప్తున్నాడు.

యోహాను 16:13-15లో పరిశుద్ధాత్మ తనకుతానుగా ఏమి చెప్పడని యేసుక్రీస్తు ప్రభు చెప్తున్నాడు. అయితే యేసుప్రభు తండ్రి యొద్ద నుండి పొందుకుంటాడు పరిశుద్ధాత్మ వలే తండ్రి కుమారుడు సమానముగా ఉన్నారు. అని చెప్పడం జ్ఞానయుక్తమైన మాటకాదు.

యేసుప్రభు బాప్తిస్మం సంఘటనను చూసినట్లయితే ఇక్కడ యేసుప్రభు బాప్తిస్మము తీసుకుంటున్నాడు పరలోకం నుంచి ఒక శబ్ధం ఈయనే నా ప్రియకుమారుడని చెప్తుండగా పరలోకం నుంచి పరిశుద్ధాత్మ యేసుప్రభువు పైకి దిగివచ్చుట చూస్తున్నాము. ఇవన్ని ఒకేసారి జరిగినాయి. త్రిత్వంలోని సభ్యులు ఒకేసారి వేరువేరుగా వారి పనులలో జోక్యం కలిగి ఉన్నారు. పరిశుద్ధాత్మ ఒక వ్యక్తిగా నిత్యత్వం నుండి తండ్రి కుమారునిగా ప్రేమతో కూడిన సంబంధం కలిగి ఉన్నాడు దేవుడు ఒక మంచి సంబంధం కలిగి ఉండాలని మనలను సృష్టించాడు మనము ఆయన సహవాసంలో సంతోషించాలని ఆయన కోరుకుంటున్నాడు. (1యోహాను 1:4) ఆదిక్యం ముందు నుండి త్రిత్వంలో ఉన్నవారు ఒకరితో ఒకరు సహవాసం కలిగి సంతోషిస్తున్నారు.

**పరిశుద్ధాత్మ దేవుడు పనిచేయుచున్నాడు.**

సృష్టి అనుభవం నుండి పరిశుద్ధాత్మ దేవుడు లోకంలో పనిచేయుచున్నాడు. భూమిని సృష్టించే పనిలో ఆయన కూడా ఉన్నాడు (ఆది 1:3) ఆయన ఒక ప్రత్యేకమైన పనిని చేయుటకు ప్రత్యేకమైన సామర్థ్యం అనుగ్రహించినాడు. (న్యాయాధి 3:9-10) ప్రజలు దేవునితో సరైన సంబంధం పెట్టుకున్నట్లు ఆయన తన వర్తమానమును ప్రవక్తలకు అందించినాడు (యెషయా 61:1) ఆయన లేఖనములను ప్రేరేపితములు (2పేతురు 1:21) పాతనిబంధన కాలములో ఆయన ప్రజల హృదయాలో ఏవి చేశాడు. వారందరిని దేవుని వైపుకు మళ్ళించినాడు. (అపొ 7:51) దేవునిని పూర్ణహృదయముతో ప్రేమించుటకు కృపతో కూడిన పనిని అనుగ్రహించినాడు. (ద్వితీ 30:6).

ఆయన జీవించు ఆత్మ అని పిలువబడినాడు ఆయన మనలను సృష్టించి మనకు జీవమిచ్చిన ఆత్మయైయున్నాడు మరియు లోకము నుండి మనలను వేరు చేసినాడు. అందరి జీవం పోయి మానవుడు మన్నుకు మార్చబడుతున్నాడు (రోమా 8:2), (యోబు 33:4, 34:14).

క్రొత్తనిబంధన పరిశుద్ధాత్మ దేవుని యొక్క క్రొత్త పనిని పరిచయం చేస్తుంది. యేసుప్రభు ప్రజలను పరిశుద్ధాత్మలో బాప్తిస్మం ఇస్తున్నాడని బాప్తిస్మమిచ్చు యోహాను చెప్పినాడు (మత్తయి 3:11) శిష్యులు తండ్రి యొద్ద నుండి వాగ్దానం పొందాలని యేసుప్రభు వారిని నడిపించాడు అంది పెంతెకోస్తు దినమున పరిశుద్ధాత్మలో బాప్తిస్మము పొందే కార్యము (అపొ 1:4-8).

అనేకమైనటువంటి గంధరగోళములు ఆ సందర్భంలో చూపినప్పటికి పేతురు భక్తుడు వారందరి హృదయాలు పరిశుద్ధపరచబడే కార్యం జరిగిందని చెప్పినాడు. (అపొ 15:8-9).

పరిశుద్ధాత్మ శిష్యులతో ఉంటాడని యేసుప్రభువు వాగ్దానం చేసినాడు ఆయన వచ్చి యేసుప్రభువు చెప్పినది జ్ఞాపకం చేయించి సత్యములోనికి నడిపిస్తాడు. (యోహాను 14:26,)

పరిశుద్ధాత్మ దేవుడు వేరొక ఆదరణకర్త అని యేసుప్రభు తెలియజేస్తున్నాడు ఈ మాటకి అర్థం మనతో ఉన్నవాడు, మనము ప్రోత్సహిస్తు సాయం చేస్తున్నాడు మరియు మన పక్షము ఉన్నవాడు అని తెలియజేస్తుంది. పరిశుద్ధాత్మ దేవుడు యేసు పక్షము నుండి ఆయన చెప్పినవి మనకు జ్ఞాపకం చేస్తున్నాడు (1యోహాను 2:1)

(?) పరిశుద్ధాత్మ చేసిన కొన్ని కార్యాలు ఏమిటి?

పరిశుద్ధాత్మ లోకంలో చేసే కార్యాలను మనము పూర్తిగా వివరించలేము అయితే ఈ క్రింద కొన్ని కార్యాలు తెలుపబడినవి.

1. పాపములను ఒప్పింపజేయును (యోహాను 16:8) (1కొరింథి 2:4), (1థెస్స 1:5)
2. పాపములో చనిపోయిన వారికి తిరిగి జీవమును అనుగ్రహించును.
   (తీతు 3:5), (ఎఫె 2:1) (యోహా 7:38-39) (గలతీ 4:29) (యోహాను 3:5).
3. ఒక వ్యక్తి రక్షణ పొందినాడని అతనికి నిశ్చయతను కలుగజేస్తాడు. (రోమా 8:16)
4. ఆయన ప్రతి విశ్వాసిలో జీవిస్తాడు (అపో 2:4) (1కొరింథి 6:19) (రోమా 8:9)
5. దేవుని సత్యమును అర్థం చేయిస్తాడు (1కొరింథి 2:9-10) (ఎఫెస్సీ 6:17)
6. ప్రజలను ప్రత్యేకమైన పరిచర్య కొరకు పిలుస్తాడు ఆ పరిచర్యలో మంచి నిర్ణయములతో నడిపిస్తాడు.
   (అపో 13:2-4, 15:28, 16:6-10).
7. ఆయన విశ్వాసులకు పవిత్రపరచుతాడు వారి హృదయాలను పరిశుద్ధపరుచుతాడు.
   (1పేతురు 1:2) (అపో 15:8-9) (1థెస్స 5:23).
8. పాపము పై దయ జీవితము జీవించుటకు శక్తిని అనుగ్రహిస్తాడు. (రోమా 8:1)
9. ప్రతి విశ్వాసి జీవితంలో ఆత్మ ఫలము అనుగ్రహిస్తాడు. (గలతీ 5:22-23)
10. పరిచర్య కొరకు ఆత్మీయ వరము ఆయన అనుగ్రహిస్తాడు. (1కొరింథి 12:4-10,28:30).
11. పరిచర్య కొరకు ఆయన ప్రత్యేకమైన అభిషేకముతో కూడా శక్తిని (అపో 1:8) (అపో 13:9) (గలతీ 3:5) (1పే 2:12).
12. దేవుని చిత్తప్రకారం ప్రార్థించుటకు ఆయన సహాయం చేస్తాడు. (రోమా 8:26-27) (ఎఫెస్సీ 6:18).
13. సంఘం యొక్క సహవాసం మరియు ఐక్యతను ఆయన సృష్టిస్తాడు. (ఎఫెసీ 2:2) (ఎఫెసీ 4:3) (1కొరింథి 12:13).

తరగతిలో కొందరిని ఎన్నుకొని కింద ఇవ్వబడిన పెట్టెలోనిది వివరించవలెనని చెప్పబడెను.

**ఆత్మీయ వరములను గూర్చి కొన్ని పద్ధతులు**

1. ఆత్మ వివిధ వరముల ద్వారా పనిచేయును 1. నడిపించును నాయకత్వం ఇచ్చును (1కొరింథి 12:46)
2. ఆత్మీయ వరములను వ్యక్తి యొక్క ఆత్మీయతను బట్టి కాక దేవుని చిత్తప్రకారం పనిచేయును
   (1కొరింథి 12:11, 4:7)
3. ప్రతివ్యక్తి ఆత్మచేత ప్రత్యేక సామర్థ్యాన్ని పొందుకుంటాడు (1కొరింథి 12:7)
4. ఏ విశ్వాసి ప్రత్యేకమైన వరములు కోరుకొనకూడదు (1కొరింథి 12:8-11, 14-30)
5. వరములు అనేవి ఇతరులు పరిచర్యచేయుటకు దేవుని మహిమ కొరకు వాడవలెను.
   (1కొరి12:21,25, 1పేతు 4:10-11).

**విశ్వాసితో పరిశుద్ధాత్మ దేవుని సంబంధం**

దేవునితో సంబంధం కలిగివున్నట్లయితే పరిశుద్ధాత్మతో కూడా సంబంధం ఉన్నట్లే త్రిత్వంలో ఒక వ్యక్తితో సంబంధం కలిగి ఉండి ఇతరులతో సంబంధం కలిగి ఉండటం అసాధ్యం (ఎఫెస్సీ 2:18, యోహాను 6:44)

ఒక వ్యక్తి రక్షింపబడకముందు పరిశుద్ధాత్మ గూర్చిన సిద్ధాంతం అర్థం చేసుకో అవసరం లేదు శిష్యులు ఆత్మను గూర్చి అంతగా తెలియదు అయితే యేసుప్రభువు ఆత్మను గూర్చి అది మాతోనే ఉన్నదని చెప్పినాడు. యోహాను 14:17.

పరిశుద్ధాత్మ సిద్ధాంతం గూర్చి సరైన రీతిలో తెలుసుకొనుట మన జీవితంలో సరైన మార్గంలో తెలుసుకొని తనతో సంబంధం కలిగి ఉండటానికి సహాయపడుతుంది.

ఆయనను వ్యక్తిగా తెలిసుకొనుట అనేది ఆయనతో మంచి సంబంధం కలిగి ఉండునట్లు చేస్తుంది. ఆయనతో మనం మాట్లాడవచ్చు ఆయన మనతో మాట్లాడతాడు. ఆయన మనతో గొప్ప శబ్దంతో మాట్లాడడు ఆయన మనకు అర్థమవునట్లుగా దేవుని చిత్తము దేవుని ప్రేమను అర్థమగునట్లు చేస్తాడు. మనం నిజంగా దేవుని చిత్తాన్ని చేయుటకు మనకు అర్థం కాకపోయినప్పటికి ఆయన మనలను నడిపిస్తాడు.

ఆయనను వ్యక్తిగా తెలుసుకొనుట అనగా ఏదో ఒక శక్తిని అనుభవించినట్లుకాదు దేవుడు ఏమైవున్నాడో అని ఆలోచిస్తూ ఎప్పుడైతే మనం ఆయనను ఆరాధిస్తున్నాము ఏదో తెలియని భావోద్రేకాలతో ఆయనను ఆరాధిస్తునట్లుకాదు. మనము జ్ఞానంతో ప్రార్ధన చేస్తున్నప్పుడుగాని వ్యక్తితో ఉన్నట్లు కాక మన మాటల ద్వారా మన మాటలకు ఉపయోగించుట కన్నా అర్ధమగు రీతిలో ఇతర మతాలవారు చేయునట్లు ఇద్రజాలంగా ప్రార్ధించుట ప్రయత్నించకూడదు.

పరిశుద్ధాత్మను దేవునిగా తలచుకొని ఆరాధనల ద్వారా ఆయనను ఘనపరచాలి పరిశుద్ధాత్మ దేవుని నడిపింపు అవసరమని ఆయనను ప్రేమించే దేవునిగా ఆయనను ప్రార్ధించాలి. ఆయన మనలను సంపూర్తిగా ఎరిగి ఉన్నాడు మన భవిష్యత్తును ఎరిగి ఉన్నాడు అదేవిధంగా మనం ఆయన లోబడినట్లు ఆయన మనపై సర్వాధికారియై ఉన్నాడు.

ఆయన మనతో ఎల్లప్పుడు ఉన్నాడు. మనము పరిశుద్ధాత్మలో జీవించాలి ఆత్మలో నడవాలని లేఖనాలు చెప్తున్నాయి. (గలతీ 5:5) ఆయన సన్నిధిలో మనం ఉన్నట్లు మనం నివసించాలి చర్చిలో వున్నప్పుడు మాత్రమే ఆయన సన్నిధిలో ఉన్నట్లు కాదు ఆయన మనతో ఉండుట మాత్రమే కాదు మనలో కూడ ఉన్నాడు కాబట్టి ఈ కారణం బట్టి పరిశుద్ధాత్మగా జీవించాలి (1కొరింథి 6:19).

ఆయన ప్రాధాన్యత మనం జ్ఞాపకం చేసుకోవాలి ఆయన మనకు పాపములపై విజయం హృదయంలో పరిశుద్ధాత్మను అనుగ్రహిస్తాడు (రోమా 8:13, గలతీ 5:16, అపొ 15:8-9) మనం ప్రాముఖ్యమైన వాటిని నెరవేర్చకముందు వేరే విషయాల గురించి ప్రార్ధించకూడదు మనం విశ్వాసంతో ప్రార్ధించినట్లయితే ఆయన మన హృదయాలను పవిత్రపరచి సంపూర్ణ పరిశుద్ధులుగా చేయును (1థెస్స 5:23)

జీవితంలో ఇబ్బందులు కలిగినప్పుడు ఆయన మనకు బలమునిస్తాడు (ఎఫెసి 3:16) ఆయన మనలను అర్థం చేసుకుంటాడు మరియు మనకు ఏది కావాలో అదే అనుగ్రహిస్తాడు.

మన పరిచర్యలో ఆయన నడిపింపుకోసం ఆయనపై ఆధారపడాలి. ఇతరుల యొక్క హృదయములో ఉన్న ఆత్మీయ అవసరం తీర్చునట్లు ఆయన వాక్యం యొక్క శక్తి మనకు అనుగ్రహిస్తాడు. ఆత్మ యొక్క పనికి ఏ మానవుని సామర్థ్యం సరిపోదు.

మనము ఆత్మచేత నింపబడినప్పటికి ఆయనతో సంబంధం పెట్టుకొనుట మరచిపోకూడదు ఎందుకంటే ఆయన నిన్ను నింపుతాడు ఆత్మతో నింపబడ్డ ఎల్లప్పుడు పనిలో ఉండుట అర్థం (ఎఫెసి 5:18) మనం ఎల్లప్పుడు నింపబడే ఉండాలి అది ఆత్మతో ఎల్లప్పుడు సంబంధం కలిగి ఉన్నప్పుడు మాత్రమే జరుగుతుంది.

తరగతిలోని విద్యార్థులందరు కలసి కనీసం రెండుసార్లు "విశ్వాసాల యొక్క ప్రతిపాదికను' చదవవలెను.

**నమ్మకముల ప్రతిపాధన**

పరిశుద్ధాత్మ త్రిత్వంలో ఒక వ్యక్తి తండ్రి కుమారులలాగానే సంపూర్ణ దైవత్వం కలిగి ఉన్నాడు ఆయన మన పాపం ఒప్పింపజేయును విశ్వాసుల్లో తిరిగి జన్మింపచేసి పాపంపై విజయమిచ్చి హృదయాలను శుద్ధిచేసి సంఘములను ఐక్యతను ఉంచుతారు పరిచర్య కొరకు ఆత్మ ఫలములతో దీవించి ఆత్మీయ వరాలు అనుగ్రహిస్తాడు.

క్రింద ఇవ్వబడిన లేఖనాలను ప్రతి విధ్యార్ధి ఆజ్ఞాపించబడి, తరువాత తరగతికి వచ్చే ముందు, ఆ వాక్యభాగమును చదివి ఈ పాఠమునకు సంబంధించి ఆ వాక్యభాగము ఏమి చెప్పుతుందో ఒక పేజిలో వ్రాయవలెను.

**ఎసన్‌మెంట్ కొరకైన వాక్యభాగములు**

(అపొ 1:4-8), (1కొరింథి 2:9-16), (రోమా 8:1-14), (1కొరింథి 12:1-13), (గలతీ 5:22-26)

ఈ కోర్సు జరిగే సమయంలో కనీసం ఏడు సార్లు ఒక విధ్యార్థి ఒక పాఠమును గాని లేక ఒక పాఠములోని భాగమును గాని, తరగతిలోని వారికి కాకుండా యితర ప్రజలకు బోధించవలెను.

తరగతి మరికొన్ని బైబిల్ కావలసిన అవసరమైతే ఈక్రింద ఇవ్వబడి పెట్టెలో సమాచారం ధ్యానించవలెను.

**పరిశుద్ధాత్మ దేవుని యొక్క వ్యక్తిని గూర్చిన బైబిల్ ఆధారములు**

మత్తయి సువార్త 28:19లో తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ నామములో బాప్తిస్మమును గూర్చి చెప్పుట చూస్తున్నాం. ఇది ముగ్గురు యొక్క అధికారం గూర్చి తెలియజేస్తుంది. (2కొరింథి 13:14) పరిశుద్ధాత్మ దేవుని కలయికను గూర్చి అనగా జ్ఞానముతో కూడిన సంభాషణ గూర్చి తెలియజేస్తుంది. మార్కు 13:11లో వేధన సమయాల్లో పరిశుద్ధాత్మ దేవుడు మనతో మాట్లాడతాడని పరిశుద్ధాత్మను గూర్చి వాగ్దానం చేయును. యోహాను 14:17,26లో పరిశుద్ధాత్మ

దేవునిని నిత్య స్వరూపియైన ఆత్మని మనకు జ్ఞాపకం చేయిస్తాడని చెప్పబడింది. యోహాను 16:13-15 పరిశుద్ధాత్మ తనను గూర్చి తాను తెలియచేస్తుంది. క్రీస్తుని గూర్చి కూడా తెలియజేస్తుంది (1కొరింథి 12:11) ప్రకారం ఆత్మీయ వరాలు ఏవిధంగా ఇవ్వాలో పరిశుద్ధాత్మ దేవుడు నిర్ణయిస్తాడు. మనము దేవుని పిల్లలం అని దేవుడు సాక్ష్యమిస్తాడు (రోమా 8:16) దేవుని చిత్తప్రకారం మన పక్షమున తండ్రికి విజ్ఞాపన చేస్తుంటాడు (రోమా 8:26,27) (ఎఫెస్సీ 4:30) ప్రకారం పరిశుద్ధాత్మ దు:ఖిస్తాడు అనగా ఆయనకు భావోద్రేకాలు ఉన్నాయని అర్థమవుతుంది. ఆయనతో అబద్ధం ఆడుతాడు దీని అర్థం ఏమంటే సంబాషణ స్పందిస్తాడు (అపొ 5:3) ఆయన మాట్లాడతాడు మార్గం చూపుతాడు.

ఎలా వెంబడించాలో చెప్తాడు (అపొ 13:2-4) అపొస్తలుల యాత్ర పరిచర్యలో వారిని నడిపిస్తూ ఏఏ స్థలాలకు వెళ్ళాలో చెప్పుచుండెను. అపొ 16:6.

కొంతమంది పరిశుద్ధాత్మ దేవుడు ఒక వ్యక్తిగా ఉండుట తిరస్కరిస్తారు. ఆయన వ్యక్తిత్వం లేని విద్యుత్ శక్తివలే ఒక శక్తిగా భావిస్తారు. ఏది ఏమైనా బైబిల్ నిర్వచించినట్లు వ్యక్తిత్వం లేని వ్యక్తిగా పరిశుద్ధాత్మ దేవుని నిర్వచించడం అసాధ్యం. విద్యుత్‌శక్తి కారణాలు మాట్లాడదు విద్యుత్ శక్తితో ఎవరు అబద్ధమాడరు బుద్ధిలేనిది ఏది కూడా దేవుని చిత్తాన్ని గ్రహించదు.

లేఖనములన్నియు వ్యక్తిత్వం లేనివి ఒకవ్యక్తిని లేని వ్యక్తిని చెప్తున్నాయి. ఇది అర్థంలేనిది ఏది ఏమైనా బైబిల్ పరిశు ద్ధాత్మను ఒక వ్యక్తిగా చెప్తున్నాయి. మరియు ప్రజలు ఆయనను వ్యక్తిగా గుర్తించి స్పందిస్తున్నారు. కొన్ని స్థలాలను అలంకారరీతిలో ఒక వ్యక్తి పోయినట్లు ఆత్మ పోయబడుచున్నట్లు బైబిల్ చెప్తున్నది (అపొ 2:12) అవి అలంకార భాషలో చెప్పబడ్డాయి. ఏది ఏమైన సాధారణంగా బైబిల్ పరిశుద్ధాత్మను ఒక వ్యక్తిగా పరిగణిస్తున్నాయి.

**Recommended Reading**

Murray Andrew. Andrew Murray on the Sprit. new Kesington, PA; Whitaker House, 1998.

Carter, charly the person and ministry of the Holy Spirit: A Wesleyan Perspective. Grand Rapids: Baker book House, 1974.

**పరిశుద్ధాత్మ**

**చదువుటకు ప్రశ్నలు**

1. ఆదిమ సంఘం పరిశుద్ధాత్మకు స్పందించిన మూడు వ్యక్తిత్వాలు?
2. పరిశుద్ధాత్మ వ్యక్తిగా తాను వ్యక్తిత్వములో వ్యక్తిని చూపించండి?
3. పేరాక్లెట్ అర్థం ఏమిటి?
4. ఆత్మ యొక్క కార్యములు ఏమిటి 13లో నుండి రాయండి?
5. పరిశుద్ధాత్మ నుండి మనం కోరుకొని ప్రాధాన్యత ఏమిటి?

# 11. క్రైస్తవ పరిశుద్ధత

**ముఖ్యాంశాలు**

ఈ పాఠము ముగిసే సరికి విద్యార్థి అర్థచేసుకొని వివరించగలగాలి.

1. క్రైస్తవ పరిశుద్ధతకు దేవుని పరిశుద్ధత ఆధారము
2. దేవునితో సంబంధం కలిగి ఉండుటకు, ఆరాధించుటకు పరిశుద్ధత ప్రాముఖ్యము.
3. విశ్వాసి జీవితంలో వారసత్వ పతనపు ప్రభావము
4. విశ్వాసి పవిత్రతలోనికి నడిపించే పద్ధతి
5. పవిత్రతను అనుభవించుటలో బైబిల్‌పరమైన ఉదాహరణలు
6. సంపూర్ణ పవిత్రకు నిర్వచనం
7. పరిశుద్ధాత్మలో బాప్తిస్మము యొక్క బైబిల్ ఆలోచన
8. క్రైస్తవ పరిశుద్ధతను గూర్చి క్రైస్తవుని ప్రతిపాధన.

ఈ పాఠము యొక్క ఒక క్రియా పద్ధతి ఏమంటే ఈలోకంలో దేవుని కృపచేత విద్యార్థి పరిశుద్ధునిగా మార్చబడుట (చేయబడుట)

## క్రైస్తవ పరిశుద్ధత

### ముద్రగా సమాచారము

ఇంతకుముందున్న పాఠమును గూర్చి పరీక్ష తీసుకున్న తరువాత తిరిగి జ్ఞాపకం చేసుకొనుటకు ప్రాముఖ్యమైన కొన్ని ప్రశ్నలు అడగాలి. ఆ తరువాత  పాఠములోనికి వెళ్ళాలి.

కీర్తన 119:33-40 వరకు కలిసి చదవండి నీవు ఎప్పుడైతే (?) గుర్తు చూస్తావో ప్రశ్నలు అడిగి జవాబును చర్చించాలి. అలాగే నీవు ఎప్పుడైతే **పుస్తకము** గుర్తును చూస్తావో ఆ వాక్యమును చదువమని విద్యార్థులకు చెప్పాలి.

దేవుడు తన్నుతాను కనపరచుటకు ప్రారంభించినప్పుడు, తన యొక్క ముఖ్య ఉద్దేశం ఏమంటే తాను ఎటువంటి దేవుడో తెలియపరచుకుంటున్నాడు.

ప్రాముఖ్యంగా దేవుడు తనను గూర్చి పరిశుద్ధుడుగా తెలియజేసుకుంటున్నాడు. పరిశుద్ధత అను మాటకు హెబ్రీపదము (కదోష్) ఈ పదము పాతనిబంధనలో దాదాపు 600సార్లు ఉపయోగించబడింది. ఉదాహరణకు, యెషయా తన గ్రంథంలో ఇశ్రాయేలు యొక్క పరిశుద్ధుడు అని చెప్తుతున్నాడు.

### ఆరాధన యొక్క ముఖ్యాంశము పరిశుద్ధత

భయంకరమైన నీ గొప్ప నామమును వారు స్తుతించెదరు, యెహోవా పరిశుద్ధుడు. మన దేవుడైన యెహోవాను ఘనపరచుడి, ఆయన పాదపీఠము ఎదుట సాగిలపడుడి ఆయన పరిశుద్ధుడు. (కీర్తన 99:3,5)

నేను మీ దేవుడైన యెహోవాను, నేను పరిశుద్ధుడను గనుక మీరును పరిశుద్ధులై యుండునట్లు మిమ్మును మీరు పరిశుద్ధ పరచుకొనవలెను. (లేవీ 11:44-45) (19:2) (20:26, 21:8)

ఇశ్రాయేలీయుల దేవుడు ఇతర దేవతల కన్నా ప్రత్యేకముగా ఉన్నాడు కాబట్టి ఆయనకు ప్రత్యేకమైన ఆరాధనకావలెను.

యెహోవా పర్వతమునకు ఎక్కదగిన వాడెవడు? ఆయన పరిశుద్ధ స్థలములలో నిలువదగిన వాడెవడు? వ్యర్థమైన దానియందు మనస్సు పెట్టకయు కపటముగా ప్రమాణము చేయకయు నిర్దోషమైన చేతులను, శుద్ధమైన హృదయమును కలిగి ఉండువాడే! (కీర్తన 24:3,4)

ఇక్కడ ప్రశ్న ఏమంటే, ఎవరి ఆరాధన దేవుడు అంగీకరిస్తాడు? దాదాపు దేవుడు ఎవరి ఆరాధనను అంగీకరించాడు.

దేవుడు కోరుకునే పరిశుద్ధత ఏదో కపటంతో ఉండేది కాదు, అది నిజమైన పరిశుద్ధత, క్రైస్తవ పరిశుద్ధత యొక్క స్థాయి, క్రొత్తనిబంధనలో మరలా చెప్పబడింది. "నేను పరిశుద్ధుడనై ఉన్నాను గనుక మీరును పరిశుద్ధులై ఉండుడి అని వ్రాయబడి యున్నది గనుక.. నేను పరిశుద్ధుడనైయున్న ప్రకారము మీరును పరిశుద్ధులైయుండిడి. (1పేతురు 1:15,16).

సంభాషణ అనే మాట వ్యక్తిత్వాన్ని సూచిస్తుంది, ప్రవర్తన పూర్తి జీవిత విధానాన్ని కూడా సూచిస్తుంది. ఆయనను ఆరాధించు వ్యక్తులు ఆచార పూర్వకంగా పరిశుద్ధంగా ఉండాలి. అని కోరుకోవటం లేదు, లేక పరిశుద్ధుడు కాకయే పరిశుద్ధులని పిలువబడుట ఆయన ఇష్టపడుటలేదు. తనను ఆరాధించు వ్యక్తి పూర్తి పరిశుద్ధత కలిగిన జీవితాన్ని జీవించాలని కోరుకుంటున్నాడు.

మనము కృపచేత రక్షింపబడినాము, మనము పాపులంగా ఉన్నప్పుడు క్రీస్తు ప్రభువును బలియాగమును బట్టి దేవుడు మనలను అంగీకరించినాడు. పాపులంగా ఆయన మనలను అంగీకరించినాడు అయితే పాపులంగానే మిగిలిపోకూడదు. పాపము అనేది దేవునికి వ్యతిరేకమైనది. మనము ఆ దేవుని సంతోషపెట్ట వలసినవారమై ఉన్నాము.

**(?) ఆరాధనకు అనుసంధానమైన కొన్ని కారణాలు పరిశుద్ధ తను గూర్చి ఏమి ఉన్నాయి?**

**పరిశుద్ధతకు ఆరాధనకు గల సంబంధం ఏమంటే!**

1. మనము దేవునిని ప్రేమిస్తున్నాము మరియు ఆయనను సంతోషపెట్టాలి అని అనుకుంటున్నాము. ఆరాధన అనగా ఏమిటో మనకు నిజంగా అర్థమైనప్పుడు దేవుని అవసరత మనలను ఆశ్చర్యపరచదు దేవునికి మనం భయపడుట వలన మనం ఆయనను ఆరాధించుట లేదు ఆయన మనలను దీవిస్తున్నాడు గనుక మనము ఆయనను ఆరాధించాము.

ఆయనను ఆరాధించుట అనగా ఆయన ఆశ్చర్యకరుడని చెప్తుతున్నాము ఉన్నవారిలో ఎంతో ఆశ్చర్యకరుడని ఒప్పుకుంటున్నాము. ఆయనను ఆరాధించుట ఆయనను మాత్రమే ఘనపరచుట. ఆరాధన అనేది దేవుని వ్యక్తిత్వాలను పొగడుట.
దేవుని వ్యక్తిత్వంలో ప్రాముఖ్యత పరిశుద్ధతే! కాబట్టి మనము దేవునిని ఆరాదించాలి అంటే పాపమును, అపవిత్రతను మనం అసహించుకోవాలి దానిని మనం చూడగలగాలి. పరిశుద్ధ ఆరాధనతో సంబంధం కలిగివుంది ఎందుకంటే...

2. మనము దేవునిని ప్రేమిస్తున్నాము, మనము కూడా దేవుని వలే ఉండుటకు ఇష్టపడుతున్నాయి. దేవునితో ముఖాముఖిగా మాట్లాడాలంటే, పాపము అనేది మనకు దేవునికి ఆటంకముగా ఉంటుంది. కాబట్టి మనము పశ్చాత్తాపపడి దేవునిచేత క్షమించబడనంత వరకు దేవునితో మనము సంబంధం కలిగి ఉండలేము.

అదే సమయంలో మనము దేవునితో సమాధాన పడతాము. మనము ఆత్మీయంగా మార్పుచెందుతాము, అదే విధంగా ఆత్మీయంగా నూతన సృష్టిగా మారుతాము, మనము పాపపు శక్తి నుండి విడిపించబడతాము మరియు మనము దేవునిని సంతోష పెట్టుటకు ఇష్టపడుతుంటాము. ఒక వ్యక్తి రక్షించబడినప్పటి నుండి ఆ వ్యక్తి పరిశుద్ధత మొదలవుతుంది.

రక్షణ అనేది పరిశుద్ధతలోనికి వెంటనే నడిపిస్తుంది అని బైబిల్ చెపుతుంది. ఈ ప్రస్తుత లోకంలో నీతిగా, దైవికంగా జీవించుటకు దేవుని కృప రక్షణను తీసుకువస్తుంది. (తీతు 2:11-12) రక్షణ యొక్క ఉద్దేశము ఏమంటే, మనలను పాపము నుండి విడిపించి పరిశుద్ధతలోనికి నడిపిస్తుంది. అప్పుడు మనము దేవునితో సంబంధం కలిగి ఉండగలము. (లూకా 1:74,75, రోమా 6:2, 11-16).

మనము దేవునితో సంబంధం కలిగి నడచుచున్నప్పుడు ఆయన సత్యము క్రింద పరిశుద్ధతలో ఎదుగుచుంటాము. వెలుగులో నడచుట అనగా సత్యమును ఎక్కువగా నేర్చుకొనుచూ దేవునికి లోబడుట. (1యోహాను 1:7) ఏమి చేస్తే దేవునిని సంతోషపెట్టగలమో లేక సంతోషపెట్టలేమో మనకు అర్థమైన కొలది, మనము ఆయన సత్యముచేత మార్పుచెందుతుంటాము, మరియు ఆయన పరిశుద్ధాత్మ శక్తి మనలను మార్చుతుంది. ఇది ఆత్మీయ ఎదుగుదలలో ఒక భాగము.

ఎవరైతే దేవునిని ఇష్టపడతారో, వారు సంపూర్ణ పరిశుద్ధత కలిగి ఉండుటకు ఇష్టపడుతుంటారు, తాను తన క్రియలు మార్చుకొనుట మాత్రమే కాదు, తన ఉద్దేశములు కూడా దేవుని కొరకు మారాలి అని అనుకుంటారు. దావీదు పాపంపై విజయ జీవితం జీవించాలని ప్రార్థించినాడు, కాబట్టి ఆయన ప్రార్థన, ఆలోచనలు దేవుడు ఇష్టపడినాడు. (కీర్తన 19:12-14)

పరిశుద్ధతతో పాటు దేవునితో సంబంధం కలిగి ఉండుటకు విశ్వాసి మరొకటి కలిగి ఉండాలి. విశ్వాసి తన హృదయం యొక్క మనస్సాక్షి విషయంలో కూడా పవిత్రత కలిగి వుండాలి. అది క్రమక్రమంగా ఎదుగుటను బట్టి స్వస్థపడేది కాదు, రక్షింపబడి దేవునికి లోబడుచూ జీవించుచున్నప్పటికి వారిలో కొన్నిసార్లు పాపం వైపుకు వెళ్ళాలి అనే శోధన కలిగి ఉంటారు.
పుట్టినప్పటి నుండి స్వాభావికంగా మానవుని నైతిక స్థితి పాపములో మునిగిపోయింది ఉంటుంది. వేదాంతులు దానిని "నిజమైన పాపము" అని అంటారు. ఎందుకంటే అది మనకు ఆదాము నుండి సంక్రమించినదై, మన పుట్టుకలోనే అది ఉండిపోతుంది.

ప్రతి వ్యక్తి పుట్టుకతోనే సొంతగా నిర్ణయం తీసుకునే వ్యక్తిత్వం మరియు, అహంను కలిగి పాపంను చేయుటకు ముగ్గుచూపుతారు. దేవుడు కోరకను బలమును ఇవ్వకపోతే మంచిని కోరుకునే శక్తి మానవునికి లేదు. వారసత్వంతో వచ్చిన అంతరంగిక పాపము వలన, గర్వం, శత్రుత్వము, అసహ్యము, క్షమించలేని గుణము కలుగుతాయి. మరియు పాపపూర్తి క్రియలు కలిగి ఉండే ఉద్దేశాలు ఉంటాయి.

**(?) ఒక వ్యక్తి రక్షింపబడిన తర్వాత, ఇంకా వారసత్వపు పతనమును కలిగి ఉంటాడా?**

చాలా దినాలు వారసత్వపు పతనము క్రింద ఉన్నవ్యక్తి రక్షించబడినట్లయితే ఇంక అదే స్థితిలో ఉండడు. ఒకవేళ ఆ పతనపు ఆదీనంలో ఉన్నట్లయితే, అతను రక్షింపబడక పాపములోనే ఉన్నాడు. ఒకవ్యక్తి శారీరక మనస్సు ఆదీనంలో ఉన్నట్లయితే ఆ వ్యక్తి దోషారోపణ కలిగి ఉంటాడు. (రోమా 8:6-8,13) కాబట్టి ఇప్పుడు క్రీస్తు యేసునందున్న వారికి ఏ శిక్షావిధియులేదు (రోమా 8:1) రక్షించబడిన వ్యక్తి, వారసత్వపు పతనము క్రింద ఉండదు. పరిశుద్ధాత్మ శక్తిచేత పాపము పై విజయ జీవితమును కలిగి ఉంటాము (రోమా 8:1,9,13).

రక్షించబడిన వ్యక్తి వారసత్వపు పతనము యొక్క ప్రభావము ఆయన సంపూర్తిగా పవిత్ర పరచబడే వరకు ఉంటుంది. పౌలు భక్తుడు కొరింథీ సంఘస్తులకు ఇంకా మీరు శరీరాను సారులే అని ఈ లోకంలో ఉన్న వారి స్వభావాలు ఇంకా వారికి ఉన్నట్లు చెప్పుచున్నాడు. (1కొరింథి 3:1-3) నూతన విశ్వాసి ఆస్థితిలో ఉండుట సర్వ సాధారణం అని చెపుతుంటారు. ఎందుకంటే శరీరాన్ని అనుసరించి నడిచేవారిని బైబిల్ క్రీస్తునందు వారు చిన్నపిల్లలే అని చెపుతుంది.

ఈలాంటి పరిస్థితిలో ఒక విశ్వాసి దేవునిని ప్రేమిస్తుంటాడు, కాని తన పూర్ణ హృదయంతో మనస్సుతో శక్తితో దేవునిని ఆరాధించలేదు, పౌలు వలే తనకు దేవుని పిలుపు ఉందని చెప్పలేదు. (ఫిలిప్పీ 3:13-15) కొన్ని తన మనస్సులో ఉండే ద్యానములు దేవునికి ఇష్టంలేదని అతనికి తెలుసు.

దేవుడు ఆ పరిస్థితులలో మనలను విడచిపెట్టడు, ప్రాచీనకాలంలో కూడా ఆయన ఇశ్రాయేలీయులతో వాగ్దానం చేసినాడు, తన కృపను అనుగ్రహిస్తానని, దాని ద్వారా పూర్ణ హృదయంతో దేవున్ని ఆరాదిస్తారని చెప్పినాడు.

క్షమాపణ కన్నా మించిన కార్యం చేయమని దావీదు భక్తుడు ప్రార్థించినాడు. తన మనస్సును బట్టి అతని పాపంలో పడిపోయినానని దావీదు గ్రహించినాడు. నా తల్లి నన్ను పాపములోనే గర్భందరించింది అయితే నా అంతరంగములో నీవు సత్యమును కోరుచున్నావు. అతనికి తెలుసు తన స్వభావంలోనే పాపం ఉన్నదని, అయితే తాను పరిశుద్ధడగుటకు దేవుని సహాయం అవసరమని కొరకై ప్రార్థిస్తున్నాడు.

సువార్త సమయంలో ఆ వాగ్దానము ఏలుచున్నప్పుడు, నేను నా ధర్మశాస్త్రమును వారి హృదయములలో ఉంచెదను. మరియు వారి మనస్సులలో వ్రాసేదను. ఆజ్ఞలన్ని వాగ్దానాలుగా మార్చుతాను. క్రీస్తునకు కలిగిన ఈ మనస్సు మీరును కలిగి వుండుడి అనే ఆజ్ఞను కూడా వాగ్దానంగా మార్చెదను ఈ వాగ్దానము సరిపోయినదై ఆయనకు మన నుండి ఏది అవసరమో దాని కొరకు ఆయన మనలో ఉండి కార్యము జరిగించును.

క్రొత్తనిబంధనా విశ్వాసులు మరియొక కార్యము నిమిత్తమై మారుమనస్సు పొందిన తర్వాత కూడా పిలువబడుచున్నారు. సువార్త నమ్మిన థెస్సలోనిక సంఘంవారు దానికి మంచి ఉదాహరణగా నిలిచినారు, విగ్రహారధన నుండి మారుమనస్సు పొందండి. హింసలను సహించండి పరిశుద్ధాత్మలో సంతోషించండి మరియు యేసువైపుకు మరలుటకు సమయం ఇవ్వబడింది (కీర్తన 51:5-10) అయినప్పటికి విశ్వాస విషయంలో కొంచెం కొదువుగా ఉన్నారు. అది రుజువుపరచుటకు వీలులేని విధానము. అది తాను కలుసుకున్నప్పుడు జరుగుతుందని పౌలు భక్తుడు చెప్పుచున్నాడు. (1థెస్స 3:10) ఆయన వారి సంపూర్ణ పవిత్రత కొరకు ప్రార్థించినాడు (శరీరము, ప్రాణం, ఆత్మ) క్రీస్తు రాకడ సమయంలో పరిశుద్ధులుగా ఉంటారు (1థెస్స 5:23).

పెంతెకోస్తు దినమున యేసుప్రభుని శిష్యులందరూ దేవునికృపతో కూడిన పనిని అనుభవించినారు, వరు దానికన్నా ముందే రక్షించబడినారని మనకు ముందే తెలుసు. ఎందుకంటే వారు లోక సంబంధాలు కారని యేసు ప్రభువు చెప్పినాడు. వారు క్రీస్తునకు, తండ్రికి సంబంధించినవారై వారి పేర్లు పరలోకంలో వ్రాయబడి ఉన్నాయి. (యోహాను 17:14), (యోహాను 17:9-10, లూకా 10:20) వారు పరిశుద్ధాత్మను కలిగివున్నారు (యోహాను 14:17) కాని పెంతికోస్తు దినమున వారు ఆత్మచేత నింపబడినవారై ఒక పరిశుద్ధాత్మ దేవుడు వారి హృదయాలను పరిశుద్ధ పరచినాడని పేతురు చెప్పినాడు (అపొ 15:8,9).

వారి ఆ విధంగా హృదయాలు శుద్ధి అకుట ఎంతో ఆవశ్యకం, అయితే వారు ఇంతకు ముందే రక్షించబడినప్పటికి అది తప్పనిసరి. (మార్కు 9:33,34).

రక్షించబడిన తర్వాత ఒక విశ్వాసిలో జరిగే ఈ కార్యాన్ని సంపూర్ణ పరిశుద్ధత అని అంటారు. సంపూర్ణ పరిశుద్ధత అనగా ఒక వ్యక్తిలో వారసత్వపు పతనము లేక పాపము నుండి పవిత్ర పరచబడుట. మరుమనస్సు పొందిన తర్వాత పరిశుద్ధాత్మ దేవుడు జరిగించే అద్భుతకార్యం.

ఒక విశ్వాసి తన విశ్వాసం ద్వారా ఈ దేవుని కార్యాన్ని పొందుకుంటాడు. పేతురు ఈ విధంగా చెపుతున్నాడు వారి హృదయములు విశ్వాసము ద్వారా పవిత్రపరచబడుచున్నవి. థెస్సలోని సంఘస్తుల సంపూర్ణ పవిత్రత కొరకు పౌలుభక్తుడు ప్రార్థించిన తరువాత ఈ విధంగా అన్నాడు. మిమ్మును పిలచినవాడు నమ్మదగినవాడు గనుక ఆలాగు చేయును. (1థెస్స 5:24).

చివరికి చెప్పున దేమనగా

1. మార్పుచెందిన తరువాత కూడా వారసత్వపు దుర్మార్గత ఒక విశ్వాసిలో ఉంటుంది.
2. పరిపూర్ణ పరిశుద్ధులుగా ఉండుటకు దేవుడు మనలను పిలచినాడు.
3. వారసత్వపు దుర్మార్గత నుండి పవిత్రులను చేయుటకు దేవుడు అనుగ్రహిస్తున్నాడు.
4. విశ్వాసము ద్వారా ఒక విశ్వాసి పరిపూర్ణ పవిత్రను పొందుకుంటాడు.

ప్రతి విశ్వాసికి తమ అంతరంగ పరిశుద్ధత అవసరమని దేవుడు తెలియజేయాలి. అప్పుడు తనను సంపూర్ణ పరిశుద్ధతలోనికి నడిపించమని దేవునిని ప్రార్థించాలి. ప్రతికాపరి తమ విశ్వాసము (ప్రజలకు) దేవుని కృపను కోరుకోమని ప్రకటించాలి, ప్రోత్సహించాలి.

ఈక్రింద ఇవ్వబడిన పెట్టెలోనిది వివరించుటకు ఒక విద్యార్థిని ఎన్నుకోవాలి.

**ఆత్మ యొక్క బాప్తిస్మము**

యోహాను భక్తుడు ముందుగానే యేసు ప్రభువు ఆత్మలో బాప్తిస్మమిస్తాడని చెప్పినాడు. (మత్తయి 3:11) (మార్కు 1:8, లూకా 3:16, యోహాను 1:33) యేసు ప్రభువు ఈ మాటను పెంతికోస్తు సంఘటన విషయంలో మరలా చెప్పినాడు. (అపొ 1:5) వారు ఆత్మచేత నింపబడి ఆ మాటలను వాస్తవాన్ని అనుభవించినారు.

పరిశుద్ధాత్మ కొన్నిసార్లు నింపబడింది అన్నట్లు చెప్పబడింది. (యెష 32:15, యోవేలు 2:28,29) నింపబడింది (అపొ 11:15) పెంతెకొస్తు దినమున ఈ కార్యం జరిగినట్లు అనేకచోట్ల వ్రాయబడింది. అయితే ఈ మాట అన్నిసార్లు పవిత్రపరచుటకు అన్వయించలేము. సంఘ జీవిత విషయంలో పరిచర్య విషయంలో ఈ పదమును ఉపయోగిస్తారు. (అపొ 4:31) అయితే ఏది ఏమైనా పరిశుద్ధాత్మలో బాప్తిస్మము అనేది సంపూర్ణ పవిత్ర కార్యమునకు ఒక ప్రత్యేక క్రియగా ఉన్నది.

బాప్తిస్మము అనేది ఒక నూతన జీవితంలోకి ప్రవేశించు ఆత్మీయ అనుభవమై ఉన్నది. క్రైస్తవులు బాప్తిస్మమిచ్చి సంఘంలో చేర్చుకుంటారు.
కొంతమంది బాప్తిస్మముగా చెప్పబడిన ప్రతిసారి మార్పుజరుగుతుంది అని అనుకుంటారు. అయితే ఆ సందర్భము ఏమి చెపుతుంది. అంటే ఒకే ఒక సంఘం ఉన్నది. ప్రతి నిజమైన విశ్వాసి ఒకే సంఘంలోకి చేరుటకు బాప్తిస్మముపొంది. ఆత్మీయ ఐక్యత కొరకు ఇతర విశ్వాసులను చేరుకుంటాడు. (ఎఫెసి 4:5) కాబట్టి ఈ వాక్యభాగం ఏమి చెపుతుందంటే ఒకే క్రైస్తవ్యం, ఒకే బాప్తిస్మము.

బాప్తిస్మమిచ్చు యోహాను రెండు బాప్తిస్మముల గూర్చి మాట్లాడుచున్నాడు. (మత్తయి 3:11) మొదటిది గుర్తు మాత్రమే అని మొదటి దానికి ముందు పశ్చాత్తాపపడలేదని చెప్పరాదు. నిజమైన మార్పుతో కూడిన బాప్తిస్మము తీసుకున్నప్పటికి, పరిశుద్ధాత్మలు బాప్తిస్మము అవసరమైనదని తెలుసుకోవాలి.

వారసత్వపు దుర్మార్గత కడుగబడుటకు, పవిత్ర పరచబడుటకు ఆత్మలో బాప్తిస్మము అనేది విశ్వాసి జీవితంలో ముగింపుగా ఉంటుంది. అది విశ్వాసి జీవితంలో పరిశుద్ధాత్మ దేవుని ప్రారంభ కార్యములు కావు. కాని ప్రారంభం పూర్తిపని. పరిచర్య నిమిత్తం అభిషేకం వెంబడిస్తుంది. కాని పరిశుద్ధాత్మలో బాప్తిస్మమునకు ప్రత్యేక వరములు ఆధారంగా ఉండవు.

**భాషల వరము**

భాషల వరము అనేది పరిశుద్ధాత్మలో బాప్తిస్మమునకు ఆధారంకాదు

1. భాషల వరము అనేది రుజువు బైబిల్ ఎప్పుడు చెప్పలేము, అయితే ఆత్మతో ఒక వ్యక్తి నింపబడినప్పుడు ఈ వరము అనేది అనేకసార్లు కలిగింది. ఈ గుర్తు ప్రతిసారి ఋజువుగా ఉంటుంది అనుటకు సరిపోదు.
2. లేఖనాలను బట్టి, అందరూ కోరుకునే వరం ఇదికాదు, కాని ప్రతి ఒక్కరు పరిశుద్ధాత్మచేత నింపబడాలి. దేవుడే ఎవరెవరికి ఏఏ వరాలు ఇవ్వాలో నిర్ణయిస్తాడు, (1కొరింథి 12:4-11) అయితే కొన్ని వరాలు అదరూ కోరుకునేవిగా ఉన్నాయి. (12:29,30).
3. లేఖనాల ప్రకారం, పరిశుద్ధాత్మలో బాప్తిస్మమునకు ముందుకూడా ఒకవ్యక్తి ఆత్మీయ వరములు కలిగిఉండవచ్చు, ప్రతి విశ్వాసి దేవుని ఆత్మను కలిగి ఉంటాడు. (రోమా 8:9) కాబట్టి ఆత్మీయవరములను కూడా కలిగి ఉంటాడు అయినా కొరింథి సంఘంవారు వారి హృదయములు శుద్ధి చేసుకోవలసిన అవసరం ఉన్నది. కాని ఆత్మీయవరములు కలిగి ఉండాలి. (1కొ 1:7, 3:3)

4. లేఖనముల ప్రకారం భాషల వరము అనేది విశ్వాసి యొక్క ఆత్మీయతకు గుర్తుకాదు. కాని విశ్వాసులకు సువార్త ద్వారా సంభాషిస్తుంటారు. (1కొరింథి 14:22) ఋజువుకోసం ఇవ్వని దానిని ఋజువుగా చూపించుట వలన మోసపోవలసి వస్తుందా లేక అయోమయంలో పడవలసి వస్తుంది.

5. ఆత్మలో నింపబడుట అనే దానిని భాషల వరముకు ఎలాంటి సంబంధంలేదు, పరిశుద్ధాత్మలో బాప్తిస్మము అనేది అంతరంగిక శుద్ధిని కలిగి ఉండుటకు పరిచర్య కొరకు శక్తిని పొందుటకు, భాషల వరము ఏ ఉద్దేశముతో సంబంధం కలిగి ఉంది, ఎక్కడైతే ఈ వరము అవసరం లేదో? ఆధారం అనేది సాధారణంగానే ఫలితం వల్ల కలిగినది, మనలో వెలుగు వచ్చినప్పుడు కలిగే అనుభవం వలే ఉండాలి.

ఈ అనుభవంను ఒక వ్యక్తి మార్పునొందినప్పుడు కలిగే అనుభవముతో పోల్చుకోవచ్చు. మనకు నిశ్చయంలేని వరములపై రక్షణ విషయంలో కూడా దృష్టి నిలుపకూడదు. ఎందుకంటే లేఖనాలలో ఇది వాగ్ధానం చేయబడింది. అది విశ్వాసము చేత జరిగింది. పరిశుద్ధాత్మ స్థిరపరచినది, విశ్వాసులకు తెలుసు తన అవసరత తీర్చబడింది అని, అదే విధంగా పరిశుద్ధాత్మలో బాప్తిస్మము కూడా వాస్తవమే!

తరగతిలోని విద్యార్థులందరు కలసి కనీసం రెండుసార్లు “విశ్వాసాల యొక్క ప్రతిపాదికను’ చదవవలెను.

**నమ్మకము యొక్క ప్రతిపాదన**

ఒక పాపి దేవుని కృపచేత మార్పునొంది పశ్చాత్తాపపడినప్పుడు క్రైస్తవ పరిశుద్ధత ప్రారంభమౌతుంది. దేవుని చిత్తమును తెలుసుకొనుటలో ఎదుగుచూ ఆయనకు లోబడుచూ ఉన్నప్పుడు ఆత్మీయకంగా విశ్వాసి ఎదుగుచూ ఉంటాడు. మారుమనస్సు పొందిన కొన్ని దినాల తర్వాత విశ్వాసి జీవితంలో వారసత్వ దుర్మార్గత అనేది దేవుని కృపచేత సంపూర్తిగా పవిత్రపరుస్తుంది.

క్రింద ఇవ్వబడిన లేఖనాలను ప్రతి విద్యార్థి ఆజ్ఞాపించబడి, తరువాత తరగతికి వచ్చే ముందు, ఆ వాక్యభాగమును చదివి ఈ పాఠమునకు సంబంధించి ఆ వాక్యభాగము ఏమి చెప్పుతుందో ఒక పేజిలో వ్రాయవలెను.

**ఎసైన్మెంట్ వ్రాయుటకు ఇవ్వబడిన వాక్య భాగములు**

అపొ 2:1-18, 1థెస్స 5:14-24, యెషయా 6:1-8, తీతు 2:11-14, 1కొరింథి 10:1-13.

ఈ కోర్సు జరిగే సమయంలో కనీసం ఏడు సార్లు ఒక విద్యార్థి ఒక పాఠమును గాని లేక ఒక పాఠములోని భాగమును గాని, తరగతిలోని వారికి కాకుండా యితర ప్రజలకు బోధించవలెను. ఆ బోధన సంఘములోగాని, గృహములోని బైబిల్ ధ్యాన సమయంలోగాని, లేక ఏ ఇతర కూడికలోనైన జరిగించవచ్చును.

**సంపూర్ణ పవిత్రత**

**చదువుటకు ప్రశ్నలు**

1. ఆరాధన యొక్క మూల పాఠములు లేక అంశము ఏమిటి?
2. పరిశుద్ధత అనేది ఆరాధనకు ఎందుకు కలుపబడింది?
3. క్రైస్తవ పరిశుద్ధత ఎప్పుడు ప్రారంభమౌతుంది?
4. వెలుగులో నడుచుట అనుటలో అర్థమేమిటి?
5. థెస్సలోనికలోని విశ్వాసుల కొరకు పౌలు భక్తుడు ఏమని ప్రార్థించినాడు?
6. పెంతెకోస్తునాడు జరిగిన ప్రాముఖ్యమైన కార్యం ఏమిటి?
7. వారసత్వపు దుర్మార్గత అనగానేమి?
8. సంపూర్ణ పవిత్రత అనగా నేమి?

# 12. సంఘము

**ముఖ్యాంశాలు**

ఈ పాఠపు ముగింపులో విద్యార్థి అర్థంచేసుకొని వివరించుటకు సామర్థ్యం కలిగి ఉండాలి.

1. సంఘ ప్రారంభము (పుట్టుక)
2. సజీవ వ్యవస్థగా సంఘము
3. సజీవమైన శరీరముగా ఉన్న ప్రాంతీయ సంఘము
4. విశ్వసంఘము యొక్క ఐక్యతకు ఆధారాలు
5. ప్రాంతీయ ఐక్యతకు ఉన్న ఆధారాలు
6. సంఘము యొక్క పద్ధతులు
7. సంఘము యొక్క ఉద్దేశము
8. సంఘమును గూర్చి క్రైస్తవ విశ్వాసి యొక్క ప్రతిపాధన.

ఒక ఆచారణాత్మకమైన పాఠము యొక్క ఉద్దేశము విద్యార్థి తన ప్రాంతీయ సంఘ విషయంలో సమర్పణ కలిగిన భాధ్యతను కలిగి ఉండుట.

**సంఘము**

**ముద్రించబడిన సమాచారము**

ముందు చెప్పబడిన పాఠమునకు ప్రశ్నలు అడుగుట ద్వారా పరిక్ష పెట్టిన తర్వాత క్రిందున్న వాక్య భాగమునకు వెళ్ళుము.

ఎఫెస్సి 3:3-10 కలసి చదువండి, ఈ వాక్య భాగము సంఘమును గూర్చి ఏమి చెపుతుంది?

ఇప్పుడు ఇవ్వబడిన సమాచారాన్ని చదువండి, నీవు ఎప్పుడైతే **(?)** ను చూస్తావో ప్రశ్నను అడిగి జవాబును చర్చించుకోవాలి, ఎప్పుడైతే **(పుస్తకం)** గుర్తును చూస్తావో పైన ఇవ్వబడిన వాక్య భాగమును చదువమని చెప్పాలి.

**సంఘము యొక్క ఆరంభము**

క్రొత్తనిబంధనకు శతాబ్దాలకు ముందు, సంఘములో పూర్తిగా తెలియజేయబడకుండా మర్మముగా ఉంచబడింది. (ఎఫెస్సి 3:3-10), కొంత మంది దేవుని కృపను అనుభవించినవారు దేవునితో సంబంధం కలిగి జీవించారు. (రోమా 4:1-8) దేవుడు ఉద్దేశించిన సంఘము అప్పటికి కట్టుబడలేదు.

(?) సంఘము ఎప్పుడు ఆరంభమైంది?

యేసుప్రభువు యొక్క జీవితము, పరిచర్య సంఘముతో ప్రారంభమైంది, అది ఆయన రక్షణ అనుగ్రహించినప్పటి నుండి కట్టబడింది.

పెంతెకోస్తు దినమున సంఘ చరిత్ర ఆరంభమైంది. ఆ దినము మొదలుకొని సంఘము పరిశుద్ధాత్మ శక్తిచేత నడిపించబడుతుంది. అది భౌతికమైన నాయకత్వం లేకుండానే ప్రారంభమైంది. (మత్తయి 16:16-18).

యేసు ప్రభువు తన శిష్యులకు సువార్తను గూర్చిన సిద్ధాంతము లోకమంతా వ్యాపింపజేయుమని అధికారమిచ్చినాడు. (మత్తయి 28:18-20) మరియు పరిశుద్ధాత్మ దేవుడు సత్యములో నడిపిస్తాడని వాగ్దానం చేసినాడు. (యోహాను 14:26) ఈ సంఘము అపొస్తలుల సంఘముగా పిలువబడింది, ఎందుకంటే ఈ అపొస్తలులే సిద్ధాంతాన్ని సంఘానికి పునాదిగా బోధించారు. వీరు బోధించిన సిద్ధాంతాలకు వ్యతిరేకంగా బోధించిన ఏ వ్యక్తి క్రైస్తవుడు కాదు.

కాబట్టి సంఘము యొక్క ఆరంభము ఈ విధంగా వివరించబడింది

1. యేసు ప్రభువుని పరిచర్య, 2. రక్షణ యేసుప్రభువు చేత అనుగ్రహించ బడింది,
3. పెంతెకొస్తు దినమునాడు జరిగిన సంఘటన, 4. అపొస్తలుల సిద్ధాంతమును అభివృద్ధి చేయుట.

**సంఘమనేది సజీవమైన సంస్థ**

సంఘం అనేది ఒక కుటుంబముగా ఆ కుటుంబములో దేవుడు తండ్రిగాను మిగిలినవారు ఆయన కుమారులు, కుమార్తెలుగా పోల్చి చెప్పినాడు. (ఎఫెస్సి 3:15, గలతి 6:10) సంఘము ప్రకృతిపరమైన పుట్టుక లేని దేశముగా చెప్పబడుచున్నది. (1పేతురు 2:9-10) సంఘము భౌతికమైన క్రీస్తు శరీరముతో పోల్చబడింది, క్రీస్తు శిరస్సు అయివుంది. సభ్యులందరూ కలసి పనిచేస్తూ ఒకరిపట్ల ఒకరు శ్రద్ధకలిగి ఉంటారు.

క్రైస్తవుడు సంఘములో సభ్యుడు, సంఘము క్రీస్తు శరీరము అని బైబిల్ చెపుతుంది, సభ్యులు ఆ శరీరంలో మాంసము, ఎముకలు అని చెపుతుంది. (ఎఫెస్సి 5:30) సంఘం నుండి వేరై పోవుట అనగా క్రీస్తు భూమిపై చేస్తున్న దానినుండి వేరైపోవుటయే! సంఘును ప్రేమించి గౌరవించకుండుట, క్రీస్తును గౌరవించకుండా, ప్రేమించకుండా ఉండుటయే!

శరీరంలో సభ్యునిగా ఏ వ్యక్తి సంఘం నుండి వ్యక్తిగతంగా జీవించే స్వభావం కలిగివుండ కూడదు. తనకు ఇతరులు అవసరం మరియు వారికి నీవు కావాలి. (1కొరింథి 12:21) తనకుతానుగా సంఘము లేకుండా ఆత్మీయ అహంను కలిగి ఉండుట తప్పు.

**సంఘము సజీవమైన ప్రాంతీయ శరీరము**

ఒక విశ్వ సంఘము ఉన్నది, అయినప్పటికి ప్రాంతీయకంగా సంఘము ఉండాలి, సభ్యులందరూ ఒకచోట లేకుండా సంఘం నడచుట సాధ్యం కాదు. పౌలు ఈ విదంగా కొరింథీయులకు వ్రాస్తున్నాడు, ఆ విశ్వాసములు క్రీస్తు యొక్క శరీరమైయున్నారు. (1కొరింథి 12:27) అనగా ఆ ప్రాంతములో అది దేవుని సంఘముగా చెప్పబడుచున్నది.

దేవుడు ప్రాంతీయ సంఘాలను విశ్వాసపు కుటుంబముగా ఏర్పాటుచేసినాడు, ఆత్మీయ వరములతో ఆ సంఘము అనే శరీరము నడిపించబడుతుంది. సహవాసంలో ఉన్న ప్రతి విధమైన అవి భౌతికమైన మానవుని అవసరతలు మరియు ఆత్మీయ నిధుల ద్వారా తీర్చబడతాయి. జీవితంలో ప్రతి కార్యము లేక అంశము దేవుని జ్ఞానము ద్వారా లోకములో ప్రదర్శించాలి. మరియు రక్షణలేని ప్రజలను ఈ ఆత్మీయ కుటుంబంలోకి ఆహ్వానించాలి.

నిజమైన సహవాసము ఆర్థిక వనరులతో కూడుకున్నది, ఎందుకంటే సహవాసంలో ప్రతి ఒక్కరు ఒకరికొకరు పంచుకుంటూ, ఒకరి అవసరతలు మరియొకరు తీర్చుకుంటారు, (యాకోబు 2:15-16, 1:27) క్రీస్తులో ఉన్న సహోదరుడు, లేక సహోదరి యొక్క అవసరతను తీర్చే విషయంలో సంఘంలోని ప్రతి సభ్యుడు భాధ్యతగా తీసుకొని తనకు సాధ్యమైనంత మట్టుకు సహాయం చేయువారిగా ఉండాలి.

ప్రాంతీయ సంఘమును కట్టుటకు, పరిచర్యను బలపరచుటకు దేవుడు ఆత్మీయవరములను అనుగ్రహిస్తాడు.

ప్రాంతీయ సంఘము సమాజమునకు సేవ చేస్తుంది. మొదటి ప్రాధాన్యత ఆత్మీయత సువార్తను ప్రకటించుట మరియు సత్యవిషయమైన అన్ని విషయములలో పోరాడాలి. సంఘ పరిచారకులు సమాజంలోని భౌతిక అవసరతలు, ఉంటాయి. కాని దేవుని సహవాసంలో ఉన్న ఆత్మీయ సహోదరులకు ప్రాధాన్యత ఇవ్వాలి.

**సంఘము యొక్క పరిపూర్ణత**

యేసుప్రభువు సంఘము కొరకు తన్నుతాను అప్పగించుకున్నాడు. కారణం సంఘం ఎలాంటి కొదువ లేకుండా పరిశుద్ధంగా ఉండుటకు తన్నుతానే అప్పగించుకున్నాడు (ఎఫెస్సీ 5:27)

సంఘము పాపమును సహించకూడదు, ఒకవేళ క్షమించే మనస్సున్నప్పటికి, నాయకులు పరిశుద్ధ జీవితం జీవించే విషయంలో మాదిరిగా ఉండాలి. (1తిమోతి 3:2-3) ఒకవేళ సంఘంలోని వ్యక్తి పాపము చేసినట్లయితే, తాను పశ్చాత్తాపపడి మారుమనస్సు పొందకపోతే వానిని సంఘం నుండి వెలివేయాలి. (1కొరింథి 5:11-13)

**(?) సంఘం ఎందుకు పరిపూర్ణంగా ఉండదు?**

సంఘంలో ఉన్న ప్రజలు అన్ని విషయాలలో పరిపూర్ణులుగా ఉండలేరు. ఎందుకంటే సంఘము సువార్తను ప్రకటిస్తుంది. అయితే ఆ జనసమూహంలో ఉన్న కొంతమంది పాపము విషయమై పశ్చాత్తాపము పడనివారు ఉన్నారు. మరియు వారి మధ్యలో రక్షింపబడిన వారు ఉన్నారు. ఎందుకంటే వారి జీవితాలకు సత్యమును ఏవిధంగా అన్వయించుకోవాలాలో వారికి అర్థంకాలేదు. కనీసం పరిపక్వత చెందిన క్రైస్తవులలో కూడా కొన్ని ఇబ్బందికరమైన విషయములను బట్టి, తప్పుడు వ్యక్తిత్వమును కలిగి ఆత్మీయ జీవిత విషయంలో ఇంకా ఎదుగుతునే ఉంటారు.

దేవుని వాక్యమును బోదిస్తూ, అన్వయించుకోవటం అనేది, సంఘ పనిలో ఇది ఒక నిరంతర భాగమై ఉన్నది. ప్రజలను ఆత్మీయ పరిపక్వతలోకి తీసుకురావాలి. (2తిమోతి 3:16).

**సంఘమును నిర్వచించుట**

ఈ సాక్ష్యములో మనము విశ్వపరమైన, మరియు ప్రాంతీయపరమైన సంఘముల నిర్వచనమును నేర్చుకుందాం!

విశ్వపరమైన సంఘమున ఉన్న చిన్న నిర్వచనము ఏమనగా అన్ని సమయాలలో, అన్ని స్థలాలలో ఉన్న క్రైస్తవులందరు కలిసిన సంస్థ. దీనిని కొన్నిసార్లు మనము కనపడని లేక అదృశ్యమైన సంఘముగా పిలుస్తుంటాము. ఎందుకంటే భూమిపైన దీనిని నడిపించుటకు ఏ నాయకుడు లేద నాయకత్వం లేదు.

ప్రాంతీయ పరమైన సంఘమునకు నిర్వచనం ఏమంటే సంఘం యొక్క ఉద్ధేశాన్ని నెరవేర్చుటకు కొంతమంది ప్రజలు కలసినదే సంఘము. వేరే ఉద్ధేశం కలిగి కూడినది సంఘము కానేరదు.

వేరే ఇతర గ్రూపు ప్రజలకు వేరుగా విశాలమైన నిర్వచనమును ప్రాంతీయ సంఘము కలిగి వున్నది. బాప్తిస్మము పొందుకున్న కొందరు విశ్వాసులు ఆరాధన కొరకు కలసివచ్చి, ప్రోత్సహించుకొనుటకు, పరిచర్య చేయుటకు, సహవాసం చేయుటకు మరియు సువార్త ప్రకటించు ఉద్ధేశములో ఉంటారు.

ఆత్మీయ నాయకత్వంను అంగీకరించుట, వివిధ రకముల వరము కలిగిన శరీరము సమాజంలో ఉన్న వారికి పరిచర్య చేయాలి. ప్రతిరోజు సంఘ ఆచారాలను పాటిస్తుండాలి.

**ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సంఘ ఐక్యత**

అన్ని స్థలాలలో అన్ని సమయాలలో ఉన్న సంఘము ఒకటి ఉన్నది. యేసు ప్రభువు ఈ విధంగా చెప్పినాడు నేను నా సంఘమును కట్టుదును “సంఘములు” కాదు. ఒక బాప్తిస్మము, ఒక విశ్వాసము, ఒక ప్రభువువలె, ఒక నిరీక్షణ, ఒక ఆత్మ, ఒక శరీరము అని పౌలు భక్తుడు చెపుతున్నాడు (ఎఫెస్సి 4:4-6)

ఆదిమ సంఘము యొక్క నియమములు కెథోలిక్ చర్చ్‌కు ఉన్నాయి. కెథోలిక్ అనే మాట రోమన్ కెథోలిక్ సంఘముకు సంబంధించింది కాదు. కాని ప్రపంచవ్యాప్త సంఘము అనేది నిజమైన క్రైస్తవులు కలసి ఉంటుంది.

విశ్వ వ్యాప్తంగా ఉన్న సంఘము ఒక సంస్థలో ఉన్నదికాదు. ఒక కేంద్ర నాయకత్వం క్రింద ఉన్నది కాదు. క్రీస్తు రాకడకు ముందే అది జరుగదు. కొంతమంది అలా జరగాలని కోరుకుంటారు. అయితే అది దేవుని చిత్తానుసారమైనది కాదు. ఎందుకంటే ఆయన శిష్యులు ఒక సంస్థ క్రింద ఉండాలని ఒకవ్యక్తిని పరిచర్య నుండి వేరుచేయుడి అని అనుకున్నప్పుడు క్రీస్తు వారిని సరిచేసినాడు. (లూకా 9:49,50) ఒకవేళ విశ్వవ్యాప్తంగా ఉన్న సంఘమునకు నాయకత్వం కావాలసి యేసుప్రభువుకు అనిపించినప్పుడు ఆయన భౌతికంగా ఈ లోకంలోనే ఉండిపోయేవాడు. ఎందుకనగా సంఘమును నడిపించుటకు ఏది ఏమైన సంఘమును నడిపించే భాద్యత పరిశుద్ధాత్మ దేవునిపైకి మరలింది కాబట్టి ప్రపంచములు సంఘములు నడిపించబడే ఏ సంస్థలు లేవు.

అపొస్తలులచేత యేసుక్రీస్తు ప్రభువు తానే సంఘముగా అందరిని దగ్గరకు చేర్చినాడు. దానిలోనికి రక్షించ బడినవారందరూ చేరాలని కోరుకున్నాడు. ఈ సంఘము అన్ని స్థలములలో అన్ని సమయాలలో విశ్వవ్యాప్తంగా వ్యాపించాలని తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ దేవునితో సహవాసం కలిగి పరిశుద్ధ జీవితాన్ని జీవించాలని ఇష్టపడుచున్నాడు.

(?) విశ్వవ్యాప్తంగా ఉన్న సంఘము యొక్క ఐక్యత దీనిని ఆధారంచేసుకొని ఉన్నది?

విశ్వ వ్యాప్తంగా ఉన్న సంఘ ఐక్యత 1. అపొస్తలుల సిద్ధాంతాల పై ఆధారపడి ఉన్నది. 2. క్రీస్తుతో సంబంధంలో నూతన పరచబడటం పై ఆధారపడి ఉన్నది.

సిద్ధాంతపరమైన ఐక్యత అంటే క్రైస్తవ్యము అన్నిటి విషయంలో నిబంధన కలిగి ఉన్నదని కాదు, ముఖ్యమైన సిద్ధాంతాల విషయంలో కూడా ఒప్పందం కలిగిలేదు. కాని దేవుని వ్యక్తిత్వంను గూర్చి, క్రీస్తు వ్యక్తిత్వంను గూర్చి, సువార్తను గూర్చి అత్యంత ప్రాముఖ్యమైన సిద్ధాంతాల విషయాలను ఒకరితో ఒకరు పంచుకుంటారు. ఇవి లేకుండా వారు ఒకే దేవున్ని మరియు ఆయన కృపను అనుభవించ లేరు.

క్రైస్తవ ఐక్యతను సిద్ధాంతం ఒక్కటే సరిపోదు, క్రైస్తవులు మార్పు చెందుతూ క్రీస్తువలే అవుచున్నారు కాబట్టి, వారు ఒకరితో ఒకరు సంబంధం అనే బాంధవ్యాలు కలిగి ఉంటారు, ఎందుకంటే వారు పాపం విషయంలో పశ్చాత్తాపపడి మారుమనస్సు పొందినాడు. క్రీస్తునందు విశ్వాసముంచినారు, మరియు ముఖ్య పరిశుద్ధాత్మ దేవుడు ఉన్నాడు. వారికి ఒక ప్రత్యేకమైన సంబంధం ఉన్నది. క్రైస్తవులందరూ ఇతరులకు వేరుగా ఒక ప్రత్యేకతను సంతరించుకున్నారు.

**స్థానిక సంఘాల యొక్క ఐక్యత**

మార్పుచెంది క్రీస్తుతో సంబంధం కలిగి ప్రాముఖ్యమైన సిద్ధాంతాలను కలిగి ఉన్న ఏ వ్యక్తినైనా క్రైస్తవునిగా అంగీకరించవచ్చు. కాని స్థానిక సంఘ సిద్ధాంతాలు ఎక్కువ వివరణాత్మకంగా ఉండాలి.

స్థానిక సంఘం అనేది దేవునిని ఆరాదించుటకు, సువార్త ప్రకటించుటకు యౌవనులను క్రీస్తులోనికి నడిపించుటకు, క్రీస్తు యొక్క పద్ధతులను నేర్పించుటకు సమర్పణ కలిగిన సమూహం, కలసి ఈ ప్రజలందరూ ఉద్దేశాన్ని నెరవేర్చాలి, వారి అనేకమైన సిద్ధాంతాల విషయంలో ఒప్పించబడాలి.

ఉదాహరణకు ఒకవ్యక్తి సంఘంలోని ప్రతీ యౌవనస్తులు, క్రొత్తగా క్రీస్తును నమ్ముకున్న వారు భాషల వరం గూర్చి ప్రార్థన చేయమని చెప్పినప్పుడు, సంఘ నాయకులు, దాని విషయంలో ఒప్పుకోక, ఇది దేవుడు ప్రతి విశ్వాసికి ఈ వరం ఇస్తానని ఎక్కడ వాగ్దానం చేయలేదు అని చెప్తుంటారు. దేవుని చిత్తం కాని ఆత్మీయ వరాల విషయంలో గందరగోళం నెలకొంటూదేమోనని వారు భాదపడుతుంటారు. నిజానికి ఈ వ్యక్తులు స్థానిక సంఘంలో కలసి పనిచేయుటకు ఇష్టపడరు. ఒక లేక ఆ సంఘ నాయకుడు ఒక వ్యక్తిని క్రైస్తవుడుగా గుర్తించినప్పటికి, హానికరమైన సిద్ధాంతాలను బోదించుటకు వారు ఇష్టపడరు.

నీ మనస్సు సరియైనదైతే, నా మనస్సు నీతోనే ఉంటుంది. అప్పుడు నీ దయచేత నన్ను ప్రేమించుము, ఒక స్నేహితుడుగా సహోదరునికన్నా ఎక్కువగా ఉంటుంది. క్రీస్తునిలో సహోదరునిగా దగ్గరగా ఉంటాము. నూతన యెరూషలేము యొక్క ఒకని పౌరసత్వము, ఒక వ్యక్తి అదే యుద్ధంలో సైనికుడుగా ఉండే, రక్షణ అనే యజమాని క్రింద ఉంటాము. క్రీస్తు రాజ్యంలో సహనము కలిగిన తోటి వ్యక్తిగా నన్ను ప్రేమించు మరియు ఆయన మహిమతో పాలిబాగస్తున్ని చేయి.

స్థానిక సంఘము వ్యక్తులను ప్రభావితం చేసే సిద్ధాంతాల విషయంలో ఒక ఒప్పందం కలిగి అందరూ కలసి పరిచర్యను సాధన చేయాలి. కాబట్టి వారు పంచుకునే వ్రాయబడిన సిద్ధాంతము ఉండుట తప్పుకాదు, అలాగని దానిని ఒప్పుకోని ప్రతివ్యక్తి క్రైస్తవుడు కాకపోడు, వ్రాయబడిన సిద్ధాంతపు ఉద్ధేశం ఏమనగా కలిసి పనిచేయుట అనేది తప్పనిసరి అని సూచిస్తుంది.

**సంఘము యొక్క సంస్కారం (ప్రభురాత్రి భోజనము)**

యేసుప్రభువు రెండు సంస్కారాలు లేక పద్ధతులు సంఘమునకు ఇచ్చినాడు. వాటిని ఆచారాలు అని కూడా పిలుస్తారు. బాప్తిస్మము అనేది క్రీస్తు యొక్క మరణపునరుత్థానములు, (రోమా 6:3-4)

బాప్తిస్మమనేది ఒక విశ్వాసి క్రీస్తుతో గుర్తింపు పొంది ఆయనను, ఆయన పాపవిషయమైన మరణమును అనుభవించి క్రీస్తులో నూతన జీవమును కలిగి ఉండాలను సాక్ష్యమిస్తుంది. ఒక వ్యక్తి క్రైస్తవుడైనప్పటి సమయంకాదు బాప్తిస్మము, ఈ బాప్తిస్మమనేది ఆ వ్యక్తితో మార్పు కలిగిందని, బహిరంగ ప్రకటన, (యోహాను 3:7-8)

ప్రభురాత్రి బోజనం అనేది, యేసుప్రభువు సిలువవేయబడుటకు ముందున్న రోజు శిష్యులతో కలసి చేసిన ఆఖరి భోజనం, (1కొరింథి 11:23-25) రొట్టె, ద్రాక్షారసము అనేది రక్షణ కొరకు మన విషయమై బలియాగమైన యేసుప్రభువుని శరీరము, రక్తము, భౌతిక ఆహారము కొరకు ఆశించినట్లు మన ఆత్మీయ జీవిత విషయమై ఆయన బలియాగము పై ఆధారపడుతున్నాము (యోహాను 6:53-58).

ఈ రెండు ఆచారాలను "కృపతో కూడిన సాధన" అని కూడా పిలువవచ్చు, విశ్వాసము, విధేయత లేకుండా కృప అనేది అనుకోకుండా కలుగలేదు, దానిని అభ్యసించుట వలన దేవుడు మనకు అనుగ్రహించినాడు. ఒకవేళ విశ్వాసములో జరిగినట్లయితే, అది దేవుని కృప ద్వారా పొందుకున్నాయి అవుతాయి.

**(?) సంఘము యొక్క కొన్ని ఉద్ధేశములను తెలుపుము?**
**స్థానిక సంఘము యొక్క కొన్ని ఉద్ధేశము క్రొత్తనిబంధనలో ఇవ్వబడినాయి.**

1. సువార్త ప్రకటించుటకు (మత్తయి 28:18-20)
2. సమూహముగా ఆరాధించుటకు (1కొరింథి 3:16)
3. సిద్ధాంతమును పాఠించుటకు (1తిమోతి 3:15, యూదా 3)
4. సేవకులకు ఆర్థికపరంగా సహాయపడుటకు (1తిమోతి 5:17-18)
5. పరిచారకులను పంపించి సహాయపడుటకు (అపొ 13:2-4, రోమా 15:24)
6. అవసరతతో ఉన్న సభ్యులకు సహాయ పడుటకు (1తిమోతి 5:3)
7. పాపములో పడిపోయిన సభ్యులను క్రమపరచుటకు (1కొరింథి 5:9-13)
8. బాప్తీస్మమును, ప్రభురాత్రి భోజనమును ఆచరించుటకు (మత్తయి 28:19, 1కొరింథి 11:23-26)
9. విశ్వాసులు పరిపక్వతలోనికి వచ్చుటకు నేర్పించుము (ఎఫెస్సి 4:12-13)

ఈ విషయాలన్ని ఒక్క వ్యక్తి ద్వారా జరుగవు, ఈ ఉద్ధేశమంతా ఒకరికొకరు సహకరించుకుంటూ ఒక నాయకత్వపు విధానంలో విశ్వాస సమూహము ఉండుట వలన జరుగును.

ప్రతీ విశ్వాసి, తమ స్థానిక సంఘమునకు సమర్పించుకొని, ఆ సంఘం ద్వారా దేవుని ఉద్ధేశం ఈ లోకం జరగాలని దేవుడు పిలచినాడు. ఒక సభ్యుడు సంఘంలో పరిచర్య చేయకుండా, క్రీస్తు యొక్క శరీర విషయంలో దేవుని చిత్తమును నెరవేర్చలేనివాడై ఉంటున్నాడు.

తరగతిలో ఒక విద్యార్థిని ఎన్నుకొని ఈ క్రింద పెట్టెలో ఇవ్వబడిన సమాచారమును వివరించవలెనని చెప్పాలి.

**తప్పుల సవరణ, ఆత్మీయ ఒంటరితనం**
కొంతమంది నిజంగా తమ స్థానిక సంఘమునకు కట్టుబడి ఉండరు, వారు ఏ సంఘమునకైనా స్వాతంత్ర్యంగా ఆదివారపు ఆరాధనకు వెళుచుంటారు, సంఘము యొక్క ఏ ఉద్దేశాన్ని వీరు నెరవేర్చరు. ఎందుకంటే సంఘము వారిపై ఆధారపడటం లేదు, ఆత్మీయ లెక్క చెప్పుట అనేది ఎవరికి ఇచ్చుటకు వారు ఎవరితో సంబంధంను కలిగి ఉండరు, సంఘము కూడా వానిని గూర్చి ఏ లెక్క చెప్పవలసిన అవసరం ఉండదు. క్రైస్తవులందరూ ఇలాగే ఒక్కటే చేస్తే సంఘములు అనేవే ఉండవు.

తరగతిలోని విద్యార్థులందరు కలసి కనీసం రెండుసార్లు "విశ్వాసాల యొక్క ప్రతిపాదికను" చదవవలెను.

**విశ్వాసపు ప్రతిపాధనలు**
ప్రపంచ వ్యాప్తంగా యేసుప్రభువు పరిశుద్ధమైన సంఘమును కట్టుచున్నాడు స్థానిక సంఘాలలో క్రీస్తు శరీరముగా తెలియజేస్తున్నాడు. సత్యముపై ఆధారపడిన అపొస్తుల సిద్ధాంతాలను కలిగి ఉంటుంది. సంఘము అనేది దేవుని కుటుంబం ఈ సహవాసం పరిచారకుల అవసరాలను తీర్చుతుంది. సంఘము దేవున్ని ఆరాధిస్తుంది. ప్రపంచానికి సువార్తను అందిస్తుంది. మరియు విశ్వాసులను క్రమ పరుస్తుంది.

క్రింద ఇవ్వబడిన లేఖనాలను ప్రతి విద్యార్థి ఆజ్ఞాపించబడి, తరువాత తరగతికి వచ్చే ముందు, ఆ వాక్యభాగమును చదివి ఈ పాఠమునకు సంబంధించి ఆ వాక్యభాగము ఏమి చెప్పుతుందో ఒక పేజిలో వ్రాయవలెను.
1కొరింథి 12:14-31, యాకోబు 2:1-9, ఎఫెస్సి 4:11-16, 1కొరింథి 6:1-8, 1కొరింథి 5:1-13.

ఈ కోర్సు జరిగే సమయంలో కనీసం ఏడు సార్లు ఒక విద్యార్థి ఒక పాఠమును గాని లేక ఒక పాఠములోని భాగమును గాని, తరగతిలోని వారికి కాకుండా యితర ప్రజలకు బోధించవలెను. ఆ బోధన సంఘములోగాని, గృహములోని బైబిల్ ధ్యాన సమయంలోగాని, లేక ఏ ఇతర కూడికలోనైన జరిగించవచ్చును.

**Recommended Reading**

Noll, Mark. Turning Point, Grand Rapids. MI
Baker Academic 1997.
Oden, Thomas, Life in the Spirit, Peabody, MA:
Prince Press, 2001.

**సంఘము**
**చదువుటకు ప్రశ్నలు**

1. సంఘ శకం ఎప్పుడు ప్రారంభమైంది?
2. సంఘం ఎందుకు అపొస్తలిక్ అని పిలువదగినది?
3. సంఘ ప్రారంభమునకు నాలుగు అశాలు ఏమిటి?
4. విశ్వవ్యాపక సంఘము యొక్క క్లుప్త నిర్వచనం ఏమిటి?
5. స్థానిక సంఘము యొక్క క్లుప్త నిర్వచనం ఏమిటి?
6. కాథోలిక్ సంఘం యొక్క నిజమైన అర్థం ఏమిటి?
7. ప్రపంచ వ్యాప్త సంఘము, యొక్క ఐక్యతకు రెండు ఆధారాలు ఏవి?
8. వ్రాత పూర్వకమైన సిద్ధాంత ప్రతిపాదనకు గల ఉద్దేశం ఏమిటి?
9. స్థానిక సంఘము యొక్క ఆరు ఉద్దేశాలు అవి?

# 13. నిత్యత్వపు గమ్యం

**ముఖ్యాంశాలు**

ఈ పాఠపు ముగింపులో విద్యార్థి అర్థం చేసుకొని వివరించుటకు సామర్థ్యం కలిగి ఉండాలి.

1. పరలోకపు ప్రధాన కార్యం
2. లేఖనాలలో పరలోకపు స్వభావం వ్రాయబడి ఉన్నది (లక్షణాలు)
3. నిత్య శిక్ష యొక్క లక్షణాల లేఖనాలలో తెలియజేయబడినాయి.
4. నిత్య శిక్షను తిరస్కరించే కొన్ని మతములు
5. నిత్య శిక్ష యొక్క న్యాయము
6. నిత్య గమ్యమును గూర్చి క్రైస్తవ విశ్వాసి యొక్క ప్రతిపాధన

ఒకానొక ఆచరణాత్మకమైన పాఠము యొక్క ఉద్ధేశము కొన్ని క్రియలు ఎన్నటికి మార్చలేని ప్రతిఫలాన్ని ఇస్తాయని విద్యార్థి జ్ఞాపకం చేసుకోవాలి.

**నిత్యత్వపు గమ్యం**

**ముద్రింపబడిన సమాచారము**

**భాగము -1 విశ్వాసుల యొక్క నిత్య గమ్యము**

ముందున్న పాఠములోని ప్రాముఖ్య అంశములను ప్రశ్నలడుగుట ద్వారా తిరిగి చర్చించి ఆ తర్వాత పాఠమును చదువుటకు ఉపక్రమించాలి.

ప్రకటన 21 అధ్యాయం కలసి చదువండి, ఈ వాక్యభాగము విశ్వాసుల యొక్క భవిష్యత్తును గూర్చి ఏమి చెపుతుంది?

ఇప్పుడు సమాచారాన్ని కలసి చదవండి, ఎప్పుడైతే **(?)** గుర్తు చూశామో ప్రశ్నలు అడిగి జవాబును చర్చించుకోవాలి. ఎప్పుడైతే **(బుక్)** గుర్తును చూశామో విదార్థి పైన ఇవ్వబడిన లేఖన భాగమును చదువవలెను.

సృష్టి అంతా ఉన్నది దేవుని మహిమ కొరకే కాని పరలోకం అనేది విశ్వము యొక్క కేంద్రమైయున్నది. తన పోలికలో చేయబడిన సృష్టి ద్వారా ఎక్కడైతే దేవుడు ఆరాదించబడతాడో ఆ స్థలమే పరలోకము. (ప్రకటన 5:11-14)

వెలుగు పట్టణము వలె దేవుని మహిమ పరలోకంలో ప్రత్యక్షపరచబడింది. (ప్రకటన 21:23), అది దేవునిని మనము తెలుసుకొని ముఖాముఖిగా చూసుకునే స్థము (ప్రకటన 22:4).

ఆరాధన అనేది పరలోకము యొక్క విషయమై ఉన్నది సంతోషమనేది ఆరాధన యొక్క వేరే ప్రక్క కీర్తనాకారుడు ఈవిధంగా చెప్పినాడు. నీ సన్నిధిలో సంపూర్ణ సంతోషం కలదు నీ కుడిపక్షమున సుఖశాంతులు కలవు. (కీర్తన 16:11), ఆరాధన, సంతోషము రండు సత్సంబంధం కలిగి ఉన్నాయి. దేవుడు తన స్వరూపములో మానవునిని సృష్టించినాడు. కనుక మనము ఆయన ఎవరో అని అర్థంచేసుకొని ఆయన లక్షణాలను బట్టి ఆరాదించుటకు సాధ్యమౌతుంది. మన భావోద్రేకములు ప్రేమించుటకు సామర్థ్యములు, మరియు మనకు సాధ్యమైనంత వరకు దేవునిని ఆరాధించుటకు దేవుడు జ్ఞానమును అనుగ్రహించినాడు.

**యేసుప్రభువు తన శిష్యులకు ఈ ప్రతిపాధన చేసినాడు.**

మీ హృదయములను కలవరపడనీయకుడి, దేవునియందు నమ్మికయుంచుడి నాయందు కూడా నమ్మిక ఉంచండి. నా తండ్రి యొద్ద అనేక నివాసములు కలవు లేనియెడల మీతో చెప్పుదును. నేను మీకు స్థలము సిద్ధపరచవెళ్ళు చున్నాను. నేను వెళ్ళి మీకు స్థలము సిద్ధపరచి మరలా వచ్చెదను. నేను మిమ్ములను నేనున్న చోటుకు తీసుకువెళతాను నాతో కూడా మీరు ఉండెదను. (యోహాను 14:1-3).

యేసు ప్రభువుని మాటలు పరలోకంను గూర్చి తెలియజేస్తున్నాయి. మనము తెలుసుకోవలసిన ఒక ప్రాముఖ్యమైన విషయం ఏమంటే పరలోకము దేవుని ఇల్లు అని యేసుప్రభువే చెపుతున్నాడు, మరి యొక ప్రాముఖ్యమైన విషయం ఏమంటే ఆయనతోపాటు మనం కూడా నివసించవచ్చు.

పరలోకమును గూర్చిన వాగ్దానము ఈలోకంలో ఏవిధంగా జీవించాలో నేర్పుతుంది. పరలోక విలువలతో జీవించే వ్యక్తి ఈలోకంలో మంచిగా జీవిస్తాడు, పరలోకపు బహుమానాలను కోరుకునే వ్యక్తి ఈలోకంలో కష్టాలను, కరువులను దేవుని చిత్తాన్ని నెరవేర్చుట కొరకు సహిస్తాడు. హింసలయందు సంతోషించుడి. ఎందుకంటే పరలోకమందు మీ ప్రతిఫలము అధికమగును అని యేసుప్రభువు చెప్పినాడు. (మత్తయి 5:12).

**పరలోకపు లక్షణాలు**

**(?) మనకు పరలోకం గురించి తెలిసిన కొన్ని విషయాలు ఏవి?**

కొంతమంది తమకు కావలసిన గృహములను ఈ భూమిపై కొనుగోలు చెయ్యరు. మరియు దానిని నిర్మించుకొనలేరు, వారు కావాలనుకున్న రీతిలో కట్టుకోలేకపోతుంటారు. కాని దేవుడు తన అతీత శక్తిని బట్టి తనకు కావలసిన విధంగా తాను నిర్మించగలడు. కాబట్టి పరలోకం అనేది దేవుని లక్షణాలను తెలియజేసేదిగా ఉంటుంది.

పరలోకంను గూర్చి మనం తెలుసుకోవలసిన విషయాలు అనేకమైనవి ఉన్నాయి. ఎందుకంటే మనము రక్తమాంసములు గల వారము, మనము దేవుని లక్షణాలను తెలిసికొనలేము ఎందుకంటే ఆయన ఆత్మ గనుక, మరియు ఎప్పుడైతే మనం దేవునిని లక్షణాలను గూర్చి ఆలోచించావో ఆయన అపరిమితుడని మనకు అర్థమగుచున్నది. కాబట్టి ఆయన మన ఆలోచనలకు అతీతుడు. కాబట్టి ఆయన మన కొరకు నిర్మించిన గృహములు ఏవిధంగా ఉంటాయో కూడా మనం తెలుసుకోలేము.

ఈ లోకంలో ఉన్నవి ఏవి కూడా నాకు తృప్తి నివ్వలేదు అని అనుభవం కలిగినప్పుడు, మరి యొక తృప్తికరమైన ప్రపంచం కొరకు నేను చేయబడినాను, ఒకవేళ ఈ భూమిలోని విషయాలు నన్ను సంతోషపరచలేదు, కాని నిజమైన విషయాన్ని తెలియ జేయుటకు మరియొక దేశమునకు వెళ్ళుటకు ఇతరులను కూడా తీసుకెళ్ళుటకు ప్రయత్నిస్తాను.

పరలోకము ఎక్కడ ఉన్నది అని బైబిల్ చెప్పటంలేదు, దేవుడు భూమిని వంగిచూడ కోరుకొనుచున్నాడు అని మాత్రం లేఖనాలలో వ్రాయబడి వుంది. కాబట్టి పరలోకం అనేది భూమిపై లేదని అర్థమౌతుంది.

పరలోకంలో పాపములేదు, పరలోకంలో ఉన్న దూతలేగాని, మానవులేగాని, ఇతర ప్రతి సృష్టి సంపూర్ణంగా పరిశుద్ధంగా ఉంటాయి. (ప్రకటన 21:8,27).

ప్రతి విధమైన పాపము యొక్క ప్రతిఫలము నుండి పరలోకం విడిపించబడుతుంది, భాధలు, వేధనలు, కలతలు మరియు ఎలాంటి ప్రమాధములు ఉండవు (ప్రకటన 21:4), సృష్టిపైన ఎలాంటి శాపము ఉండదు మరణము, రోగములు ఇక ఎన్నటికి ఉండవు. (ప్రకటన 22:3).

పరలోకం యొక్క సౌందర్యం వర్ణనాతీతంగా ఉంటుంది. దాని వివరములు కూడా ఇవ్వబడినాయి. పట్టణపు ప్రాకారములు సూర్యకాంతములు, పట్టణము స్వచ్ఛమైన స్ఫటికము, సుద్ధ సువర్ణమై ఉన్నది. (ప్రకటన 21:18)

పరలోకము విమోచింపబడిన ప్రజలతో మరియు దూతలతో నిండి వుంటుంది. (ప్రకటన 5:8-11).

**ఎవరు మరియు ఎప్పుడు?**

పరలోకమనేది, ఎవరైతే పాపము విషయంలో పశ్చాత్తాపపడి యేసుప్రభువును తమ సొంత రక్షకుడుగా ప్రభువుగా అంగీకరించిన వారికే (యోహాను 3:16), మరియు ఎవరి పేర్లయితే పరలోకమందు వ్రాయబడునో వారే పరలోకములో నివసింతురు. (లూకా 10:20, ప్రకటన 3:5, 20:15).

మనము పరలోకపు విలువలతో జీవించినట్లయితే, పరలోకంలో సంపదను కూర్చుకుంటామని లేఖనములు చెపుతున్నాయి. (మత్తయి 6:20).

ఒక వ్యక్తి ఎప్పుడు పరలోకంలోకి వెళతాడు? సిలువ పై ఉన్న దొంగతో యేసుప్రభువు నేడు నీవు నాతోకూడా పరదైసులో ఉంటావు అని అన్నాడు. (లూకా 23:43) శరీరము నుండి సెలవు తీసుకున్నప్పుడు దేవుని యొద్ద హాజరవుతారని పౌలు భక్తుడు చెపుతున్నాడు. కాబట్టి విశ్వాసి తాను చనిపోయిన రోజున పరలోకమునకు వెళ్ళిపోతున్నాడు. ఏది ఏమైనా సజీవులైనవారు యేసుప్రభువుని రాకడలో మరణమును అనుభవించకుండా వెళ్ళిపోతారు.

**భాగము -2, అవిశ్వాసుల యొక్క నిత్యగమ్యం**

ఈ భూమిపైన జరిగే శిక్ష కొంతకాలం వరకే, ఒకవేళ మరణ సమయంలో కూడా ఒకవ్యక్తి శిక్షించబడవచ్చు, అప్పుడు ముగింపు వస్తుంది.

కాని యేసుప్రభువు శిక్ష గురించి మాట్లాడినప్పుడు దానిని నిత్యశిక్షగానే చెప్పినాడు. సాతానుకి, వాడి దూతలకు ఏర్పరచిన నిత్యాగ్ని గుండములోనికి వెళ్ళమని యేసుప్రభువు చెపుతున్నాడు. మరియు వీరు నిత్యశిక్షకు పాత్రులైతే, నీతిమంతులు నిత్యజీవములోకి వెళతారు. (మత్తయి 25:41,46)

యేసుప్రభువు అపొస్తలులు, నరకము ఉన్నదని నిశ్చయించినారు. మరియు నిత్యాగ్ని, నిత్య శిక్ష ఉన్నది అని చెప్పినారు యేసుప్రభువు కూడా పరలోకం కన్నా నరకం గురించే ఎక్కువ చెప్పినాడు. అక్కడకు వెళ్ళకూడదని హెచ్చరించినాడు.

యేసుప్రభువు, అపొస్తలులు చేసిన ప్రతిపాధనను గమనించండి. "పాపము చేయుటకు నీ కన్ను కారణమైతే దానిని పెరికివేయుము, ఎందుకనగా నీ శరీరమంతా నరకంలోకి వెళ్ళుటకంటే, ఒక భాగం తీసివేయుట మేలుకదా! మరియు నీ కుడి చేయి పాపము చేయుటకు కారణమైతే దానిని నరికి పారవేయుము, ఎందకనగా నీ శరీరమంతయు నరకంలో పడవేయబడుటకంటే, నీ కుడిచేయి నరికివేయబడుట మేలుకదా! (మత్తయి 5:29,30)

అలాగే యుగసమాప్తియందు జరుగును, దేవదూతలు వచ్చి నీతిమంతులలో నుండి దుష్టులను వేరుపరచి వీరిని అగ్ని గుండములో పడవేయుదురు, అక్కడ ఏడ్పును పండ్లు కొరుకుటయు ఉండును. (మత్తయి 13:49-50).

యేసుప్రభువు పరిశయులతో ఈ విధంగా చెప్పుచున్నాడు "సర్పసంతానమా, సర్పములారా, నరక శిక్షను మీరేలాగు తప్పించు కొందురు? (మత్తయి 23:33).

అప్పుడు పాతాళములో బాధపడుచూ కన్నులెత్తి దూరము నుండి అబ్రహామును అతని రొమ్మున (ఆనుకొనియున్న) లాజరుని చూచి తండ్రివైన అబ్రహామా, నాయందు కనికరపడి తన వ్రేలి కొనను నీళ్ళలో ముంచి నా నాలుకను చల్లార్చుటకు లాజరును పంపుము, నేను ఈ అగ్నిజ్వాలలో యాతన పడుచున్నానని కేకలువేసి చెప్పెను. (లూకా 16:23,24).

అపొస్తలుడైన పౌలు ఈవిధంగా వ్రాస్తున్నాడు, కాబట్టి మాసిదోనియాలోను, అకయాలోను విశ్వాసులందరికి, మాదిరియైతిరి ఎందుకనగా మీ యొద్ద నుండి ప్రభువు వాక్యము మాసిదోనియాలోను అకయలోను మ్రోగెను, అక్కడ మాత్రమే కాక ప్రతి స్థలమందును దేవుని యెడల ఉన్న మీ విశ్వాసము వెల్లడాయెను గనుక మేమేదియు చెప్పవలసిన అవశ్యము లేదు. (1థె 1:7-9).

దేవదూతలు పాపము చేసినప్పుడు, దేవుడు వారిని విడచిపెట్టక పాతాళమందలి కటిక చీకటి గల బిములోకి త్రోసి తీర్పుకు కావలిలో ఉంచబడుటకు వారిని అప్పగించెను (2పేతురు 2:4)

వారిని మోసపరచిన అపవాది అగ్నిగందకములు గల గుండములో పడవేయబడెను. అచ్చట క్రూరమృగమును, అబద్ధ ప్రవక్తయు ఉన్నారు. వారు యుగయుగములు రాత్రింబవళ్ళు బాదింపబడుదురు (ప్రకటన 20:10,15)

ఈ స్థలాన్ని నిర్వచించుటకు ఉపయోగించిన మాటలను చూడండి, అగ్ని, లేదా నాశనస్థలము, ప్రతి కారము, నాశనము, కటిక చీకటి, సంకేళ్ళు, తీర్పు, ఏడ్పులు, పండ్లుకొరకుట, పెడబొబ్బలు.

నీ కుడికన్ను నీకు అభ్యంతరంగా ఉన్న యెడల దానిని పెరికివేయము, మరియు నీ కుడిచేయి నీకు అభ్యంతరకరంగా ఉన్నట్లయితే దానిని నరికి పారవేయుము, ఒంటిచేయి, ఒంటి కన్నుతో పరలోక రాజ్యము శరీరమంతటితో నరకంలోకి వెళ్ళుటకన్నా శ్రేష్టము. నీవు చేసే ఏ పనియైనా నరకంలోకి నడిపించేది అయినా దానిని ఆపివేయాలి, భూమిలో అది ఎంత ఘనంగా ఉన్నప్పటికి ఆపివేయాలి.

**(?) నరకమును గూర్చి ఇతర మతస్థులు కలిగి వుండి తప్పుదు సిద్ధాంతములు ఏమిటి?**

మానవుని పరిశీలన మరణంతో ముగిస్తుంది అని లేఖనాలు చెపుతున్నాయి. అది **1.** నరకము నిత్యము ఉండేది. **2.** పూడ్చలేనిది **3.** యాతన, ఈ బైబిల్ సత్యమును దేవుడు లేడని చెప్పువారు తిరస్కరిస్తారు, ఎందుకంటే మరణం తరువాత ఇంకా ఏమిలేదని వారు నమ్ముతారు, మరియు మోర్మోన్స్, యెహోవా సాక్షులు, విద్యాసంస్థలు కూడా నరకం లేదని చెపుతుంటారు, మానవుని మరణం తరువాత జీవితం ఉన్నదని నమ్మే రోమన్ కెథోలిక్‌వారు, మరణం తరువాత పరిశీలనకొస్తుంది అనే ఆలోచనను తిరస్కరిస్తారు.

కొంతమంది నరకము ఉందని తిరస్కరించువారు, దానిని అన్యాయముగా పరిగణిస్తుంటారు, వారు చెప్పునదేమంటే, పాపము అనేది పరిమితిగల సమయంలో ఉంటే, దాని వలన నాకు కలిగే శిక్ష నిరంతరం ఎలా ఉంటుంది? సెయింట్ అగస్టీన్ క్రిమినల్, ధర్మం ప్రకారాన్ని దానిని వ్యతిరేకిస్తూ కొన్ని ఉదాహరణలు చెప్పినాడు. ఒక దొంగతనము కొన్ని నిమిషాలలో జరిగితే కొన్ని నిమిషాలు మాత్రమే శిక్ష అనుభవిస్తున్నాయా? హత్య అనేది వెంటనే జరిగినప్పుడు, దాని పరిష్కారం వెంటనే శిక్ష అయిపోతుందా? నిత్య దేవుడును అపరిమితుడైనా వానికి వ్యతిరేకముగా పాపము జరిగినప్పుడు, నిత్యశిక్ష అతనికి విధించబడుతుందని బైబిల్ చెపుతుంది. ఒకవేళ అది సెకన్లలో జరిగినా నిత్యశిక్షకు పాత్రులవుతారు.

**(?) నరకము ఎందుకు నిత్యము ఉంటుంది?**

ఎందుకంటే నరకము నిత్యము ఉండేది **1.** పాపము అనేది అపరిమితుడైన దేవునికి వ్యతిరేకమైనది. **2.** దేవునికి చెందవలసిన నిత్య సేవను తిరస్కరిస్తున్నాడు. **3.** మనము నిత్యము ఉండువారమై నిత్యము దేవునికి వేరుగా ఉండుటకు ఎన్నుకున్నాము.

భూమిమీద మన జీవితంలో, నిర్ణయాలు మార్చుకొనుటకు సామర్థ్యము గలవారము, మనము చేసే పరిచర్యను బట్టి నిత్య ఫలము అనేది దొరుకుతుంది. మనము ఇష్టపూర్వకంగానే తప్పులు చేసినప్పటికి, భవిష్యత్తులో రెండవసారి అవకాశం ఉంటుందని ఆశపడేవారము. కాని దేవుడు మనకు కలిగే శ్రమల విషయంలో మన జీవితంతో పరిమితిని పెట్టినాడు కాబట్టి అది సరియైన ఆలోచనకాదు.

అయితే దేవుడు ఎంతో ప్రేమ కలిగినవాడు కాబట్టి ఇంత భయంకరమైన స్థలములోనికి ఎలా పంపిస్తాడు? అని కొందరు అభిప్రాయ పడుతుంటారు. దేవునికి ఏ ఒక్కరు నశించిపోవుటకు ఇష్టపడటంలేదని గుర్తించాలి. అందరూ పశ్చాత్తాపపడి మారుమనస్సు పొంది రక్షణ పొందాలని కోరుకుంటున్నాడు. ఈ విషయాన్ని పరిశుద్ధ గ్రంథం అనేకచోట్ల చెపుతుంది. (1తి 2:4, 2పేతు 2:9) ఎవరైతే నరకానికి వెళుతున్నారు, వారు దానిలోనికి వెళ్ళరు. ఎవరైతే నరకానికి వెళ్ళుతున్నారో దేవునిని తిరస్కరించుటకు ఎన్నుకొని వెళ్ళుతున్నారు. మరియు దేవుని నీతిని రక్షణను వారు తిరస్కరిస్తున్నారు.

దేవుని నుండి అంతా మంచిదే వస్తుంది. దానిని తిరస్కరించుట అనేది దేవుని మంచితనాన్ని తిరస్కరించుటే! సమస్త మంచిని, అనగా భయము నుండి భాధల నుండి కాపుదలతో సహా అన్నీ మంచివి దేవుని యొద్ద నుండే కలుగుతాయి. దేవునిని విసర్జించువారు దేవుని యొక్క నిత్యమంచిని ఏ విధంగాను పొందలేరు. పరిపూర్ణమైన దేవుని నుండి ఎడబాటు అనగా అన్నిటిలోను, మంచిలోను కొదువ కలిగి నరకంలోనికి వెళ్ళుట.

చివరిగా నరకమును గూర్చిన సిద్ధాంత విషయమై అభ్యంతరములను ప్రశ్నిస్తున్నారు. దేవునిని ఏమి చేయమని నీవు అడుగుచున్నావు? పాపములను తుడిచివేసి నూతన ఆరంభమును ఇవ్వమని? అద్భుతమైన సహాయం చేయమని సలహా ఇస్తున్నావా? కాని అలా చేయమని చెప్పినాడు. క్షమిస్తానని చెప్పినప్పుడు, ఆయన క్షమాపణను తిరస్కరించినారు. వారిని ఒంటరిగా విడిచిపెట్టమని కోరుకున్నారు.

యేసుప్రభువు యొక్క బలియాగమును బట్టి ఆయన ప్రేమను బట్టి మనపైకి రాబోయే దేవుని ఉగ్రత నుండి తప్పించిన ఆ దేవునికి కృతజ్ఞతలు. పాతాళములోని వేదనకు బదులుగా పరలోకంలోని రక్షణానందమును, ఆశ్చర్యకార్యములను పంచుకుంటున్నారు. దేవునివైపుకు మారుమనస్సు పొంది, యేసుక్రీస్తు ప్రభువులో విశ్వాసముంచుట వలన మన నిత్య గమ్యం పరలోకంలో అని ఎన్నుకున్నాము. (అపొ 20:21).

**తప్పుల నివారణ : నిత్య పరిణామాలను మరచిపోవుట**

ఈ లోక జీవితంలో అనేక నిర్ణయాలు అంతిమ నిర్ణయాలుగా ఉండవు అనేక తప్పులు సరిచేయబడుటకు చాలిన సమయం ఉంటుంది. మనం చేసే అనేక నిర్ణయాలు నిత్య పరిణామాలకు దారితీస్తుంది. మరణం తరువాత మన తప్పులను నిర్ణయాలను సరిచేసికొని మార్చుకునే వీలుండదు. అదే విధంగా మనం తీసుకునే ఆ నిర్ణయాల వల్ల ఇతరులను కూడా ప్రభావితం చేసి వారి నిత్యపరిణామాలకు కారకులమౌతాము.

తరగతిలోని విద్యార్థులందరు కలసి కనీసం రెండుసార్లు "విశ్వాసాల యొక్క ప్రతిపాదికను" చదవవలెను.

**నమ్మకము యొక్క ప్రతిపాదన**

ప్రతి వ్యక్తి నరకంలో గాని, పరలోకంలో గాని నిత్యము జీవిస్తాడు. పరలోకము అనేది విశ్వాసులు నివసించే దేవుని ఇల్లు, సంతోషంతో ఆయనను ఆరాధిస్తుంటాము. పరలోకంలో పాపముండదు వేరే ఏ ఇతర వేదనలు ఉండవు. నరకము కూడా నిత్యము ఉండేది. ప్రతీకారంతో శిక్షను అనుభవించే స్థలము, దానిలో యేసుప్రభువును అంగీకరించకుండా రక్షణ పొందకుండా ఉండువారి స్థలము. నరకము అనేది నిత్య దేవునికి వ్యతిరేకముగాను, ఇష్టానుసారంగా చేసిన తప్పులకు శిక్షను పొందే స్థలము.

క్రింద ఇవ్వబడిన లేఖనాలను ప్రతి విద్యార్థి ఆజ్ఞాపించబడి, తరువాత తరగతికి వచ్చే ముందు, ఆ వాక్యభాగమును చదివి ఈ పాఠమునకు సంబంధించి ఆ వాక్యభాగము ఏమి చెప్పుతుందో ఒక పేజీలో వ్రాయవలెను.

**ఎసైన్మెంట్ కొరకు వాక్యభాగములు**

ప్రకటన 22:1-5, 22:10-17, లూకా 16:19-31, యెషయా 5:11-16, మత్తయి 5:27-30.

ఈ కోర్సు జరిగే సమయంలో కనీసం ఏడు సార్లు ఒక విద్యార్థి ఒక పాఠమును గాని లేక ఒక పాఠములోని భాగమును గాని, తరగతిలోని వారికి కాకుండా యితర ప్రజలకు బోధించవలెను. ఆ బోధన సంఘములోగాని, గృహములోని బైబిల్ ధ్యాన సమయంలోగాని, లేక ఏ ఇతర కూడికలోనైన జరిగించవచ్చును.

**Recomended Reading**

Lewis C.S "The weight of glory" in the weight of Pray and other Addresses, New york, Macnillan Publishing, 1980.
Purkiser, W.T. editor, Exploring our Christian Faith
Kansas City, Mo : Beacon Hill press, 1967, Especially Chapter xx viii, "the future Life".
Wesley john, "the great Assize," in Wesley 52
Standard Sermons, salem, OH: Sehmal publishing, 1988.

**నిత్య గమ్యము**
**చదువుటకు ప్రశ్నలు**

1. పరలోకంలో జరిగే ప్రదాన కార్యము ఏమిటి?
2. పరలోకంలో ఏమేమి ఉండవు?
3. పరలోకానికి ఎవరు వెళతారు?
4. విశ్వాసులు పరలోకానికి ఎప్పుడు వెళతారు?
5. నరకం గూర్చి బైబిల్ చెప్పే మూడు విషయాలు ఏమిటి?
6. ఒకవ్యక్తి తన చేతిని నరకమనటంలో యేసుప్రభువుని ఉద్ధేశం ఏమిటి?
7. నరకము ఎందుకు నిత్యము ఉంటుంది.

# 14. అంతిమ సంఘటనలు

**ముఖ్యాంశాలు**

ఈ పాఠపు ముగింపులో విద్యార్థి అర్థంచేసుకొని వివరించగలగాలి.

1. అంతిమ సంఘటనల గురించి అంశాలలో ఉన్న స్థాయిల ప్రాముఖ్యత
2. క్రీస్తు రాకడ మరియు క్రైస్తవ జీవితంలో ఉన్న అర్థం
3. అందరి పునరుత్థానము, శరీరము యొక్క విలువ
4. నైతిక జీవుల యొక్క అంతిమ తీర్పు
5. దేవుని యొక్క నిత్య రాజ్యము
6. అంతిమ సంఘటనలను గూర్చి క్రైస్తవుని నమ్మకము యొక్క ప్రతిపాధన

విద్యార్థి కొరకైన ఆ చరణాత్మకమైన పాఠము యొక్క ఉద్ధేశము ఏమంటే నిత్యత్వమును దృష్టిలో ఉంచుకొని ఈ లోక జీవితము యొక్క ప్రాముఖ్యతను చూచుట.

**అంతిమ సంఘటనలు**

**ముద్రించబడిన సమాచారము**

ముందు చెప్పబడిన పాఠములోని ముఖ్యాంశాలను ప్రశ్నలు అడుగుట ద్వారా పరీక్షపెట్టి, అప్పుడు క్రింద ఇవ్వబడిన పాఠమును చదువుటకు ఉపక్రమించాలి. దానియేలు 7:9-14 కలసి చదువండి ఈ వాక్యభాగము భవిష్యత్తును గూర్చి ఏమి చెపుతుంది?

ఇప్పుడు సమాచారాన్ని అందరూ కలసి చదువండి, ఎప్పుడైతే (?) గుర్తును చూశామో, ప్రశ్నలు అడిగి జవాబును చర్చించాలి. ఎప్పుడైతే (పుస్తకం) గుర్తును చూశామో ఇవ్వబడిన వాక్య భాగమును చదువమని విద్యార్థులతో చెప్పవలెను.

క్రూరమృగము యొక్క గుర్తు, మహాశ్రమలు, క్రీస్తు విరోధి, 1000 సం॥లు, 7సం॥లు, దవళ సింహాసనము, పట్టణము దిగివచ్చుట, నరకాగ్ని ఈ అంశాలన్నీ పరిశుద్ధ గ్రంథ ప్రవచనాలు.

**(?) పరిశుద్ధ గ్రంథంలోని ప్రవచనాలలో ఏఏ విషయాలు ఉన్నాయి?**

**ప్రాముఖ్యత యొక్క స్థాయిలు**

ప్రవచనము యొక్క చర్చలన్నీ కూడా పెద్ద పెద్ద సత్యములను గూర్చి చర్చించుకొనుటకు బదులు చిన్న చిన్న ప్రశ్నలను చర్చిస్తుంటాయి. ప్రవచనాలలో ఉన్న విషయాలన్నీ ఒకే స్థాయిలో ఉండవు. ఈ కోర్సులో ప్రవచనమును గూర్చిన అన్ని విషయాలు చర్చించుకోవటం లేదు.

క్రూర మృగము యొక్క గుర్తు ఏవిధంగా ఉండబోతుందో అని కొందరు ఆశర్యపోతుంటారు, ఏ దేశములో నుండి క్రీస్తు విరోధి వస్తాడు? ఇద్దరు సాక్షులు ఎవరు? ఈ ప్రశ్నలకు పరిశుద్ధ గ్రంథము స్పష్టమైన జవాబు ఇవ్వటంలేదు, మరియు వాటిని గూర్చి వాదనలు పెట్టుకొనుట అంత విలువైన పనికాదు.

వీటికి వేరుగా ఇంకా అనేక విషయాలను బైబిల్ వివరిస్తుంది. కొన్ని ఉదాహరణలు ఏవనగా యేసుప్రభువుని రాక శ్రమలకు ముందా? లేక తర్వాతా? లేక మధ్యలోనా? 1000 సం॥రాల పాలన ఈ భూమిపైన నిజంగా జరుగుతుందా? ఏది ఏమైనా ఈ విషయాలు సువార్తకు ప్రాముఖ్యం కాదు ఈ విషయాలలో ఉన్న ప్రశ్నలను బట్టి, అభిప్రాయములను బట్టి ఒకరితో ఒకరు సహవాసం కోల్పోకూడదు.

బైబిల్ ప్రవచనాలలో అవసరమైన సత్యాలు ఉన్నాయి. ఈ సత్యాలు అందరూ నమ్మి, అంగీకరించునట్లు చాలా స్పష్టంగా ఉన్నాయి. ఈ సిద్ధాంతాలు క్రైస్తవ జీవితాన్ని మరియు క్రైస్తవ సిద్ధాంతాలను ప్రభావితం చేస్తాయి.

అంతిమ సంఘటనల గూర్చి నాలుగు అవసరమైన సత్యాలను చూద్దాం!

**క్రీస్తు యొక్క భౌతికమైన రాకడ**

ఈ భూమి పైకి క్రీస్తు అందరికి కనిపించునట్లు వస్తాడు. ఇప్పుడు ఆత్మీయకరంగా ప్రతీ విశ్వాసితో ఉన్నప్పటికి, ఆయన తన మహిమతో మరలా వస్తాడు. ఈ భూమిపై ఉన్న వారి దృష్టిలో లేపబడినాడు. (ప్రకటన 1:7)

**(?) యేసుప్రభువు రాకడలో ఏమేమి కొన్ని సంఘటనలు జరుగుతాయి?**

యేసుప్రభువుని రాకడ ఈ భూలోకపు చరిత్రకు ముగింపు. ఈలోక రాజ్యాలన్నీ క్రీస్తు రాజ్యంగా మారుతాయి. ఎవరైతే ఆయనకు నమ్మకస్తులుగా ఉంటారో వారు బహుమానాలతో ఘనపరచబడతారు.

ఎవరైతే దేవునికి విరోధముగా ఉంటారో వారు పడద్రోయబడతారు, మరియు ఆయన అన్ని శక్తులపైన విజయమును పొందుకుంటారు. (మత్తయి 26:64) ప్రతి మోకాలు వంగును, యేసే ప్రభువు అని ప్రతి నాలుక ఒప్పుకొనును. (ఫిలి 2:10).

యేసు ప్రభువునందు విశ్వాసముంచిన విశ్వాసము పునరుత్థానము చెంది క్రీస్తుతో కూడా పరిపాలిస్తారు (2తిమోతి 2:12) సజీవులైన విశ్వాసము యేసుప్రభువు ప్రత్యక్షమైనప్పుడు ఆయనను కలుసుకొనుటకు మధ్యాకాశమునకు కొనిపోబడుదురు. (1థెస్స 4:16-17).

ఆయన రాకడ క్రైస్తవులందరికి ఆశీర్వాదముతో కూడిన నిరీక్షణ (తీతు 2:13) ఆయన రాకడ మనకు ఏమి అర్థానిస్తుందో ఆలోచించండి. హింసకు, బాదలు, వేధనలు పరిశుద్ధులకు, దేవునిని ప్రేమించు వారికి ముగిసిపోతాయి. మన విశ్వాసము వృధాకాదు అనుటకు ఇది ఋజువు. యేసయ్యే మనకు గుర్తు, పరలోకంలో చేరి సంపూర్ణ నిత్య జీవమును దేవునితో పొందుకుంటాము. ఇవన్ని క్రీస్తు రాకడ విషయంలో సమయానికి సంబంధం లేకుండా జరుగుతాయి. అయితే ఆయన వాగ్ధానం చేసినాడు కాబట్టి తప్పక వస్తాడు.

తాను శక్తితోను, మహిమతో వస్తానని వాగ్ధానం చేసినాడు (మత్తయి 24:30) తన ప్రజలు తనతో ఉండుటకు తీసుకొని వెళతానని వాగ్దానం చేసినాడు. (యోహాను 14:3) ఏ విధంగానైతే యేసుప్రభువు పరలోకానికి కొనిపోబడినాడో అదేవిధంగా మరలా భూమిపైకి వస్తాడని దూతలు చెప్పినారు. యేసుప్రభువుని ప్రణాళిక చొప్పున తన రాజ్యమును నిత్యము స్థాపించుటకు క్రీస్తు విషయమై ఎదురుచూస్తూ మారుమనస్సును గూర్చి ప్రకటిస్తున్నట్లుగా అపొస్థులులు ప్రకటించినారు. (అపొ 3:19-21), క్రొత్తనిబంధన బోధలో యేసుప్రభువు శక్తితోను, మహిమతోను ఈ భూమిపైకి వస్తాడు అనేది ప్రాముఖ్యమైన సత్యము (1థెస్స 4:15-16, 2థెస్స 1:7,10, తీతు 2:13, హెబ్రీ 9:28, యాకో 5:7-8, 1పేతు 1:7,14, 2పేతు 1:16, 3:4,12, 1యోహా 2:28).

యేసు ప్రభువుని రెండవ రాకడ విషయంలో అనేక సూచనలు జరుగుచుండగా, ఆయన ఎప్పుడు వస్తాడో ఖచ్చితమైన సమయం మనకు తెలియదు. యేసయ్య కొరకు ఎదురుచూస్తూ, ఆయన చిత్తప్రకారం జీవించుట అనేది విశ్వాసికి చాలా మంచిది.

**(?) ఆయన ఎందుకు వస్తాడు?**

దేవునికి వ్యతిరేకంగా ఉన్న ప్రపంచంలో మనం జీవిస్తున్నాము, లోకమంతా పాపము యొక్క శాపములో జీవిస్తుంది. ఈ ప్రపంచము, రాజకీయమైన పనుల ద్వారాగాని, సామాజిక సంస్కరణ ద్వారాగాని, విద్యా పురోగతిని బట్టిగాని లేక ఆర్థిక అభివృద్ధి ద్వారాగాని మంచిగా మారదు. లేక క్రమంగా కూడా ప్రపంచం అభివృద్ధి కలుగదు. ఈ ప్రపంచమును మంచి విధానంలో ఉంచుటకు అనుకోకుండా యేసుప్రభువు ఈ సృష్టిలోనికి ప్రవేశిస్తాడు.

ప్రజలందరూ పాపులే, కాని సంతోషంగా ఇప్పుడు వారు దేవుని రాజ్యంలో ప్రవేశిస్తే, వారు తీర్పు నుండి తప్పించుకోగలరు. దేవుని రాజ్యం అనేది దేవునియందు విశ్వాసముంచిన వారి మధ్య అది పని చేస్తుంది. (మార్కు 1:14-15, 9:1), ఈ రాజ్యము సంపూర్ణ రీతిలో క్రీస్తు రాకడలో వస్తుంది.

**(?) యేసుప్రభువు తిరిగి వస్తున్నాడు కాబట్టి మనం ఏవిధంగా జీవించాలి?**

**మనం ఎలా జీవించాలి?**

మన ముందున్న క్రైస్తవులు కలిగి ఉన్న ప్రాముఖ్యతలను మనం గుర్తుచేసుకోవాలి. మన విశ్వాసమును కాపాడుకొనుటకు, అంతము వరకు సహించుటకు పిలువబడినాము, ఈ లోకభోగముల వల్ల క్రీస్తు యొక్క రాకడ మరచిపోవద్దని హెచ్చరించబడుతున్నాము (లూకా 21:34-36) ఈ లోకము గతించిపోవు వరకు మనము నిత్యమైన విలువలు కలిగి జీవించాలి. ఆయన ఎప్పుడు వస్తాడో తెలియదు కాబట్టి మెలకువగా ఉండమని హెచ్చరించబడినాము (మార్కు 13:33-37) మనము పరిశుద్ధులంగా ఉండుటకు ప్రార్థిద్దాం! ఎందుకంటే మనము కూడా ఆయనలా ఉండాలి. (1యోహాను 3:3).

ఆయన రాకడ ఆలస్యమౌతుందని సిద్ధపడనివారు ఉంటారు (1థెస్స 5:1-6) యేసుప్రభువు రాకడ మెరుపువలే ఉండును. (మత్తయి 24:27, 1కొరింథి 15:52) ఆయన ప్రత్యక్షమైనప్పుడు మారుటకు అవకాశం ఉండదు.

1. నిత్య విలువలను పాటించుట ద్వారా ఆయన రాకడ కొరకు కనిపెట్టుకొనుచున్నాము.
2. పరిశుద్ధంగా జీవిస్తున్నాము.
3. ప్రార్థన ద్వారా ఆత్మీయంగా ఉండుటకు మనలను మనము కాపాడుకుంటున్నాము.

**ప్రజలందరి శారీరక పునరుత్థానము**

శరీరము నిత్య విలువలు కలిగి ఉంటుందని మనకు తెలుసు ఎందుకంటే ప్రజలకు పునరుత్థానము కలదని బైబిల్ బోధిస్తుంది. పునరుత్థానపు సిద్ధాంతం చాలా అత్యవసరం (1కొరింథి 15) అపొస్తలుడైన పౌలు భక్తుడు 1కొరింథి 15 అధ్యాయములో పునరుత్థానమును తిరస్కరించుట సువార్తను తిరస్కరించుటయే అని చెప్పినాడు. పునరుత్థానము లేనట్లయితే యేసుప్రభువు కూడా మరణము నుండి తిరిగిలేవనట్లే (1కొరింథి 15:3) యేసుప్రభు మరణము నుంచి లేవనట్లయితే సువార్త సత్యముకాదు, మరియు నిజముగా ఎవ్వరూ రక్షణ పొందలేదు (1కొరింథి 15-17).

ప్రతి ఒక్కరు పునరుత్థానము పొందుతారు కాని అందరూ ఒకేసారి కాదు. యేసుప్రభువు రాకడలో ఆయన క్రైస్తవులను తీసుకొని వెళ్ళతాడు. ఎవరైతే చనిపోతారో వారు తిరిగిలేస్తారు (1థెస్స 4:16,17).

ఎవరైతే తమ పాపములతో చనిపోతారో వారు మొదటి పునరుత్థానములో ఉండరు. వారు తీర్పు దినమున లేస్తారు. ప్రకటన 20:13.

క్రైస్తవులు మహిమగల శరీరముతో యేసుప్రభువు లేపుతాడు (1యోహాను 3ఎవరైతే తమ పాపములతో చనిపోతారో వారు మొదటి పునరుత్థానములో ఉండరు. వారు తీర్పు దినమున లేస్తారు. ప్రకటన 20:13.2) పాపులు వేరే రీతిలో నిత్య శిక్షకు లేపబడుతారు (యోహాను 5ఎవరైతే తమ పాపములతో చనిపోతారో వారు మొదటి పునరుత్థానములో ఉండరు. వారు తీర్పు దినమున లేస్తారు. ప్రకటన 20:13.26-29)

ఓ మరణమా నీ ముళ్ళెక్కడా ఓ మరణమా నీ విజయమెక్కడా యేసుప్రభువు తిరిగి లేచినాడు మరియు నీవు నాశనం చేయబడితివి యేసుప్రభువు లేచినాడు సాతాను పడద్రోయబడినాడు. దూతలు ఆనందిచినాయి, మనకు స్వతంత్రం లభించింది. చనిపోయిన వారి సమాదులు ఖాళీ చేయబడ్డాయి. ఆయనకి శక్తి మహిమ ప్రభావములు యుగయుగములు కలుగును గాకా! ఆమెన్.

**(?) నీవు శరీర పునరుత్థానము లేదని నమ్మినట్లయితే అది నీకు ఏ వ్యత్యాసము కలుగజేస్తుంది?**

ఎవరైతే పునరుత్థానము కలుగునని నమ్ముతారో వారి జీవిత విధానం ప్రభావితంగా ఉంటుంది. ఎవరైతే వ్యతిరేకిస్తారో వారి జీవితంలో జరిగే కార్యములను ఉదాహరణగా చూచునట్లు ఈ సిద్ధాంతం వారి జీవితంలో ప్రభావితం చూపుతాయి. కొరింథిలోని కొంతమంది ప్రజలు మానవుడు శరీరముతో తిరిగి పునరుత్థానము చెందుతారని నమ్మరు. ఎవరైతే ఈ తప్పులను విశ్వసిస్తారో వారు రెండు స్థాయిల్లో ఉంటారు. శరీరము లేచినట్లయితే ఆత్మవల్ల ఏమీలేదు. అనగా శరీరముతో చేసిన పాపాలు అంతగా పట్టింపుడదు. మన ఏ పాపమైనా చేయవచ్చు ఎందుకంటే మన శరీరం నశించి పోతుంది కాబట్టి (1కొరింథి 6,13,14)

వేరేవాళ్ళ మరో విధంగా చెప్పుతారు శరీరము లేపబడదు కాబట్టి అది విలువలేనిది పాపంలో ఉండిపోతుంది. మనము ప్రతి శరీరం కోరికలను అణచివేయవచ్చు ఏదైనా తినకుండా ఉండటం, వివాహమునకు సంబంధించిన సంతోషం కలిగి ఉండుటకాదు.

ఈ రెండు తప్పులు పునరుత్థానమును తిరస్కరించుట వల్ల వచ్చినవి క్రైస్తవుల పునరుత్థాన సిద్దాంతం శరీరమునకు విలువనిస్తుంది. శరీరమునకు క్రైస్తవులు విలువనిస్తారు కాబట్టి శరీరం విమోచింపబడుతుంది. ఆ శరీరమే పరిశుద్ధాత్మకు ఆలయం. ఆ శరీరమే క్రీస్తుకు సభ్యులు. అది పునరుత్థానము చెందబడి అది మహిమ శరీరముగా మార్చబడుతుంది. (1కొరింథి 6:14,15,19,20).

పునరుత్థాన సిద్ధాంతం తప్పనిసరి ఎందుకంటే 1. యేసుప్రభువు మరణం నుంచి తిరిగి లేచినాడు. 2. ప్రజలందరూ పునరుత్థానము చెందుతారు. 3. శరీరమునకు నిత్యము విలువ ఉన్నది. 4. సువార్త సత్యం.

**తీర్పు**

తీర్పు అనేది ఎవరి పేరైతే జీవగ్రంథమందు వ్రాయబడదో తీర్పు అనేది చివరి దినాల్లో వారికొస్తుంది. అది వారి ఉనికి ముగింపు కాదు కానీ అది వారి నిర్ణయాలు తీసుకునేందుకు ముగింపు. నిత్యత్వం అనేది వారు తీసుకునే నిర్ణయాలు బట్టి ముగింపులేని తిరిగిరాని పరిణామాలకు దారి తీస్తుంది.

తీర్పు వెంటనే కలిగే ప్రతిఫలంకన్నా ఎన్నుకొనే నిర్ణయాలు ప్రాముఖ్యం. కొంతమంది వారు చేసే కార్యాల ప్రతిఫలమును స్వాధీనములో ఉంచుకొనకలిగే వరకు ఏవిధమైన బాధ పడనవసరం లేదనుకుంటారు. వారు చేసేటువంటి పాపాలు నిజంగా ఎలాంటి హాని జరిగించవనుకుంటారు. కానీ ప్రతి పాపము చాలా హానికరం. ఒకవేళ కాకపోయిన తీర్పు చాలా ఉగ్రతగా ఉంటుంది. వారు చేసే ప్రతి క్రియకు తీర్పు ఉంటుందని బైబిల్ చెప్తోంది. (2కొరింథి 5:10, యోవేలు 2:6-11)

తీర్పు సమయంలో కొందరు నిత్య శిక్షకు మరికొందరు నిత్య బహుమానాలు పొందుకుంటారు. పాపంచేసిన వారు వారి యొక్క పాపాలకు శిక్ష పొందుటకు లేపబడి తీర్పు పొందుతారు. (ప్రకటన 20:11-15) క్రైస్తవులకు కూడా తీర్పు ఉంటుంది. వారు చేసిన ప్రతికార్యములకు విలువ ఉంది. నిత్య బహుమానముతో కూడిన ప్రతిఫలాన్ని పొందుకుంటారు. (1కొరింథి 3:14,15).

తీర్పు జరుగుటలో ఉన్న వాస్తవము ఏమిటంటే? కొందరి పాపములు ముగింపు వస్తాయి మనకు తెలుపబడుతుంది. పాపము లేనటువంటి ప్రపంచం ఎలా ఉంటుందో ఒకసారి గమనించండి కాని దేవునికి వ్యతిరేకంగా చేసే తిరుగుబాటుకు ముగింపు కలుగుతుంది.

మనము మంచి ఆలోచన ఉద్దేశమును కలిగి జీవించే విషయంలో ఎలాంటి భయము లేకుండా ఉండాలని దేవుడు కోరుకుంటున్నాడు. మనలో వున్న మనసాక్షి యొక్క తీర్పు మనలను లెక్క అప్పజెప్పే వారిగా చేస్తూ న జీవితాన్ని నడిపిస్తుంది.

మనము తీర్పు గురించి తెలుసుకొనుట కారణము **1.** పాపము యొక్క ప్రాముఖ్యత అర్థమవుట. **2.** దేవునికి లెక్క అప్పజెప్పవలసిన వారైయున్నాము. **3.** మన ఎన్నికలో ఉన్నటువంటి ప్రాముఖ్యత. **4.** ప్రతి పాపమునకు ముగింపు.

**దేవుని నిత్యరాజ్యం**

కొన్ని మతములు వేదాంతమునకు ప్రకారం సమయం అనేది సైకిల్‌వలే ఎప్పటికీ వెళ్ళుతూ ఉంటుంది. దానికి ఆరంభం ముగింపు ఉండదు. దీనికి ఏ కార్యములు మార్పు తీసుకొనిరావు అది ఎల్లప్పుడు ఉంటుంది.

కాని బైబిల్ ప్రకారం సమయమునకు ఆరంభం మరియు కార్యమున పారంపార్య అభివృద్ధి చెందుచూ ఒక ముగింపునకు వస్తుంది. బైబిల్ సృష్టి నిర్వచిస్తుంది. మానవుని యొక్క విచారకమైన పతనం ఆ తర్వాత రక్షణ ప్రణాళిక అది మానవుని చరిత్రతో శతాబ్ధాలుగా పని చేస్తూ ఉంటుంది.

ఆదికాండములో పాపమనేది ప్రారంభమయ్యింది. ప్రకటన గ్రంథంలో ఆ పాపమనేది దేవుని నిత్య పట్టణం నుండి విసర్జించ బడుతుంది. (ప్రకటన 21:27) ఆదికాండములో జీవ వృక్షం పోగొట్టుకొని మరణమును పొందుకున్నారు ప్రకటన గ్రంధములో మరణం తిరిగి జీవవృక్షం పొందుకుంటారు. జీవ గ్రంథంలో పేరు నిత్యజీవ ఊట యొద్ధకు ఆహ్వానము.

దేవుడు ప్రత్యక్ష పరచిన వరుస చిట్టాలో ఒక విషయం ముగింపులో వస్తుందని మనకు తెలుసు ఈ సంఘటన దేవుని ప్రణాళికలో నిత్యత్వము లోనికి ఇది వస్తుంది, అది దేవుని పరిపూర్ణ నిత్యరాజ్యములోనికి ప్రవేశిస్తుంది.

నిత్య దేవునికి వెయ్యి సంవత్సరములు ఒక దినమువలే ఉంటుంది. కాబట్టి ఆయన దీర్ఘశాంతము కలిగి ఉన్నాడు. ఆయన మనకు మారుమనస్సు పొందుటకు సమయం ఇస్తున్నాడు ఆయనకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చేస్తున్నాడు. ఆయన కాలమును త్వరగా గాని నెమ్మదిగా కాని లేకుండా నెమ్మది గల సమయాన్ని ఇస్తున్నాడు. ఆయన ఆలస్యం చేయుటకు సృష్టిని ముగింపుకు తీసుకురావటానికి వేరే కారణమేమి లేదు.

దేవుడు విశ్వానికి ఎల్లప్పుడు రాజుగా ఉంటాడు. కాని మానవుడు పడిపోయిన సమయం నుండి దేవుని రాజ్యానికి వ్యతిరేకంగా జీవిస్తున్నాడు దీనికి అతి త్వరలో ముగింపు రాబడుతుంది. మరియు దేవుడు నిత్యము ఎలాంటి వ్యతిరేకత లేకుండా పరిపాలన చేయబోతున్నాడు. పరలోకములో ఆయన ఏలుచున్నట్లు ఆయన మాట ప్రకారం అన్నియు పరిపూర్ణంగా జరుగుతాయి.

**తప్పుల సవరణ**

ఈ భూలోక జీవితం నిరంతరం ఉంటుందన్నట్లు మానవునికి దోరణి ఉంటుంది. మనము మన స్థితిని అభివృద్ధి పరచుకుంటూ మన సమస్యలను తీర్చుకుంటు మనకు అనుకూలమైన వాతావరణంలో జీవించునట్లు అనుకుంటాం. నిత్యమైన నివాస స్థలములో జీవించుటకు అబ్రహాము వలే ఈ లోకములో యాత్ర జీవము కలిగి ఉండుట ఎంతో అవసరం (హెబ్రీ 11:8-16) మనం కట్టుకునేవి మనం కలిగి ఉండేవి మన పరిస్థితులన్నియు తాత్కాలికం అని గ్రహించాలి. నిత్య విలువ కలిగిన వాటి కొరకే మనం పని చేయాలని తెలుసుకోవాలి.

తరగతిలోని విద్యార్థులందరు కలసి కనీసం రెండుసార్లు "విశ్వాసాల యొక్క ప్రతిపాదికను" చదవవలెను.

**నమ్మకపు ప్రతిపాధన**

యేసు ప్రభువు వాగ్ధానం చేసినట్లు తాను తిరిగి వస్తాడు పునరుత్థానము చెందిన విశ్వాసులందరిని ఆయనతో కూడా రాజ్యం ఏలుటానికి ఆయన తీసుకొని వస్తాడు. ప్రతి వ్యక్తి తాను చేసిన కార్యములకు తీర్పు పొందుటానికి తిరిగి లేస్తారు వారు కొందరు నిత్య బహుమానం పొందటానికి మరి కొందరు నిత్య శిక్షకు పాత్రులవుతారు. దేవుని రాజ్యం పూర్తిగా వచ్చి దేవుడే నిత్యము ఏలుతాడు.

క్రింద ఇవ్వబడిన లేఖనాలను ప్రతి విధ్యార్థి ఆజ్ఞాపించబడి, తరువాత తరగతికి వచ్చే ముందు, ఆ వాక్యభాగమును చదివి ఈ పాఠమునకు సంబంధించి ఆ వాక్యభాగము ఏమి చెప్పుతుందో ఒక పేజిలో వ్రాయవలెను.

**ఎసైన్‌మెంట్ కొరకు వాక్యభాగము**

మత్తయి 25:31-46, 2పేతురు 3:1-14, 1కొరింథి 15:51-58, ప్రకటన 20:11-15, దానియేలు 2:31-45 వరకు.

ఈ కోర్సు జరిగే సమయంలో కనీసం ఏడు సార్లు ఒక విధ్యార్థి ఒక పాఠమును గాని లేక ఒక పాఠములోని భాగమును గాని, తరగతిలోని వారికి కాకుండా యితర ప్రజలకు బోధించవలెను. ఆ బోధన సంఘములోగాని, గృహములోని బైబిల్ ధ్యాన సమయంలోగాని, లేక ఏ ఇతర కూడికలోనైన జరిగించవచ్చును.

**Recommended Reading**

Ladd, George Elden, the Blessed Hope Ground Rapids, MI Eardanans, 1992.

Wiley, H. Orton & Culbertson, Paul T. Introduction to Christian Theology kansos city, MO: Beacon Hill Press, 1949.

**అంతిమ సంఘటనలు**

**చదువుటకు ప్రశ్నలు**

1. బైబిల్ ప్రవచనంలోని నాలుగు అంశముల సత్యములు ఏమిటి?
2. యేసుప్రభువు తిరిగి వచ్చినప్పుడు క్రైస్తవులకు ఏమి జరుగుతుంది?
3. పునరుత్థాన సిద్ధాంతం ఎందుకు అవసరం?
4. తీర్పును గురించి ఎందుకు చదువుకోవాలి?

# 15. ప్రాచీన ప్రమాణాలు

**ముఖ్యాంశాలు**

ఈ పాఠం ముగింపులో విద్యార్థి అర్థం చేసుకొని వివరించగలగాలి.

1. నమ్మకపు ప్రతిపాధిక ప్రమాణాల యొక్క ఉద్దేశాలు మరియు ఉపయోగాలు
2. ప్రమాణాల యొక్క కొన్ని బైబిల్ పరమైన ఉపయోగాలు
3. చారిత్రాత్మక ప్రమాణాల యొక్క ఆరంభం మరియు అంశం.
4. చారిత్రాత్మక క్రైస్తవ్యాన్ని నివాదిక ఆధునిక క్రైస్తవ్యం ఎందుకు పట్టుకొని వెళ్ళడం.
5. ప్రమాణాల గూర్చి క్రైస్తవుల యొక్క ప్రతిపాధనలు.

**ప్రాచీన ప్రమాణాలు**

**ముద్రించబడిన సమాచారము.**

ఇంతకుముందున్న పాఠములోని ప్రధాన అంశములను ప్రశ్నలడుగుట ద్వారా పరీక్షించి ఆ తర్వాత పాఠములోనికి వెళ్ళవలెను.

2యోహాను అందరూ కలసి చదువండి, ఆ వాక్యభాగము సంఘము యొక్క ప్రాముఖ్యమైన అలసిన సిద్ధాంతాలను గూర్చి ఏమి చెపుతుంది?

ఇప్పుడు సమాచారాన్ని కలసి చదువండి నీవు ఎప్పుడైతే **(?)** గుర్తును చూశావో ప్రశ్నలు అడిగి జవాబును చర్చించుకోవాలి. అలాగే **(పుస్తకపు)** గుర్తును చూసినప్పుడు పైన ఇవ్వబడిన వాక్యభాగమును చదువవలెను.

**ప్రమాణాల యొక్క పుట్టుక**

ప్రమాణము అనేది క్రైస్తవుల ప్రాముఖ్యమైన నమ్మకాల యొక్క సారాంశము. బైబిల్ సిద్ధాంతములు అవసరమని ఆదిమ సంఘం ఎప్పుడో గుర్తించింది లేక చూచింది.

(?) సంఘమునకు ప్రమాణాలు ఎందుకు అవసరం? బైబిల్ గ్రంథం సరిపోదా? దేవుని వాక్యమును నమ్మమని చెప్పే ప్రజలు ఎల్లప్పుడు ఉంటారు.

అయినప్పటికి బైబిల్ వ్యతిరేకించే సిద్ధాంతాల గూర్చి ఉపదేశించాలి. తప్పుడు సిద్ధాంతాల నుండి నిజమైన క్రైస్తవ సిద్ధాంతాలను వ్యత్యాసం గుర్తించినట్లు ప్రతిపాధన చేసినట్లయితే సంఘం అభివృద్ధి అవుతుంది.

మొదటి సిద్ధాంత ప్రతిపాధన ఏదనగా యేసుప్రభువు దేవుడని అర్థమిచ్చే "యేసుప్రభువై" యున్నాడు. ప్రభువైన యేసుక్రీస్తు అనేది కూడా ఒక ప్రతిపాధనయే యేసుని మెసయ్యని చెప్పినట్లయితే ఆయనను దేవునిగా ప్రతిపాదించినట్లే ఎవరైతే యేసుప్రభువుగా చెప్పుటకు ఇష్టపడరో లేక ప్రభువైన అనే మాట ఇష్టపడరో వారు క్రైస్తవులే కాదు.

తరువాత క్రైస్తవులుగా చెప్పుకొనుచున్న కొందరు యేసుప్రభువుని మానవునిగా నమ్మరు. కాబట్టి మొదటి యోహాను పత్రికలో ప్రాముఖ్యమైన ప్రమాణమును కనుగొంటాము. అదేదనగా యేసుప్రభువు శరీరధారిగా వచ్చెనని ఎవరు నమ్మరో వారు దేవుని సంబంధులు కారు.

(1యోహాను 4:3) అపొస్తలు కూడా ఈ విధంగా చెబుతున్నారు. ఏ వ్యక్తి అయితే యేసుప్రభువు యొక్క ప్రాముఖ్య సిద్ధాంతాలను తిరస్కరిస్తారో వాడు దేవుని సంబంది కారు. 2యోహాను 2వ వచనం.

> నిత్య రక్షణకు యేసు ప్రభువు శరీరధారిగా వచ్చెనని సరియైన రీతిలో నమ్మవలసిన ఆవశ్యకత ఉన్నది, నిజమైన విశ్వాసముతో యేసు దేవుని కుమారుడని ఒప్పుకొనినట్లయితే, అలాగే ఆయన మానవుడు అని కూడా నమ్మవలెను.

ఇంతకుముందున్న ప్రమాణం 1తిమోతి 3:16లో అనేక ప్రతిపాధనలు చేసింది. దేవుడు శరీరధారిగా ప్రత్యక్షపరచుకున్నాడు. ఆత్మ విషయమై నీతిపరుడై తీర్పు పొందినాడు. దేవదూతలకు కనబడెను. రక్షకుడని జనులతో ప్రకటింపబడెను. లోకమందు నమ్మబడెను ఆరోహనుడై తేజోమయుడైయున్నాడు.

1తిమోతి గ్రంథములో ఉన్నటువంటి అంశాల ప్రమాణములన్నియు మనకు తెలియదు కాని యేసుప్రభువు యొక్క మానవత్వము దైవత్వం గూర్చి నొక్కి చెప్పినప్పుడు దేవుడు సశరీరుడుగా ప్రత్యక్ష మగునని అర్థమవుతుంది.

చిన్న ప్రమాణాల ప్రతిపాధికలు ఉద్దేశమును సేవించుచున్నది యేసుప్రభువు బైబిల్‌ను నమ్ముచు నేను క్రైస్తవుడని నమ్ముచూ చెప్పుకుంటునన ఒక వ్యక్తిని పాత క్రైస్తవుడు కలసినప్పుడు నీవు క్రీస్తుని నమ్ముకున్నావా? మరియు యేసుప్రభువు శరీరుడుగా దిగివచ్చినాడని నమ్ముతున్నావా, అని అడిగినావా ఆ వ్యక్తి లేదని చెప్పినట్లయితే అప్పుడు ఆ వ్యక్తి క్రైస్తవుడు కాదని బైబిల్ చెప్పిన దానిని అంగీకరించడని అర్థమవుతుంది.

పెంతికోస్తు దినమున మొదటి కొన్ని శతాబ్ధాలు త్రిత్వమును గూర్చిన స్పష్ట ప్రతిపాధిక తెలుసుకొనుట సంఘమునకు నిత్య అవసరం. యేసుప్రభువుని అవతారం మరియు పరిశుద్ధాత్మ యొక్క గుర్తింపు. తప్పులకు వ్యతిరేకంగా సిద్ధాంతముల స్థాయిని వారు స్థాపించారు ప్రతి క్రైస్తవుని యొక్క పునాది సిద్ధాంతముల సత్యమును సారాంశమును ఉద్ధేశించి ప్రమాణాలు రచించారు. ప్రమాణాలు ప్రతి విషయాన్ని తెలియజేయును కాని ఆదిమ ప్రమాణాలను దేనినైనా సరే తిరస్కరించినట్లయితే ఆ వ్యక్తిని క్రైస్తవుని పరిగణించరు ఎందుకంటే అవి క్రైస్తవ విశ్వాసము నిర్వచించుటకు ప్రయత్నిస్తుంటాయి.

**ఇక్కడ సంఘము యొక్క మూడు ఆదిమ ప్రమాణాలు ఉన్నాయి. 1. అపొస్తలుల ప్రమాణాలు.**

ఈ అపొస్తలుల యొక్క సిద్ధాంతాన్ని తెలియజేయాలనే ఉద్ధేశంతో రెండో శతాబ్ధంలో దీన్ని రాశారు. భూమి ఆకాశము సృజించిన సర్వశక్తి దేవునియందు నేను నమ్మిక ఉంచియున్నాను.

మరియు క్రీస్తులో ఆయన ఏకైక కుమారుడై ప్రభువును, పరిశుద్ధాత్మచేత గర్భము ధరించి కన్యమరియకు పుట్టియున్నాడు. ఈయన పొంతిపిలాతు పాలన క్రింద శ్రమ అనుభవించి సిలువ వేయబడని పాతిపెట్టి యున్నాడు. ఆయన పాతాళములోనికి కొనిపోబడి మూడో రోజున మరణం నుండి తిరిగి లేచారు. ఆయన మరణం నుండి లేపబడి పరలోకమునకు కొనిపోబడి తండ్రి యొక్క కుడిపార్శ్వమున కూర్చొని ఉన్నాడు అక్కడ నుండి తీర్పు తీర్చుటకు రానైయున్నాడు.

ఈ ప్రమాణము యేసుప్రభువు కన్య మరియ గర్భాన మానవునిగా జన్మించినట్లు నమ్మని ప్రతి ఒక్కరి తప్పులను బయట పెట్టే ఉద్ధేశించి ఇవ్వబడింది. మరి కొందరు క్రీస్తు భౌతికంగా చనిపోయాడని మరణం నుంచి తిరిగి లేచాడని నమ్మరు.

ప్రతి చిన్న విషయాన్ని అపొస్తలులు పరిశుద్ధాత్మను గూర్చిన ప్రమాణం చెప్పినారు. అది పరిశుద్ధాత్మ ఎవరు అని తెలియక అని చెప్పినాడు. ఎందుకంటే గుర్తింపు అనేది సేవలోను సంఘమును సమాది చేయడం లేదు. కెథోలిక్ అనగా విశ్వవ్యాప్తంగా ఒక సంఘమని అర్థం. పాపమును క్షమించుట అని అర్థం. పనులను బట్టి ఆచారం బట్టి కాదు. రక్షణ అనేది కృపచేతనే అన్వేషించ పడుతుంది.

**<u>నైసిల్ ప్రమాణం</u>**

నైసిన్ ప్రమాణం అనేది 325వ చర్చి కౌన్సిల్‌లో స్థాపించబడింది. ఇది యేసుప్రభువు యొక్క దైవత్వం పరిశుద్ధాత్మ యొక్క సిద్ధాంతం రక్షించుటకు స్థాపించబడింది. 381లో మరియొక కౌన్సిల్ మరి కన్ని పాధికలు కలిపినారు. ఈ ప్రమాణాలు ఇంతకు ముందు కొన్ని అంశాలను విషయంలో జరిగింది. నేను ఒక దేవుడను నమ్ముతున్నాను తండ్రియైన దేవుడు భూమి, ఆకాశములను సృజించినవాడు.

మరియు ఒక ప్రభువైన యేసుక్రీస్తు ఒక ఏకైక కుమారుడు ప్రపంచం సృష్టికి ముందే ఉన్న కుమారుడు దేవాది దేవుడు వెలుగులకు వెలుగు తండ్రికి బదులుగా ఉన్నవాడు సమస్తమును ఆయన మూలంగా కలిగినవాడు. మనకు రక్షణ కొరకై పరలోకం నుండి దిగివచ్చినవాడు. పరిశుద్ధాత్మ శక్తి ద్వారా కన్య మరియ గర్భము ద్వారా మానవుడిగా చేయబడినవాడు పొంతి పిలాతు క్రింద సిలువ వేయబడినాడు ఆయన శ్రమపెట్టబడి పాతిపెట్ట బడినవాడు లేఖనములను మూడో రోజును తిరిగి లేచినవాడు. తండ్రి కుడిపార్శ్వమున కూర్చున్నవాడు. మరియు మరల ఆయన మహిమతో తిరిగి వస్తాడు సజీవులకు చనిపోయినవారికి తీర్పు తీరుస్తాడు ఆయన రాజ్యానికి అంతము లేదు.

మరియు నేను పరిశుద్ధాత్మ అందు తండ్రి కుమారుల అందు నుంచి వచ్చిన ప్రభువు మరియు జీవమిచ్చినాడు. తండ్రి కుమారునితో పాటు ఆరాధన మహిమలను అందుకునేవాడు ఈయన ప్రవక్త ద్వారా మాట్లాడతాడు మరియు నేను విశ్వ సంఘము మరియు అపొస్తలుల సంఘమును నమ్ముతాను పాపముల విమోచకుని నిమిత్తమై ఒకే బాప్తిస్మం అందిస్తాను మరియు యూదుల పునరుత్థానం కోసం ఎదురుచూస్తాను. మరియు జీవముగల ప్రపంచం మరలా వస్తుంది ఆమేన్.

**(?) అపొస్తుల ప్రమాణంలో లేని మరికొన్ని ప్రమాణాలేవి?**

త్రిత్వం ముగ్గురు వ్యక్తుల గూర్చి ప్రాతిపధిక గల వివరణ చూస్తున్నాం దీనిలో క్రీస్తు యొక్క దైవత్వం ప్రాముఖ్యంగా చెప్పబడి యేసుప్రభువు దేవునిగా నమ్ముచు ఆయన దైవత్వాన్ని తక్కువ చేసే వ్యతిరేకంగా తక్కువచేస్తుంటారు. ఆయన సృష్టించబడినవాడు కాదు నిత్యుడు తడ్రి చేయువన్నియు చేయగలగినవాడు. తండ్రి ఏ కారణం బట్టి అయితే దేవునిగా పిలువబడతాడో అదే కారణం బట్టి దేవునిగా పిలువబడతాడు. పరిశుద్ధాత్మ తండ్రి కుమారునివలే ఆరాధనకు యోగ్యుడు.

**చాల్‌సేడియన్ ప్రమాణం**

చాల్‌సేడియన్ ప్రమాణం 451లో రాసినారు దీని ఉద్దేశమేమనగా యేసుప్రభువు అవతార సిద్ధాంతం కాపాడుట. ఈ మాటలు అర్థం కావడం అంత సులభంకాదు అయితే క్రీస్తు యొక్క దైవత్వం మానవత్వం గూర్చియు సిద్ధాంతం కాపాడుట రచయితల ఉద్దేశమైయుంది. రచయితలు సంఘ ఆచారాలను ఆత్మీయ ఆచారాలను సిద్ధాంతముగా ఉండునట్లు రచయితలు ఆలోచించారు వారికి వారుగా క్రొత్త ఆలోచనలను అభివృద్ధి చెందాలని కాదు. కాని సంఘం యొక్క విశ్వాసము ఎల్లప్పుడు కాపాడుచుండెను.

మనం ఎప్పుడైతే పరిశుద్ధుడైన తండ్రిని వెంబడిస్తామో ప్రభువైన యేసుక్రీస్తును అదే తండ్రికి ఏకైక కుమారుడని ఒప్పుకొని ప్రజలకు బోధిస్తున్నాము. ఆయన దైవత్వమును మానవత్వమును కలిగి శరీర విషయంలో మానసిక విషయంలో నిజమైన దేవునిగా నిజమైన మానవుడిగా ఉన్నాడు దైవత్వం ప్రకారం తండ్రితో సమానంగా ఉంటూ మానవులు ప్రకారం మన కొరకు పాపములు లేకుండా మానవులతో సమానంగా ఉన్నాడు. దైవత్వం ప్రకారం అన్ని యుగాలకు ముందు ఏకైక కుమారునిగా పుట్టినాడు. అనేక దినాల తరువాత మన కొరకు మన రక్షణ కొరకు కన్య మరియ గర్భాన జన్మించిన మానవుల ప్రకారం ఆమె దేవునికి తల్లిగా ఉన్నది. ఒకే క్రీస్తు కుమారుడు ప్రభువు ఏ గందరగోళం లేకుండా ఏ మార్పులేకుండ విడిపోని వేరు చేయబడని రెండు వ్యక్తిత్వాలను అంగీకరిస్తున్నాం. ఈ వ్యక్తిత్వాలను వేరుగా చూచుటలో అర్థం ఏమి లేదు కాని ప్రతి వ్యక్తిత్వానికి ప్రాధన్యత ఇచ్చుటకు కాపాడబడుతుంది. ఒకే వ్యక్తిలో ఏకీభవించుట మరియు ఒకని బదులుగా ఉండుట వేరువేరుగా ఇద్దరు వ్యక్తులున్నట్లు కాదు కాని ఒకే కుమారుడు దేవుని యొక్క మాటగా ప్రభువైన యేసుక్రీస్తుగా ఆదిమ ప్రవక్తలు తెలియజేస్తూ వచ్చారు మరియు యేసుప్రభువు తానే మనకు నేర్పిస్తూ వచ్చాడు. పరిశుద్ధుడైన తండ్రి ప్రమాణాలు మనకు అందజేయబడ్డాయి.

**(?) ఈ ప్రమాణంలో కొన్ని విషయాలను ప్రత్యేకంగా నొక్కి చెప్పడం నీవు చూడగలుగుతున్నావా?**

యేసుప్రభువు దైవత్వము పరలోకంలో ఉన్నప్పుడు విషయమే కాని భూమిపైన ఉన్నప్పుడు విషయం కాదని, ఆదిమ క్రైస్తవులు రూఢీగా నమ్ముతున్నారు. ఆయన నిజమైన అవతారము అని శరీరంలో ఉన్న దేవుడని వారు నమ్ముతారు. ఆయన భూమి మీద ఉన్నప్పుడు సంపూర్ణ మానవుని దేవుని వ్యక్తిత్వాలు కలిగి ఉన్నాడని చెబుతారు. రక్షించడానికి క్రీస్తు ప్రభువు వ్యక్తిత్వం చాలా ప్రత్యేకమని అర్హత పొందినది చెప్తుంటారు.

**ఈ దిన ప్రమాణాలు**

సంఘము ప్రారంభమై చాలా సంవత్సరాలు గడచిపోయింది. ప్రపంచం అనే రీతుల్లో మారిపోయింది. అనేక మతాలు అభివృద్ధి చెందాయి. కొంతమంది ప్రజలు ఎక్కువగా చెప్పగలిగే సిద్ధాంతం ఏమి లేదని అనుకుంటుంటారు. వారి ఇష్టం వచ్చింది వారు నమ్ముకుంటు క్రైస్తవులుగా పిలువబడుతాడు.

**(?) ఆదిమ సంఘ ప్రమాణాలను నమ్మడం అవసరమా?**

బైబిల్‌లోని దేవుడు ఆదిమ ప్రమాణాలను వర్ణిస్తున్నాడు అవి మారలేదు ఆయనయందు విశ్వాసముంచుట ద్వారా దేవుడు తనను రక్షించాడని ఆదిమ క్రైస్తవులకు తెలుసు మొదటి నుండి దేవుని యొక్క స్వభావమును గూర్చిన ప్రతిపాధనలు రక్షణ యొక్క అర్థం క్రైస్తవ్యానికి ఆధారం.

ఒక వ్యక్తి అన్ని సిద్ధాంతాల విషయంలో సరిగా ఉండటాన్ని బట్టి రక్షణ పొందుకున్నాడని దీని అర్థం కాదు సిద్ధాంతాలు అన్నియూ కూడా సువార్త కొరకు ఉన్నవి కాదు ఒకవ్యక్తి తనకు తెలిసిన సత్యమును తిరస్కరించరాదు. కాని కొన్ని విషయాలో తాను తప్పుగా ఉండవచ్చు.

కాని ఈ పాంఠంలో ప్రాముఖ్యమైన సిద్ధాంతములను గూర్చిన ఆదిమ ప్రమాణాల గూర్చియు మనం మాట్లాడుకుంటున్నాం. సంఘము దేవుని గూర్చి ఒక అభిప్రాయం కలిగినట్లయితే అది ప్రాముఖ్యతకు వేరుగా ఉంటుంది. రక్షణ గూర్చి వేరే విధమైన అర్థమును వారు కలిగి ఉండవచ్చు అది వేరొక సువార్త వారు ఆ విధంగా చేసేవారు క్రైస్తవులుగా పిలువబడుటకు అర్హులు కారు ఎందుకంటే వారు నూతన మతము ఆహ్వానిస్తున్నారు.

ప్రతి వ్యక్తి తనకు ఇష్టం వచ్చిన దానిని గూర్చి ఆలోచించవచ్చు కాని అతను క్రైస్తవ నమ్మకము లేనట్లయితే ఆయన క్రైస్తవుడు కాదు ఆయన వేరే వ్యక్తి.

కొత్తగా మార్చిన ప్రతి సిద్ధాంతం తప్పుగానే ఉంటుంది. పాత మతమే సత్యంగా ఉంటుంది. మరియు ఏ సిద్ధాంతము సరియైనది కాదు. ప్రారంభం నుంచి ఉన్నది మాత్రమే సరియైనదిగా ఉంటుంది.

మొదటి శతాబ్దంలో ఈ దినాల్లో ఉన్నట్లు అనేక సంస్థలు లేవు ఒకే ఒక సంఘము కాబట్టి ప్రమాణాలు ఒకే సంఘము ద్వారా ఇవ్వబడ్డాయి. ఈ రోజు వరకు బైబిల్ యొక్క అధికారాన్ని గురించి గౌరవించే సంఘము ఈ ప్రమాణము పట్టుకొని ఉంటుంది. ఒక వేళ వేరే కొన్ని ఆలోచన విషయాల్లో సమ్మతించపోవచ్చు.

దేవునితో సంబంధం అనేది చాలా ప్రాముఖ్యం అని ఆదిమ సంఘమునకు తెలుసు. అదే విధంగా ఆ దేవునితో సంబంధం ఉండుట ద్వారానే రక్షించబడినామని మనకు తెలుసు. కాబట్టి దేవునికి ఏది ఇష్టమే దానిని తెలుసుకొనే విషయంలో వారు ప్రాధాన్యత చూపేవారు ఆదిమ సంఘమునకు ప్రత్యక్షపరచబడిన బోధ విషయమై పోరాడవలెనని యూదా భక్తులు తన పత్రికలో రాస్తున్నాడు (యూదా 3) సువార్త ప్రకటించే విషయంలో దేవుడు తన యొక్క సత్యాన్ని గూర్చి నమ్మకముగా పరిచర్య చేయునట్లు అభిషేకించును. శిష్యులను తయారు చేయడం పరిచర్యకు పిలువబడిన వారికి శిక్షణ ఇవ్వడం.

**తప్పుల సవరణ : రకరకాల సంస్థలు**

కొన్ని సంఘముల సమూహాముగా కూడినది సంస్థను ఒక వ్యవస్థగా పిలుస్తారు. కొన్ని వేలమంది సంస్థలు క్రైస్తవులుగా పిలువబడుతున్నారు. కొన్నివేల వ్యక్తిగత సంఘాలు వ్యవస్థలో భాగంగా ఉంటున్నాయి.

కొన్ని సంస్థలు సువార్తీకరణతో ప్రారంభమవుతాయి. ఒక మతములో అనేక మంది మారుమనస్సు పొందినట్లయితే ఏ సంస్థ వారియందు జాగ్రత్త వహించదో క్రొత్త వ్యవస్థ ప్రారంభమైనప్పటికి, ఒక ప్రత్యేక దేశములో పరిచర్య సంస్థ ఒక వ్యవస్థగా ప్రారంభం కోవచ్చు.

కొన్ని వ్యవస్థలయితే వారు ఉంటున్న సంఘంలో కొన్ని సిద్ధాంతాలు నిర్లక్ష్యముతో తిరస్కరించబడిన వాటి ఆధారముతో వ్యవస్థలు ప్రారంభం అవుతాయి. వారు సరైనటువంటి నూతన ఉద్దేశముతో నూతన వ్యవస్థను ప్రారంభిస్తాడు. సమయం గడిచే కొలది వారి సిద్ధాంతమును వారు అభివృద్ధి చేసుకుంటారు. ఎందుకంటే ఇతర క్రైస్తవ సమూహం కన్నా బైబిల్ ప్రత్యేకమైనది కాబట్టి వారికి అర్థమైంది. వారి వ్యవస్థ సిద్ధాంతాలు వేరే వ్యవస్థ సిద్ధాంతమునకు వేరుగా ఉంటాయి.

సరైన రీతిలో ఉన్న ఆరాధన మరియు క్రైస్తవులుగా జీవించే విషయంలో స్పష్టమైన రీతిలో వారి ఆచారాలను ఆ సంస్థ అభివృద్ధి చేసుకుంటుంది. ఆచారాల విషయంలో ఈ సంస్థను ఒకదానికొకటి వేరుగా ఉంటుంది.

అనేకమైన సంస్థలు వారే నిజమైన సంఘముగా ప్రకటించుకోరు ఒకవేళ భూమి మీద ఉన్నటువంటి సంఘములన్నిటిలో వారిదే నిజమైన సంఘముగా ప్రకటించుకున్నట్లు ఆయనే ఆ సంస్థ నమ్మదగినది కాదు.

క్రైస్తవ్యం అనేది వివిధ రీతులుగా శఖాలుగా విడిపోవుటను బట్టి అవిశ్వాసులు అనేక అభ్యంతరాలు కలిగి వుంటారు. మరియు ఈ క్రైస్తవులలో ఉన్నటువంటివి వివిధ శాఖలు ఒక దానికొకటి వ్యతిరేకంగా ఉంటున్నాయని అవిశ్వాసులు అభిప్రాయపడుతుంటారు. క్రైస్తవుల మధ్య ఎలాంటి ఐక్యత లేదని లోకంలోని అనేకమంది భావిస్తూంటారు.

ఆదిమ క్రైస్తవుల ప్రమాణాల యొక్క సిద్ధాంతాలను ఎవరైతే విశ్వసిస్తారో వారే నిజమైన క్రైస్తవులుగా సంస్థగా స్థానిక సంఘముగా ఉంటుంది. క్రైస్తవ సంస్థలన్నిటి మధ్య సిద్ధాంత పరమైన ఐక్యతను కలిగి ఉంటారు. చిన్నచిన్న సిద్ధాంతపరమైన విషయాలు ఆచారాలు మధ్య గొప్ప వ్యత్యాసాలు కలిగి ఉంటుంది. కాని ఈ వ్యత్యాసాలు ఉండుటను బట్టి సంఘములో ఉన్నవారు క్రైస్తవులు కాదని అనకూడదు.

**తప్పుల సవరణ : వ్యక్తిగత ఒప్పుకోలు విషయంలో అపార్థాలు**

క్రైస్తవుడు దేవునితో సంబంధం కలిగి జీవిస్తుంటాడు. బైబిల్ యొక్క సత్యమును అర్థం చేసుకొనుటలో అభివృద్ధి చెందుతుంటారు. వేరేవారు కలిగి ఉన్నటువంటి ఆలోచనలోకి ఈ వ్యక్తి ప్రతిసారి రాడు. తన అనుదిన జీవితంలో సత్యమును అన్వయించుకున్నట్లు వేరే క్రైస్తవులకు వేరుగా తనను తాను ఎదిగినట్లు కొన్ని నియమాలు కలిగి ఉంటాడు తానే తను నమ్మకాలు విషయమై వ్యక్తిగత ఆలోచన కలిగి ఉంటాడు. ఆయన ఇక తాను క్రైస్తవునిగా లేదని అనుకుంటే తప్పా ఆదిమక్రైస్తవుల ప్రాముఖ్యమైన సిద్ధాంతములను తిరస్కరించుటకు తెగించాడు.

ఒక క్రైస్తవుడు తన సంఘ స్థాపించబడిన సిద్ధాంతాలను నమ్ముటకు సామర్థ్యం కలిగి ఉండాలి ఒకవేళ ఆ వ్యక్తి ఆ సంఘ సిద్ధాంతాలు తప్పు అని నమ్మినట్లయితే ఆ సంఘ సభ్యునిగా సరియైన సమర్పణ కలిగి ఉండదు.

వ్యక్తిగత క్రైస్తవుడు తన సంఘ ఉపదేశముల చేత నడిపించబడతాడు. కాని తన సంఘంలోని ఇతర సభ్యులు వ్యతిరేకించే వ్యక్తిగత ఒప్పుకోలు కలిగి ఉంటాడు. సాధారణంగా వ్యక్తిగత ఒప్పుకోలు బైబిల్‌లో నేరుగా చెప్పబడవు ఇది బైబిల్‌లోని కొన్ని అంశముల సత్య విషయమై అన్వయించుకొనే ప్రయత్నం.

ప్రతి క్రైస్తవుడు తన ప్రతి పరిస్థితులతో బైబిల్ యొక్క సత్యములను యదార్థంగా అన్వయించుకోవాలి కాని తన సొంత ఆలోచన ఆధారంగా ఇతరులను తీర్పు తీర్చుటకు త్వరపడకూడదు. ఆదిమ ప్రమాణాల సిద్ధాంతాలను ప్రతి ఒక్కరు అంగీకరించాలని ఆలోచన కలిగి ఉండటం మనకు మంచిది. మరియు వారివారి సంఘముల సిద్ధాంతం ఆ సంఘ సభ్యులు అంగీకరించాలని కోరుకొనుట మనకు మంచిది కాని తనకున్న సొంత నమ్మకములో విషయాలలో ప్రతి క్రైస్తవుని అంగీకరించమని కోరుకోవడం సరియైనది కాదు.

తరగతిలోని విద్యార్థులందరు కలసి కనీసం రెండుసార్లు "విశ్వాసాల యొక్క ప్రతిపాదికను" చదవవలెను.

**నమ్మకముల యొక్క ప్రతిపాదన**

నిజమైన క్రైస్తవ సిద్ధాంత విషయంలో పోరాడి పట్టుకొనమని లేఖనములు చెప్తుంటాయి. ఆదిమ క్రైస్తవులు దేవునితో మనకున్న సంబంధం. సువార్తకు ఎంతో ప్రాముఖ్యమని వారు నమ్మినారు. ఆ నమ్మకాన్ని ప్రతిపాధించినారు. ఆ ప్రతిపాధనలు ఇప్పటికి ప్రాముఖ్యమైన క్రైస్తవ్యం కొరకు పోరాడుచున్నాయి.

క్రింద ఇవ్వబడిన లేఖనాలను ప్రతి విధ్యార్థి ఆజ్ఞాపించబడి, తరువాత తరగతికి వచ్చే ముందు, ఆ వాక్యభాగమును చదివి ఈ పాఠమునకు సంబంధించి ఆ వాక్యభాగము ఏమి చెప్తుతుందో ఒక పేజిలో వ్రాయవలెను.

**ఎసైన్‌మెంట్ రాయుటకు వాక్యభాగములు**

(తీతు 7–14, యూదా 3–13, 1తిమోతి 4:1–7, 1తిమోతి 3:16, 1యోహాను 4:1–3, 14–15 మరియు 5:12).

ఈ కోర్సు జరిగే సమయంలో కనీసం ఏడు సార్లు ఒక విధ్యార్థి ఒక పాఠమును గాని లేక ఒక పాఠములోని భాగమును గాని, తరగతిలోని వారికి కాకుండా యితర ప్రజలకు బోధించవలెను. ఆ బోధన సంఘములోగాని, గృహములోని బైబిల్ ధ్యాన సమయంలోగాని, లేక ఏ ఇతర కూడికలోనైన జరిగించవచ్చును.

**Recommended Reading**

Nall, Mark, Furning Points, Decisive onouncements in the history of Christianity Baker, Grand rapids.

Gonnalez, Justo L. the story of Christianity, Vol. I. Harper, New yark.

**ఆదిమ ప్రమాణాలు**

**చదువటకు ప్రశ్నలు**

1. ప్రమాణం అనగానేమి?
2. ఆదిమ క్రైస్తవులకు యేసుప్రభువు గూర్చి అవసరమైన రెండు ప్రతిపాధనలు ఏమిటి?
3. అనేక ప్రతిపాధనలచే లేఖనములలోని ప్రధాన ప్రమాణం ఏమిటి?
4. అపొస్తుల ప్రమాణం యొక్క ఉద్ధేశం ఏమిటి?
5. నైసిల్ ప్రమాణం యొక్క ఉద్ధేశం ఏమిటి?
6. కెల్‌సోడియన్ ప్రమాణం యొక్క ఉద్ధేశం ఏమటి?

## ప్రశ్నలు చదువుటకు జవాబులు

### 1. దేవుని పుస్తకం

1. సృష్టిని పరిశోదించుట ద్వారా దేవుని గూర్చిన సత్యములను మనము నేర్చుకొనవచ్చు.
2. బైబిల్ యొక్క ప్రేరేపణ మరియు యేసుక్రీస్తు ప్రభువు యొక్క అవతారం
3. దేవుని గూర్చిన వివరణ పాపము మరియు పతనము గూర్చిన వివరణ దేవునితో సమాధానపడుటకు మార్గం చూపుతుంది.
4. అది దేవుని వాక్యమైయున్నది.
5. ఎందుకంటే
    1. వేవేల బైబిల్ ఆధారాలు స్థిరపరిచినవి
    2. బైబిల్ యొక్క ఏ ప్రతిపాధన ఋజువుకాకుండ ఉండలేదు
    3. పరిశుద్ధ గ్రంథము తనకుతానుగా విభేదించుకోలేదు.
    4. సువార్త దాని ప్రభావం బట్టి ఋజువుపరచుకున్నది.
    5. దేవుని యొక్క ఆత్మ బైబిల్ ద్వారా మాట్లాడుతున్నది.
    6. దేవునితో సంబంధం కలిగివునట్లు పరిశుద్ధ గ్రంథం నడిపిస్తుంది.
6. ఎందుకంటే దేవునిచేత ప్రేరేపించబడింది.
7. దేవుని యొక్క ఆత్మచేత వారు తీసుకెళ్ళారు.
8. గొప్ప శబ్ధము, ధర్శనము మరియు కలలు, అర్థమునిచ్చుట మరియు పర్యవేక్షించుట
9. ఇది సంపూర్ణమైన దేవుని వాక్యం మరియు ప్రతి మాటలు.
10. అది ఓడిపోదు, అది విశ్వసనీయమైనది మరియు మనలను తప్పుగా నడిపించదు.
11. అది చేయు ప్రతిపాధన తప్పులేనిదై ఉంటుంది.

### 2. దేవుని యొక్క వ్యక్తిత్వములు

1. దేవుని యొక్క భావన.
2. దేవుడు ఏమైయున్నాడో దానిని గూర్చి తప్పుగా ఉండుట.
3. ఆయన అన్నిటిని సృష్టించినవాడు.
4. స్వభావములు లేదా వ్యక్తిత్వాలు

ఎ. ఆత్మ　　బి. నిత్యత్వము　　సి. వ్యక్తిగతము　　డి. మార్పులేకుండుట
ఇ. సర్వశక్తుని కలిగివుండుట　　ఎఫ్. అన్నిచోట్ల ఉండుట　　జి. ప్రేమ
హెచ్. త్రిత్వం　　ఐ. పరిశుద్ధత　　జె. నీతి

### 3. త్రిత్వం

1. విశ్వం యొక్క మూడు విధానాల రూపకల్పన : స్థలం, సమయము, పదార్థం. ఈ మూడు అంశాలను కలిగి ఉన్నాయి.
2. ఒకే దేవుడున్నాడు : తండ్రి, కుమార మరియు పరిశుద్ధాత్మ, ఈ ముగ్గురు ఒకే దేవుడు మరియు ఈ ముగ్గురిలో వేరువేరు వ్యక్తిత్వాలు కలిగి ఉన్నాయి.
3. కుమారుడు తండ్రి యొక్క అధికారం కింద ఉన్నాడు మరియు పరిశుద్ధాత్మ తండ్రి యొద్ద నుంచి వస్తుంది. క్రమం ప్రకారం తండ్రి, కుమారా మరియు పరిశుద్ధాత్మ.
4. కుటుంబం మరియు సంఘం.
5. త్రిత్వంలోని ప్రతివ్యక్తి ఆరాధనకు అర్హుడని మనం గుర్తించ గలుగుతున్నాం కుమారుని ద్వారా పరిశుద్ధాత్మలో తండ్రికి ప్రార్థన చేయుచున్నాము కాని త్రిత్వంలో ప్రతి వ్యక్తికి ప్రార్థించుచున్నాము.
6. దేవునితో ఉన్న వ్యక్తిని గూర్చిన ఆలోచన వివిధ పాత్రలను తీసుకుంటుంది.
7. తండ్రి కుమార పరిశుద్ధాత్మ అనే ఆలోచన బట్టి వేరువేరుగా ఉన్నారు.
8. త్రిత్వంలో ఉన్నవ్యక్తి ఒకరికొకరు సమానం అని ఆలోచన.

### 4. మానవత్వం

1. మానవుడు దేవుని యొక్క స్వరూపంలో ఉన్నాడు కాబట్టి ఆ మానవుడు ప్రాముఖ్యుడని క్రైస్తవులకు తెలుసు.
2. దేవుడు ఆత్మయైయున్నాడు ఆయనను మానవుడిగా రూపొందించడం విగ్రహం అవుతుంది. మానవుడు ఈ లోకజీవితం కొరకు రూపకల్పన చేయబడ్డాడు.

3. సృజనాత్మకత కలిగిన వ్యక్తి, ఆలోచించేశక్తి, సంభాషించే సామర్థ్యం, సామాజిక స్వభావం, నైతికత, సొంత ఇష్టం, పవిత్రత, ప్రేమించు సామర్థ్యం, ఆరాధించు సామర్థ్యం.
4. కాబట్టి మనం దేవునిని ఆరాధించగలం ప్రేమించగలం, కాబట్టి దేవునితో సంబంధం కలిగి ఉండగలం.
5. తప్పు ఒప్పుల ఆలోచనలను అర్థంచేసుకొనుట
6. మన ఇష్టాన్ని పాపము, చెడగొట్టింది, కృపలేకుండ మనం పాపము యొక్క శక్తికింద ఉన్నాము.

**5. పాపం**

1. లోకం యొక్క పరిస్థితిని అర్థం చేసుకొనుటకు, లోకంలో దేవుని యొక్క ప్రాముఖ్యత అర్థం చేసుకొనుట, కృపా మరియు రక్షణ అర్థం చేసుకొనుటకు మరియు పరిశుద్ధతను అర్థం చేసుకొనుటకు.
2. ఏ మచ్చలేకుండ దేవుడు సమస్తము పరిపూర్ణంగా చేసినాడు.
3. వారసత్వం దుర్మార్గత అనేది ఒక వ్యక్తి పుట్టుకలో నుండి పాపంవైపుకు నడిపించి చెడిపోయిన స్వభావం. ఇష్టపూర్వకమైన పాపము దేవుని యొక్క చిత్తాన్ని ఉద్దేశపూర్వకముగా దేవుని చిత్తాన్ని మీరుట, అనుకోకుండ జరిగేటువంటి పాపములు తెలియక దేవుని యొక్క వాక్యమును మీరుట, రోగం అనేది శారీరక మానసిక లోపములు.
4. దేవున్ని సంతోషపెట్టనది ఏదైనా మనము చేయము. అనుకోకుండా ఉద్దేశపూర్వకమున కావునప్పటికి చెడ్డ మనసాక్షి తప్పని చేస్తుంది. క్రైస్తవులంగా మనం మంచి మాదిరిగా ఉండాలి మనం దేవుని చిత్తాన్ని నిర్లక్ష్యం చేయుటకు చూసినట్లయితే పాపపు అపరాధభావాన్ని కలిగివుంటాం.
5. యేసుప్రభువు బలహీనతలు కలిగి ఉన్న ఆయన పాపం చేయలేదు.

**6. ఆత్మలు**

1. భూమిని సృష్టించక ముందు కొంత సమయం
2. దూతలు ఎన్నటికి చనిపోవు
3. దూతలు ఆత్మలు
4. వారు మాట్లాడతారు, ఆరాదిస్తారు, భావోద్వేగములు, కలిగి ఉంటారు జ్ఞానము కలిగి ఉంటారు.
5. కెరోబులు, సెరాపులు, ప్రధాన దూతలు, ఆత్మలు.
6. వారు కాపాడతారు.
7. పాపంలో పడిపోయే దూతలు
8. సాతాను/ అపవాధి ఆత్మలు
9. అగ్నిగుండం

**7. క్రీస్తు**

1. తన ప్రజలను పాపముల నుంచి విడిపించుట.
2. ఆయన దేవుడై యున్నాడు అందరికి ప్రభువై యున్నాడు
3. ఆయన తన తండ్రి స్వభావమును సంపూర్తిగా పంచువాడు.
4. ఆయన శరీరములో ఉన్న దేవుడు లేక దేవుడు మానవుడిగా మారుట.
5. మనకోసం ఆయన చనిపోవుట, మన స్థానమును తీసుకొనుట, మనకు బదులుగా ఉండుట.
6. ఆయన బలికి నిత్య విలువ ఉన్నది రక్షించుటకు శక్తిగలవాడు మరియు ఆయనను మనం ఆరాధించాలి.
7. కాబట్టి దేవుడు మన పాపములు క్షమిస్తాడు ఏ పక్షపాతము లేకుండ నిర్లక్ష్యము చేయక క్షమిస్తాడు.
8. ఆయన శాపము తన పైకి తీసుకొనుట సూచిస్తుంది.
9. పాపం మీదను మరణం మీదను విజయం పొందుట సూచిస్తుంది. ఆయన ఎవరు అని ఋజువుచేస్తుంది మరియు మరణం నుంచి ఆయన లేపగలడని చూపిస్తుంది.

**8. రక్షణ**

1. ఎందుకంటే వారు పాపులు, క్షమించబడవలసిన అవసరం ఉందని అర్థం.
2. ఆయన అనేక పాపముల యొక్క క్రియలను బట్టి అపరాధి, ఆయన దేవుని యొక్క శత్రువు మరియు తన యొక్క కోరికల విషయంలో చెడిపోయాడు, తన స్థితిని మార్చుకొనుట ఆత్మలో బలహీనుడు.
3. అది అ నీతిపరుడుగా అపవిత్రుడుగా చేస్తుందని చూడగలం.
4. పాపి తనకుతాను అపరాధిగా ఎంచుకుంటాడు దానివల్ల శిక్షకు పాత్రుడు, మరియు ఆ పాపం నుంచి విడిపించబడుటకు ఇష్టపడుతుంటాడు.

5. తనకు తాను న్యాయవంతునిగా అగుటకు ఏమి చేసుకోలేడు క్రీస్తుప్రభుని యొక్క బలియాగము ఆయన పాపములు క్షమించబడుటకు సరిపోవును విశ్వాసము ద్వారానే దేవుని క్షమాపణను పొందుకొనగలడు.
6. ఆయన పాపంలేనివాడు మరియు ఆయన దేవుడు మరియు మానవుడు.
7. నిజముగా పశ్చాత్తాపడుట, దేవుని యొక్క వాగ్ధానం నమ్ముట, ఆత్మ యొక్క సాక్ష్యాన్ని పొందుట
8. విమోచన – వెల చెల్లించబడినది
పవిత్రపరచుట – పరిశుద్ధునిగా చేయుట
తుడిచివేయుట – చిట్టాను కొట్టివేయుట
విడుదల – రక్షించుట
ముద్రించుట – గుర్తుపట్టుటకు బేధం
తిరిగి తీసుకువచ్చుట – సమాధానం
మారుమనస్సు – కోపము నుండి మల్లుట
దత్తత – కుమారునిగా అంగీకరించుట (మారుట)
తిరిగి జన్మించుట – క్రొత్త జీవితం
న్యాయము తీర్చుట – నీతిమంతునిగా లెక్కించుట

## 9. రక్షణ అంశాలు

1. వ్యక్తిగత రక్షణ యొక్క నిశ్చయత
2. పాపం పై విజయం
3. మానవులం కాబట్టి శోధన వస్తుంది, దేవునికి మన పరిమితి తెలుసు, దేవుడు శోధనలను పరిమితి చేస్తాడు. విజయము సాధించుట కొరకు అవసరమైనది దేవుడు అనుగ్రహిస్తాడు.
4. క్రీస్తు యొక్క ఆజ్ఞలను అనుసరించుట చేత
5. క్రీస్తుతో ఎల్లప్పుడు సంబంధం కలిగి ఉండుట.

## 10. పరిశుద్ధాత్మ

1. దైవత్వమును పరిశుద్ధాత్మను ఘనపరచుట, వారి మనసాక్షులు సన్నిధిని కలిగి ఉండుట, నడిపించబడుట, మరియు పరిశుద్ధాత్మ కార్యములు. పరిశుద్ధాత్మకు స్పందించుటకు వారి బాధ్యత మరియు ఆధారపడాలని గుర్తించుట.
2. ఆయనకు మనస్సు, ఇష్టము మరియు బావోద్రేకములు ఉన్నాయి.
3. మనతో ఉన్నవాడు మనకు సహాయం చేసి పోత్రహించువాడు మన పక్షమున ఉండువాడు.

4. పరిశుద్ధాత్మ పాపమును ఒప్పింపచేయుట ఆయన పాపములో చనిపోయిన వారిని జీవింపచేస్తాడు. ఒక వ్యక్తి రక్షించబడ్డాడని వారికి నిత్యత్వం కలుగ చేస్తాడు ఆయన ప్రతి విశ్వాసిలో జీవిస్తాడు. దేవుని యొక్క సత్యమును అర్థం చేయిస్తాడు. ఆయన ప్రత్యేక పరిచర్యకు ప్రజలను పిలిచి నిర్ణయాలు విషయంలో నడిపిస్తుంటాడు. ఆయన విశ్వాసిని పవిత్రపరచుతాడు. పరిశుద్ధులుగా ఉండుటకు పాపముపై విజయవంతమైన జీవితం జీవించుటకు శక్తి అనుగ్రహిస్తుంటాడు. ఆయన విశ్వాసి జీవితానికి ఆత్మఫలం అనుగ్రహిస్తాడు. పరిచర్య కొరకు ఆత్మీయ వరాలు ఇస్తాడు పరిచర్య కొరకు ప్రత్యేకమైన అభిషేకముతో కూడిన శక్తిని ఇస్తాడు. దేవుని చిత్తప్రకారం ప్రార్థించుటకు సాయంచేస్తాడు. సంఘంలో ఐక్యతను సహవాసాన్ని సృష్టిస్తాడు.

5. పాపం పై విజయం మరియు హృదయములో పరిశుద్ధత

## 11. సంపూర్ణ పవిత్రత

1. దేవుని పరిశుద్ధత
2. మనము దేవునిని ప్రేమిస్తాము ఆయనను సంతోష పెట్టాలనుకుంటాము ఆయన వలే ఉండాలనుకుంటాము.
3. ఒక వ్యక్తి ఎప్పుడు రక్షింపబడతాడు
4. ఆయన గూర్చిన సత్యము తెలుసుకొన్నది మరియెక్కువగా ఆయనకు లోబడుట.
5. పరిపూర్ణ పరిశుద్ధునిగా ఉండుట అనేది యేసుప్రభువు రాకడలో పరిశుద్ధునిగా ఉండుటకు కనుగొనుట.
6. వారి హృదయములు పవిత్రపరచబడ్డాయి.
7. మానవుని యొక్క నైతిక స్వభావం చెడిపోయినది పుట్టుక నుంచి పాపంవైపుకు ప్రేరేపించబడుచున్నది.
8. వారసత్వపు దుర్మార్గత యొక్క శుభ్రత చేయబడుట, విశ్వాసి యొక్క మారుమనస్సు సమయంలో పరిశుద్ధాత్మ దేవుడు నెరవేర్చుట.

**12. సంఘం**

1. పెంతెకొస్తు దినమున
2. ఎందుకంటే అపొస్తలుల బోదల సంఘము యొక్క మూల సిద్ధాంతాలు
3. యేసుప్రభువు యొక్క పరిచర్య, రక్షణ క్రీస్తుచేత అనుగ్రహించబడుతుంది, పెంతికొస్తు దినమున జరిగిన సంఘటన, మరియు అపొస్తుల సిద్ధాంతం యొక్క ప్రగతి.
4. అన్ని స్థలాలలో అన్ని సమయాలలో క్రైస్తవులందరూ నేర్చుకొనుటకు కలిసి వచ్చినది ఒక సంస్థ.
5. క్రైస్తవులందరూ ఒక సమూహంగా ఒక స్థలములో కలసి ఉంచటాన్ని బట్టి సంఘము యొక్క ఉద్దేశము నెరవేర్చుట
6. విశ్వవ్యాప్త సంఘము క్రైస్తవులందరిని కలుపుకొనుట
7. అపొస్తలుల సిద్ధాంతం దేవుని సంబంధంలోనికి మార్చబడుట
8. విశ్వాసులందరూ కలిసి పనిచేయుటకు సిద్ధాంతం యొక్క ఆవస్యకతను తెలియజేయుట.
9. నొక్కి చెప్పుట, సమూహముగా ఆరాధించుట, సిద్ధాంతం అనుకరించుట, ఆర్థికంగా కాపరులకు సహాయం చేయుట, పరిశుద్ధులకు పంపిస్తు సేవ సహాయం చేయుట, సభ్యుల అవసరం తీర్చుట, పాపంలో పడిన వారిని క్రమపరచుట బాప్తిస్మమును ప్రభురాత్రి భోజనమును అభ్యసించుట, శిష్యుల విశ్వాసులకు శిష్యులుగా పరిపక్వతలోనికి తీసుకొని వచ్చుట.

**13. నిత్య గమ్యం**

1. ఆరాధన
2. పాపము పాపము యొక్క ప్రతిఫలం
3. విశ్వాసులు (ఎవరైతే పాపం నుండి మారుమనస్సు పొంది యేసుప్రభు నందు విశ్వాసముంచి జీవగ్రంథములో తమ పేరు వ్రాయించుకొన్న ప్రజలు)
4. మరణం యొద్ద లేక యేసుప్రభువు యొక్క రాకడ యొద్ద
5. అది నిత్యత్వం పూడ్చలేనిది మరియు యాతనతో కూడినది
6. నరకానికి పాపంలోనికి నడిపించే దేనినైనా సరే ఆపివేయాలి.
7. ఎందుకంటే పాపమనేది నిత్యుడైన దేవునికి వ్యతిరేకమైనది. వారు చేయవలసిన ఆరాధనను పాపులు దేవునికి చేయుటకు తిరస్కరిస్తారు. దేవుని యొద్ద నుంచి వేరు చేయబడినట్లు వేరే ఏ చోటికి వెళ్ళలేని వారిమిగా ఉంటాం.

**14. అంతిమ సంఘటనలు**

1. యేసుప్రభువు యొక్క భౌతిక రాకడ, ప్రజలందరి భౌతిక పునరుత్థానం, తీర్పు మరియు దేవుని నిత్యరాజ్యం.
2. చనిపోయిన వారు పునరుత్థానము చెందుతారు, ప్రతి క్రైస్తవుడు ప్రభువైన యేసును కలుసుకోవటానికి తిరిగి లేస్తారు.
3. మేము ఆయన రాకడ కొరకు ఎదురుచూస్తుంటాం.
   1. నిత్య ప్రాముఖ్యతలు కలిగి ఉండుట చేత, 2. పరిశుద్ధతలో జీవించుట చేత మరియు,
   3. ప్రార్థన చేత మాకు మేము ఆత్మీయతను కాపాడుకొనుట.
4. ఎందుకంటే
   1. యేసుప్రభువు మరణం నుంచి తిరిగి లేచాడు.
   2. ప్రజలందరూ తిరిగి లేస్తారు.
   3. శరీరమునకు నిత్య విలువ ఉన్నది.
   4. సువార్త అనేది సత్యము.
5. అర్థము చేసుకొనుటకు
   1. పాపము యొక్క ప్రాముఖ్యత 2. దేవునికి మనం లెక్క అప్పచెప్పుట
   3. మన నిర్ణయాల యొక్క ప్రాముఖ్యత 4. ప్రతి పాపమునకు ముగింపు.

**15. ప్రాచీన ప్రమాణాలు**

1. ప్రాముఖ్యమైన క్రైస్తవ నమ్మకాల సారాంశం
2. యేసు ప్రభువై ఉన్నాడు, ప్రభువైన యేసుక్రీస్తు.
3. 1తిమోతి 3:16
4. అపొస్తలుల యొక్క సిద్ధాంతాల యొక్క స్థితి
5. పరిశుద్ధాత్మ యొక్క మరియు క్రీస్తు యొక్క దైవత్వాల సిద్ధాంతాలను కాపాడుటకు.
6. యేసుప్రభువు అవతార సిద్ధాంతమును కాపాడుటకు.